www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

శనివారం | 3-2-2018 | పేజీలు: 18 + 20 | వెల: రూ.5.00 | సంపుటి: 58 సంచిక: 289 | శ్రీహేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, మాఘమాసం, బహుళపక్షం; తిథి: తదియ ఉ. 10.36 తదుపరి చవితి; నక్షత్రం: పుబ్బ ఉ. 11.24 తదుపరి ఉత్తర; వర్జ్యం: సా. 6.19-7.51; దుర్ముహూర్తం: ఉ. 6.51-7.36; అమృతఘడియలు: తె. 3.33-5.06; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.51; సూర్యాస్తమయం: 6.08 | విజయవాడ సిటీ

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

ప్రధాని గుప్పిట్లో..!

రాష్ట్రాలకు నిధులపై కేంద్రం పట్టు.. నీతి ఆయోగ్ దయ.. మన ప్రాప్తం

- పాత పద్ధతి మార్చేసిన కేంద్ర ప్రభుత్వం
- అత్యధిక కేటాయింపులు నీతి ఆయోగ్‌కే
- రాజకీయ అవసరాల మేరకే నిర్ణయాలు?
- ఉత్తరాదివైపే మొగ్గు చూపుతారని ఆందోళన
- ఇప్పటికే నవ్యాంధ్రకు 'నీతి' షాకులు
- రాష్ట్రాలకు కేటాయింపులపై 'రహస్యం'
- అందుబాటులోకి రాని వివరణాత్మక నివేదిక



మంత్రివర్గ సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, సమావేశంలో పాల్గొన్న మంత్రులు, అధికారులు

"మీరు అడగాలి. నేను ఇవ్వను. మళ్లీ అడగాలి! అయినా ఇవ్వను! బతిమాలాలి! అప్పుడు కుదిరితే, నాకు ఇష్టమైతే ఇస్తా! అది కూడా మీకు అవసరమైనంత కాదు! నాకు ఎంత ఇవ్వాలనిపిస్తే అంతే ఇస్తా!"... ఇది సినిమా డైలాగ్ కాదు! రాష్ట్రాలకు నిధుల విడుదల విషయంలో మోదీ సర్కారు అనుసరిస్తున్న కొత్త విధానం!

అమరావతి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న 'నీతి ఆయోగ్' చేతిలోనే నిధులు! పద్ధతి ప్రకారం వాటంతట అవిగా రావాల్సిన సొమ్ములు కూడా ఇక నీతి ఆయోగ్ దయ తలిస్తేనే వస్తాయి. 2018-19 బడ్జెట్‌లో మోదీ సర్కారు చేసిన కొత్త ప్రయోగమిది! గతంలో ప్రణాళికా సంఘం, ఆర్థిక సంఘం వేర్వేరుగా ఉండేవి. ప్రణాళికా సంఘం సలహా మండలిగా వ్యవహరించగా... ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు కేంద్రం నుంచి రాష్ట్రాలకు నిధులు విడుదలయ్యేవి. రాష్ట్రాల బడ్జెట్ ప్రతిపాదనలను ప్రణాళికా సంఘం నిశితంగా పరిశీలించి, నిధుల అందుబాటును గమనించి, కేంద్రం నుంచి అందాల్సిన సహాయంపై సిఫారసు చేసేది. ఆర్థిక సంఘం ఆదేశాల మేరకు కేంద్రం నుంచి ఆ మేరకు నిధులు

మిగతా 14వ పేజీలో...

ఎదురుచూపే మిగులుతోంది!

- కాంగ్రెస్ మాదిరే బీజేపీ కూడా వ్యవహరిస్తే ఆ రెండింటికీ తేడా ఏముంటుంది?
- మోదీ హామీలు ఆచరణలో కనిపించడం లేదు
- ప్రత్యేక ప్యాకేజీ కింద రాష్ట్రానికి పైసా రాలేదు
- అభివృద్ధి చెందిన బెంగళూరుకి 17వేల కోట్లా!
- ఏమీ లేని అమరావతికి 2వేల కోట్లే ఇచ్చారు
- పార్టీ అంతర్గత సమావేశంలో చంద్రబాబు
- కేంద్ర బడ్జెట్‌పై అభిప్రాయాలు చెప్పాలన్న సీఎం
- ఆవేశంగా మాట్లాడిన పలువురు పార్టీ నేతలు

అమరావతి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): 'పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఏడు ముంపు మండలాలను ఏపీలో కలిపే విషయంలో మాత్రమే కేంద్రం వేగంగా స్పందించింది. ఆ తర్వాత నుంచి అన్నీ ఎదురుచూపులే మిగులుతున్నాయి. ఏపీకి తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ మాదిరే బీజేపీ వ్యవహరిస్తే ఆ రెండింటికీ తేడా ఏముంటుంది?' అని కూడా టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో జరిగిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్య చేసినట్లు సమాచారం. ఈ భేటీలో బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయంపై వాడివేడి చర్చ జరిగింది. శుక్రవారం జరిగిన కేబినెట్ భేటీలోనూ బడ్జెట్ ప్రకంపనలు

మిగతా 14వ పేజీలో...

పట్టణ పేదకు గృహ యోగం

- ఏడాదిలో 5 లక్షల ఇళ్లు
- 2019 మార్చి నాటికి పూర్తి
- కంటెంట్, డ్రోన్ కార్పొరేషన్లు
- టాటా ట్రస్టుకు బాలామృతం
- గుంటూరు జీజీహెచ్‌లో 567 పడకల మాతా, శిశు కేంద్రం
- రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

అమరావతి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): పట్టణ పేదల ఇళ్ల విషయంలో ప్రభుత్వం ముందడుగు వేసింది. ఏడాది కాలంలో 5 లక్షల ఇళ్లను పట్టణ ప్రాంతాల్లో నిర్మించాలని నిర్ణయించింది. 2019 మార్చి నాటికి వీటిని పూర్తి చేయనుంది. ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా అమలు చేసేందుకు అవసరమైన రుణాలకు ప్రభుత్వం హామీ ఇవ్వనుంది. ఈ నిర్ణయంతో రూ.18 వేల కోట్ల రుణాలను బ్యాంకుల నుంచి పొందేందుకు మార్గం సుగమమైంది. శుక్రవారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వీటిని సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు విలేకరులకు వెల్లడించారు. పట్టణ పేదలకు మొత్తం రూ.38,265 కోట్లతో ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఇందులో రూ.13035 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం, రూ.7500 కోట్లు కేంద్రం

మిగతా 14వ పేజీలో...

మాటల మంటలు..!

- వారికి మెజారిటీ ఉందన్న పొగరు
- ఏపీని పట్టించుకోవడం లేదు
- జగన్ వల్లే కేంద్రం సహాయ నిరాకరణ
- బీజేపీ పై అంచెలంచెల పోరాటం: టీజీ



14

- కాంగ్రెస్ తలుపులు మూసి అన్యాయం చేస్తే బీజేపీ తలుపులు తీసే చేసింది: మోదుగుల
- బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం.. రాజీనామా చేస్తా
- బీజేపీకీ కాంగ్రెస్‌కు పట్టిన గతే : రాయపాటి




మాలోనూ అంతే నిజాయితీ!

- ఏపీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- స్పష్టత వస్తే అంతా సర్దుకుంటుంది
- ముఖ్యమంత్రి అర్థం చేసుకుంటారు: మాణిక్యాలరావు
- రాజకీయ లబ్ధికే విమర్శలు: విష్ణు

14

తెలంగాణ ప్రభుత్వ చర్యలు...

రాజ్యాంగ వ్యతిరేకం



2

- 'ఏపీ' విద్యుత్ ఉద్యోగుల రిలీవ్ ఉత్తర్వులు కొట్టివేత
- వారిని సమానంగా చూడాల్సిందే
- అన్ని ప్రయోజనాలూ పునరుద్ధరించాలి: హైకోర్టు

కుప్పకూలిన స్టాక్‌మార్కెట్

సెన్సెక్స్ 840 పాయింట్ల భారీ పతనం

11

22న కియకు భూమిపూజ

5




ఆశ.. అత్యాశ.. దురాశ..



Paramjyothi పరంజ్యోతి

ఒక మనిషికి భూమిపై ఉన్న సమస్త సిరిసంపదలు, భోగభాగ్యాలు ఇచ్చి 'నీతో ఎవరూ ఉండరు. నొవ్వక్కడివే ఉంటూ వాటిని అనుభవించాలి' అని షరతు పెడితే భోగాల మాట దేవుడెరుగు. ఒంటరితనం తట్టుకోలేక పిచ్చెక్కిపోతాడు. ఇదే సమస్య అర్జునుడిని కూడా కలవర పెట్టింది. యుద్ధం అనివార్యం. దానికోసమే పద్నాలుగు సంవత్సరాలుగా నిరీక్షిస్తున్న అర్జునుడికి.. యుద్ధరంగంలో ఉన్న సైన్యాన్ని అతిరథ మహారథులను చూసేటప్పటికి దిక్కుతోచలేదు. ధర్మం.. అధర్మం అనే వివేకం కోల్పోయాడు. 'నాది-నావాళ్లు' అనే మమకారం పొంగుకొచ్చింది. ఈ మమకారమే అర్జునుడిని కర్తవ్యం నుంచి విముఖుడిని చేసింది. అందుకే.. 'నాకు విజయం వద్దు. రాజ్యభోగాలూ వద్దు నేను బతికి ఏం సాధించాలి?' అనే ప్రశ్నలతో కుప్పకూలి కూర్చున్నాడు. తాను బాగుండాలని కోరుకోవడం 'ఆశ'. కేవలం తాను మాత్రమే బాగుండాలని కోరుకోవడం 'అత్యాశ'. తన బాగు కోసం ఇతరులను బలిచేయాలనుకోవడం 'దురాశ' లక్షణం. ధృతరాష్ట్రుడికి స్వార్థం. తాను, తన పిల్లలు మాత్రమే బాగుండాలనే 'అత్యాశ'. దుర్యోధనుడిది సంకుచితత్వం, కుటిలత్వం. తన బాగు కోసం ఎవ్వరినైనా బలిచేయాలనుకునే 'దురాశ' తారస్థాయిలో ఉంటుందతడికి. ఈ మనస్తత్వాలు కలిగినవారు ఎన్నటికీ సాధకులు కాలేరు. అర్జునుడి విషాదం వీరిద్దరి కంటే భిన్నమైనది. అనుబంధం, ఆప్యాయతలు ఉండవలసినదానికంటే మితిమీరి ఉండడం దానికి కారణం. అందుకే.. 'తాము మాత్రమే రాజ్యసుఖాన్ని, భోగాన్ని పొంది ఏం లాభం? అందరూ కలిసి ఉండాలి. అందరితో సుఖాన్ని, భోగాన్ని పంచుకోవాలి' అనుకున్నాడు. ఇలా ఇతరుల బాగును కోరుకోవడం ఆశావహుడి లక్షణం. తన బాగు కోసం ఇతరుల నాశనాన్ని కోరుకోవడం దురాశాపరుడి లక్షణం. అయితే.. దురాశ, అత్యాశల కంటే 'ఆశ' ఒకింత పరవాలేదు. కానీ, అవివేకంతో కూడిన ఆశ నిరాశకు దారితీస్తుంది. ఈ నిరాశే అర్జునుడిని పట్టిపీడించగా.. దాన్నుంచి ఎలా ఎదగాలో అతడికి సున్నితంగా నేర్పింది 'భగవద్గీత'.

-స్వామి పరిపూర్ణానంద





పిట్ట కొంచెం.. తోక ఘనం.. కూత ఘనం అనేది సామెత. ఈ పక్షిని చూస్తే ఆ సామెతను కాస్త తిరగరాసి పిట్ట కొంచెం.. తోక ఘనం అనాలేమో! పొడవైన తోకతో ఉన్న ఈ పక్షి (ఏషియన్ ప్యారడైజ్) పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు మండలం దొండపాడు దత్తాశ్రమం వద్ద చూపరులను అలరిస్తోంది.


- ఏలూరు

గబ్బిలాల చెట్టు!

చింతచెట్టుకు గుత్తులుగా కాయలు వేలాడుతున్నట్టు ఉంది కదూ! వేలాడుతున్నది నిజమే గాని.. ఇవి చింతకాయలు కాదు.. గబ్బిలాలు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం రాధేయపాలెంలోని ఈ చింత చెట్టును 40 ఏళ్లుగా గబ్బిలాలు ఆవాసంగా మార్చుకున్నాయి. ఎక్కడికైనా వెళ్లినా.. మళ్లీ తిరిగి వచ్చేస్తాయి. అందుకే దీనిని స్థానికులు గబ్బిలాల చెట్టు అని పిలుచుకుంటారు.

- కాకినాడ





తపస్సులో 'శిలా' రాజు

రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి శతశృంఘ పర్వత శ్రేణుల్లో తపస్సు చేసినట్టు చెబుతారు. ఆ పర్వత శ్రేణులు చిత్తూరు జిల్లా వాల్మీకిపురంలో ఉన్నాయని, అందుకే ఈ గ్రామానికి ఆ పేరు వచ్చిందని అంటారు. ఇప్పుడు ఆ గ్రామంలోని రైల్వే స్టేషన్ వద్ద జాతీయ రహదారిపై నిల్చొని చూస్తే ఓ శిల కనిపిస్తుంది. అది అచ్చం తపస్సు చేస్తున్న వాల్మీకి మహర్షిని తలపింపజేస్తున్నది.



వృక్షంలో గజరాజు

తిరుమల మొదటి ఘాట్‌లోని ఓ భారీ వృక్షంలో గజరాజు ఆకారం భక్తులను ఆకర్షిస్తోంది. తిరుమల నుంచి తిరుపతికి వెళ్లే మొదటిఘాట్‌లోని 54 మలుపు వద్ద భారీ వృక్షంలో ఏనుగు నుదురు, తొండం ఆకృతి కనిపిస్తోంది. ప్రయాణికులు ఈ వృక్షం వద్ద ఆగి నమస్కరించుకుని వెళుతున్నారు.

- తిరుమల

'చీప్'గా.. బురిడీ

ఖరీదైన సీసాల్లో చీప్ లిక్కర్ నింపేసి దోపిడీ.. అనకాపల్లిలో దొరికిపోయిన ముఠా

- రేపల్లెలో నకిలీ మద్యం తయారీ
- ఈఎన్‌సీ దిగుమతి చేసుకుని.. ఇంట్లోనే ఫ్యాక్టరీ
- పట్టుకున్న ఎక్సైజ్ యంత్రాంగం





అనకాపల్లిలో పట్టుబడిన ముఠాతో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు



ఆఫీసర్స్ చాయిస్ ముద్రతో తయారు చేసిన మూతలు

అమరావతి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): కాస్త ధర ఎక్కువైనా మంచి మందే తాగుదామని ఆఫీసర్స్ చాయిస్ కొంటే.. అందులో ఉండేది చీప్ లిక్కర్. డైరెక్టర్స్ స్పెషల్‌లోనూ ఆ చీపే! ఖాళీ సీసాలు కొనేసి.. బ్రాండెడ్ లేబుల్ అతికించేసి.. వాటిలో చీప్ లిక్కర్ నింపేసి.. మందుబాబులను దోచుకుంటున్న అనకాపల్లి ముఠా గుట్టు రట్టయ్యింది. రేపల్లెలో ఓ ముఠా ఏకంగా ఇంట్లోనే మద్యం ఫ్యాక్టరీ పెట్టేసింది. ముంబై నుంచి ఈఎన్‌సీ దిగుమతి చేసుకుని నకిలీ మద్యం తయారుచేసి అమ్మేస్తోంది. ఎక్సైజ్ పోలీసుల దాడుల్లో ఈ రెండు ముఠాల గుట్టు బయటపడింది. వీటి వెనుక ఉన్న వ్యక్తుల గురించి ఆరా తీస్తున్నట్టు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కె.వెంకటేశ్వరరావు శుక్రవారం మీడియాకు తెలిపారు.

ఎలా చేస్తున్నారు...

ఇంపీరియల్ బ్లూ, ఆఫీసర్స్ చాయిస్ ఖాళీ సీసాలను సేకరించి వాటిలో చీప్ లిక్కర్ నింపుతున్నారు. చీప్ లిక్కర్ సీసా ధర రూ.50 కాగా.. దానిని బ్రాండెడ్ సీసాల్లో పోసి రెట్టింపు ధరకు అమ్ముతున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఆ బ్రాండ్ల సీసాల మూతలనే తయారు చేస్తున్నారు. లక్షల సంఖ్యలో మూతలు తయారుచేసి ఒక రాకెట్ తరహాలో దీన్ని నడుపుతున్నారు. ఈ మద్యాన్ని ఇటీవల వీరఘట్టంలో పట్టుకున్నారు. దాని తీగ లాగితే డొంక కదిలింది. ఈమేరకు అనకాపల్లి పరిధిలోని యలమంచిలిలో దాడులు చేయగా 60వేల మూతలు దొరికాయి. ఈ మూతలను హైదరాబాద్ నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తేలింది. దీనివల్ల మందుబాబులే కాదు.. ఎక్సైజ్ శాఖ కూడా నష్టపోతోంది. ఖరీదైన మద్యం అమ్మకాల వచ్చే ఎక్సైజ్ డ్యూటీని కోల్పోతోంది. తక్కువ రకం మద్యాన్ని ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న మందుబాబులు ఆర్థికంగాను, ఆరోగ్యపరంగాను నష్టపోతున్నారు. ఈ ముఠాపై ఎక్సైజ్ యంత్రాంగం, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు దాడులు చేసి అనంత్, గంజి శ్రీనివాస్, చల్లా చంద్రశేఖరరెడ్డి, ఓడేపల్లి సూర్యనారాయణ, కె.నాగరాజు తదితరులు అరెస్టు చేశారు.

ఇల్లే.. మద్యం తయారీ కేంద్రం

గుంటూరు జిల్లా రేపల్లెలో పరిధిలోని గాదెవారిపాలెంలో ఇంటినే మద్యం తయారీ కేంద్రంగా మార్చేశారు. మద్యం తయారీకి ఉపయోగించే ఈఎన్‌ఏ (ఆల్కహాల్)ను ముంబై నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. ఆ ఈఎన్‌ఏకు రంగు, ఇతర పదార్థాలు కలిపి మద్యాన్ని తయారు చేసి స్థానికంగా మత్స్యకారులు, రోజు కూలీలకు విక్రయిస్తున్నారు. 200 లీటర్ల సామర్థ్యం ఉండే డ్రమ్ముల్లో ఈ మద్యాన్ని నింపి విక్రయిస్తున్నారు. ఐదు డ్రమ్ముల మద్యం తయారీకి రూ.4లక్షలు ఖర్చుచేసి.. దానిని రూ.16లక్షలకు అమ్ముతున్నారు. శ్రీలక్ష్మి రోడ్‌వేస్ అనే రవాణా సంస్థ ద్వారా ఈఎన్‌ఏను దిగుమతులు చేసుకుంటున్నట్టు విచారణలో తేలింది. భారీ డిస్టిలరీల్లో మద్యం నాణ్యతను ఒకటికి రెండు సార్లు పరీక్షిస్తారు. ఇక్కడ అటువంటివేమీ ఉండవు. ఈ నకిలీ మద్యం తాగితే ప్రాణాలకే ప్రమాదం.

అక్రమాలను అరికడతాం: ఈడీ వెంకటేశ్వరరావు

మద్యం అక్రమాలను పూర్తిస్థాయిలో అరికడతామని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. అనకాపల్లిలో నకిలీ మూతల తయారీలో ఎవరెవరు ఉన్నారనేదానిపై విచారణ చేస్తున్నామన్నారు. రేపల్లెలో ఈఎన్‌ఏ దిగుమతి చేస్తున్న రవాణా సంస్థను పట్టుకున్నామని, దాని వెనుక ఎవరున్నారో ఆరా తీస్తున్నామని తెలిపారు. వీటితో సంబంధం ఉన్న మద్యం షాపులలైసెన్సులు రద్దుచేస్తామని చెప్పారు.

ఏం చూసి అప్పు ఇవ్వాలి!

- రుణం ఇస్తే తిరిగి ఎలా చెల్లిస్తారు..
- ప్రోత్సాహకాలు చెల్లించేందుకు రుణమేంటి
- ఏపీఐఐసీకి బ్యాంకర్లు మొండిచెయ్యి

అమరావతి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): 'అభివృద్ధి కార్యక్రమాలకైతే రుణం ఇస్తాం. ఒకవేళ రుణం ఇచ్చినా ఎలా తీరుస్తారు? ప్రోత్సాహకాల కోసమైతే రుణం ఇవ్వలేం' అని ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల కల్పన సంస్థ(ఏపీఐఐసీ)కి బ్యాంకులు తెగేసి చెప్పాయి. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు పెట్టిన సంస్థలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను చెల్లించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం నిధుల కొరతతో సతమతమవుతుండటంతో రూ.2 వేల కోట్లను రుణంగా తీసుకోవాలని ఏపీఐఐసీని ఆదేశించింది. దీంతో ఏపీఐఐసీ తక్కువ వడ్డీకి రుణాలిచ్చే బ్యాంకులతో సంప్రదింపులు ప్రారంభించింది. ఏపీఐఐసీలాంటి పెద్ద సంస్థ రుణం కోసం తమను ఆశ్రయించడంతో బ్యాంకులు ఎగిరి గంతేశాయి. ఆగమేఘాలపై బ్యాంకు ఉన్నతాధికారులు ఏపీఐఐసీ అధికారులతో సమావేశమయ్యారు. అయితే.. పారిశ్రామిక ప్రోత్సాహకాల చెల్లింపుల నిమిత్తం తమకు రూ.2 వేల కోట్ల రుణం కావాలని ఏపీఐఐసీ కోరడంతో బ్యాంకులు విస్తుపోయాయి. ప్రోత్సాహకాల చెల్లింపునకు రుణం ఇస్తే, ఏ విధంగా తిరిగి చెల్లిస్తారన్న సందేహాన్ని వ్యక్తం చేశాయి. దీనికి ఏపీఐఐసీ అధికారులు.. తమ వద్ద రూ.4 వేల కోట్ల విలువైన భూములు ఉన్నాయని, వాటిని చూసి రుణం ఇవ్వాలని కోరారు. కానీ.. ఇటీవల పరిశ్రమలకు ఇచ్చిన ఆ భూముల విలువను పరిశీలిస్తే.. ఎక్కడా కోటి రూపాయలకు ఎకరా భూమి ఇచ్చినట్లు కన్పించడం లేదు. పారిశ్రామిక అభివృద్ధి కోసం పరిశ్రమలకు ప్రోత్సాహక ధరలకు భుములను ప్రభుత్వం కేటాయిస్తోంది. అనంతపురంలో ఏర్పాటు చేస్తున్న 'కియ' కార్ల తయారీ సంస్థ నుంచి మల్లవల్లిలోని పరిశ్రమల వరకు లక్షల్లోనే భూములు కేటాయించారు. ఈ లెక్కన ఏపీఐఐసీ దగ్గర ఉన్న భూముల విలువను మదింపు చేస్తే వాటి విలువ భారీగా పడిపోతుంది. అందువల్ల ఈ భూములను చూసి రుణం ఇవ్వడం కుదరదు' అని తెగేసి చెప్పారు. దీంతో ఏపీఐఐసీ అధికారులు కంగుతిన్నారు. అయినా... పట్టువదలకుండా రుణం కోసం బ్యాంకర్లతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారు. కాగా.. కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు ఏపీఐఐసీకి రుణం ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయని ఏపీఐఐసీ చైర్మన్ పి. కృష్ణయ్య 'ఆంధ్రజ్యోతి'తో చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వ చర్య...

రాజ్యాంగ వ్యతిరేకం



- ఏపీ స్థానికత కలిగిన... విద్యుత్ ఉద్యోగుల రిలీవ్ ఉత్తర్వులు కొట్టివేత
- అన్ని ప్రయోజనాలూ పునరుద్ధరించాలి: హైకోర్టు

హైదరాబాద్, అమరావతి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వ చర్యలపై సుదీర్ఘంగా న్యాయపోరాటం చేస్తున్న ఏపీ స్థానికత కలిగిన విద్యుత్ ఉద్యోగులకు ఎట్టకేలకు హైకోర్టులో ఊరట లభించింది. ఏపీ స్థానికత కారణంగా తెలంగాణ విద్యుత్ సంస్థల(ట్రాన్స్‌కో, జెన్‌కో) నుంచి 1,253 మంది ఉద్యోగులను రిలీవ్ చేయడాన్ని హైకోర్టు తప్పు పట్టింది. ఈ చర్య రాజ్యాంగ వ్యతిరేకమని శుక్రవారం తేల్చి చెప్పింది. ఉద్యోగులను రిలీవ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను కొట్టివేసింది. ఏపీ స్థానికత కారణంగా ఉద్యోగులను రిలీవ్ చేయడాన్ని సవాల్ చేస్తూ పలువురు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యాన్ని విచారించిన డివిజన్ బెంచ్, జనాభా నిష్పత్తి ప్రకారం రిలీవ్ చేసిన ఉద్యోగులకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు జీతభత్యాలు చెల్లించాలని గతంలో మధ్యంతర ఆదేశాలు జారీచేసింది. ఈ ఆదేశాలపై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిని విచారించిన సుప్రీంకోర్టు తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు తెలంగాణ సంస్థలే జీతభత్యాలు చెల్లించాలని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌ని తిరిగి పంపడంతో జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి, జస్టిస్ ఎమ్మెస్కే జైస్వాల్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం తుది ఆదేశాలు జారీచేసింది.

తీర్పులోని ముఖ్యాంశాలు

- ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన కమిటీ...కోర్టు ఉత్తర్వులు ఇచ్చిన తేదీ నుంచి నాలుగు నెలల్లో ప్రక్రియ పూర్తి చేయాలి.
- ఉద్యోగుల కేటాయింపులు పూర్తయ్యేంత మిగిలిన ఉద్యోగులతో సమానంగా విధులకు అనుమతించాలి.
- నిలిపి వేసిన ఇంక్రిమెంట్లు, ఆర్జిత సెలవులను నగదుగా మార్చుకోవడం తదితర సర్వీసు ప్రయోజనాలను తక్షణమే పునరుద్ధరించాలి. ప్రమోషన్లు, ఇతర అలవెన్సులు కల్పించాలి.
- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల మేరకు ఏపీ విద్యుత్ సంస్థలు చెల్లించిన జీతభత్యాలు, ఇతర అలవెన్సులను కోర్టు ఉత్తర్వులు ఇచ్చిన తేదీ నుంచి 3 నెలల్లో తిరిగి చెల్లించాలి.

గాంధీ జీవితం యువతకు పాఠం

- సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ చలమేశ్వర్
- అట్టహాసంగా విజ్ఞాన్ మహోత్సవ్



విజ్ఞాన మహోత్సవ్‌ను ప్రారంభిస్తున్న జస్టిస్ చలమేశ్వర్

గుంటూరు, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న అశాంతి అనే సమస్యకు గాంధీజీ జీవితమే అద్భుతమైన పరిష్కారమని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ప్రారంభమైన విజ్ఞాన్ మహోత్సవ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. నేటి యువత మహాత్మా గాంధీ జీవితాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జాతిపితకు అనుగుణంగా జీవనశైలిని మార్చుకుంటే ప్రపంచంలోని చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి డాక్టర్లు, ఇంజనీర్లుగా ఎదిగితే సరిపోదని సమాజాన్ని నడిపించగల శక్తిమంతులుగా తయారు కావాలన్నారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం కులపతి డాక్టర్ కె రామ్మూర్తి నాయుడు, వీసీ డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, మహోత్సవ్ కన్వీనర్ డాక్టర్ విధుకాంప్రుత్, విజ్ఞాన్ విద్యాసంస్థల ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ. 1.6 కోట్ల రుణాలను ఎస్‌బీఐ సీజీఎం పల్వేశన్ చేతులమీదుగా అందజేశారు. అంతకు ముందు గుంటూరులోనే జరిగిన నాగార్జున ఎడ్యుకేషనల్ సొసైటీ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు విశిష్ఠ అతిథిగా హాజరైన జస్టిస్ జాస్తి చలమేశ్వర్.. సమాజానికి అక్కరకు రాని చదువులు వ్యర్థమని అన్నారు. మన విద్యా వ్యవస్థలో ప్రమాణాలు పెరగాలని ఆయన సూచించారు. ఉన్నత విద్య కోసం విదేశాల నుంచి విద్యార్థులు ఇక్కడకు వచ్చే స్థాయికి భారత్ ఎదగాలని ఆకాంక్షించారు.

'నాగార్జున' క్రమశిక్షణతో ఎదిగింది: కోడెల

కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ కోడెల శివప్రసాద్‌రావు మాట్లాడుతూ ఈ 50 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో క్రమశిక్షణ, నైపుణ్యంతో 50 సంవత్సరాల ప్రయాణంలో నాగార్జున ఎడ్యుకేషనల్ సొసైటీ ఎంతో ఎత్తుకు ఎదిగిందని అన్నారు.

లోకం తీరు




జమిలి ఎన్నికల కన్నా ముందు అతనితో చెలిమి అవసరం అనుకుంటా సార్!

ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
హైదరాబాద్	12.8	32.7
అనంతపురం	13.2	32.4
విజయవాడ	15.4	33.2
విశాఖపట్నం	15.6	32.0
నెల్లూరు	20.0	34.5

పెరిగిన చలి

విశాఖపట్నం, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత కొనసాగుతోంది. ముఖ్యంగా తెలంగాణలో అనేకచోట్ల తీవ్రమైన చలిగాలులు వీస్తున్నాయి. కొద్దిరోజులుగా మధ్య భారతంలో ఉన్న అధిక పీడనం తెలుగు రాష్ట్రాల వరకు విస్తరించడంతో చలి పెరిగింది. ఉత్తరాది నుంచి వీస్తున్న చలిగాలులు తెలంగాణ మీదుగా రాయలసీమ వరకు విస్తరించాయి. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే నాలుగు నుంచి ఎనిమిది డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. శుక్రవారం విశాఖ ఏజెన్సీలోని లంబసింగిలో 4, చింతపల్లిలో 5, ఆదిలాబాద్‌లో ఆరు డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో రెండు, మూడు రోజుల వరకు చలితీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఇంకా రెండు రాష్ట్రాల్లో పొడి వాతావరణం కొనసాగుతుందని వెల్లడించారు.



ఉగ్రవాదులకు మద్దతిచ్చే పార్టీలను ఈసీ రద్దు చేయాలి

ఉగ్రవాదులు, తీవ్రవాదులకు మద్దతు పలుకుతున్న రాజకీయ పార్టీలను ఎన్నికల కమిషన్ రద్దు చేయాలి. ఆయా పార్టీల నేతలను జైల్లో పెట్టాలి. ఉగ్ర/తీవ్రవాదం అణచివేతకు మోదీ ప్రపంచ దేశాలను ఏకతాటిపైకి తెస్తున్నారు. హైదరాబాద్‌లోని పాతబస్తీలోని ఐఎస్‌ఐ ఉగ్రవాద అడ్డాలపై పోలీసులు ఉక్కుపాదం మోపాలి.

- కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ

శ్రీవారి సర్వదర్శనానికి 6గంటలు

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దాదాపు 60వేల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. సర్వదర్శనానికి సుమారు 6గంటలు, దివ్యదర్శనానికి 2గంటలు పడుతోంది. ఆదివారం సేవలకు సంబంధించి విజయాబ్యాంకులో శనివారం లాటరీ ద్వారా జారీచేసే టికెట్లు.. సుప్రభాతం: 50, కల్యాణోత్సవం:80, డోలోత్సవం:25 ఉన్నాయి. ఆన్‌లైన్‌లో రూ.300 టిక్కెట్లు పొందడానికి www.ttdsevaonline.comలో సంప్రదించాలి.

- ఆంధ్రజ్యోతి, తిరుమల



నొప్పి బిళ్లలతో ఆడ సంతానానికి హాని!

లండన్, ఫిబ్రవరి 2: గర్భిణులు నొప్పి నివారణకు, జ్వరానికి బ్రూఫెన్ ఔషధం వాడితే పుట్టబోయేది ఆడపిల్ల అయితే, ఆమె పెద్దయ్యాక సంతానోత్పత్తి సమస్యను ఎదుర్కొనే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. గర్భంతో ఉన్న మహిళలు తొలి 24 వారాల్లో ఈ ఔషధం తీసుకుంటే, అండాలు పెరగడానికి దోహదపడే జీవాణువులను బ్రూఫెన్ హరిస్తుందని ఫ్రాన్స్‌కు చెందిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ మెడికల్ రీసెర్చ్ పరిశోధకులు తెలిపారు.

రోజుకు 6 గంటలు నిలబడితే బరువు తగ్గుతారు!

వాషింగ్టన్, ఫిబ్రవరి 2: గంటల తరబడి కూర్చుని పనిచేస్తే ఊబకాయం వస్తోంది. దాంతో మధుమేహం, హృద్రోగాలు చుట్టుముడుతున్నాయ్. బరువు ఒక్కటి తగ్గితే ఈ రోగాలన్నీ దూరమవుతాయి అనుకుంటాం. మరి బరువు తగ్గాలంటే జిమ్‌లో చెమటలు కక్కాలి.. తిండి మానేయాలి.. కానీ, అంత కష్టపడాల్సిన అవసరం లేదంటున్నారు అమెరికాలోని మయో క్లినిక్ శాస్త్రవేత్తలు. రోజుకు 6 గంటలు నిలబడితే చాలు.. బరువు తగ్గిపోతారని భరోసా ఇస్తున్నారు. 1,184 మందిని పరీక్షించగా 60 శాతం మంది ఆశాజనక రీతిలో బరువు తగ్గారని చెబుతున్నారు.

జగన్‌కు పదవీ దాహం

▸ మాజీ ఎంపీ చింతా

నెల్లూరు (సిటీ), ఫిబ్రవరి 2 : ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి సీఎం పదవీ దాహం తప్ప రాష్ట్ర ప్రజల ప్రయోజనాలపై ధ్యాసేలేదని తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ విమర్శించారు. నెల్లూరులో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ పట్ల జగన్ వైఖరి తెలపాలని డిమాండ్ చేశారు.

10,11 తేదీల్లో జాతీయ నాస్తిక మేళా

మంగళగిరి రూరల్, ఫిబ్రవరి 2 : గుంటూరుజిల్లా మంగళగిరి మండలం నిడమర్రులోని చార్వాక ఆశ్రమంలో ఈ నెల 10, 11 తేదీల్లో 26వ జాతీయ నాస్తిక మేళా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర కార్యదర్శి మోతుకూరి అరుణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం చార్వాక ఆశ్రమంలో కరపత్రాలను విడుదల చేశారు.

తండ్రికి కనువిప్పు కోసం..

తాను బలయింది!



▸ అతనితో తాగుడు మాన్పించేందుకు చనిపోతున్నానని కుమార్తె బెదిరింపు

▸ ఎలుకలమందు తిని,వికటించడంతో తిరుపతిలో 15ఏళ్ల బాలిక దుర్మరణం

తిరుపతి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): మద్యం అలవాటు మానుకోకపోతే, చనిపోతానని తండ్రిని బెదిరించింది. దానికోసమని కొద్దిగా ఎలుకలమందు తిన్నది. అది వికటించడంతో, మూడురోజులు మృత్యువుతో పోరాడి శుక్రవారం కన్నుమూసింది. ఇంట్లో తండ్రిపై మద్యం వ్యతిరేక ఉద్యమం మొదలుపెట్టి, సమాజాన్నీ కదిలించే స్థాయికి చేరుకొన్న భార్గవి (15) పోరాటం, చివరకు విషాదాంతంగా ముగిసింది. కుటుంబసభ్యుల కథనం ప్రకారం, చిత్తూరుజిల్లా తిరుపతి రూరల్ మండలం రజక కాలనీకి చెందిన సరస్వతి, శ్రీనివాస్ దంపతుల కుమార్తె భార్గవి. సరస్వతి స్విమ్స్ ఆస్పత్రిలో స్వీపర్‌గా పనిచేస్తుండగా, శ్రీనివాస్ ఫొటోగ్రాఫర్. తాగుడుకు బానిసయి, తరచూ భార్యతో గొడవపడేవాడు. ఇదంతా చూస్తూ, పెరిగిన భార్గవి మద్యం అంటే ద్వేషం పెంచుకుంది. మద్యం మానాలని తండ్రికి పదేపదే నచ్చచెప్పే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో ఈ సమస్యపై 'ఐద్వా' అనే మహిళా సంఘం ప్రదర్శిస్తున్న వీధి నాటకాల్లో తానూ పాత్రధారి అయింది . సెలవుల్లో, ఖాళీ రోజుల్లో ఆ సంస్థ తరపున రాష్ట్రమంతా తిరిగి ప్రదర్శనలు ఇచ్చేది. గత నెల జనవరి 31వ తేదీన మరోసారి తండ్రికి భార్గవి విజ్ఞప్తి చేసింది. మద్యం మానుకోవాలని కోరింది. ఆయన ససేమిరా అనడంతో, భార్గవి బెదిరించడానికి ప్రయత్నించింది. 'నువ్వు తాగుడు మానతావా లేక నన్ను ఈ ఎలుకలమందు తిని చావమంటావా' అని నిలదీసింది. ఇంతలో అక్కడికొచ్చిన తల్లి.. భార్గవి చేతిలోని ఎలుకలమందుని లాగి, కింద పడేసింది. అయితే, బెదిరింపులో భాగంగా అప్పటికే కొంత ఎలుకలమందుని భార్గవి నోట్లో పెట్టుకొంది. ఆ మందు ప్రభావంతో కొద్దిగా తాను స్పృహ తప్పుతానని, దీంతో తన తండ్రి భయపడిపోయి, ఇకముందు తాగబోనని హామీ ఇస్తాడని అనుకొంది. అయితే, ఈ ఆలోచనే ఆమెను ఆపదలో పడేసింది. తాను మందు తిన్న విషయం వెంటనే చెప్పకపోడంతో, తల్లిదండ్రులూ సకాలంలో స్పందించలేకపోయారు. దీంతో భార్గవి తీవ్ర అనారోగ్యానికి గురయింది. మూడురోజులు స్విమ్స్‌లో చికిత్స అందించినా, లాభం లేకపోయింది. తనకుటుంబాన్ని విషాదంలో ముంచి, అర్ధంతరంగా చనిపోయింది.



వంగ రైతుకు బెంగ.. కేజీ 65 పైసలు

మార్కెట్‌లో వంకాయలను 15 కేజీలు రూ. 10కి కూడా కొనడం లేదు. అంటే కిలోకు 65 పైసలన్నమాట! దీంతో ఖర్చులు భరించి కోయించి మరీ తోటలకు దూరంగా రోడ్లపక్కన పారబోస్తున్నారు. పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు కూడా పాత రాజానగరంలో ఐదెకరాల్లో వంగ సాగు చేసి నష్టపోయారు.

- బుట్టాయగూడెం

బెజవాడలో పోస్టల్ సర్కిల్ కార్యాలయం

బొబ్బిలి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): విజయవాడలో కొత్త పోస్టల్ సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్(సీపీఎన్‌జే) కె. బాలసుబ్రమణ్యన్ తెలిపారు. శుక్రవారం విజయనగరం జిల్లా బొబ్బిలిలో ఆయన మాట్లాడుతూ తపాలా బీమా పథకాలను గ్రామీణులకు చేరు వ చేస్తామన్నారు.

ఆన్‌లైన్‌లో ఆర్జిత సేవా టికెట్లు

▸ టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్

తిరుమల, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): మే నెలకు సంబంధించి మొత్తం 61,858 శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. వీటిలో ఆన్‌లైన్ డిప్ ద్వారా సుప్రభాతం-8,013, తోమాల-150, అర్చన-150, అష్టదళపాదపద్మారాధన-300, నిజపాద దర్శ నం- 2,300 వంతున 10,913 టికెట్లు అందుబాటులో ఉన్నాయని టీటీడీఈఓ సింఘాల్ శుక్రవారం వెల్లడించారు. సాధారణ కోటాలో విశేషపూజ-1,500, కల్యాణోత్సవం 11,625, ఊంజల్‌సేవ-3,100, ఆర్జితబ్రహ్మోత్సవం -6,665, వసంతోత్సవం-13,330, సహస్రదీపాలంకరణసేవ- 14,725 చొప్పున 50,945 సేవా టిక్కెట్లు ఉన్నట్లు వివరించారు.

కల్యాణ మండపాలకూ ఆన్‌లైన్ బుకింగ్

టీటీడీ కల్యాణ మండపాలకూ ఆన్‌లైన్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టామని ఈవో సింఘాల్ తెలిపారు. తొలిదశలో చిత్తూరు జిల్లాలోని 39 కల్యాణ మండపాలకు ఈ విధానాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. వచ్చే నెలలో అన్నింటినీ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని స్పష్టంచేశారు. అదే సమయంలో సమీప తపాల కార్యాలయాల్లో కరెంట్ బుకింగ్ చేసుకునే సదుపాయం కూడా కల్పించామని తెలిపారు.

మార్చి నుంచి సర్వదర్శనానికి టైమ్ స్లాట్



శ్రీవారి సర్వదర్శనానికి టైమ్ స్లాట్ విధానాన్ని మార్చి నెలాఖరులో అమలు చేస్తామని టీటీడీ ఈవో ఏకే సింఘాల్ తెలిపారు. నందకం విశ్రాంతి భవనం వద్ద ఇంజనీరింగ్ విభాగం సిద్ధం చేసిన నమూనా కౌంటర్‌ను శుక్రవారం ఉదయం సీవీఎస్వో రవికృష్ణ, సీఈ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ.. తిరుమల, తిరుపతిలో 90 టైమ్ స్లాట్ కేంద్రాలను ఎంపిక చేశామన్నారు. తిరుపతిలో.. బస్సులు, రైళ్ల ద్వారా వచ్చిన భక్తులకు అనుగుణంగా స్థలాలను గుర్తించామన్నారు. రద్దీ రోజుల్లోనూ ఐదు నిమిషాల్లో టోకెన్లను జారీచేసేలా కౌంటర్లను విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

నంది నాటకోత్సవాలు ప్రారంభం

తెనాలి టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలన చిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నంది నాటకోత్సవాలు-2017 తెనాలిలో జరగడం సువర్ణావకాశంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. గుంటూరుజిల్లా తెనాలిలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నంది నాటకోత్సవాలను.. రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ తదితరులతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఆలపాటి మాట్లాడుతూ.. నాటకాలు సమాజాన్ని చైతన్యపరుస్తాయని, భావి తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేందుకు దోహదం చేస్తాయని అన్నారు. గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ నాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ఏప్రిల్‌లో జిల్లాకు ఐదు చొప్పున అవార్డులు, రాష్ట్రస్థాయిలో రూ.లక్ష నగదు బహుమతితో పాటు కళాకారులకు ఉగాది పురస్కారాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

పోస్టుమార్టం చేయబోతే..

కదలాడిన ప్రాణం!

▸ రోడ్డు ప్రమాదంలో చనిపోయాడని జీజీహెచ్‌లోని మార్చురీకి విద్యార్థి

▸ బొటనవేలి కదలికతో అప్రమత్తం

▸ ఐసీయూకి తరలించి తిరిగి చికిత్స



ఉల్లి రమేశ్

దుర్గి, ఫిబ్రవరి 2: రోడ్డు ప్రమాదంలో చనిపోయాడనుకొని ఓ విద్యార్థి పోస్టుమార్టానికి ఏర్పాట్లు చేస్తుండగా, అతని ప్రాణం కదలాడింది. కాలి బొటనవేలిలో చలనం కనిపించడంతో, హుటాహుటిన ఆ బాలుడిని ఐసీయూకి తరలించారు. వైద్యులను విస్మయపరిచిన ఈ ఘటన శుక్రవారం గుంటూరు నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చోటుచేసుకొంది. వైద్యవర్గాల కథనంప్రకారం, గత బుధవారం గుంటూరుజిల్లా దుర్గిలో ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ఉల్లి రమేశ్ అనే ఇంటర్ విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. మూడురోజులుగా గుంటూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో అతనికి చికిత్స అందిస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున రమేశ్ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం కోసం జీజీహెచ్‌లోని మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం కోసం ఏర్పాట్లు చేశారు. చివరిసారిగా తమ బాబును చూద్దామని మార్చురీ గదిలోకి వెళ్లిన తల్లిదండ్రులకు, రమేశ్‌లో చలనం కనిపించింది. అతని కాలు, చేతుల్లో కదలిక ఉన్నట్టు గుర్తించిన వైద్యులు.. తిరిగి ఐసీయూకి చేర్చి వైద్యం ప్రారంభించారు. రమేశ్ ఇంకా కోమాలోనే ఉన్నాడని వైద్యవర్గాలు తెలిపాయి.

శ్రీవారి హుండీలో చోరీ

తిరుమల, ఫిబ్రవరి 2: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలోని హుండీలో చోరీకి పాల్పడిన యువకుడిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. చెన్నైలోని అన్నానగర్‌కు చెందిన ఆర్.భాస్కర్ (33) శుక్రవారం ఉదయం 10.30 గంటలకు తిరుమల ఆలయంలోకి వచ్చాడు. శ్రీవారి దర్శనానంతరం హుండీలో కానుకలు వేస్తున్నట్టు నటిస్తూ రూ.10 వేల నగదు అపహరించాడు. సీసీ కెమెరాల్లో ఈ దృశ్యాలను చూసిన విజిలెన్స్ సిబ్బంది అతణ్ని అదుపులోకి తీసుకుని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. భాస్కర్‌ను అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు వన్‌టౌన్ ఎస్‌ఐ సంజీవకుమార్ తెలిపారు. నిందితుడి నుంచి చోరీ సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.

దక్షిణాదికి ప్రాధాన్యం ఇవ్వండి: డీవీఆర్‌పీఎస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి2(ఆంధ్రజ్యోతి): దేశపురోభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న దక్షిణాది ప్రాంతాలకు ప్రాధాన్యం కల్పించాలని కోరుతూ దక్షిణ వింధ్య రాష్ట్ర పోరాట సమతి(డీవీఆర్‌పీఎస్) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కోరింది. పన్నుల చెల్లింపులో దక్షిణాది రాష్ట్రాల వాటా ఎక్కువ ఉన్నా, అవి ఆ ప్రాంతం అభివృద్ధికి పూర్తిస్థాయిలో ఉపయోగించడంలేదని సమితి ప్రధానంగా పేర్కొంది. దానితోపాటు గంగా-కావేరి నదుల అనుసంధానం, బకింగ్‌హామ్ కాల్వ పునరుద్ధరణ, ఉత్తరాది తరహాలో ఎక్స్‌ప్రెస్ హైవేలు, రైల్వే లైన్ల నిర్మాణం, సుప్రీం కోర్టు బెంచ్ దక్షిణాది రాష్ట్రాల్లో ఏర్పాటు, గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులైన ఎనర్జీ రిసోర్స్‌ల వినియోగ వాటా వంటి అయిదు అంశాలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేసింది.

ఆనంకు అరెస్టు వారెంట్ ?

నెల్లూరు (సిటీ), ఫిబ్రవరి 2 : మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఆనం వివేకానందరెడ్డికి హైదరాబాద్ నాంపల్లి కోర్టు అరెస్టు వారెంట్‌ను జారీ చేసినట్లు తెలిసింది. వైసీపీ ఎమ్మెల్యే రోజాపై గతంలో వివేకానందరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఆ వ్యాఖ్యలు తన పరువుకు భంగం వాటిల్లేలా ఉన్నాయంటూ ఆయనపై ఆమె పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఈ విచారణలకు వివేకానందరెడ్డి హాజరు కాకపోవడంతో అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు తెలిసింది.

ఉప ఎన్నికల సందేశం

రాజస్థాన్, పశ్చిమబెంగాల్‌లోని ఐదుస్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ ఒక్కటి కూడా దక్కించుకోలేకపోయింది. పశ్చిమబెంగాల్ సంగతి అటుంచితే, ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు పోతున్న రాజస్థాన్‌లో ఫలితాలు ఇలా రావడం బీజేపీకి అశనిపాతం. రెండు లోక్‌సభ స్థానాలను, ఒక అసెంబ్లీ స్థానాన్ని నెగ్గుకురావడం కాంగ్రెస్‌కు అమితోత్సాహాన్ని ఇచ్చింది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో పాతికస్థానాల్లో ఒక్కటి సాధించలేని కాంగ్రెస్ ఈ ఉపఎన్నికల్లో విజయాన్ని పొందడం మంచిరోజులకు సంకేతంగా భావిస్తున్నది. బీజేపీ ఓటమికి స్థానిక సమస్యలు, రాజపుత్రుల తాత్కాలిక ఆగ్రహమే కారణం తప్ప కాంగ్రెస్ జోరుకు సంకేతాలు కావని అంటున్న వారు కూడా ఉన్నారు.

రాజస్థాన్‌లో ఈ రెండు లోక్‌సభ స్థానాలు, ఒక అసెంబ్లీ స్థానమూ మూడు దిక్కుల్లో ఉన్నాయి. దాదాపు 17 అసెంబ్లీస్థానాల పరిధిలో ప్రజల మనోస్థితిని ఇవి తెలియచెబుతున్నాయి. మూడు చోట్లా బీజేపీ అభ్యర్థులు భారీ తేడాతో ఓడిపోయారు. అందువల్ల ఇది రాష్ట్రం మొత్తం నెలకొన్న బీజేపీ వ్యతిరేక వాతావరణానికి సంకేతమని కొందరి వాదన. ఇక, ఈ ఎన్నికల్లో బీజేపీ ఓటమికి ప్రధాన కారణంగా కొందరు రాజపుత్రుల ఆగ్రహాన్ని చూపుతున్నారు. పద్మావత్ విషయంలో వసుంధర ప్రభుత్వం వ్యవహారశైలిమీద మిగతా దేశానికి ఏ అభిప్రాయం ఉన్నప్పటికీ, ఆమె తమ పక్షాన నిలబడలేదన్నదే అక్కడి రాజపుత్రుల భావన. అయితే, మూడుచోట్లా అది ఒక్కటే కారణం కాదేమో. రాష్ట్రంలో ఇటీవలి కాలంలో మతోన్మాద శక్తులు రెచ్చిపోయిన ఘటనలు అనేకం జరిగాయి. రజసమండ్‌లో 'లవ్‌జిహాద్' హత్య, దేశాన్ని కుదిపేసిన పాడిరైతు పెహ్లూఖాన్ హత్య, 'పద్మావత్' వివాదంపై కర్ణిసేన ఆగడాలు వరుసగా జరుగుతూ వచ్చాయి. వీటికితోడుగా రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉన్నందున వసుంధర ప్రభుత్వానికి తమ నిరసన తెలియచేయడానికి వారు ఈ ఎన్నికలను అవకాశంగా తీసుకున్నారు. పెహ్లూఖాన్ ఘటన జరిగిన అల్వార్‌లో ముస్లిం జనాభా అధికంగా ఉన్నప్పటికీ, మిగతావారు కూడా కాంగ్రెస్‌కు పెద్ద సంఖ్యలో ఓటువేశారు. ముస్లింలకు వ్యతిరేకంగా సామాజిక మీడియాలో ప్రచారాలు సాగించడం, బీజేపీ ఎమ్మెల్యేలు, నాయకులు వారిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేయడం వంటి విన్యాసాలు యథాప్రకారం సాగినప్పటికీ, అవేమీ ఈమారు పెద్దగా పనిచేయలేదు. అల్వార్ నగరంలో ఖుద్దు బీజేపీ ఓటర్లుగా ఉన్న వ్యాపారులు తిరుగుబాటుకు బీజేపీ తమను జీఎస్టీ ద్వారా తేరుకోలేనంత దెబ్బతీసిందన్న ఆగ్రహం కారణం. అజ్మీర్‌లో ఈ మారు కాంగ్రెస్ రాజపుత్రులను, బీజేపీ జాట్లను ఆకర్షించేందుకు ప్రయత్నించింది. బీజేపీకి ఓటువేయకూడదన్న అజ్మీర్ రాజపుత్రుల నిర్ణయానికి సీనియర్ నాయకుడు జస్వంత్ సింగ్‌ను పార్టీనుంచి సస్పెండ్ చేయడం నుంచి, పద్మావత్ చిత్రం విడుదలను ప్రభుత్వం నిలుపలేకపోయిందన్న కోపం వరకూ పలు అంశాలున్నాయి. ముఖ్యంగా, రాజపుత్ర వీరుడిగా, జాట్లనుంచి తమను రక్షించే ధీరుడిగా రాజపుత్రులంతా కీర్తించే ఆనంద్‌పాల్ అనే ఓ గ్యాంగ్‌స్టర్‌ను గత ఏడాది జులైలో కాల్చిపారేయడం, ముందు ఏడాదిలో మరో గ్యాంగ్‌స్టర్ చతుర్‌సింగ్‌ను ఎన్‌కౌంటర్ చేయడంతో వసుంధర ప్రభుత్వం రాజపుత్రుల పక్షాన కాక, జాట్లకు అనుకూలంగా ఉన్నదన్న భావన పెంచింది. కాంగ్రెస్ ఈ మారు బ్రాహ్మణ అభ్యర్థిని నిలబెట్టి, అజ్మీర్‌లో సంఖ్యాబలం బాగా ఉన్న రాజపుత్రులు, బ్రాహ్మణులు, ముస్లింలు, గుజ్జర్ల ఓట్లను కొల్లగొట్టగలిగింది. గుజ్జర్లు తమ రిజర్వేషన్ల పోరాటంతో దీర్ఘకాలం రాష్ట్రాన్ని కుదిపేసినా, వసుంధర ప్రభుత్వం ఈ విషయంలో ఓ ప్రయత్నం చేసినా, సుప్రీంకోర్టు స్టేతో కోటా దక్కకుండా పోయిన గుజ్జర్లు గుర్రుగా ఉన్నారు. వారి ఆగ్రహం ప్రభావంతో బీజేపీ అసెంబ్లీస్థానాన్ని కూడా కోల్పోవలసి వచ్చింది.

పశ్చిమబెంగాల్ మమత కంచుకోట అని ఉప ఎన్నికలు మరోమారు తేల్చేశాయి. పంచాయతీ ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో ఈ ఫలితాలు మమతకు మంచివార్త. అయితే, దశాబ్దాలపాటు రాష్ట్రాన్ని ఏలిన సీపీఎంకు ఈ ఫలితాలు పెద్ద కుదుపు. ఓ సందేశాన్ని కూడా ఇచ్చాయి. ఈ ఉప ఎన్నికల్లో లెఫ్ట్‌ఫ్రంట్ మూడోస్థానానికి, కాంగ్రెస్ నాలుగోస్థానానికి జారిపోయి, రాష్ట్రంలో వేళ్లూనడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్న బీజేపీ రెండోస్థానంలోకి ఎగబాకింది. సీపీఎం-కాంగ్రెస్ కలిసిపోటీ చేస్తే మమతను తప్పించలేకున్నా కనీసం సమీప ప్రత్యర్థిగా ఉండగలిగేవన్నది ఈ ఎన్నికలు ఇచ్చిన సందేశం. కాంగ్రెస్‌తో చేతులు కలపకూడదన్న ఇటీవలి సీపీఎం నిర్ణయం బీజేపీకే మేలు చేకూర్చనుందని విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఈ ఫలితాలతో పార్టీపై ఒత్తిడి పెరగవచ్చు. రాజస్థాన్, పశ్చిమబెంగాల్ ఉప ఎన్నికల ఫలితాలు రెండు చోట్లా బీజేపీకి కొన్ని హెచ్చరికలు చేశాయి. రాజస్థాన్ ఫలితాలు వసుంధరకు ముకుతాడు వేసేందుకు ఉపకరిస్తాయే తప్ప, ఆమెను కాదనగలిగే స్థితిలో పార్టీ లేదు. రైతుల శ్రేయస్సు విషయంలో ఆమె శ్రద్ధ తీసుకుంటే, ఏడాది చివరినాటి అసెంబ్లీ ఎన్నికల్లోగా రాజపుత్రుల్లోనూ, వ్యాపారుల్లోనూ ఉన్న ఆగ్రహం కూడా చల్లారి బీజేపీ తిరిగి అధికారంలోకి రాగలిగే అవకాశాలున్నాయి. ఈ ఫలితాలతో కాంగ్రెస్‌కు మరింత స్పష్టత వచ్చింది. ఇంతకాలం తిరుగులేదనుకున్న వృద్ధనేత అశోక్ గెహ్లాట్ కాక, అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి యువనేత సచిన్‌పైలట్ సారథ్యం వహించి, ప్రజల దీవెనలందితే ముఖ్యమంత్రి కూడా కావచ్చు.

నేతన్నను ఆదుకోండి!

జనవాక్యం

దేశంలోని కుటీర పరిశ్రమల్లో ప్రధానమైనది చేనేత పరిశ్రమ. ఈ రంగం ప్రతి ఏటా 700కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉంది. అయినా పాలకుల నిర్లక్ష్యానికి గురవుతున్నది. భారత రాజ్యాంగం అధికరణం 40లో 'కుటీర పరిశ్రమల రక్షణ, పరిరక్షణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత' అని నిర్దేశించబడింది. దీనిని స్వాతంత్ర్యం సిద్ధించిన వెంటనే నెహ్రూ నాయకత్వంలో ఏర్పాటైన కేంద్ర ప్రభుత్వ సంఘం 'కుటీర పరిశ్రమలలో వాడే ముడిసరుకులపై ఎలాంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్ను పోటు ఉండరాదు' అని సిఫార్సు చేసింది. అయినా కేంద్ర పాలకులు ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. ఇప్పటి ప్రభుత్వం చేనేత రంగంపై శాతం జీ.ఎస్.టిని విధించింది. దీని ప్రభావంతో దేశంలో చేనేత రంగంలో 2శాతం ఉపాధి పడిపోయింది. కార్మికులు ఆత్మహత్యలు, ఆకలి చావుల బారిన పడుతున్నారు. కుటీర పరిశ్రమల వల్ల వాతావరణ సమతుల్యాన్ని కాపాడుకోవచ్చు. విద్యుత్ వాడకంలో మిగులు సాధించవచ్చు. దేశీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవచ్చు. వలసలు నివారించవచ్చు. ఇన్ని ప్రయోజనాలు ఉన్నా పాలకులు ఎందుకు అశ్రద్ధ చేస్తున్నారో అర్థం కాదు. ఇప్పటికైనా పాలకులు కుటీర పరిశ్రమలు, ముఖ్యంగా చేనేత పరిశ్రమపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకుని, కార్మికులను కాపాడాలి.

– పడవల లక్ష్మణ స్వామి
ప్రధాన కార్యదర్శి, ఏ.పి. వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

గోండ్వానా స్వాప్నికుడు

■ రామచంద్ర గుహ



గతానుగతం

మన దేశంలో ఇంకా పరిణతి సంతరించుకోని ఒక సాహిత్య ప్రక్రియ జీవితచరిత్ర. మన భారతీయులకు జీవించివున్నవారిని ఎలా పొగడాలో తెలుసుగానీ, కీర్తిశేషులైన వారి గురించి నిశిత వివేచనతో ఎలా రాయాలో తెలియదు కదా. మహామహులైన మన జాతీయ నాయకుల గురించి ఉన్న పుస్తకాల సంఖ్య తక్కువేమీకాదు. అయితే సాహిత్యంగా, వైదుష్య రచనలుగా పరిగణించడానికి అర్హమైనవి వాటిలో చాలా తక్కువగా మాత్రమే ఉన్నాయి. గోఖలే గురించి బి.ఆర్.నందా, సర్దార్ పటేల్ గురించి రాజ్‌మోహన్ గాంధీ, రాధాకృష్ణన్ గురించి గోపాల్ రాసిన జీవిత చరిత్రలు అటువంటి అరుదైన ఉత్కృష్ట రచనలు

ఉత్తమ జీవిత చరిత్రలలోటు కేవలం రాజకీయరంగానికి మాత్రమే పరిమితమైనదికాదు. మన సాహితీవేత్తలు, సాంస్కృతిక ప్రముఖుల విషయంలో కూడా సరైన జీవితచరిత్రలు లేవు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన కన్నడ సాహిత్యకుడు శివరామ కారంత్, బెంగాలీ రచయిత్రి మహాశ్వేతాదేవి, అంతర్జాతీయంగా ప్రముఖుడైన సంగీత వేత్త రవిశంకర్‌ల సమగ్ర జీవితచరిత్రలను చదవాలని నేను ఎంతగానో అభిలషిస్తున్నాను. అయితే అవేవీ? ఈ నిరుత్సాహకర పరిస్థితిలో ఎట్టకేలకు ఒక కదలిక కన్పిస్తోంది. నాకు తెలిసన నలుగురు యువ రచయితలు జీవితచరిత్రల రచనకు ఉపక్రమించారు. వారి కృషి ఆంగ్లంలో జరుగుతోంది. నేను ఇటీవల హిందీలో ఒక ఆసక్తికరమైన జీవితచరిత్రను చదివాను. సీనియర్ జర్నలిస్టు సుదీప్ ఠాకూర్ ఆ జీవిత చరిత్ర కర్త. ఆయన కథానాయకుడు ఆదివాసీ క్రియాశీలి లాల్ శ్యామ్ షా. గోండ్వానా ప్రాంతీయుడైన షా 1919లో ఒక గిరిజన కులీన కుటుంబంలో జన్మించారు. అపార భూవసతి ఉన్న షా ఒక జమిందారుగా జీవితాంతం బతకవచ్చు. అయితే ఆయన తన జీవితాన్ని తన ఆత్మబంధువులైన ఆదివాసీల సంక్షేమసాధనకు అంకితం చేశారు. ఆదివాసీ మహాసభ అధ్యక్షుడుగా అడవులు, అటవీ భూములపై ఆదివాసుల హక్కుల పరిరక్షణకు ఆయన అంకితమయ్యారు ఆదివాసీల చారిత్రక సాంస్కృతిక వ్యక్తిత్వాన్ని గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు. మధ్య భారతదేశంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఆ ప్రాంత గిరిజనులందరూ ఆయన్ని అమితంగా అభిమానిస్తారు. స్వాతంత్ర్యానంతరం ఏ రాజకీయ పార్టీలో చేరకూడదని, ఇండిపెండెంట్‌గానే ఉండాలని ఆయన నిర్ణయించుకున్నారు.



మధ్యభారతదేశ ఆదివాసీ నాయకుడు లాల్ శ్యామ్ షా (1919–88) భావుకుడు, క్రియాశీలి. 1980వ దశకంలో స్ఫూర్తిదాయక 'జంగల్ బాచావో, మానవ్ బచావో' ఉద్యమంలో ఆయన క్రియాశీలంగా వ్యవహరించారు. గాంధేయవాది బాబా ఆమ్టేతో కలిసి ఇంద్రావతి నదిపై ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాడారు.

ఆదివాసీల హక్కుల కోసం, వారిని నిర్వాసితులను చేస్తున్న వివిధ 'అభివృద్ధి' ప్రాజెక్టులకు వ్యతిరేకంగా సహజ వనరుల పరిరక్షణకు లాల్ శ్యామ్ షా కృషి విషయమై సుదీప్ ప్రత్యేక శ్రద్ధాసక్తులు చూపారు. ఆదివాసులు అత్యధిక సంఖ్యలో ఉండే ప్రాంతాలతో ప్రత్యేక 'గోండ్వానా' రాష్ట్రం ఏర్పాటుకై జరిగిన ఉద్యమంలో శ్యామ్ షా కీలకపాత్ర వహించారు. ఇరుగు పొరుగున ఉన్న ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాలలోని ఆదివాసుల ప్రాంతాలన్నిటినీ కలిపి గోండ్వానా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయించాలని షా కలలుగన్నారు.

లాల్ శ్యామ్ షా భావుకుడు, క్రియాశీలి. ఆదివాసుల అవస్థల పట్ల పరిపూర్ణ అవగాహన ఉన్న నాయకుడు. రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్లు ఆదివాసుల హక్కుల పరిరక్షకులుగా వ్యవహరించాలని రాజ్యాంగం నిర్దేశించినా, ఆ ఉన్నత పదవులను అధిష్ఠిస్తున్న వారు తమ ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం లేదని, అమాయక అడవి బిడ్డలను పెత్తందారుల దయాదాక్షిణ్యాలకు వదిలివేస్తున్నారని లాల్ శ్యామ్ షా పదేపదే విమర్శించేవారు.

1960 అక్టోబర్‌లో రాయిపూర్ (ఇప్పుడు ఛత్తీస్‌గఢ్ రాజధాని)లో లాల్ శ్యామ్‌షా, జవహర్‌లాల్ నెహ్రూల మధ్య జరిగిన సమావేశం గురించి సుదీప్ చాలా వివరంగా రాశారు. ఏఐసిసి సమావేశానికి హాజరవడానికి నెహ్రూ రాయిపూర్‌కు వచ్చిన సందర్భమది. ఆదివాసుల సమస్యలను నేరుగా ప్రధానమంత్రి దృష్టికి తీసుకువెళ్ళాలని షా భావించారు. ఆయన నిర్వహించిన పాదయాత్రలో వేలాది ఆదివాసీలు పాల్గొన్నారు. ఏఐసిసి సమావేశం జరుగుతున్న ప్రదేశానికి ఒక మైలు దూరంలో ఆదివాసులు బస చేశారు. ప్రత్యేక గోండ్వానా రాష్ట్రం ఏర్పాటు, ఆదివాసీల ఆర్థిక హక్కులను కాపాడే విధానాల రూపకల్పన మొదలైన తమ డిమాండ్లను నెహ్రూకు నివేదించాలని వారు సంకల్పించారు. నెహ్రూకు స్వయంగా ఆదివాసులతో మాట్లాడాలని షా ఆకాంక్షించారు. అయితే కాంగ్రెస్ నాయకులు నెహ్రూను ఏఐసిసి సమావేశానికి మాత్రమే పరిమితం చేశారు. దీంతో లాల్ శ్యామ్ షా తానే స్వయంగా నెహ్రూ ఉన్న చోటుకువెళ్ళి తన సహచర ఆదివాసీ ప్రజలు ఎంతోమంది చాలా దూరం నుంచి మీతో మాట్లాడడానికి వచ్చారని చెప్పారు. ఆదివాసులను కలవడానికి నెహ్రూ అంగీకరించారు. భద్రతా ఏర్పాట్లను ఉపేక్షించి ఆదివాసులను కలవడానికి స్వయంగా వారి వద్దకు వెళ్ళారు. వారు చెప్పింది విని అన్ని డిమాండ్లను పరిశీలిస్తామని నెహ్రూ హామీ ఇచ్చారు.


1962లో లాల్ శ్యామ్ షా చాందా (ఇప్పుడు చంద్రాపూర్, మహారాష్ట్రలో ఉన్నది) నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అయితే రెండు సంవత్సరాలు గూడా గడవక ముందే ఆయన లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. తూర్పు పాకిస్థాన్ కాందిశీకులకు మధ్య భారతదేశ అడవుల్లో పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల నిరసనగా ఆయన లోక్‌సభ నుంచి నిష్క్రమించారు. ఆదివాసీల హక్కులు, డిమాండ్ల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఆ నిర్ణయం మరో తార్కాణమని ఆయన అన్నారు. ఆదివాసులను తమ సొంత ప్రాంతాల్లోనే శరణార్థులుగా చేస్తున్నారని లోక్‌సభ స్పీకర్‌కు సమర్పించిన రాజీనామా లేఖలో షా విమర్శించారు. ఆదివాసుల భూములు, అడవులను బయట ప్రాంతాల నుంచి వచ్చిన వారికి అప్పగిస్తున్నారని, ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. ఆదివాసులకు వారి వారి మాతృభాషల్లో విద్యా బోధన జరగడం లేదని షా విమర్శించారు.

1960వ దశకం ద్వితీయార్థంలో నెహ్రూ కుమార్తె ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయ్యారు. 1975 జూన్‌లో ఆమె అత్యవసర పరిస్థితిని విధించారు. లాల్ శ్యామ్ షా ఏ రాజకీయ పార్టీలోనూ సభ్యుడుగా లేనప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన్ని కూడా అరెస్ట్ చేసింది. ఒక సంవత్సరం పాటు పూర్తిగా ఆయన జైలులోనే ఉన్నారు. పాలకులు ఎంతగా వేధింపులకు గురిచేసినప్పటికీ షా తన పోరాటపథాన్ని విడనాడలేదు. 1980వ దశకంలో 'జంగల్ బచావో, మానవ్ బచావో' అనే నినాదంతో జరిగిన ఒక స్ఫూర్తిదాయక ఉద్యమంలో షా చాలా క్రియాశీలంగా వ్యవహరించారు. ఆదివాసీ హక్కుల కోసం జరిగిన ఉద్యమమది. జల్, జంగల్, జమీన్ (నీరు, అడవి, భూమి)పై ఆదివాసుల హక్కులకు పూర్తి రక్షణ ఉండాలని ఉద్యమకారులు డిమాండ్ చేశారు. ఆదివాసీప్రాంతాల ఆర్థికవ్యవస్థలకు ఆ మూడు వనరులూ మూడు మూలస్తంభాలు. బయటి ప్రాంతాలవారూ దోపిడీ చేస్తున్నది కూడా ఆ మూడు సహజ వనరులే కావడంతో జల్, జంగల్, జమీన్ ఉద్యమం ప్రజ్వరిల్లింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇంద్రావతి నదిపై పలు ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకున్నప్పుడు లాల్ శ్యామ్ షా తీవ్రంగా వ్యతిరేకించారు. వందలాది ఎకరాల విస్తీర్ణంలోని అడవులను ముంపునకు గురి చేసి వేలాది ఆదివాసులను నిర్వాసితులను చేసే ఆ ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా లాల్ శ్యామ్ షా ప్రముఖ గాంధేయవాది బాబా ఆమ్టేతో కలిసి షా ఉద్యమించారు. ఆ విధ్వంసకారక ప్రాజెక్టులలో కనీసం రెండిటి నిర్మాణాన్ని నిలిపి వేయించడంలో ఆయన సఫలమయ్యారు. తుది క్షణం వరకూ ఆదివాసుల సంక్షేమం కోసం పోరాడుతూనే లాల్ శ్యామ్ షా 1988 మార్చిలో మరణించారు.

మధ్య భారతదేశ ఆదివాసీల వాణి, అంతరాత్మ లాల్ శ్యామ్ షా. ఆయన తరచు 'లాల్ శ్యామ్ షా, ఆదివాసి' అని సంతకం చేసేవారని సుదీప్ వెల్లడించారు తన సొంత ప్రజల పట్ల ఆయన సంపూర్ణ సంఘీభావానికి అదొక నిదర్శనమని సుదీప్ పేర్కొన్నారు. నేటి నేతల వలే ఆయన తన సొంత ప్రయోజనాల కోసం రాజకీయ అధికారానికి పోరాడలేదు. తనకు ఆత్మబంధువులైన ఆదివాసీల ఆత్మ గౌరవ పరిరక్షణ కోసమే ఆయన రాజకీయ పోరాటాలు చేశారని సుదీప్ అన్నారు.

(వ్యాసకర్త చరిత్రకారుడు)

మద్దతు ధరల మాయ!



లోక్‌సభలో 2018–19 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ, భారత రైతాంగాన్ని మరొకసారి వంచించే ప్రయత్నం చేశారు. ఈ సంవత్సరం రబీ పంట కాలం లోనే పలు పంటలకు ఉత్పత్తి వ్యయానికి 50శాతం కలిపి కనీస మద్దతు ధరలను యిప్పటికే ప్రకటించామని, ఇంకనూ ప్రకటించవలసిన పంటలకు యిదే సూత్రాన్ని అనుసరించి మద్దతు ధరలను నిర్ణయిస్తామని మంత్రి మహాశయుడు ప్రకటించారు. ఇంతకంటే మోసం మరొకటి ఉండదు. దేశ వ్యాప్తంగా కోట్లాది రైతులకు సరైన ధరలు లభించడం లేదు. సన్నకారు, చిన్నకారు రైతులు, కౌలు రైతులకు సంస్థాగత రుణాలూ అందడం లేదు. దీనికితోడు చీడపీడలతోసహా, వాతావరణంలో సంభవిస్తున్న పెనుమార్పుల కారణంగా దేశంలో ఏటా లక్షలాది రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. ఫలితంగా వారు వ్యవసాయాన్ని వదిలివేసి జీవనోపాధికి ఇతర రంగాలను ఆశ్రయిస్తున్నారు. గత రెండు దశాబ్దాల కాలంలో 3లక్షల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో యూపీఏ ప్రభుత్వం డా.ఎమ్.ఎస్. స్వామినాథన్ నేతృత్వంలో రైతు కమీషన్ నేర్పాటు చేసింది. రైతులు పండించే పంటల మొత్తం ఉత్పత్తి వ్యయానికి అదనంగా 50 శాతం కలిపి (సి2+50%) కనీస మద్దతు ధరలను నిర్ణయించాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసింది. ఈ సిఫారసును అమలు చేస్తామని 2014 సార్వత్రిక ఎన్నికలలో నరేంద్ర మోదీ పలు సభలలో ప్రకటించారు. అంతేగాక బీజేపీ తన ఎన్నికల ప్రణాళికలో ఈ విషయమై స్పష్టంగా హామీ ఇచ్చింది. మోదీ ప్రభుత్వం ఈ హామీని అమలు పరచడానికి ప్రయత్నం చేయలేదు. చేయకపోగా వ్యవసాయ ధరల నిర్ణాయక సంఘం పంటలకు మద్దతు ధరలను రికమండ్ చేయు సందర్భంలో, పంటల ఉత్పత్తి వ్యయానికి కొంత అదనంగా లాభాన్ని కలపాలనే మార్గదర్శక సూత్రమేదీ తమవద్ద లేదని పేర్కొంది. స్వామినాథన్ కమిషన్ సూచించినట్లుగా ఉత్పత్తి వ్యయానికి 50శాతం కలిపి మద్దతు ధరలను నిర్ణయిస్తే మార్కెట్లు సంక్షోభంలో పడతాయని సుప్రీం కోర్టుకు అఫిడవిట్ సమర్పించి ఉంది.

దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో గత రెండేళ్లుగా దుర్భిక్షం సంభవించింది. ఇదిలావుంటే మోదీ ప్రభుత్వం అకస్మాత్తుగా చేపట్టిన పెద్ద నోట్ల రద్దు, ప్రవేశపెట్టిన వస్తు సేవల పన్ను (జీఎస్టీ)తో అనేకపంటలకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల కంటే కూడా, చాలా తక్కువగా ధరలు లభించి రైతాంగం తీవ్రంగా నష్టాలపాలైంది. పంటల ఉత్పత్తి వ్యయంపైన స్వామినాథన్ కమీషన్ సూచించిన విధంగా 50శాతం అదనంగా కలిపి మద్దతు ధరను నిర్ణయించాలని, అంతకంటే తక్కువ ధరలకు అమ్మడానికి వీలు లేకుండా రైతులకు హక్కును కలిగిస్తూ ఒక చట్టాన్ని తీసుకురావాలని దేశ వ్యాప్తంగా అనేక రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. కానీ కేంద్రప్రభుత్వం పట్టించుకోలేదు. ఇటీవల గుజరాత్ శాసనసభకు జరిగిన ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాల్లో రైతులు కాంగ్రెస్ అభ్యర్థులను పెద్దసంఖ్యలో గెలిపించడం ద్వారా తమ నిరసనను వ్యక్తం చేశారు. వ్యవసాయరంగం పట్ల, రైతాంగం పట్ల తాను అనుసరిస్తూ వున్న తప్పుడు విధానాలు రైతాంగంలో ఆగ్రహం కలగడానికి దారితీస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకున్నది. అయినా కేంద్రప్రభుత్వం తాను చేసిన వాగ్దానాలను అమలుపరిచే బదులు మోసపు మాటలతో రైతాంగాన్ని వంచించి, వారిలో పెల్లుబుకుతున్న ఆగ్రహావేశాలను చల్లబరిచేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగమే పార్లమెంటులో జైట్లీ గారి కనీస మద్దతు ధరల ప్రకటన.

రాజస్థాన్ ఉపఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించిన నేపథ్యంలో మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగం, రైతుల పట్ల తన వైఖరిని పునఃసమీక్షించుకోవాలి. పంటల ఉత్పత్తి వ్యయానికి 50శాతం అదనపు ధర మొదలైన స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి. ఇది జరిగినప్పుడే వ్యవసాయ రంగంలో నెలకొన్న సంక్షోభం తొలగుతుంది.

ఇప్పుడు ఎన్.డి.ఎ ప్రభుత్వం చెబుతున్న ఉత్పత్తి వ్యయం (ఎ2+ఎఫ్ఎల్) కుటుంబ సభ్యుల శ్రమతో సహా వ్యయం పైన, 50శాతం ఇప్పటికే యిస్తున్నామని, చెబుతున్న దానిలో పసలేదు.

వాస్తవానికి ఎ2+ఎఫ్ఎల్ సూత్రాన్ని (కూలీలకు వేతనాలు, ఎద్దులు/యంత్ర పరికరాలకు బాడుగ ఖర్చులు, ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల ఖర్చులు, భూమిశిస్తు, నీటి తీరువా, బ్యాంకు ఋణాలపై వడ్డీ మున్నగునవి ఎ2 గానూ, కుటుంబ సభ్యుల శ్రమ ఎఫ్.ఎల్ గాను లెక్కించవలసి వుంటుంది) అనుసరిస్తే మోదీ గారి ప్రభుత్వంలో కన్నా మన్మోహన్ సింగ్ ప్రభుత్వం లోనే ఎక్కువ ధరలు లభించాయని విశదమవుతుంది.

20 పంటలలో 17 పంటల విషయంలో యూపీఏ–2 ప్రభుత్వ హయంలో కన్నా చాలా తక్కువ ధరలు లభించాయి. స్వామినాథన్ కమిషన్ కాకుండా రమేష్ చంద్ కమిటీ కూడా భూమి కౌలు ధరతోపాటు యాజమాన్యపు ఖర్చు కొరకు మరొక 10శాతం కలపాలని సిఫారసు చేసి వున్న వాస్తవాన్ని మరువరాదు. పంట ఉత్పత్తి వ్యయానికి సి2+50%. సూత్రాన్ని ఎందువలన ప్రామాణికంగా తీసుకోవాలో స్వామినాథన్ కమిషన్ విశదీకరించింది. అయినా అరుణ్ జైట్లీ ఇట్టి ప్రకటన పార్లమెంట్‌లో చేయడం గర్హనీయం. గత ఖరీఫ్ సీజన్‌లో కనీస మద్దతు ధరలకన్నా తక్కువ ధరలకు రైతులు అనేక పంటలను అమ్ముకోవలసి రావడం వల్ల దాదాపు రూ.32,702 కోట్ల మేరకు నష్టపోయారని అంచనాలు తెలుపు తున్నాయి.

మోదీగారు వాగ్దానం చేసినట్లు సి2+50% ధరలతో పోలిస్తే రైతాంగానికి దాదాపు 2లక్షల కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. రానున్న సంవత్సరంలో వ్యవసాయ రంగానికి రూ.11లక్షల కోట్ల ఋణ వితరణ చేయనున్నట్లు, ఆర్థికమంత్రి ప్రకటించారు. గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర బడ్జెట్లలో లక్షలకోట్ల రూపాయల చొప్పున వ్యవసాయ ఋణాల కేటాయింపులు పెరిగినప్పటికీ సన్నకారు, చిన్నకారు రైతులకు, కౌలు రైతులకు పెద్దగా ప్రయోజనం చేకూరలేదన్నది యథార్థం. సన్నకారు, చిన్నకారు రైతుల్లో 44% మంది, కౌలు రైతుల్లో 90 శాతం మంది ప్రైవేట్ ఋణాలపైనే ఆధారపడవలసి వస్తూవున్న పరిస్థితి వుంది. ఈ రైతుల ఋణ అవసరాల పట్ల బ్యాంకులు తమ దృక్పథాన్ని మార్చుకొని ఖచ్చితంగా పంట ఋణాలను ఇచ్చి తీరాలన్న మార్గదర్శక సూత్రాలను పంపడంతోపాటు అవి ఖచ్చితంగా అమలయ్యే విధంగా పర్యవేక్షణ జరిగినప్పుడే చిన్న రైతులకు, కౌలు రైతులకు ఉపశమనం చేకూరుతుంది.

మోదీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బియ్యం, గోధుమల ప్రొక్యూర్‌మెంట్‌ను 25%నకు పరిమితం చేయడంతోపాటు కొన్ని పంటలకు రాష్ట్రప్రభుత్వాలు బోనస్ యివ్వడానికి వీల్లేదని ఆంక్షలుపెట్టిన పర్యవసానంగా రైతాంగానికి చాలా నష్టం చేకూరుతుంది. కానీ గుజరాత్‌లో రైతాంగంలో వీస్తున్న వ్యతిరేక పవనాలను తట్టుకోవడం కొరకు, పత్తి పంటకు కేంద్రం బోనస్‌ను ప్రకటించింది.

2015–16లో ఆహార ధాన్యాలు, కూరగాయల ధరల స్థిరీకరణ కొరకు వ్యవసాయ మంత్రిత్వ శాఖ రూ.660 కోట్లు కేటాయించింది. 2016–17లో ఈ ఫండ్, కన్స్యూమర్ ఎఫైర్స్ మంత్రిత్వ శాఖకు తరలించబడింది. రైతులకు సహాయం చేయడానికి బదులు, ధరల తగ్గింపు కొరకు ఈ నిధులు ఉపయోగపడ్డాయి.

తాజాగా బీజేపీ అధికారంలో వున్న రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికలలో భారీ మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థులు విజయాన్ని సాధించడం గమనార్హం. మోదీ ప్రభుత్వం ఇప్పటికైనా వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని వ్యవసాయ రంగం పట్ల, అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటున్న రైతాంగం పట్ల తన వైఖరిని పునఃసమీక్షించుకోవాలి. పంటల ఉత్పత్తి వ్యయానికి (సి2+50%) 50శాతం అదనపు ధరతోపాటు, పలు ముఖ్యమైన రికమండేషన్స్‌ను అమలుచేసేదానికి ప్రయత్నించాలి. ఇది జరిగినప్పుడే వ్యవసాయ రంగంలో నెలకొన్న సంక్షోభం తొలగుతుంది. రైతుల ఆదాయాలు రెట్టింపు అవుతాయి. సమాజంలో ఇతర వర్గాలలోని ప్రజలకు వలే రైతాంగం కూడా కొంతమేరకు సుఖ సంతోషాలతో మనగలుగుతుంది.

■ వడ్డే శోభనాద్రీశ్వరరావు
మాజీ మంత్రి

ప్రతిభావంతుల జనని జేకేసీ!

గుంటూరు, ప్రకాశం జిల్లాల గ్రామీణ విద్యార్థుల సౌకర్యార్థం గుంటూరులోని కొందరు పెద్దలు సమావేశమై ఆచార్య నాగార్జునుని పేర 1967లో నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటి ఏర్పాటు చేశారు. ఈ సొసైటీ కింద పలు విద్యా సంస్థలను ఏర్పాటు చేయడం ప్రధాన లక్ష్యం. ఆ దిశగా మొట్టమొదటగా ఏర్పాటు చేసిన విద్యా సంస్థే జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి కళాశాల. కుప్పుస్వామి సామాజిక బాధ్యత కలిగిన గొప్ప భూస్వామి. గుంటూరు జిల్లా బోర్డు అధ్యక్ష్యునిగా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి పేరు గడించిన వ్యక్తి. కళాశాలకు ఆయన పేరు చేబ్రోలు హనుమయ్యగారు ప్రతిపాదించగా అందరూ ఏకగ్రీవంగా ఆమోదించి, 1968లో జేకేసీ కళాశాలను ప్రారంభించారు.

వ్యవస్థాపక అధ్యక్షులుగా జాగర్లమూడి చంద్రమౌళి, కార్యదర్శిగా ప్రముఖ శస్త్ర వైద్యులు డాక్టర్ కాసరనేని సదాశివ రావు, కోశాధికారిగా ప్రముఖ వ్యాపారవేత్త యర్రమనేని ప్రకాశరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పుర ప్రముఖులు చేబ్రోలు హనుమయ్య, రాయపాటి సాంబశివరావు, గోగినేని కనకయ్య, హాజీ సులేమాన్‌ఖాన్, గోల్డెన్ టుబాకో మంగళదాసు, మద్ది వెంకటరత్నం, నవభారత్ టుబాకో కంపెనీ ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు కళాశాల ప్రాభవానికి చేసిన కృషి అధ్యాపకులకు, విద్యార్థుకు ఒక మార్గదర్శకాన్నిచ్చింది.



జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి

జేకేసీ కళాశాలలో ఫలితాలు ఎప్పుడూ తొంబై శాతానికి తగ్గలేదు. ముఖ్యంగా బై.పి.సి నుంచి ప్రతి ఏటా ఇరవై మందికి తగ్గకుండా గుంటూరు మెడికల్ కాలేజీలో సీట్లు సంపాదించేవారు. యాజమాన్య పెద్దలు విద్యార్థుల్లో సామాజిక సేవా స్ఫూర్తిని నింపేవారు. ఆ స్ఫూర్తితోనే ఈ కళాశాలలో చదివిన డాక్టర్ పొదిలి ప్రసాద్ గుంటూరు జనరల్ హాస్పిటల్‌కు పదికోట్ల విరాళం ఇచ్చారు.

కార్యదర్శి దార్శనికత వల్ల అధ్యాపకుల నియామకం గొప్పగా జరిగింది. శాఖాధ్యక్షులుగా పేరూ అనుభవంవున్న వారిని ఇతర కళాశాలల నుంచి అధిక జీతాలు యిచ్చి ఆహ్వానించారు. మిగిలిన అధ్యాపకులను, ప్రతిభ, గ్రామీణ నేపథ్యం, విద్యార్థులపై ప్రేమ ప్రాతిపదికగా నిశితంగా పరిశీలించి నియమించారు. గ్రామీణ ప్రాంతాలవారు ఒళ్లుదాచుకోకుండా పని చేస్తారని సదాశివరావు నమ్మకం. ఈ ప్రయోగం గొప్ప ఫలితాలనిచ్చింది.

ప్రకాశరావు సహాయంతో డాక్టర్ సదాశివరావు యాజమాన్యాన్ని ఒప్పించి రోసయ్యను ప్రిన్సిపాల్‌గా నియమించారు. ఈ నిర్ణయమే కళాశాల భవిష్యత్ ప్రాభవానికి కారణమయింది. కొన్ని నిర్ణయాలు సంస్థల దశ దిశ మారుస్తాయని చెప్పడానికి ఇది ఒక గొప్ప ఉదాహరణ. రోసయ్య గారు ఆంధ్ర, ఆంగ్ల భాషలలో నిష్ణాతుడు. పాడుబడ్డ రబ్బరుఫ్యాక్టరీలో మొదలయిన కళాశాల క్లాసులు ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దాయి. తల్లి దండ్రులకు ఉపశమనం కలిగించాయి. ప్రతి ఒక్కరి ధ్యేయం విద్యార్థి అభివృద్ధే. అనుభవమున్న సీనియర్ అధ్యాపకుల వల్ల జూనియర్ లెక్చరర్లకు నైపుణ్యం పెంచుకునే అవకాశం కలిగింది ఈ ప్రక్రియ పిల్లలకు ఎంతో మేలు చేసింది. అందువల్ల ఫలితాలు ఎప్పుడూ తొంబై శాతానికి తగ్గలేదు. ముఖ్యంగా బై.పి.సి నుండి ప్రతి ఏటా ఇరవై మందికి తగ్గకుండా గుంటూరు మెడికల్ కాలేజీలో సీట్లు సంపాదించేవారు.

యాజమాన్య పెద్దలు విద్యార్థుల్లో సామాజిక సేవా స్ఫూర్తిని నింపేవారు. ఆ స్ఫూర్తితోనే ఈ కళాశాలలో చదివిన డాక్టర్ పొదిలి ప్రసాద్ గుంటూరు జనరల్ హాస్పిటల్‌కు పదికోట్ల విరాళం ఇచ్చారు. 2500 మంది విద్యార్థులలో వెయ్యి మంది బాలికలు నిర్భయంగా చదువుకుంటున్నారంటే అందుకు కళాశాల క్రమశిక్షణే కారణం.

విద్యార్థి దశలోనే అంతర్లీనమైన అభిరుచులను వెలికి తీసేందుకు సాహిత్య, సాంస్కృతిక, వ్యాయామ సమితులను అధ్యాపకుల, విద్యార్థుల సమన్వయంతో ఏర్పాటుచేసి తరచుగా ప్రదర్శించే అవకాశం పిల్లలకు కల్పించేవారు. గుర్రం జాషువా, విశ్వనాథ సత్యనారాయణ, కాళోజి నారాయణ రావు, దివాకర్ల వెంకటావధాని, నాయని కృష్ణకుమారి, దాశరథి సోదరులు, సి. నారాయణ రెడ్డి, నటరాజ రామకృష్ణ, నాజర్ లాంటి వివిధ రంగాలకు చెందిన ఎందరో ప్రముఖులు కళాశాల కార్యక్రమాలలో పాల్గొని విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమాల వల్ల లబ్ధిపొందిన విద్యార్థులలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పాపినేని శివశంకర్, ప్రముఖ సినీ దర్శకులు పోసాని కృష్ణమురళి, బోయపాటి శ్రీను లాంటివారున్నారు. జేకేసీ కళాశాల గ్రంథాలయం పరిశోధన గ్రంథాలకు నిలయమని ప్రసిద్ధి. అనేక ప్రామాణిక గ్రంథాలను సేకరించడంలో రోసయ్య పాత్ర ఎనలేనిది. సదాశివరావు సాహిత్య అభిరుచి కూడా ఈ పఠన మందిరానికి ఎంతో దోహదపడింది. విదార్థుల పఠన సమయం పెంచడానికి విశాలమైన వసతి సౌకర్యాలు కల్పించబడ్డాయి. పేద విద్యార్థుల సౌకర్యార్థమై యుజీసీ స్కీమ్ ప్రకారం అధిక సంఖ్యలో టెక్ట్స్ బుక్స్ సమకూర్చడం కూడా జరిగింది. పుస్తకం చదివే అలవాటును బలవంతంగా కాకుండా అభిరుచిగా మార్చి కొన్ని ప్రోత్సాహకాలను కూడా ఇస్తున్నారు. గ్రంథాలయానికి రోసయ్య పేరు పెట్టి కళాశాల తన ఔదార్యం ప్రకటించుకుంది.

గత యాభై ఏళ్ళలో ఎందరో ప్రతిభావంతుల్ని తయారు చేసింది ఈ చదువులతల్లి. వేల సంఖ్యలో డాక్టర్లు దేశవిదేశాల్లో స్థిరపడ్డారు. వందల్లో ఇంజినీర్లు, చార్టర్డ్ ఎకౌంటెంట్లు ఉద్యోగాల్లోనూ, ప్రైవేటు ప్రాక్టీషనర్స్‌గానూ స్థిరపడ్డారు. కొందరు రాజకీయాల్లో, మరికొందరు సామాజిక సేవలో రాణిస్తున్నారు. సినీరంగంలో కుడా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఒక దీపం పది దీపాలను వెలిగించినట్లు జేకేసీ కళాశాల పూర్వ విద్యార్థులు వివిధ ప్రాంతాల్లో పలు పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ, పీజీ కాలేజీలు, ఇంజినీరింగ్, ఫార్మసి, బీయడ్ కాలేజీలు స్థాపించి విలువలుతో కూడిన విద్యనందిస్తున్నారు.

■ పాతూరి కోటేశ్వరరావు

(జేకేసీ కళాశాల స్వర్ణోత్సవాల సందర్భంగా)

హోంగార్డుల ఆశలు ఫలించేనా?

పోలీసులతో సమానంగా శాంతిభద్రతల విధులు నిర్వహిస్తూ కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్రంలోని హోం గార్డులు తమ జీతాలు పెరిగే సమయం వచ్చేసిందని ఆశగా ఎదరు చూస్తున్నారు. దేశంలోని అనేక రాష్ట్రాలతోపాటు తెలంగాణ కూడా దేశ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశాలను అమలు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వానికి కూడా తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. పోలీసులతో సమానంగా బందోబస్తులో పాల్గొంటున్నా వారికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సదుపాయాలు లేవు, ఉద్యోగ భద్రత లేదు, ఆరోగ్య బీమా లేదు, కనీస వేతనాలు అందడంలేదు, ఎటుంటి అలవెన్సులూ లేవు. అయితే వారికి పని చేస్తారన్న గుర్తింపు మాత్రం ఉంది. ఆ గుర్తింపే తమకు మంచి చేస్తుందని భావిస్తున్నారు.

దేశంలో హోంగార్డుల పరిస్థితిని తెలుసుకున్న సుప్రీం కోర్టు 2015 మార్చి 11న, ఆ తరువాత 2016 మేలో ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం జీతం బేసిక్ రూ.16,400, డియర్‌నెస్ అలవెన్స్(డీఏ) రూ.2950, ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్ఆర్ఏ) రూ.2000, వాషింగ్ అలవెన్స్ రూ.100 మొత్తం 21,450 చెల్లించాలని ఆదేశించింది. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల ప్రకారం హోం గార్డులకు జీతాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ హోంగార్డ్ డీజీ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు గత ఏడాది లేఖలు రాశారు. దాంతో కొన్ని రాష్ట్రాలలో వేతనాలు పెంచారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం హోం గార్డులకు జీతాలు పెంచాలని గత ఏడాది నవంబర్ లో ఒడిషాలో హోం గార్డ్ కమాండెంట్ జనరల్ ప్రభుత్వానికి లేఖ రాశారు. హోం గార్డులకు డెయిలీ డ్యూటీ అలవెన్స్ రూ.675గా నెలకు జీతం 20,250కి పెంచుతూ జనవరి 31న తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతే కాకుండా ప్రతి సంవత్సరం వెయ్యి రూపాయల జీతం పెంపు, ట్రాఫిక్ విధులు నిర్వహించేవారికి కాలుష్య ప్రమాద అలవెన్స్ కింద పోలీస్ కానిస్టేబుల్స్‌కు ఇచ్చే మాదిరిగా 30 గౌరవవేతనం ఇస్తారు. మహిళా హోం గార్డులకు మహిళా పోలీసులకు మాదిరిగా ఇద్దరు పిల్లల వరకు ఆరు నెలల ప్రసూతి సెలవులు, పురుష హోం గార్డులకు పోలీసులకు మాదిరిగా 15రోజులు పితృత్వపు సెలవులు ఇస్తారు. అంతేకాకుండా హోం గార్డులకు రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణం, ఆరోగ్యబీమా సదుపాయం కల్పిస్తూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



ఏపీలో దాదాపు 15,363 మంది హోం గార్డులు ఉన్నారు. వారిలో 12,163 మంది శాంతిభద్రతల విభాగంలో, 3,200మంది విజిలెన్స్, అగ్నిమాపక విభాగం, ఆర్టీసీ, పురావస్తు, దేవాలయాలు తదితర విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారు. 2013 డిసెంబర్ వరకు వీరికి రోజుకు రూ.200 ఇచ్చేవారు. 2014 జనవరి నుంచి దానిని రూ.300కు పెంచారు. 2016 ఏప్రిల్ 1 నుంచి రూ.400లకు పెంచారు. వాషింగ్ అలవెన్స్‌ని రూ.1000 నుంచి రూ.1500లకు పెంచారు. ప్రస్తుతం నెలకు రూ.12 వేలతో విధులు నిర్వహిస్తున్నారు. ఆరోగ్యం బాగోకగానీ, అత్యవసర పని ఉండి ఒక్క రోజు రాకపోయినా జీతం కట్ చేస్తారు. ఇంత దయనీయంగా వీరు బతుకుతున్నారు. ఈ నేపథ్యంలో హోంగార్డుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని గతంలోకూడా వారి జీతాలపెంపు అంశం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులతో చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం జీఓ జారీ చేయడంతో ఇక్కడి హోం గార్డులు తమకు సానుకూలంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆశగా ఎదురు చూస్తున్నారు. వారి ఆశలు ఫలించాలని ఆశిద్దాం.

■ శిరందాసు నాగార్జున

రాష్ట్రానికి శాంసంగ్!

- గ్లోబల్ ఈ-కామర్స్ సెంటర్ ఏర్పాటు
- ఓ స్కూలు నిర్మాణం.. వెయ్యిమంది దత్తత
- చంద్రబాబు విజన్‌ను బలంగా నమ్ముతా
- లోకేశ్‌కు వెల్లడించిన చీఫ్ డిజిటల్ ఆఫీసర్
- రైస్ పోర్టిఫికేషన్‌లో గేట్స్ సహకారం



శాంసంగ్ చీఫ్ డిజిటల్ ఆఫీసర్ కాల్ రామన్‌తో లోకేశ్

అమరావతి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి):రాష్ట్రానికి శాంసంగ్ సంస్థ రానుంది. గ్లోబల్ ఈ-కామర్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఆ సంస్థ చీఫ్ డిజిటల్ ఆఫీసర్ కాల్‌రామన్... రాష్ట్ర ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్‌కు ఈ విషయం చెప్పారు. అమెరికా పర్యటనలో ఉన్న లోకేశ్ శుక్రవారం సియాటిల్‌లో కాల్‌రామన్‌తో భేటీ అయ్యారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ఈ దిశగా సాధించిన పురోగతిని లోకేశ్ వివరించారు. దీనికి కాల్‌రామన్ స్పందిస్తూ... 'నేను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి పెద్ద అభిమానిని. చంద్రబాబు ఆలోచనల్ని, ఆయన విజన్‌ని బలంగా నమ్ముతాను. నేను అమెజాన్‌లో పనిచేస్తున్నప్పుడు హైదరాబాద్‌లో ఆ కంపెనీ ఏర్పాటుకు మూడురోజుల్లోనే అనుమతులిచ్చారు. ఇప్పుడక్కడ 30వేల ఉద్యోగాలు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌కు అన్నిరకాలుగా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నాను. మీరు మాటిస్తే దానికి కట్టుబడి ఉంటారనే నమ్మకం ఉంది. శాంసంగ్ వివిధ రంగాల్లో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాం. శాంసంగ్ గ్లోబల్ ఈ-కామర్స్ సెంటర్‌ను మీ రాష్ట్రంలో ఏర్పాటుచేస్తాం. స్వచ్ఛందంగా నేను పేద విద్యార్థుల చదువుకు సాయం చేస్తున్నాను. ఏపీలో ఒక స్కూల్ నిర్మిస్తాను. వెయ్యిమంది పేద విద్యార్థుల్ని దత్తత తీసుకుంటాను' అని ప్రకటించారు. మరోవైపు బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ డైరక్టర్ నిక్ ఆస్టిన్, ఇతర ప్రతినిధులతోనూ లోకేశ్ సమావేశమై డిజిటల్ వ్యవసాయంపై చర్చించారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని లోకేశ్ కోరారు. చిన్నారులలో పోషకాహార లేమితో వచ్చే ఆరోగ్య సమస్యలను పరిష్కరించేలా రైస్ పోర్టిఫికేషన్‌లో సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. గేట్స్ ప్రతినిధులు అందుకు సానుకూలత వ్యక్తం చేశారు. అమెజాన్ గ్లోబల్ పబ్లిక్ పాలీ ఉపాధ్యక్షుడు మైకేల్ పంక్‌తో కూడా లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలో క్లౌడ్ సెంటర్ల ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. అమెజాన్‌ను ఇండియాలో విస్తరించే ఆలోచన ఉంటే తమ రాష్ట్రంలో ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి మైకేల్ స్పందిస్తూ.. భారత్‌లో ఉన్న తమ బృందాన్ని ఆంధ్రప్రదేశ్‌కు పంపిస్తామన్నారు. వాషింగ్టన్ స్టేట్ ఇండియా ట్రేడ్ రిలేషన్స్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలోనూ పాల్గొన్న లోకేశ్... ఆ ప్రతినిధులను రాష్ట్రానికి ఆహ్వానించారు.

ఎన్ఆర్ఐలు.. బ్రాండ్ అంబాసిడర్లు

ఎన్ఆర్ఐలు రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ఎన్ఆర్ఐ టీడీపీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గడిచిన మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్ సాధించిన ప్రగతిని వివరించారు. ఎన్ఆర్ఐలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వబోతున్నామని, దీనికి అంతా సహకరించాలని లోకేశ్ కోరారు.

చిన్నారిని కబళిస్తున్న కాలేయ వ్యాధి

- లివర్ ఇవ్వడానికి ముందుకొచ్చిన తల్లి
- రూ.25 లక్షలు అవుతుందన్న వైద్యులు
- సాయం కోసం ఎదురుచూపులు



పిడుగురాళ్ల, ఫిబ్రవరి 2:బిడ్డకు ఏమైనా అయితే తల్లి ప్రాణం ఎంత విలవిల్లాడుతుందో అందరికీ తెలిసిందే. అలాంటిది కూతురుకి కాలేయ సమస్య అని తెలిస్తే నిద్ర కూడా పట్టదు. అలాంటి స్థితిలోనూ పాపను బతికించుకోవాలనే పట్టుదలతో తన లివర్ ఇవ్వడానికి సిద్ధపడిందో మాతృమూర్తి. వివరాల్లోకి వెళ్లితే.. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల ప్రజాశక్తి నగర్‌కు చెందిన కురెళ్ల శ్రీను, రాధిక దంపతులకు ముగ్గురు పిల్లలు. వారిలో 8ఏళ్ల రమ్యకు లివర్ పాడైనట్లు వైద్యులు గుర్తించారు. పుట్టుకతోనే ఈ సమస్య ఉన్నా ముందుగా తెలుసుకోలేకపోయారు. ఎవరైనా కాలేయం దానం చేస్తే పాప బతుకుతుందని వైద్యులు చెప్పడంతో రమ్య తల్లి ముందుకు వచ్చింది. ఇందులో రిస్క్ కూడా ఉందని హెచ్చరించినా ఆమె వెనుకాడ లేదు. అయితే ఆపరేషన్‌కు రూ.25 లక్షలకుపైగా ఖర్చువుతుందని చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. శ్రీను ఆటోలు రిపేర్లు చేస్తే, రాధిక ఇంటి దగ్గర కుట్టుమిషన్ కుడుతుంది. ఈ కొద్దిపాటి సంపాదనతోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ఇప్పటికే ఉన్న ఇంటిని అమ్మేసి రూ.3 లక్షలతో వివిధ పరీక్షలు చేయించారు. విజయవాడ మణిపాల్ ఆస్పత్రి వైద్యులు ఆపరేషన్ చేయడానికి రమ్యను బెంగళూరు తీసుకెళ్లాలని సూచిస్తున్నారు. సాయం కోసం ముఖ్యమంత్రి కార్యాలయానికి దరఖాస్తు చేసుకోగా రూ.10 లక్షలకు మించి రాదని చెప్పారని రమ్య తల్లి వాపోయారు. మరోవైపు చిన్నారి ఆరోగ్యం క్షీణిస్తోంది. త్వరగా శస్త్రచికిత్స చేయాలని వైద్యులు చెబుతున్నారు. ప్రభుత్వంతోపాటు దాతలు ఎవరైనా ఆదుకుని రమ్యను బతికించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. దాతలు సంప్రదించాల్సిన చిరునామా: కురెళ్ల శ్రీను, ప్రజాశక్తినగర్, పిడుగురాళ్ల, గుంటూరు జిల్లా. ఫోన్ నెంబరు 9701877186, యూనియన్ బ్యాంకు అకౌంట్ నెంబరు 609702010007085, ఐఎఫ్ఎస్‌సీ కోడ్: యూబీఐఎన్ 0560979.

చినరాజప్పకు అస్వస్థత



అమరావతి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి):ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అస్వస్థతకు గురయ్యారు. వెలగపూడిలోని సచివాలయంలో సీఎం సమక్షంలో శుక్రవారం జరిగిన వరుస సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. మొదట పార్టీ సమన్వయ సమావేశం, అనంతరం కేబినెట్ సమావేశానికి హాజరయ్యారు. సమావేశం మధ్యలో తల తిరుతోందని అక్కడి సిబ్బందికి చెప్పారు. వెంటనే విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరీక్షల అనంతరం ఆయనకు వెర్టిగో సమస్య ఉందని వైద్యులు నిర్ధారించారు. ఎక్కువ ప్రయాణాలు చేస్తే ఈ సమస్య వస్తుందని తెలిపారు. హోంమంత్రిగా బాధ్యతలుగా చేపట్టి తర్వాత ఆయన సుమారు 3.60లక్షల కిలోమీటర్లు ప్రయాణించారు. ఇది తెలుసుకున్న వైద్యులు... ప్రయాణాలు తగ్గించుకోవాలని, తప్పనిసరి అయితే రైల్లో వెళ్లాలని సూచించారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన చినరాజప్ప ప్రస్తుతం విజయవాడలోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

22న కియ పరిశ్రమకు సీఎం భూమిపూజ



స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

హిందూపురం, ఫిబ్రవరి 2: అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయనున్న దక్షిణ కొరియా కార్ల దిగ్గజం 'కియ' పరిశ్రమకు ఈ నెల 22న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భూమిపూజ చేయనున్నారు. కలెక్టర్ వీరపాండ్యన్, ఎస్పీ అశోక్‌కుమార్ శుక్రవారం పెనుకొండ మండలం అమ్మవారిపల్లి వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. కియా కార్లపరిశ్రమ చైర్మన్ రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు అంతర్జాతీయ స్థాయిలో ఉండేలా చూస్తున్నారు.

ఆరోగ్యశాఖలో కొత్త అల్లుళ్లు!

- రిటైర్ అయిన వారు విధుల్లోకి..?
- నిబంధనలకు అధికారుల తూట్లు
- హెచ్ఓడీలు, జిల్లాల అధికారులకు ఆదేశం

అమరావతి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి):ఆరోగ్యశాఖకు కొత్త అల్లుళ్ల రాబోతున్నారు. కోరిమరీ వారిని తీసుకొచ్చి పెద్ద విస్తరి వేసి ఉద్యోగాలు వడ్డించేందుకు ఉన్నతాధికారులు సిద్ధం అవుతున్నారు. ఈ కొత్త అల్లుళ్లంతా ఇప్పటికే ఆరోగ్య శాఖలో పనిచేసి రిటైర్ అయిపోయిన వారు కావడం గమనార్హం. ప్రస్తుతం ఆరోగ్యశాఖను వైద్యుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. దీంతో గ్రామీణస్థాయిలో వైద్యసేవలు పడకేసు న్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి వైద్యుల పదవీ విరమణ వయస్సు 60 నుంచి 63 ఏళ్లకు పెంచారు. 2017 జూన్ నుంచి ఈ నిబంధన అమలులోకి వచ్చింది. పీజీ పూర్తి చేసిన వైద్యులకు మాత్రమే ఇది వర్తిస్తుంది. ఫలితంగా వివిధ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న ఎంబీబీఎస్ వైద్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు కూడా పదవీ విరమణ వయస్సు 63 ఏళ్ల చేయాలని ఏడాదిన్నర నుంచి పోరాడుతున్నారు. వీరి డిమాండ్‌ను పట్టించుకోని ఉన్నతాధికారులు రిటైర్ అయిన పీజీ వైద్యులకు మాత్రం తిరిగి కొలువులిచ్చేందుకు సిద్ధమయ్యారు. వీరంతా గతంలో కీలక పదవుల్లో కొనసాగడం వల్ల ఉన్నతాధికారులతో మంచి పరిచయాలు ఉన్నాయి. ఆ పరిచయాలతో ప్రస్తుతం వారు చక్రం తిప్పుతున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా...

ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు అనాలోచిత నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వాన్ని ఇరకాటంలో నెడుతున్నారు. కొంత మంది వ్యక్తులను కీలకమైన ఆడ్మినిస్ట్రేటివ్ పదవుల్లో కొనసాగించాలనే ఉద్దేశంతో ఇలాంటి నిర్ణయాలు తీసుకుందన్న విమర్శలు వచ్చాయి. రిటైర్ అయిన వారిని విధుల్లోకి తీసుకువస్తే, ఒక భారీ ఉద్యమాన్నే ఎదుర్కొవాల్సిన పరిస్థితి ఉంటుంది. దీనితో పాటు అధికారుల నియామకాల్లో తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుంది. రిటైర్ అయిన వారిని విధుల్లోకి తీసుకువస్తే ఇప్పటికే కొన్ని కీలక పదవుల్లో విధులు నిర్వహిస్తున్న వారిని పక్కన పెట్టి, మళ్లీ విధుల్లోకి వచ్చిన వారిని సీనియార్టీ ప్రకారం ఆ స్థానాల్లో కొనసాగించాల్సి ఉంటుంది. ఇప్పటికే అనేక కేసుల్లో కోర్టుల చుట్టూ తిరుగుతున్న ఆరోగ్యశాఖ మరొక కొత్త కేసులో కోర్టు గుమ్మం తొక్కాల్సి రావొచ్చు. ప్రస్తుతం ఈ అంశంపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల మీద తీవ్ర ఒత్తిడి తీసుకువస్తున్న వ్యక్తులు ఇద్దరు ఉన్నారు. వీరిలో ఒకరు అమరావతి ప్రాంతాల్లో డీఎంహెచ్ఓగా పనిచేసి రిటైర్ అయిన మహిళ కాగా, తిరుపతిలో విధులు నిర్వహించిన డాక్టరు మరొకరు. రాష్ట్రంలో కేవలం వైద్యుల కొరత ఉందన్న నేపంతోనే వైద్యుల పదవీ విరమణ వయస్సును 63 ఏళ్ల చేయాలన్న ప్రతిపాదనను ఆరోగ్యశాఖ ప్రభుత్వం ముందు ఉంచింది. దీని వల్ల ఏ స్థాయిలో ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తోందో పరిశీలించకుండా... ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఉదాహరణకు ప్రస్తుతం ఒక ప్రొఫెసర్‌కి ఇచ్చే జీతంతో నలుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించుకోవచ్చు. అంటే ఆరోగ్యశాఖ అనాలోచిత నిర్ణయం కారణంగా ముగ్గురు వైద్యులను కోల్పోవాల్సి వచ్చింది. రిటైర్ అయిన వారిని విధుల్లోకి తీసుకోవడం కంటే వైద్యుల పోస్టులను భర్తీ చేయడం వల్లనే ప్రభుత్వానికి ప్రయోజనమని, ప్రజారోగ్యానికి కూడా ఉపయోగకరమని నిపుణులు చెబుతున్నారు.

భూసేకరణ కేసులు కోకొల్లలు!

- హైకోర్టు ఆదేశాలతో లెక్కతీస్తున్న కలెక్టర్లు

అమరావతి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి):హైకోర్టు ఆదేశాలు రెవెన్యూ శాఖను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నాయి. ఎప్పుడో భూసేకరణ అవార్డు(తీర్పు)లు పాస్ అయినా... బాధితులకు సకాలంలో పరిహారం చెల్లించని కేసుల అన్వేషణలో పడ్డారు. గడచిన మూడు రోజుల్లోనే 1200 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు తేల్చారు. వివిధ ప్రాజెక్టుల కింద భూసేకరణ చేసి అవార్డులు పాస్ చేసినా పరిహారం ఇవ్వని కేసులు ఎన్ని? నిర్వాసితులకు పునరావాసం కల్పించని కేసులు ఎన్ని? ఇంత వరకు పరిశీలనకు నోచుకోని అంశాలేమిటో రెండు వారాల్లోగా నివేదించాలని హైకోర్టు కోరడంతో ఈ ప్రక్రియ వేగం పుంజుకుంది.

'ఇన్‌స్పైర్' అవార్డులు కొల్లగొట్టారు!

- రాష్ట్రంలో 3,857మంది విద్యార్థులు ఎంపిక

అమరావతి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి):కేంద్రప్రభుత్వం అందించే 'ఇన్‌స్పైర్' అవార్డుల్లో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సత్తా చాటారు. 3,857మంది ఈ అవార్డులకు ఎంపికయ్యారు. భావి సైంటిస్టులను తయారుచేసే ఉద్దేశంతో 'ఇన్‌స్పైర్ మనక్' కార్యక్రమానికి కేంద్రం 2012-13లో శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం కింద అందించే అవార్డుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు తమ ఆలోచనలను కేంద్రానికి 2016-17 విద్యా సంవత్సరంలో పంపించారు. ఈ అవార్డులు దక్కించుకున్న ఒక్కో విద్యార్థి బ్యాంక్ ఖాతాలో రూ.10 వేలు జమ చేశారు.

ఆరు ఏకలవ్య పాఠశాలలకు 15కోట్లు

రాజమహేంద్రవరం సిటీ, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి):రాష్ట్రంలో ఆరు ఏకలవ్య ఆశ్రమ పాఠశాలలు నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం రూ.15కోట్లు కేటాయించిందని గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ఎస్ రావత్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా ఏజెన్సీలో గిరిజనులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు బాగా అమలవుతున్నాయని, వాటిని రాష్ట్రంలోని అన్ని గిరిజన ప్రాంతాల్లో అమలు చేస్తామని చెప్పారు.

'అవుట్ సోర్సింగ్' వేతనం 50శాతం పెంపు

అమరావతి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న రెండు కేటగిరీల అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలను 50శాతం పెంచుతూ ఆర్థికశాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులను కేటగిరీలుగా విభజించి వేతనాలు పెంచుతూ 2016 ఆగస్టులో ప్రభుత్వం జీవో జారీ చేసింది. అయితే దీనివల్ల కొంతమందికే ప్రయోజనం దక్కింది. రెండు కేటగిరీలకు చెందిన ఉద్యోగులకు అప్పట్లో వేతనాలు పెరగలేదు. వారికి జీతాలు పెంచాలంటూ మంత్రివర్గ ఉపసంఘం ఇటీవల తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ కూడా ఆమోదం తెలిపింది.

ఎయిడెడ్ కారుణ్య నియామకాలపై సవరణ

అమరావతి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ఎయిడెడ్ కారుణ్య నియామకాలపై పాఠశాల విద్యాశాఖ శుక్రవారం సవరణ ఉత్తర్వు(జీవో ఎం.ఎస్. నం.11)ను జారీ చేసింది. వాటి ప్రకారం మరణించిన ఉద్యోగి స్థానంలో చేపట్టే కారుణ్య నియామకాన్ని కేవలం అదే పాఠశాలలో మాత్రమే భర్తీ చేయాలి. 2009లో జారీ చేసిన జీవో నం.113 ప్రకారం వారిని ప్రభుత్వ, పంచాయతీరాజ్ యాజమాన్యంలో కూడా భర్తీ చేసుకునే అవకాశం ఉంది. ఆ సౌకర్యాన్ని తొలగిస్తూ తాజాగా సవరణ చేశారు.

ఆయుర్వేదంలో నకిలీలను అరికట్టండి: కామినేని

అమరావతి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి):రాష్ట్రంలో నకిలీ ఆయుర్వేద మందులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి కామినేని శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

అజ్ఞాతంలోకి నల్లగొండ ఇన్‌స్పెక్టర్

నల్లగొండ,(ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణ సీఐ వెంకటేశ్వర్లు శుక్రవారం ఉదయం నుంచి కనిపించడం లేదు. తన సర్వీసు రివాల్వర్‌ను డ్రైవర్‌కు, సిమ్‌కార్డును మాడ్గులపల్లి పోలీసు స్టేషన్‌లోను అందజేసి ఆయన అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. వ్యక్తిగత మొబైల్ ఫోన్‌కూడా స్విచ్ఛాఫ్‌లో ఉండడంతో ఆయన ఎక్కడున్నారన్నది ఎవరికీ తెలియడంలేదు. ఇటీవల సంచలనం సృష్టించిన నల్లగొండ మునిసిపల్ చైర్‌పర్సన్ భర్త బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్య కేసులో వెంకటేశ్వర్లు విచారణాధికారిగా ఉండడం గమనార్హం.

భారత ఆర్థిక సర్వే.. దేశ ఆర్థిక స్థితి గతులను ప్రతిబింబిస్తుంది. ఆర్థిక సర్వే సూచనలు బడ్జెట్‌లో ప్రతిబింబించక పోయినప్పటికీ దిశానిర్దేశం చేస్తాయని చెప్పవచ్చు. సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల్లో దీనిపై తరచుగా ప్రశ్నలు వస్తుంటాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ జనవరి 29న పార్లమెంటులో ప్రకటించిన భారత ఆర్థిక సర్వే (2017 - 18) పై విశ్లేషణ....



జనరల్ స్టడీస్
ఎకానమీ

పోటీ పరీక్షల కోణంలో... ఆర్థిక సర్వే

కేంద్ర గణాంక శాఖ (సిఎస్ఒ) విడుదల చేసిన మొదటి ముందస్తు అంచనాల ప్రకారం 2016 - 17లో వరసగా మూడోసారి 7 శాతానికి పైగా 'స్థూల దేశీయోత్పత్తి' (జిడిపి) వృద్ధి రేటు నమోదైంది. అప్పటి నుంచి భారత ఆర్థిక వ్యవస్థ నెమ్మదిగా వృద్ధి చెందుతూ వస్తోంది. 2017 - 18 సంవత్సరానికి జిడిపి వృద్ధి రేటును (2011 - 12 ధరల వద్ద) 6.5 శాతంగా అంచనా వేశారు. అయితే ఇది ఇటీవల అభివృద్ధి ఆధారంగా రూపొందించిన అంచనా 6.75 శాతం కంటే కొంత తక్కువగా ఉంది. ఇటీవలి జిడిపి వృద్ధి రేటు అంచనాలు...

2011 - 12 ధరల వద్ద జిడిపి వృద్ధి రేట్లు

సంవత్సరం	వృద్ధి రేటు
2014 - 15	7.5
2015 - 16	8.0
2016 - 17	7.1
2017 - 18	6.5
2018 - 19	7 నుంచి 7.5

తలసరి ఆదాయం

2017 - 18 ఆర్థిక సర్వే ప్రకారం.. వాస్తవ తలసరి ఆదాయం 5.5 శాతం వార్షిక వృద్ధి రేటుతో 2015 - 16లో రూ.77,803 నుంచి 2017 - 18 నాటికి రూ.86,660కి పెరిగినట్లు అంచనా. నామమాత్రపు లెక్కల ప్రకారం 9 శాతం వార్షిక వృద్ధి రేటుతో 2015 - 16లో రూ.94,130 నుంచి 2017 - 18నాటికి 1,11,782కి పెరిగింది. ఇది 2016 - 17లో 1,03,219.

జిడిపి, దాని భాగాలు

2012 - 13, 2015 - 16 మధ్య సుమారు 60 శాతం జిడిపి వృద్ధి పరిగణనలో వినియోగ వ్యయం ప్రధాన చోదకంగా ఉంది. దీని వాటా 2016 - 17లో 95 శాతానికి పైగా ఉంది. 2011 - 12, 2016 - 17 మధ్య ప్రైవేటు తుది వినియోగ వ్యయం (పిఎఫ్‌సిఇ) వాటా సగటున మొత్తం జిడిపిలో 57.5 శాతంగా ఉంది. దాని వృద్ధి రేటు సగటు 6.8 శాతం. దీనితో కలిపి ప్రభుత్వ తుది వినియోగ వ్యయం (జిఎఫ్‌సిఇ) 29 శాతం. 2017 - 18లో మొదటి ముందస్తు అంచనాల ప్రకారం స్థిర ధరల వద్ద పిఎఫ్‌సిఇ 72,38,252 కోట్లు కాగా జిఎఫ్‌సిఇలు 14,54,468 కోట్లు నమోదైంది. మొత్తం జిడిపిలో పిఎఫ్‌సిఇ వాటా 54.3 శాతం కాగా జిఎఫ్‌సిఇ వాటా 14.4 శాతం. 2016 - 17 సంవత్సరంలో ప్రాథమిక అంచనాల ప్రకారం స్థిర ధరల వద్ద పిఎఫ్‌సిఇ 68,06,624 కోట్లు గాను, జిఎఫ్‌సిఇ 13,40,086 కోట్లుగాను ఉంది.

పొదుపు - పెట్టుబడి

2014 - 15 నుంచి 2017 - 18 మధ్య నాలుగేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ బలమైన అభివృద్ధిని నమోదు చేసినప్పటికీ ఇందులో పొదుపు, పెట్టుబడి అంచనాలు అంత గొప్పగా ఏమీ లేవని తెలుస్తోంది. దీనిలో భాగంగా పెట్టుబడి రేటు (జిడిపిలో స్థూల మూలధన ఏర్పాటు - జిసిఎఫ్ వాటా) 2011 - 12, 2015 - 16 మధ్య సుమారు 5.6 శాతం పాయింట్లు తగ్గినట్లు కనిపించింది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది 5 శాతం పాయింట్లు తగ్గినట్లు తెలుస్తోంది. పెట్టుబడి రేటు 2011 - 12లో 39 శాతం, 2012 - 13 లో 38.7 శాతం 2013 - 14లో 33.8 శాతం, 2014 - 15లో 34.4 శాతం, 2015 - 16లో 33.3 శాతం. ఆర్థిక వ్యవస్థలోని మొత్తం పొదుపులో జిడిపి నిష్పత్తి ప్రకారం గృహ రంగం పొదుపు 2011 - 12లో 23.6 శాతం నుంచి 2015 - 16లో 19.2 శాతానికి తగ్గింది. ఏటా పొదుపు - పెట్టుబడి అంతరం క్రమేణా తగ్గుతూ వస్తోంది. ఇది 2011 - 12లో - 4.3 శాతం, 2015 - 16లో -1 శాతం.

- తాజా సర్వే ప్రకారం 2017 - 18 బడ్జెట్ అంచనాల ఆధారంగా 2017 - 18లో స్థూల విత్త లోటు జిడిపిలో 3.2 శాతంగా, రెవెన్యూ లోటు జిడిపిలో 1.9 శాతంగా ప్రాథమిక లోటు జిడిపిలో 0.1 శాతంగా అంచనా వేశారు.

సంవత్సరం	స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) కోట్లలో		గ్రాస్ వేల్యూ యాడెడ్
	ప్రస్తుత ధరల వద్ద	స్థిర ధరల వద్ద	పరిశ్రమ కేంద్రంగా ఆధార ధరల వద్ద
1950 - 51	10,401	2,93,937	-------
2012 - 13	99,44,013	92,13,017	85,46,275
2013 - 14	1,12,33,522	98,01,370	90,63,649
2014 - 15	1,24,45,128	1,05,36,984	97,19,023
2015 - 16	1,36,82,035	1,13,81,002	1,04,90,514
2016 - 17	1,51,83,709	1,21,89,854	1,11,85,440
2017 - 18	1,66,27,585	1,29,85,363	1,18,71,320

పొదుపు - పెట్టుబడి రేటు (శాతంలో)

అంశం	2011 - 12	2012 - 13	2013 - 14	2014 - 15	2015 - 16
పెట్టుబడి రేటు (ఐఆర్)	39.0	38.7	33.8	34.4	33.3
పొదుపు రేటు (ఎస్ఆర్)	34.6	33.9	32.1	33.1	32.3
పొదుపు పెట్టుబడి అంతరం	-4.3	-4.8	-1.7	-1.3	-1.0

ధరలు, ద్రవ్యోల్బణం

- తాజా సర్వే ప్రకారం 2017 - 18 (ఏప్రిల్ - డిసెంబరు) కాలానికి సగటు వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) ఆధారిత ద్రవ్యోల్బణం ఆరేళ్ల కనిష్ఠ స్థాయికి చేరి 3.3 శాతంగా నమోదైంది. ఇది 2016 - 17లో 4.5 శాతంగాను, 2015 - 16లో 4.9 శాతం గాను 2014 - 15లో 5.9 శాతం గాను 2013 - 14లో 9.5 శాతంగాను నమోదైంది. ఇదే కాలానికి టోకు ధరల సూచీ ఆధారిత సగటు ద్రవ్యోల్బణం 2.9 శాతంగా నమోదైంది. ఇది 2016 - 17లో 1.7 శాతం, 2015 - 16లో -3.7 శాతం, 2014 - 15లో 1.2 శాతంగా నమోదైంది.
- ఆహార పదార్థాల కొరత వల్ల భారతదేశంలో ద్రవ్యోల్బణం ఏర్పడుతోంది. సిపిఐ ఆధారిత సగటు ఆహార ద్రవ్యోల్బణం 2017 - 18 (ఏప్రిల్ - డిసెంబరు) కాలంలో 1.2 శాతం కనిష్ఠ స్థాయికి తగ్గింది. అదే 2017 డిసెంబరు నాటికి 5 శాతంగా నమోదైంది. సిపిఐ ఆధారిత ఆహార ద్రవ్యోల్బణం 2014 - 15లో 6.4 శాతం నుంచి 2015 - 16లో 4.9 శాతానికి 2016 - 17లో 4.2 శాతానికి తగ్గింది.
- 2017 - 18లో రాష్ట్రాలవారీగా ద్రవ్యోల్బణాన్ని చూస్తే చాలా రాష్ట్రాల్లో రిటైల్ ద్రవ్యోల్బణం బాగా తగ్గింది. 17 రాష్ట్రాల్లో ద్రవ్యోల్బణం 4 శాతం లోపే నమోదైంది. ఒడిషాలో అత్యల్పంగా, జమ్ము కశ్మీర్‌లో అత్యధికంగా ద్రవ్యోల్బణం నమోదు కాగా తరవాతి స్థానాల్లో కేరళ, ఢిల్లీ, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్‌లు ఉన్నాయి.

ప్రపంచంలో భారత్ జిడిపి

గత నాలుగేళ్లలో (2013 - 17) భారత జిడిపి సగటు వృద్ధి రేటు 7.3 శాతంగా ఉంది. ఇదేకాలంలో ప్రపంచ సగటు జిడిపి వృద్ధి రేటు 3.4 శాతంగా ఉంది. అంటే భారతదేశ జిడిపి వృద్ధి రేటు ప్రపంచ జిడిపి వృద్ధి రేటు కంటే 4 శాతం పాయింట్లు అధికంగా ఉంది.

ఆర్థిక వ్యవస్థ	వృద్ధి రేటు శాతం (2013-17 మధ్య)
ఇండియా	7.3
చైనా	6.9
అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు	4.5
ఆధునిక ఆర్థిక వ్యవస్థలు	2
ప్రపంచం	3.4



వి. కరుణ
సీనియర్ ఫ్యాకల్టీ

ఆధార ధరల వద్ద గ్రాస్ వాల్యూ యాడెడ్ (జివిఏ), జిడిపి వృద్ధి రేట్లు శాతంలో

రంగం	2014 - 15	2015 - 16	2016 - 17	2017 - 18
వ్యవసాయం, అడవులు, చేపల ఉత్పత్తి	-0.2	0.7	4.9	2.1
పారిశ్రామిక రంగం	7.5	8.8	5.6	4.4
గనులు తవ్వకం	11.7	10.5	1.8	2.9
తయారీ రంగం	8.3	10.8	7.9	4.6
ఎలక్ట్రిసిటీ, గ్యాస్, నీటి సరఫరా, ఇతర యుటిలిటీ సేవలు	7.1	5.0	7.2	7.5
నిర్మాణ రంగం	4.7	5.0	1.7	3.6
సేవా రంగం	9.7	9.7	7.7	8.3
వ్యాపారం, హోటళ్లు రవాణా, నిల్వ, కమ్యూనికేషన్ సమాచార సేవలు	9.0	10.5	7.8	8.7
ఫైనాన్షియల్, రియల్ ఎస్టేట్ ప్రొఫెషనల్ సేవలు	11.1	10.8	5.7	7.3
ప్రజాపాలన, రక్షణ ఇతర సేవలు	8.1	6.9	11.3	9.4
ఆదాయ ధరల వద్ద జివిఏ	7.2	7.9	6.6	6.1
మార్కెట్ ధరల వద్ద జిడిపి	7.5	8.0	7.1	6.5

సంవత్సరం	స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)		స్థూల దేశీయ ఆదాయం (జిఎన్‌పి)		నికర జాతీయ ఆదాయం (ఎన్ఎన్‌పి)	
	ప్రస్తుత ధరలు	స్థిర ధరలు	ప్రస్తుత ధరలు	స్థిర ధరలు	ప్రస్తుత ధరలు	స్థిర ధరలు
1950 - 51	10,401	2,93,937	10,360	2,92,996	9,829	2,69,724
2012 - 13	99,44,013	92,13,017	98,27,250	91,04,662	87,66,345	80,94,001
2013 - 14	11,23,35,22	98,01,370	1,10,93,638	96,79,627	98,97,663	85,78,417
2014 - 15	1,24,45,128	1,05,36,984	1,22,97,698	1,04,12,280	1,09,53,761	92,31,556
2015 - 16	1,36,82,035	1,13,81,002	1,35,22,256	1,12,46,305	1,20,76,882	99,82,112
2016 - 17	1,51,83,709	1,21,89,854	1,49,94,109	1,29,34,713	1,34,08,211	1,06,86,776
2017 - 18	1,66,27,585	1,29,85,363	1,64,38,895	1,28,35,004	1,47,10,563	1,14,04,413

జాబ్ కార్నర్

ఖమ్మం జిల్లా కోర్టు

ఖాళీలు 200

ఖమ్మం జిల్లా కోర్టు కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: స్టెనోగ్రాఫర్ 6, జూనియర్ అసిస్టెంట్ 43, టైపిస్ట్ 17, ఫీల్డ్ అసిస్టెంట్స్ 12, ఎగ్జామినర్స్ 10, కాపీయిస్ట్స్ 5, డ్రైవర్ 3, ప్రాసెస్ సర్వర్స్ 28, ఆఫీస్ సబార్డినేట్స్ 76
- కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
- అర్హత: పోస్టును అనుసరించి ఎనిమిదో తరగతి నుంచి ఇంటర్ వరకు చదివి ఉండాలి. డ్రైవర్ పోస్టులకు మూడేళ్ల అనుభవం ఉండాలి. స్టెనోగ్రాఫర్ పోస్టులకు ఇంగ్లీష్ టైపింగ్‌లో హయ్యర్, షార్ట్‌హ్యాండ్‌లో హయ్యర్ ఉత్తీర్ణులై ఉండాలి. అన్ని పోస్టులకు కంప్యూటర్ నాలెడ్జ్ ఉండాలి.
- వయసు: 35 ఏళ్లు మించరాదు
- ఎంపిక: అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో షార్ట్‌లిస్ట్‌చేసి ఇంటర్వ్యూకి పిలుస్తారు.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 9
- చిరునామా: M/s Sree Sairam Agencies, In the Premises of Hon'ble principal District and Sessions Court, Khammam
- వెబ్‌సైట్: ecourts.gov.in/khammam

గుంటూరు జిల్లా కోర్టు

ఖాళీలు 181

గుంటూరు జిల్లా కోర్టు కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: జూనియర్ అసిస్టెంట్స్ 56, ఆఫీస్ సబార్డినేట్స్ 38
- వేతనం: అసిస్టెంట్‌కు నెలకు రూ.15,000; సబార్డినేట్‌కు రూ.12,000
- అర్హత: అసిస్టెంట్ పోస్టుకు ఇంటర్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. సబార్డినేట్ పోస్టుకు ఏడో తరగతి ఉత్తీర్ణతతోపాటు డ్రైవింగ్/ ఎలక్ట్రీషియన్/ ప్లంబింగ్/ కార్పెంట్రీ తెలిసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- వయసు: జనవరి 1 నాటికి 18 నుంచి 34 ఏళ్లలోపు ఉండాలి.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 9
- చిరునామా: మెస్సర్స్ స్కాట్‌లాండ్ సెక్యూరిటీ సర్వీసెస్, ప్లాట్ నెం 402, యంయం టెంపుల్ బెల్స్ అపార్టుమెంట్, 13వ లైన్, శ్రీరామ్ నగర్, గాయత్రీ దేవి గుడి ప్రక్కన, గోరంట్ల, గుంటూరు - 522004.
- పోస్టులు: స్టెనోగ్రాఫర్ 11, టైపిస్టులు 17, ప్రాసెస్ సర్వర్స్ 59
- వేతనం: స్టెనోగ్రాఫర్స్, టైపిస్ట్‌లకు రూ.15,000; ప్రాసెస్ సర్వర్స్‌కు రూ.12,000
- అర్హత: స్టెనోగ్రాఫర్ పోస్టులకు ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు ఇంగ్లీష్ షార్ట్‌హ్యాండ్ హయ్యర్ పూర్తిచేసి ఉండాలి. టైపిస్ట్ పోస్టులకు ఇంటర్‌తోపాటు ఇంగ్లీష్ టైపింగ్‌లో హయ్యర్ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాసెస్ సర్వర్స్‌కు ఎనిమిదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: 18 నుంచి 34 ఏళ్ల మధ్య ఉండాలి
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 9
- చిరునామా: యం/యస్ ఇండియన్ సెక్యూరిటీ ఫోర్స్, డోర్ నెం 40 - 27 - 87, చుక్కపల్లి చాంబర్స్, నిర్మలా కాన్వెంట్ రోడ్, విజయవాడ.
- వెబ్‌సైట్: ecourts.gov.in/guntur

సెయిల్

ఖాళీలు 382


స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) వివిధ ఇంజనీరింగ్ విభాగాల్లో మేనేజ్‌మెంట్ ట్రైనీ (టెక్నికల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మెకానికల్ 125, మెటలర్జికల్ 88, ఎలక్ట్రికల్ 88, కెమికల్ 25, ఇన్‌స్ట్రుమెంటేషన్ 31, మైనింగ్ 25
- అర్హత: కనీసం 65 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
- వయసు: ఫిబ్రవరి 1 నాటికి 28 ఏళ్లు మించరాదు.
- ఎంపిక: గేట్ 2018 స్కోరు ఆధారంగా గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలకు ఎంపికచేస్తారు.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 21
- వెబ్‌సైట్: www.sail.co.in

सेल SAIL

విద్యా సమాచారం

ఇంజనీరింగ్‌లో ప్రవేశం కోసం
కొమెడ్ కె, యునిగేజ్ పరీక్ష



- ఇంజనీరింగ్ బిఇ / బిటెక్ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించి నిర్వహిస్తున్న కొమెడ్ కె, యునిగేజ్ ప్రవేశ పరీక్షకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థుల నుంచి మంచి స్పందన లభిస్తోందని కొమెడ్ కె, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఎస్ కుమార్ తెలిపారు. గత ఏడాది ప్రవేశ పరీక్షకు ఎనిమిది వేలకు పైగా విద్యార్థులు ఈ రెండు రాష్ట్రాలనుంచి హాజరయ్యారని, ఈ సంవత్సరం పది వేలు దాటే అవకాశం ఉందని ఆయన చెప్పారు.
- కర్ణాటకలోని 150కిపైగా ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు, దేశవ్యాప్తంగా ఉన్న 25 విశ్వవిద్యాలయాలు కొమెడ్ కె, - యునిగేజ్ స్కోర్ ఆధారంగా విద్యార్థులకు అడ్మిషన్ ఇస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ ఏడాదిలో 1.25 లక్షల మంది విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉందని ఎరా ఫౌండేషన్ సిఇఒ పి.మురళీధర్ శుక్రవారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో తెలిపారు.
- ఈ పరీక్షకు హాజరయ్యే వారికోసం ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభించామని, ఏప్రిల్ 19 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. మే 13న పరీక్ష ఉంటుందన్నారు. ఆన్‌లైన్ ద్వారానే పరీక్షను నిర్వహిస్తామని, అభ్యర్థులకు అందుబాటులోనే సెంటర్లు ఉంటాయని చెప్పారు.
- కొమెడ్ కె ర్యాంక్‌తో కర్ణాటకలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో సీటు పొందవచ్చు. యునిగేజ్ ర్యాంకుతో దేశవ్యాప్తంగా 25 విశ్వవిద్యాలయాల్లో సీటు తెచ్చుకోవచ్చు. అయితే రెంటికీ ఒకే పరీక్ష ఉంటుందని గుర్తించాలి.
- అభ్యర్థులు తమ ఆసక్తిని బట్టి రెంటికి లేదా ఏదో ఒకదానికి ఫీజు కట్టవచ్చు. కొమెడ్ కె పరీక్ష ఫీజు 1,300 రూపాయలు, యునిగేజ్‌కు 1,600 రూపాయలు, రెండింటికీ కలిపి 2,100 రూపాయలు (జిఎస్‌టి అదనంగా) ఉంటుందని తెలిపారు.

రాజ్యాంగ పీఠికను సవరించవచ్చా?

పోటీ పరీక్షల ప్రత్యేకం
పాలిటీ

భారత రాజ్యాంగానికి పీఠిక అత్యంత కీలకమైంది. భారతజాతి జాతక చక్రంగా అభివర్ణించే రాజ్యాంగ మౌలిక తత్వాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. దీనికి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రతిపాదించిన లక్ష్యాలు - ఆశయాలే మూలాధారం.

భారత ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వ సత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామిక, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకొనేందుకు పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని; ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసం, నమ్మకం, ఆరాధన వంటి అంశాల్లో స్వాతంత్ర్యాన్ని; అంతస్తుల్లో అవకాశాల్లో సమానత్వాన్ని చేకూర్చడానికి వ్యక్తి గౌరవాన్ని, జాతీయ ఐక్యతను, అఖండతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుకోవడానికి సత్య నిష్ఠా పూర్వకంగా తీర్మానించుకున్నాం. 1949 నవంబరు 26న రాజ్యాంగ సభలో ఆమోదించి శాసనంగా రూపొందించుకొన్నాం... అని పీఠికలో ఉంటుంది.

అధికారం / సార్వభౌమత్వం

పీఠికలో 'భారత ప్రజలమైన మేము..... ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం' అని పేర్కొనడం ద్వారా భారతదేశంలో అధికారానికి మూలం ప్రజలు అని అవగతమవుతుంది. తద్వారా భారతదేశం ఒక సర్వసత్తాక రాజ్యం అని తెలుస్తుంది.

భారత రాజ్య స్వభావం: పీఠికలో భారత రాజ్యాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అభివర్ణించారు.

సార్వభౌమత్వం: భారతదేశం స్వేచ్ఛగా తన విధానాలను రూపొందించుకుంటూ అంతర్గతంగా, బాహ్యంగా కూడా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో అత్యున్నత అధికారాన్ని కలిగి ఉండడమే సార్వభౌమత్వం.

సామ్యవాదం: జాతీయ సంపదలో క్రమేణా మార్పులు తెచ్చి సమసమాజ స్థాపన చేయడమే సామ్యవాదం. రాజ్యాంగంలో అంతర్లీనంగా ఉన్న సామ్యవాద భావజాలాన్ని 42వ సవరణ ద్వారా పీఠికకు చేర్చారు.

లౌకికత: దేశంలోని అన్ని మతాలకు పూర్తి స్వేచ్ఛ, సమానత్వాలను కల్పించి సమానంగా ఆదరించడమే లౌకికత. ఈ అంశాన్ని కూడా 42వ రాజ్యాంగ సవరణ ద్వారానే చేర్చారు.

ప్రజాస్వామ్యం: ప్రజలచేత, ప్రజల కోసం నిర్వహించే ప్రభుత్వ వ్యవస్థనే ప్రజాస్వామ్యంగా పరిగణిస్తారు. ఇది కేవలం రాజకీయ రంగానికే కాకుండా సామాజిక, ఆర్థిక రంగాలకు కూడా వర్తిస్తుంది.

గణతంత్రం: దేశాధినేత, ప్రజా ప్రతినిధులు వంశపారంపర్యంగా కాకుండా ప్రజల నిర్ణయం మేరకు నిర్ణీత కాలానికి ఎన్నికవుతారు. దేశంలోని పదవులన్నింటికీ పౌరులందరూ అర్హులేనని ఈ అంశం తెలుపుతుంది.

రాజ్యాంగ ఆశయాలు

న్యాయం: ప్రజాస్వామ్యంలో పౌరులందరూ సమానులేనని తెలియజేయడంతోపాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమ న్యాయాన్ని అందిస్తుంది.

స్వేచ్ఛ: పౌరులందరూ స్వేచ్ఛాయుత నాగరిక జీవనాన్ని గడపడమే ప్రజాస్వామ్య స్థాపన లక్ష్యం. ప్రతి వ్యక్తికి ఆలోచన, భావ ప్రకటనా స్వేచ్ఛతోపాటు విశ్వాసం, ఆరాధనల్లో స్వాతంత్ర్యాన్ని ఇస్తుంది. ఈ అంశాన్ని ఫ్రెంచి విప్లవం (1789 - 1799) నుంచి స్వీకరించారు.

సమానత్వం: అన్ని రకాలైన వివక్షలను రద్దు చేసి ప్రతి వ్యక్తి తనను తాను మెరుగుపరచుకోవడానికి సమాన అవకాశాలు, హోదాను అందించాలని సూచిస్తుంది.

సౌభ్రాతృత్వం: దేశంలోని ప్రజలందరి మధ్య సోదర భావాన్ని కల్పించడమే సౌభ్రాతృత్వం. దేశ ఐక్యత, సమగ్రతలను పెంపొందిస్తూ వ్యక్తి గౌరవాన్ని కాపాడడానికి ఇది అత్యవసరం.



రాజ్యాంగ అధికరణలు - అంశాలు

రాజ్యాంగ అంశం	ప్రతిబింబించే అంశం	అధికరణలు
సామ్యవాదం	ఆదేశసూత్రాలు	36 నుంచి 51
లౌకికత	ప్రాథమిక హక్కులు (మత స్వాతంత్ర్యాన్ని ప్రాథమిక హక్కుగా ఇచ్చారు)	25 నుంచి 28
ప్రజాస్వామ్యం	సార్వత్రిక వయోజన ఓటు హక్కు	326
గణతంత్రం	దేశ అధ్యక్షుడి ఎన్నిక	54
భావ ప్రకటన స్వేచ్ఛ	ప్రాథమిక హక్కులు	19
సమానత్వం	ప్రాథమిక హక్కులు	14, 17, 18
వ్యక్తి గౌరవం, సౌభ్రాతృత్వం	ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాలు ప్రాథమిక విధులు	 42, 43 51ఎ

సమగ్రత: ఇది దేశ ప్రజల మధ్య జాతీయ భావాన్ని పెంపొందిస్తుంది. దీన్ని కూడా 42వ రాజ్యాంగ సవరణ ద్వారా పీఠికకు చేర్చారు.

భారత రాజ్యాంగ ఆమోదం: భారత రాజ్యాంగ సభ 1949 నవంబరు 26న రాజ్యాంగాన్ని ఆమోదించింది. 1950 జనవరి 26 నుంచి ఇది అమల్లోకి వచ్చింది.

పీఠికలో రాజ్యాంగం అంతర్భాగమా? కాదా?: ఈ అంశాన్ని గురించి రాజ్యాంగ పరిషత్ సభ్యులు పలు అభిప్రాయాలను వెలిబుచ్చారు. పీఠిక రాజ్యాంగంలో అంతర్భాగమా? కాదా? అన్న వివాదంపై సుప్రీంకోర్టు విభిన్న సందర్భాల్లో వివిధ తీర్పులను వెల్లడించింది. బెరిబెరి కేసులో పీఠిక, రాజ్యాంగంలో అంతర్భాగం కాదని పేర్కొంది. అయితే కేశవానంద భారతి కేసు (1973)లో తీర్పు వెలువరిస్తూ పీఠిక రాజ్యాంగంలో అంతర్భాగమేనని చెబుతూ ఇది రాజ్యాంగ మౌలిక అంశాల్లో భాగమని పేర్కొంది. తదుపరి అనేక కేసుల్లో ఇదే భావనను పునరుద్ఘాటించింది.

రాజ్యాంగ పీఠికను సవరించవచ్చా?

కేశవానంద భారతి కేసు తీర్పును అనుసరించి పీఠిక రాజ్యాంగంలో అంతర్భాగం కాబట్టి అధికరణ 368 ప్రకారం పీఠికను సవరించవచ్చు. అయితే ఈ సవరణ రాజ్యాంగ మౌలిక లక్షణాల పరిధిలో ఉండాలి. మొదటగా 1976లో 42వ సవరణ ద్వారా సామ్యవాద, లౌకిక, సమగ్రత పదాలను పీఠికలో చేర్చారు.




ఎల్. కొండబాబు

ఆంధ్రజ్యోతి
నవ్య
7
కుటుంబ కదంబం
శనివారం • 3 ఫిబ్రవరి 2018

ఈసారి వెజిటేరియన్ ప్రియుల 'వంట' పండింది. అదేంటి అంటారా... వరుసగా నాన్‌వెజ్ రుచులు ఆస్వాదించిన మీకు కాస్త డిఫరెంట్‌గా, పసందైన శాకాహార వంటలను అందిస్తున్నాం. క్యాప్సికం, ఉల్లికాడలు, ముల్లంగి, ములక్కాడల పేర్లు వింటేనే అబ్బో... అని ముఖం చిట్లించే వాళ్ల చేత కూడా ఆహా ఏమి రుచి! అని ఆస్వాదించేలా.. వాటితో వెరైటీ కూరలు అందిస్తున్నాం. ఈ కాయగూరలన్నీ ఫిబ్రవరిలో లభించేవే. సీజనల్ ఫుడ్ తీసుకుంటే ఆరోగ్యానికి కూడా మంచిదే కదా. మరింకెందుకు ఆలస్యం వంట మొదలుపెట్టేయండి...

వంటిల్లు



సీజనల్ రుచులు

క్యాప్సికం-పనీర్ మసాలా

కావలసినవి: ఉల్లిపాయ తరుగు - ముప్పావు కప్పు, అల్లం-వెల్లుల్లి పేస్టు- ఒక టీస్పూను, టొమాటో తరుగు- ఒక కప్పు, పనీర్ తరుగు- ముప్పావు కప్పు, క్యాప్సికం తరుగు (పెద్ద ముక్కలు)- ఒక కప్పు, జీడిపప్పులు-ఆరు, ఉప్పు- తగినంత.
మసాలా పొడికి: పసుపు- పావు టీస్పూను, కారం, గరం మసాలా పొడి- ఒక్కో టీస్పూను చొప్పున, ధనియాలపొడి- ఒకటిన్నర టీస్పూను.
సీజనింగ్‌కు: నూనె- ఒకటిన్నర టేబుల్‌స్పూను, జీలకర్ర- ఒక టీస్పూను.
తయారీ:
- జీడిపప్పుల్ని వేడినీళ్లల్లో పదిహేను నిమిషాలు నానబెట్టాలి. తర్వాత కొన్ని నీళ్లు పోసి వాటిని గ్రైండ్ చేయాలి.
- కడాయిలో నూనె వేడిచేసి జీలకర్ర, ఉల్లి తరుగు వేసి బంగారురంగుకి వచ్చేవరకూ వేగించాలి. తర్వాత అల్లం-వెల్లుల్లి పేస్టు వేసి కాసేపు వేగించాలి.
- టొమాటో ముక్కలు, పసుపు, ధనియాలపొడి, కారం, గరం మసాలా పొడి వేసి కలపాలి. టొమాటోలు ఉడికాక క్యాప్సికం ముక్కలు ఉడికించాలి. ఆ తర్వాత పనీర్ ముక్కలు వేసి మసాలాలో అవి కలిసేవరకూ వేగించాలి.
- తర్వాత జీడిపప్పు పేస్టు వేసి ఐదు నిమిషాలు ఉంచి ఒక కప్పు నీళ్లు పోసి ఉడికించాలి. తర్వాత స్టవ్ మీద నుంచి కడాయి దించి కొత్తిమీర తరుగు చల్లి, పరాటా, నాన్, పులావ్, రోటీలంతో రుచిగా ఉంటుంది.

ఉల్లికాడల పులావ్

కావలసినవి: బాస్మతి బియ్యం- ఒక కప్పు, ఉల్లికాడల తరుగు - మూడు కప్పులు, సోంపు - ఒక టీస్పూను, జీడిపప్పులు లేదా బాదం లేదా రెండు కలిపి -రెండు టేబుల్‌స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు- రెండు (కచ్చాపచ్చాగా నూరి), ఉప్పు- తగినంత, చక్కెర- చిటికెడు (ఇష్టముంటే).
తయారీ:
- అన్నం ముద్దకాకుండా పొడిపొడిగా వండి చల్లార్చాలి.
- అన్నం ఉడికేటప్పుడే కాస్తంత ఉప్పు వేయాలి.
- జీడిపప్పును పాన్‌లో వేగించి పక్కన పెట్టుకోవాలి.
- సన్నని మంటపై పాన్ ఉంచి వెన్న వేడి చేసి, అందులో సోంపు వేయాలి. అవి వేగాక అందులో ఉల్లికాడల ముక్కలు, వెల్లుల్లి వేయాలి.
- ఈ మిశ్రమం మెత్తగా అయ్యే వరకూ స్టవ్ మీద ఉంచాలి.
- కూరను కిందకు దించి చల్లారిన అన్నం, వేగించిన జీడిపప్పు వేసి కలపాలి.
- చివరిగా పులావ్‌లో ఉప్పు, చక్కెర వేసి కలపాలి. రెడీ అయిన పులావ్‌పై ఉల్లికాడ తరుగు చల్లాలి. దీన్ని వేడిగా తింటే ఎంతో బాగుంటుంది.






మునక్కాయ బంగాళాదుంప సబ్జి

కావలసినవి: (పేస్టుకు) పచ్చికొబ్బరి తరుగు-అర కప్పు, జీలకర్ర - ఒక టీస్పూను, కశ్మీరీ ఎండుమిర్చి - నాలుగు (చిన్న ముక్కలు), ధనియాలు- రెండు టేబుల్‌స్పూన్లు, లవంగాలు- ఐదు, చింతపండు- ఒక టేబుల్‌స్పూను, పసుపు- అర టీస్పూను, నీళ్లు- అర కప్పు. మునక్కాయలు- నాలుగు (ముక్కలు కోసి), బంగాళాదుంప ముక్కలు- ఒక కప్పు, బెల్లం తరుగు- ఒక టేబుల్‌స్పూను, ఉప్పు-తగినంత, నూనె- రెండు టేబుల్‌స్పూన్లు, ఆవాలు- ఒక టీస్పూను, మినపప్పు- రెండు టీస్పూన్లు, కరివేపాకులు - కొన్ని.
తయారీ:
- పాన్‌లో రెండు కప్పుల నీళ్లు పోసి అందులో మునక్కాడ ముక్కలు, బెల్లం, బంగాళాదుంప ముక్కలు, ఉప్పు వేసి మూతపెట్టి సన్నని మంటపై ఉడికించాలి. తర్వాత పాన్‌ను స్టవ్ మీద నుంచి దించి చల్లారనివ్వాలి.
- చిన్న పాన్‌లో నూనె వేడిచేసి, ఆవాలు వేయాలి. అవి చిటపటమంటున్నప్పుడు మినపప్పు, కరివేపాకు వేసి వేగించాలి.
- ఉడికిన ములక్కాడలు, బంగాళాదుంపల్ని (వాటిని ఉడికించిన నీళ్ళతో సహా), రెడీ చేసి పెట్టుకున్న పేస్టును, అవసరమనుకుంటే కాస్తంత ఉప్పు వేసి కలిపి కాసేపు ఉడికించాలి. కూర దగ్గర పడగానే స్టవ్ ఆపేయాలి.
- వేడి వేడి అన్నంతో తింటే యమ్మీగా ఉంటుంది.

క్యాబేజి కోఫ్తా

కావలసినవి: క్యాబేజి- మూడు కప్పులు (సన్నగా తరిగి), శెనగ పిండి- ఒక కప్పు, పసుపు, కారం, గరంమసాలా- ఒక్కొక్కటీ ఒక్కో పావు టీస్పూను చొప్పున, వాము, పెరుగు లేదా మజ్జిగ -ఒక టీస్పూను, ఇంగువ, వంటసోడా- ఒక్కో చిటికెడు చొప్పున, ఉప్పు-తగినంత, నీళ్లు- సరిపడా, నూనె - వేగించడానికి సరిపడా.
కోఫ్తా గ్రేవికి: టొమాటోలు-మూడు (సన్నగా తరిగి), పెద్ద ఉల్లిపాయ -ఒకటి (సన్నగా తరిగి), అల్లం- చిన్న ముక్క, వెల్లుల్లిపాయలు-మూడు, నల్ల యాలక్కాయ - ఒకటి, ఆకుపచ్చ యాలక్కాయలు - రెండు, దాల్చినచెక్క- చిన్నముక్క, లవంగాలు-మూడు, తులసి ఆకు- ఒకటి, పసుపు, కారం- ఒక్కోటి పావు టీస్పూను చొప్పున, ధనియాల పొడి- అర టీస్పూను, వెన్న లేదా నూనె- రెండు టేబుల్‌స్పూన్లు, ఎండిన మెంతాకుల పొడి- అర టీస్పూను, నీళ్లు- రెండు కప్పులు, మీగడ- మూడు టేబుల్‌స్పూన్లు, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు - అలంకరణకు. చివర్లో ఒక టేబుల్ స్పూను వెన్న లేదా నూనె మళ్లీ వేయాలి.



తయారీ:
- ఒక గిన్నెలో సన్నగా తరిగిన క్యాబేజి, వాము, పసుపు, కారం, గరంమసాలా, ఇంగువ, పెరుగు, ఉప్పు వేసి కలిపి అరగంటపాటు నానబెట్టాలి.
- క్యాబేజీలోని రసం ఊరి కోఫ్తా మిశ్రమం మెత్తగా అవుతుంది. దీంట్లో శెనగపిండి, వంటసోడా వేసి కలపాలి.
- పిండి గట్టిగా అయితే కొన్ని నీళ్లు చల్లి మెత్తటి ముద్దలా చేయొచ్చు.
- లోతైన కడాయిలో నూనె వేడి చేశాక కొద్దికొద్దిగా క్యాబేజీ పిండిని వేస్తూ బంగారురంగులోకి వచ్చేవరకూ వేగించాలి. కోఫ్తా ఎక్కువ నూనె పీలిస్తే వాటిని పేపర్ టవల్‌పై వేయాలి.

కోఫ్తా గ్రేవీ తయారీ:
- కోఫ్తాలు చేసిన కడాయిలోనే రెండు టేబుల్ స్పూన్ల నూనె వేసి తులసి ఆకు, నలుపు, ఆకుపచ్చ యాలక్కాయలు, దాల్చినచెక్క, లవంగాలు వేసి సువాసన వచ్చే వరకూ వేగించాలి.
- తర్వాత ఉల్లిపాయముక్కల్ని వేసి అవి బంగారురంగు వచ్చే వరకు వేగించాలి.
- అందులోనే కచ్చాపచ్చాగా దంచిన అల్లం-వెల్లుల్లి పేస్టు వేసి పచ్చి వాసన పోయే దాకా వేగించాలి.
- టొమాటో ముక్కలతోపాటు ధనియాలు, పసుపు, కారం వేసి, టొమాటో ముక్కలు మెత్తగా అయ్యే వరకు వేగించాలి.
- టొమాటో, ఉల్లిపాయ మిశ్రమం చల్లారిన తర్వాత దాన్ని గ్రైండర్‌లో వేసి కొన్ని నీళ్లు పోసి మెత్తగా గ్రైండ్ చేయాలి.
- అదే కడాయిలో టేబుల్ స్పూను నూనె లేదా వెన్న వేసి గ్రైండ్ చేసిన పేస్టును వేసి నూనెలో బాగా కలవనివ్వాలి. అందులో రెండు కప్పుల నీళ్లు కూడా పోయాలి.
- ఆ మిశ్రమంలో ఉప్పు వేసి చిక్కగా అయ్యేవరకూ కోఫ్తా కర్రీని ఉడికించాలి.
- చివరగా మీగడ, ఎండిన మెంతి ఆకు పొడి వేసి కలపాలి. వేడిగా ఉన్న కోఫ్తా గ్రేవీలో క్యాబేజీ కోఫ్తాలు వేసి కొత్తిమీర తరుగు చల్లాలి. వీటిని రోటి, నాన్, జీరా రైస్‌లతో తింటే ఎంతో టేస్టీగా ఉంటుంది.



ముల్లంగి పెసరపప్పు

కావలసినవి: ముల్లంగి- రెండు (తొక్క తీసి సన్నగా తురమాలి), ముల్లంగి ఆకులు- గుప్పెడు (సన్నగా తరిగి), పెసరపప్పు- అర కప్పు (వేడి నీళ్లలో అరగంట నానబెట్టి), లవంగాలు, వెల్లుల్లిపాయలు- ఒక్కోటి నాలుగు, చొప్పున, నూనె- ఒక టేబుల్‌స్పూను, ఆవాలు- ఒక టీస్పూను, జీలకర్ర, పసుపు- ఒక్కోటి అర టీస్పూను చొప్పున, ఇంగువ- పావు టీస్పూను, పచ్చిమిర్చి- నాలుగు (సన్నగా తరిగి), ఉప్పు- తగినంత.
తయారీ:
- లోతైన కడాయిలో నూనె వేడిచేసి ఆవాలు వేయాలి. అవి చిటపటమంటున్నప్పుడు జీలకర్ర వేయాలి.
- తర్వాత పాన్‌లో వెల్లుల్లి, ఇంగువ, పసుపు, పచ్చిమిర్చి తరుగు వేసి కొన్ని సెకన్లు వేగించాలి.
- వేడి నీళ్లలో నానబెట్టిన పెసరపప్పును వడకట్టి పాన్‌లో వేసి కలపాలి.
- ఆ పాన్ మీద మూత పెట్టి రెండు మూడు నిమిషాలు ఉడికించాలి.
- తర్వాత అందులో ముల్లంగి తురుము, ముల్లంగి ఆకుల తరుగు వేయాలి. సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. ముల్లంగి మెత్తగా అయ్యేవరకూ అంటే ఓ రెండు మూడు నిమిషాలు ఉడికించాలి.
- ఈ కూరను పుల్కాతో తింటే బాగుంటుంది.





ఆహారం.. ఆరోగ్యం

మధుమేహం ఉంటే... పళ్లు తినొచ్చా?

పళ్లు ఆహారంతో పాటు తీసుకుంటే మంచిది కాదంటారు (పొట్టలో కుళ్ళిపోతుంది. నిజమేనా?). వాటిని ఎప్పుడు ఎలా తీసుకోవాలో తెలుపగలరు. అలాగే మధుమేహం ఉన్నవారు పళ్లు తినొచ్చా?

పళ్ళు ఎప్పుడైనా తినవచ్చు. కేవలం ఉదయం మాత్రమే తినాలని లేక భోజనానికి భోజనానికి మధ్యనే తినాలని కానీ రూలేం లేదు. సైంటిఫిక్ ఎవిడెన్స్ కూడా ఏమీలేదు. పళ్ళు ఏ టైం లోనైనా తినొచ్చు.



ఆహారంతో పాటు పళ్ళు తీసుకుంటే, ఆహారం పొట్టలో కుళ్లిపోదు. పొట్టలో ఉన్న అసిడిక్ మీడియం బ్యాక్టీరియాని చంపుతుంది. కావున పొట్టలో పళ్ళు కుళ్లిపోయే అవకాశమే లేదు. పళ్ళలో ఉన్న పీచు పదార్థం మలబద్దకం లేకుండా చేస్తుంది. పేగులను శుభ్రంగా ఉంచుతుంది. పళ్ళలో వున్న అనేక 'ఫైటో రసాయనాలు' ఆరోగ్యాన్ని రక్షిస్తుంటాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. బి- విటమిన్లు, సి- విటమిన్లు, ఖనిజ లవణాలు పళ్ళలో ఉంటాయి. వంట అవసరం లేకుండా తినే ఏకైక ఆహారం పళ్ళు! వీటిలో పీచు పదార్థం అన్నాశయంలోని ఆహారాన్ని నెమ్మదిగా జీర్ణయమయ్యేలా చేస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ పెరగకుండా ఉంటాయి.

పళ్లలో సులువుగా కరిగే ఫైబర్ (soluble fiber) ఉంటుంది. అది షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. ప్రతి 7.5 గ్రాముల ఫైబర్‌కి 25 శాతం బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అందువల్ల మధుమేహం ఉన్నవారు పళ్ళు నిరభ్యంతరంగా తినవచ్చు. ఆహారంతో పాటు తీసుకోవచ్చు. నిజానికి మధుమేహం ఉన్నవారు ఆహరంతో పాటు తీసుకుంటేనే షుగర్ లెవల్స్ పెరగకుండా ఉంటాయి. భోజనానికి భోజనాకి మధ్య తీసుకున్నట్లయితే తాత్కాలికంగా షుగర్ లెవల్స్ పెరిగే అవకాశం వుంది. అన్ని పళ్ళు అందరూ అన్ని వేళలా తీసుకోవచ్చు. రోజుకు 500 గ్రాముల పళ్ళు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తీసుకోవాలి.



డాక్టర్ జానకి
న్యూట్రిషనిస్ట్
drjanakibadugu@gmail.com

కిచెన్‌వేర్

రివాల్వింగ్ స్పైస్ ర్యాక్

ఇది 'మల్టీపర్పస్ రివాల్వింగ్ ప్లాస్టిక్ స్పైస్ ర్యాక్ సెట్'. ఇందులో ఉంచిన మసాలా దినుసులు బయటకు కనిపించేలా డిజైన్ చేశారు. ఈ ర్యాక్ సెట్స్ పలు రంగుల్లో లభిస్తున్నాయి. దీని ఖరీదు 699 రూపాయలు. ఈ సెట్‌ని డిష్ వాషర్‌లో శుభ్రం చేయొచ్చు. రివాల్వింగ్ స్పైస్ ర్యాక్‌లో మొత్తం పదహారు జార్లు ఉంటాయి. వీటిలో మసాలా దినుసులు, హెర్బ్స్, సీజనింగ్, మౌత్‌ఫ్రెష్‌నర్స్ లాంటివి భద్రం చేయొచ్చు. గట్టిగా ఉండేలా ర్యాక్‌ను యాబ్స్‌ధర్మోప్లాస్టిక్‌తో రూపొందించారు. జార్ పైభాగంలో ఈజీగా ట్విస్ట్ చేసే క్రోమ్ ప్లేట్ ఉంది.



ఒక్కొక్క జార్‌లో 50 గ్రాముల దినుసులు పడతాయి. జార్‌పై ఉండే మూతలు లోపలికి గాలి చొరబడనీయవు. దానివల్ల జార్‌లోని మసాలాదినుసులు, హెర్బ్స్ సువాసనలను కోల్పోవు. జార్స్‌ని ఫుడ్ గ్రేడ్ ప్లాస్టిక్ మెటీరియల్‌తో తయారుచేశారు. ఇవి చూసేందుకు స్టయిల్‌గా ఉంటాయి కూడా. ఒకవేళ దీన్ని వాడాల్సిన అవసరం లేదనుకోండి. అప్పుడు జార్స్‌ను విడదీసేయొచ్చు. జార్స్‌కు టాప్ ట్విస్ట్ సౌకర్యం ఉండడంతో షేకర్‌గా కూడా పనిచేస్తుంది.

గుడ్ ఫుడ్

చిన్నదే కానీ ఆరోగ్యానికి ఎంత మంచిదో...

మసాలాల్లో లవంగాలు ఎంతో ముఖ్యమైనవి. వీటివల్ల ఆరోగ్య ప్రయోజనాలెన్నో ఉన్నాయి. ఇవి జీర్ణక్రియలో సహాయపడతాయి. రోగనిరోధకశక్తిని పెంచుతాయి. మధుమేహాన్ని నియంత్రిస్తాయి. ఇలా చెప్పుకుంటూ పోతే బోలెడు లాభాలు ఉన్నాయి.
- వంద గ్రాముల లవంగాల్లో 65 గ్రాముల కార్బోహైడ్రేట్లు, ఆరు గ్రాముల ప్రొటీన్లు, 13 గ్రాముల టోటల్ లిపిడ్స్, 2 గ్రాముల చక్కెర, 33 గ్రాముల డయటరీ ఫైబర్స్ ఉన్నాయి. ఇక ఖనిజాల విషయానికి వస్తే క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్ఫరస్, సోడియం, జింకులు లవంగాల్లో పుష్కలంగా ఉన్నాయి. విటమిన్-సి, రిబోఫ్లేవిన్, నియాసిన్, ఫోలేట్, విటమిన్-బి6, విటమిన్-బి12, విటమిన్-ఎ, ఇ, డి, కెలు వీటిల్లో ఉన్నాయి.
- లవంగాల వల్ల జీర్ణక్రియ బాగుంటుంది. జీర్ణశక్తి సమస్యలు తలెత్తినపుడు నూనె లేకుండా లవంగాలను వేగించి పొడి చేసి తేనెలో వేసుకుని తీసుకుంటే మంచిది.
- గ్యాస్ట్రిక్ సమస్యలను ఇవి తగ్గిస్తాయి.
- యాంటీబ్యాక్టీరియల్ సుగుణాలు వీటిల్లో ఉన్నాయి. కలరాకు కారణమైన బాక్టీరియాపై లవంగాలు శక్తివంతమైన ప్రభావం చూపుతాయి.
- క్యాన్సర్‌ను అడ్డుకునే గుణాలు ఉన్నాయి. ప్రారంభదశలో ఉన్న ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను నిరోధించడంలో లవంగాలు సహాయపడతాయని వైద్య పరిశోధనల్లో వెల్లడైంది.
- లవంగాల్లో భారీగా యాంటాక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కాలేయాన్ని కాపాడతాయి.
- మధుమేహ నియంత్రణలో కూడా లవంగాలు బాగా పనిచేస్తాయి.
- లవంగాల్లోని ఫ్లెవోన్స్, ఐసోఫ్లెవోన్స్, ఫ్లేవనాయిడ్స్ ఎముకల దృఢత్వాన్ని పరిరక్షిస్తాయి.
- లవంగాల్లో రోగనిరోధకశక్తిని పరిరక్షించే సుగుణాలు ఉన్నాయి ఇవి శరీరంలో తెల్లరక్తకణాలను పెంచడం ద్వారా రోగనిరోధకశక్తిని పెంచుతాయి.
- యాంటిఇన్‌ఫ్లమేటరీ, పెయిన్‌కిల్లింగ్ గుణాలు కూడా లవంగాల్లో ఉన్నాయి.



- దంత సంబంధమైన జబ్బులను సైతం నివారిస్తాయి. పంటి నొప్పితో బాధపడుతున్నప్పుడు కూడా లవంగాలు వాడతారు. అలాగే నోటిదుర్వాసన తలెత్తకుండా ఉండేందుకూ లవంగాలు వాడతారు.
- బాగా తలనొప్పి ఉంటే లవంగాలు తింటే తగ్గుతుంది. కొన్ని లవంగాలు తీసుకుని కాస్త రాళ్ల ఉప్పుతో కలిపి పేస్టులా చేయాలి. ఆ మిశ్రమాన్ని ఒక గ్లాసు పాలల్లో కలిపి తాగితే తలనొప్పి నుంచి వెంటనే ఉపశమనం లభిస్తుంది.

పులులకూ ఓ లెక్కుంది!



నాలుగేళ్ల క్రితంతో పోల్చితే పులుల సంఖ్య గణనీయంగా పెరిగింది. అటవీశాఖ అధికారులు తాజాగా అన్న మాటలు ఇవి. పులుల సంఖ్య పెరిగిందని వారు ఎలా చెబుతున్నారు? దేశవ్యాప్తంగా ఉన్న పులులను ఎలా లెక్కించారు? ఎవరు లెక్కించారు? అడవిలో పులులను లెక్కించడం ఎలా సాధ్యం? అన్ని పులులు ఒకేలా ఉంటాయి కదా! ఇలాంటి సందేహాలు పిల్లలకు రావడం చాలా సహజం. మరి ఆ విశేషాలు తెలుసుకుంటారా!

పులులను లెక్కించడాన్ని 'టైగర్ సెన్సస్' అంటారు. ఒక ప్రాంతాన్ని తీసుకుని అందులో ఎన్ని పులులున్నాయో లెక్కిస్తారు. కచ్చితమైన లెక్క కోసం రెండు, మూడు దఫాలు లెక్కిస్తారు. ఆ తరువాతే కచ్చితమైన సంఖ్యను గుర్తిస్తారు.

పులులను లెక్కించడానికి రకరకాల పద్ధతులున్నాయి. అందులో చాలా కాలంగా అవలంబిస్తున్నది, బాగా ప్రాచుర్యంలో ఉన్నది పాద ముద్రలను గుర్తించే పద్ధతి. ఒక్కో పులి పాదముద్ర ఒక్కో సైజులో ఉంటుంది. మనుషుల చేతి వేలిముద్రలు ఎలా భిన్నంగా ఉంటాయో, అలా పులుల పాదముద్రలు కూడా భిన్నంగా ఉంటాయి. నైపుణ్యం ఉన్న అటవీ సిబ్బంది అడవిలో తిరుగుతూ పులుల పాదముద్రలు గుర్తిస్తారు

ఇటీవలి కాలంలో కెమెరా ట్రాపింగ్ అనే కొత్త విధానాన్ని ఉపయోగిస్తున్నారు. అడవిలో కెమెరాలు బిగించడం ద్వారా పులులను లెక్కిస్తారు. కెమెరా ముందుకు జంతువు రాగానే సెన్సర్ ద్వారా గుర్తించి ఫొటోలు తీస్తుంది.

వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా 'డబుల్ శాంపిలింగ్ మెథడ్' అనే కొత్త పద్ధతిని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా మొదటి దశలో అటవీ సిబ్బంది గ్రౌండ్ సర్వే నిర్వహిస్తారు. పులుల పాదముద్రలు, చెట్లపై గీకిన గుర్తులు, పులులు ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్నాయి అనడానికి అవసరమైన ఇతర ఆధారాలను సేకరిస్తారు. తరువాత దశలో కెమెరాలను అమర్చుతారు. మోషన్ సెన్సర్ కలిగిన ఈ కెమెరాలు వాటి ముందు ఏ జంతువు కదిలినా, పక్షి వచ్చినా చిత్రాలు తీస్తాయి.

ఈ ఏడాది పులుల గణన హైటెక్ పుంతలు తొక్కనుంది. పులుల లెక్కింపును డిజిటలైజ్ చేయాలని భావిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఆండ్రాయిడ్ మొబైల్ అప్లికేషన్‌ను రూపొందించారు. మానిటరింగ్ సిస్టమ్ ఫర్ టైగర్-ఇంటెన్సివ్ ప్రొటెక్షన్ అండ్ ఎకొలాజికల్ స్టేటస్(M-STrIPES) పేరుతో వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఒక యాప్‌ను డెవలప్ చేసింది. పులుల లెక్కింపులో తప్పులకు అవకాశం లేకుండా చూడటానికి, వేగంగా నిర్వహించడానికి ఈ యాప్ ఉపయోగపడనుంది.

2014లో నిర్వహించిన లెక్కింపులో పులుల సంఖ్య 2,226 ఉన్నట్టు తేలింది. 2010లో ఈ సంఖ్య 1706గా ఉంది. ఈ ఏడాది పులుల లెక్కింపు జరగాల్సి ఉంది. అయితే పులుల సంఖ్య 3 వేలను దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కచ్చితమైన సంఖ్య తేలాలంటే 2019 జనవరి వరకు ఆగాల్సిందే.

పులుల సంఖ్య ఎక్కువగా ఉన్న రాష్ట్రానికి 'టైగర్ స్టేట్' అని టైటిల్‌ను ఇస్తారు. పులులు సాధారణంగా 2.6 నుంచి 3 మీటర్ల పొడవు వరకు ఉంటాయి. బరువు 135 నుంచి 280 కేజీల వరకు ఉంటాయి. అడవిలో ఉండే పులులు 14 నుంచి 16 సంవత్సరాలపాటు జీవిస్తాయి. పులుల సంరక్షణ బాధ్యతలను భారత ప్రభుత్వ పర్యావరణ-అటవీ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర అటవీ శాఖ, నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ, స్థానిక సంస్థలు చేపడుతుంటాయి.

ఆణిముత్యం

గమ్యం స్థిరంగా ఉండాలి. ప్రయత్నంలో రాజీ ఉండకూడదు. అప్పుడే విజయం మనది అవుతుంది.


జాతీయ గీతం



ప్రముఖ కవి రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన 'జనగణమన'ను భారత జాతీయ గీతంగా గుర్తించారు. దీన్ని 1911 డిసెంబర్ 27న అప్పటి కలకత్తా భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మొదటిసారిగా ఆలపించారు. ఈ గీతాన్ని ఆలపించడానికి 52 సెకన్ల సమయం పడుతుంది. హిందీ భాషలోని 'జనగణమన'ను 1950 జనవరి 24న రాజ్యాంగ సభ జాతీయ గీతంగా ఆమోదించింది. 'మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా' పేరుతో ఠాగూర్ స్వయంగా జాతీయ గీతాన్ని 1919లో ఆంగ్లంలోకి అనువదించారు.

స్టార్... స్టార్...పేపర్ స్టార్

పేపర్ కళ



స్టెప్ 1: చతురస్రాకారంలో ఉన్న కాగితాన్ని బొమ్మలో చూపించిన విధంగా ఫోల్డ్ చేయండి

స్టెప్ 2: మిగిలిపోయిన కాగితం అడుగుభాగాన్ని కట్ చేయండి

స్టెప్ 3 : కాగితాన్ని మళ్లీ సగానికి మడవండి

స్టెప్ 4: కాగితాన్ని నిలువుగా సరిగ్గా సగానికి వాటిని కట్ చేయండి.

స్టెప్ 5: మిగిలిన రెండు కాగితం ముక్కలను వాటిని నిలువుగా మధ్యలోకి మడవండి

స్టెప్ 6: బొమ్మలో చూపించిన విధంగా ఫోల్డ్ చేయండి

స్టెప్ 7: స్టెప్ 6నే రిపీట్ చేయండి

స్టెప్ 8: మిగిలిపోయిన మరో కాగితపు ముక్కను కూడా స్టెప్ 7లో చూపించిన విధంగా ఫోల్డ్ చేయండి

స్టెప్ 9: చిత్రంలో చూపించిన విధంగా కాగితాన్ని ఫోల్డ్ చేయండి.

స్టెప్ 10: స్టెప్ 9ని రిపీట్ చేయండి

స్టెప్ 11: మిగిలిపోయిన మరో కాగితాన్ని కూడా స్టెప్ 9,10ల్లో చూపించిన విధంగా ఫోల్డ్ చేయండి

స్టెప్ 12: ఒక కాగితాన్ని ఫ్లిప్ చేసి, రివర్స్ చేయండి

స్టెప్ 13: చిత్రంలో చూపించిన విధంగా ఒకదాని మీద ఒకదాన్ని పెట్టండి.

స్టెప్ 14: చిత్రంలో చూపించిన విధంగా కాగితాన్ని మరో కాగితంలోకి ఫోల్డ్ చేయండి. క్రమంగా స్టార్ ఆకారంలోని వస్తుంది.

స్టెప్ 15: స్టెప్ 14నే మళ్లీ కాగితం అడుగుభాగం వద్ద రిపీట్ చేయండి

స్టెప్ 16: మొత్తం కాగితాన్ని వేరే వైపునకు తిప్పండి


స్టెప్ 17: కాగితం ఎడమ భాగంలో ఉన్న దాన్ని మరో వైపునకు ఫోల్డ్ చేయండి, కుడివైపు భాగాన్ని ఫోల్డ్ చేయండి

స్టెప్ 18: మధ్యలో టేప్ అంటించండి. అంతే స్టార్ రెడీ!

దారి కనుక్కోండి



చదవండి



ఆ చాక్లెట్ ఫ్యాక్టరీలో..

ఇద్దరు లోభులు!

నీతి కథ

పొడుపు కథ

క్విజ్

జత చేయండి

ప్రభుత్వరంగ సంస్థలు, అవి ఉన్న ప్రదేశాలను గుర్తించండి.


1) ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా
2) షిప్పింగ్ కార్పోరేషన్
3) రైల్వే కోచ్ ఫ్యాక్టరీ
4) నేషనల్ ఇన్‌స్ట్రుమెంట్స్ లిమిటెడ్
5) డీజిల్ లోకోమోటివ్ వర్క్స్

ఎ) ముంబై
బి) కపుర్తల
సి) న్యూఢిల్లీ
డి) వారణాసి
ఇ) కోల్‌కతా

సామెత

అప్పు చేసి పప్పు కూడు తిన్నట్లు

జావా సముద్రం!



ఇది విన్నారా?


ఇంట్లోనే బుడగల ద్రావణం తయారీ!

కావలసినవి

మరగబెట్టిన నీరు- 1200 మి. లీ.
లిక్విడ్ డిష్ సోప్ ఆయిల్ -120 మి. లీ.
కె వై జెల్లీ (మందుల షాపుల్లో దొరుకుతుంది) -60 మి. లీ.
ప్లాస్టిక్ బాటిల్ - 1

తయారు చేసే విధానం

పై మూడింటిని ప్లాస్టిక్ బాటిల్‌లో పోసి బాగా కలపాలి. ఒక రాత్రంతా అలా ఉంచితే బుడగల ద్రావణం తయారైనట్టే. స్ట్రాతో ఎంచక్కా పెద్ద పెద్ద బుడగలు ఊదుతూ ఆడుకోవచ్చు.



కిడ్ సైంటిస్ట్

10 తేడాలు



నవ్య సకల

పది సెకన్లలో పెద్ద సందేశం!



యాడ్ ట్రెండ్స్!

"టీవీల్లో వచ్చే వాణిజ్య ప్రకటనలు ఎవరు చూస్తారు? ఉత్త సుత్తి.. కార్యక్రమం మధ్యలో అవి ప్రసారం కాగానే ఛానెల్ మార్చుతారు". అంటారు. కానీ వాణిజ్య ప్రకటనలను కూడా జనం చూస్తారు- జనం మెచ్చేలా ఆసక్తిగా తీస్తే! కలకాలం గుర్తుంచుకుంటారు- సృజనకు సందేశాన్ని జోడించి జనాన్ని ఆలోచింప చేస్తే! జనంలోకి బ్రాండ్ నేమ్ చొచ్చుకెళ్లేందుకు..మూస ధోరణికి స్వస్తి చెపుతున్నాయి యాడ్ ఏజెన్సీలు. కొన్ని కంపెనీలు తమ ఉత్పత్తుల ప్రచారానికి ప్రముఖులకు బదులు కుటుంబ సభ్యుల ప్రేమలను పెట్టుబడిగా చేసుకుంటున్నాయి. వాణిజ్య ప్రకటనలకు కాస్త సందేశాన్ని జోడించి తమ బ్రాండ్‌ను వీక్షకుల మదిలో బలంగా ముద్రిస్తున్నాయి.

హ్యాండ్స్ పిలయర్!



వరుడే కొంగు బంగారం!



అపార్థాలకు రెడ్ లేబుల్!



అందాన్ని కాదు ఆటను చూడాలి!



ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ కాదు!



బ్యూటీ చక్ర

అందాల 'రాశులు' కావాలంటే..



మిథున రాశి · **వృశ్చిక రాశి** · **కర్కాటక రాశి** · **ధనుస్సు రాశి** · **సింహరాశి** · **మేషరాశి** · **కన్య రాశి** · **మకర రాశి** · **వృషభరాశి** · **మీన రాశి** · **తులరాశి** · **కుంభరాశి**

రాత్రి నిద్ర కరువైతే..

కొందరేమో చిలుకల్లా పగలంతా పనిచేసి రాత్రంతా నిద్రిస్తారు. కొందరేమే గుడ్లగూబల్లా రాత్రంతా పనిచేసి పగలంతా నిద్రిస్తారు. అయితే "గుడ్లగూబ తరహా జీవన శైలిని అలవర్చుకున్న వారు ఎప్పుడో ఒకప్పుడు భారీ మూల్యాన్నే చెల్లించుకోవాల్సి వస్తుంది", అంటున్నారు పరిశోధకులు. మీరు చిలుకలు అవుతారో, గుడ్లగూబలుగానే ఉండిపోతారో మీకు మీరే తేల్చుకోండి.





...రైనా విధిగా పాటించడమే శ్రేయస్కరం.

డైలీ సుడోకు - 95

3			8		1	9	7	
1		9			5			
			6		2		5	3
	4	5			7	3		
			5	6	8			
		1	4			5	6	
5	7		2		9			
			7			6		2
	2	3	1		6			5

ఎలా పూరించాలి?


ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ...

సుడోకు- 94 సమాధానం



రవితేజ విలన్‌గా నటిస్తారా..?


రవితేజ

రాజమౌళితో సినిమా ఎప్పుడు ఉంటుంది? ట్విట్టర్‌లో రవితేజను ప్రశ్నించాడో అభిమాని! ఆయన 'త్వరలో' అని ఆన్సర్ ఇచ్చారు. వెంటనే ఒక ప్రేక్షకుడికి డౌట్ వచ్చింది. అదేంటంటే... ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా రాజమౌళి దర్శకత్వంలో డీవీవీ దానయ్య ఓ మల్టీస్టారర్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అందులో మరో ప్రముఖ హీరో విలన్‌గా నటించనున్నారనే వార్త ఇటీవల తెరపైకి వచ్చింది. ఆ హీరో రవితేజయేనా? అని!మనసులో దాచుకోలేక 'రవిగారూ... కొంపతీసి తారక్-చరణ్ సినిమాలో విలన్ క్యారెక్టరా ఏంటి? జస్ట్ ఆస్కింగ్?' అని రవితేజను డైరెక్టుగా అడిగాడు (ట్విట్టర్‌లో ట్యాగ్ చేస్తూ). "ఏవేవో ఊహించుకోవద్దు. కానీ, మంచి ప్రయత్నమే" అని రవితేజ బదులిచ్చారు. దాంతో ఎన్టీఆర్-చరణ్ మల్టీస్టారర్‌లో ఆయన విలన్‌గా చేయడం లేదని స్పష్టమైంది. ప్రస్తుతం రాజమౌళి, చిత్ర కథారచయిత అయిన ఆయన తండ్రి వి. విజయేంద్రప్రసాద్ కథను ఓ కొలిక్కి తీసుకొచ్చే పనుల్లో తలమునకలై ఉన్నారట! ఈ స్క్రిప్ట్ వర్క్ పూర్తయిన తర్వాత, అక్టోబరులో చిత్రీకరణ ప్రారంభించే ఆలోచనలో ఉన్నారని తెలుస్తోంది. ఇటు రవితేజ హీరోగా నటించిన తాజా సినిమా 'టచ్ చేసి చూడు' శుక్రవారం విడుదలైంది. ప్రస్తుతం ఆయన 'సోగ్గాడే చిన్ని నాయనా', 'రారండోయ్ వేడుక చూద్దాం' సినిమాల ఫేమ్ కల్యాణ్‌కృష్ణ దర్శకత్వంతో ఒక సినిమా చేస్తున్నారు.

మరోసారి మణిరత్నం దర్శకత్వంలో...


అదితీరావ్

మణిరత్నం దర్శకత్వం వహించిన 'చెలియా'తో హైదరాబాదీ అమ్మాయి, హిందీ చిత్రాల కథానాయిక అదితీరావ్ హైదరి దక్షిణాది ప్రేక్షకులకు పరిచయమయ్యారు. గతేడాది విడుదలైన ఈ చిత్రం ఫలితం పక్కన పెడితే... అందులో అదితీని మణిరత్నం చూపిన తీరు బాగుందన్నారు ప్రేక్షకులు. ఈమె అందానికి మంచి మార్కులు పడ్డాయి. మరోసారి ఈ అందాన్ని దక్షిణాది తెరపైకి తీసుకొస్తున్నారు మణిరత్నం. శింబు, విజయ్ సేతుపతి, ఫాహద్ ఫాజిల్ హీరోలుగా ఆయన దర్శకత్వం రూపొందుతోన్న మల్టీస్టారర్‌లో నటించనున్నట్లు అదితి స్పష్టం చేశారు. శింబుకి జోడీగా, అతని ప్రేయసిగా ఆమె నటిస్తున్నట్టు సమాచారం. ఇది కాకుండా తెలుగులో మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంతో సుధీర్ బాబు హీరోగా శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్న చిత్రంలో అదితి హీరోయిన్‌గా నటిస్తున్నారు.

కావాలంటే కాళ్లు నరుక్కోండి!


దీపిక

దీపికా పదుకొనే తల నరికితే పది కోట్లు... ముక్కు కోసేస్తే (రామాయణంలో శూర్పణక ముక్కును కోసినట్లు) మీరు కోరినంత అమౌంట్... 'పద్మావత్' విడుదలను నిరసిస్తూ, ఆగ్రహావేశాల్లో కొందరు నాయకులు చేసిన ఇటువంటి ప్రకటనలను చూసి చిత్రసీమలో కొందరు భయాందోళనలకు గురయ్యారు. చాలామంది సామాన్యులు ముక్కున వేలేసుకున్నారు. మరి, అప్పుడు దీపిక మానసిక పరిస్థితి ఏంటి? భయపడ్డారా? "నాకు నా ముక్కంటే ఇష్టం. కావాలంటే కాళ్లు నరుక్కోండి! అవి చాలా పొడుగ్గా ఉన్నాయి" తాజాగా ఆమె ఇచ్చిన ఈ సమాధానం చూస్తే పైన పేర్కొన్న బెదిరింపులను ఎంత లైట్ తీసుకున్నారో అర్థమవుతుంది! 'చిన్నప్పట్నుంచి నేనింతే'(డేరింగ్ అండ్ డాషింగ్)నని దీపిక చెప్పుకొచ్చారు. "బహుశా... అప్పుడు నాకు 14 లేదా 15 ఏళ్లుంటాయి. ఫ్యామిలీతో కలిసి ఒక రెస్టారెంట్‌కి వెళ్లి భోజనం చేసి వస్తున్నాం. రోడ్డు మీద ఒకడు కావాలని నన్ను తాకుతూ వెళ్లాడు. వెనక్కి తిరిగి వాడి కాలర్ పట్టుకుని చెంప చెళ్లుమనిపించా. నా జాగ్రత్తలు నేను చూసుకోగలనని మా అమ్మానాన్నలకు అప్పుడే నమ్మకం కలిగింది" అని దీపిక పేర్కొన్నారు. ఇప్పుడు 'పద్మావత్' విజయం ఇచ్చిన ఉత్సాహంలో ఉన్నారామె.

గున్నప్రాయంలో...


కేఎస్వీ, విప్లవ్, రాఘవేంద్రరావు

సాలగ్రామ్ సినిమా పతాకంపై తెరకెక్కుతున్న చిత్రం 'గున్న'. విప్లవ్.కె దర్శకత్వం వహిస్తున్నారు. నేపథ్యాన్ని, పాత్రల స్వభావాన్ని తెలిపేందుకు రూపొందించిన ప్రీ పోస్టర్‌ను, లోగోను సీనియర్ దర్శకుడు కె. రాఘవేంద్రరావు శుక్రవారం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "లోగో డిజైన్ బావుంది. సినిమా చక్కని విజయాన్ని అందుకుని టీమ్‌కు మంచి పేరు, నిర్మాతకు లాభాలు రావాలి" అని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "పసి వయసుకు, యుక్తవయసుకు మధ్య గున్న ప్రాయంలో ఉన్న కొందరు స్నేహితుల కథతో తెరకెక్కనున్న చిత్రమిది. సినిమాకు సంబంధించి ప్రధాన పాత్రల ఎంపిక ఎనిమిది నెలలుగా జరుగుతోంది. సామ్రాట్, ప్రజ్ఞాత్, నిఖిల్, ఆర్మాన్, మెహక్, ఐశ్వర్యలను ఎంపిక చేశాం. త్వరలో మిగిలిన ఇద్దరు ఆర్టిస్టులను ఎంపిక చేసి మార్చిలో షూటింగ్ ప్రారంభిస్తాం" అని తెలిపారు. కేఎస్వీ సమర్పిస్తున్న ఈ చిత్రానికి కాస్టింగ్ డైరెక్టర్: హర్ష ఉప్పలూరి, సంగీతం: శ్రీచరణ్ పాకాల, డిఓపి: భరణి.కె.ధరన్, ఎడిటింగ్: ధర్మేంద్ర కాకరాల, లైన్ ప్రొడ్యూసర్: సి.హెచ్.వి.ఎస్.ఎన్.బాబ్జీ

ఆయన మనసు 'మంచు'లాంటిది

- మదన్ రామిగాని



"ఆ తరంలో ఎన్టీఆర్, ఎస్వీఆర్, ఏయన్నార్ వంటి నటులు ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి ప్రేక్షకుల్ని మెప్పించారు. ప్రస్తుతం వాళ్ల స్థాయిలో అన్ని రకాల పాత్రలూ పోషించగల నటుడు మోహన్‌బాబుగారు. మహానటులతో కలిసి నటించిన ఆయన్ను డైరెక్ట్ చెయ్యడమంటే కాస్త టెన్షన్‌పడ్డాను. ఆయనిచ్చిన ఫ్రీడమ్‌తో మంచి సినిమా చెయ్యగలిగా. గొప్ప కథ కుదరాలే గానీ ఎలాంటి పాత్రలో అయినా ఒదిగిపోగల విలక్షణ నటుడాయన" అని మదన్ అన్నారు. ఆయన దర్శకత్వంలో డా.మోహన్‌బాబు ద్విపాత్రాభినయం చేస్తూ నిర్మించిన చిత్రం 'గాయత్రి'. ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మదన్ శుక్రవారం విలేకర్లతో ముచ్చటించారు.

❖ ఆ పాత్రే కీలకం...

కొన్ని విషయాలు మనకు కష్టంగా ఉంటాయి. కొన్ని ఇష్టంగా ఉంటాయి. పలు సందర్భాల్లో మనకు అత్యంత ఇష్టమైన వారినే ద్వేషించాల్సి వస్తుంది. ఈ రెండు విషయాలతో ముడివేసుకున్న కథే గాయత్రి. ఓ తండ్రీ, కూతురు మధ్య సాగే ఎమోషనల్ డ్రామా ఇది. మోహన్‌బాబుగారు శివాజీ, గాయత్రి పటేల్ అనే రెండు పాత్రల్లో కనిపిస్తారు. ఇందులో గాయత్రి పటేల్ పాత్ర ఏంటన్నది సస్పెన్స్. అదే కథకు కీలకం కూడా. రిలేషన్‌షిప్ ఇంపాక్ట్, గర్ల్ ఛైల్డ్ ప్రాధాన్యం, స్త్రీ కుటుంబాన్ని కాపాడే స్థాయికి ఎదిగింది అన్న అంశాలను ఈ చిత్రంలో చూడొచ్చు. మోహన్‌బాబుగారి యంగ్ ఏజ్ క్యారెక్టర్‌ను విష్ణు పోషించారు. తనకు జోడీగా శ్రియ అద్భుతంగా నటించింది.

❖ నన్ను పూర్తిగా నమ్మారు...

మోహన్‌బాబుగారు, డైమండ్ రత్నబాబు ఓ కథ అనుకుని నన్ను పిలిచారు. అంతా టీమ్‌గా కథను మరింత బాగా తీర్చిదిద్దడం కోసం చాలామంది దర్శకులకు, రచయితలకు వినిపించాం. వారంతా చక్కని సలహాలిచ్చారు. ఫైనల్‌గా మంచి సినిమా వచ్చింది. పరుచూరి సోదరుల సలహాలు సినిమాకు ఎంతో ఉపయోగపడతాయి. తమన్ పాటలూ చక్కగా కుదిరాయి. ఈ మధ్యకాలంలో సక్సెస్‌లు లేని నన్ను పిలిచి మోహన్‌బాబుగారు అవకాశం ఇచ్చారంటే నా మీద ఏదో నమ్మకం ఉండబట్టే కదా! కథా చర్చల్లో మాత్రం ఆయన చాలా స్ట్రిక్ట్‌గా ఉన్నారు. సెట్స్‌కి వెళ్లాక ఎవరికి ఇవ్వాల్సిన ఫ్రీడమ్ వారికి ఇచ్చారు. సీన్‌లో ఏదన్నా డౌట్ ఉంటే 'వన్‌మోర్ చేద్దామా' అనడిగేవారు. ఆయనకు పెద్ద హిట్ ఇవ్వాలని అందరం కష్టపడ్డాం. ఆయన కోపం పాలపొంగులాంటిది. మనమెంత దూరాన్న ఉన్న మనలో ఇబ్బందిని గమనించి చెప్పగలిగే తత్వమున్న వ్యక్తి ఆయన. అందరితోనూ మర్యాదపూర్వకంగా నడుచుకునే ఆయన మనసు 'మంచు'లాంటిది.

❖ ప్లాన్ చెయ్యను..

నేనేదీ ముందుగా ప్లాన్ చెయ్యను. నచ్చింది చేసుకుంటూ వెళ్తానంతే. ఈ సినిమా కన్నా ముందు కొన్ని కథల మీద వర్క్ చేశా. అవి ఓ కొలిక్కి వస్తే ఈ ఏడాది మరో సినిమా చేస్తా.

అంతా గ్యాసే...


నిత్యానరేశ్, మానస్

మానస్, నిత్యా నరేశ్, కారుణ్య కీలక పాత్రధారులుగా నటించిన 'సోడ గోలీ సోడ' చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది. మల్లూరి హరిబాబు దర్శకత్వం వహించిన చిత్రమిది. భువనగిరి సత్య సింధూజ నిర్మాత. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దర్శకుడు మాట్లాడుతూ "వినోదాత్మకంగా సాగే చక్కని కుటుంబ కథా చిత్రమిది. సెన్సార్ బోర్డ్ మెచ్చి క్లీన్ 'యు' సర్టిఫికెట్ ఇచ్చింది" అని అన్నారు. "టైటిల్‌కు, అంతా గ్యాసే అన్న ట్యాగ్‌లైన్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. హైదరాబాద్, పాలకొల్లు వంటి అందమైన ప్రదేశాల్లో చిత్రీకరణ చేశాం. భరత్ సంగీతం అందించిన పాటలు ఆకట్టుకుంటున్నాయి. త్వరలో సినిమా విడుదల తేదీని ప్రకటిస్తాం" అని నిర్మాత చెప్పారు.

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
35066.75	10760.60	30635	39270	64.06	68.83
↓ 839.91	↓ 256.30	↑ 185	↓ 65	↓	↓

ముంబై - 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)

కుప్పకూలిన స్టాక్‌మార్కెట్

సెన్సెక్స్ 840 పాయింట్ల భారీ పతనం

నిఫ్టీ 256 పాయింట్లు డౌన్
రెండున్నర ఏళ్లలో మొదటిసారి
వెన్నాడిన జైట్లీ బడ్జెట్
రూ. 4.5 లక్షల కోట్ల సంపద హాంఫట్

బ్లాక్ ఫ్రైడే



స్టాక్ మార్కెట్ కుప్పకూలింది. బడ్జెట్ అనంతర ప్రకంపనలతో శుక్రవారం సెన్సెక్స్ 840 పాయింట్లు భారీ నష్టాన్ని చవిచూసింది. నిఫ్టీ మరో 256 పాయింట్లు నష్టపోయింది. గత రెండున్నర ఏళ్లలో కీలక సూచీలు ఈ స్థాయిలో నష్టపోవడం ఇదే మొదటిసారి. దాదాపు అన్ని విభాగాల షేర్లలోనూ అమ్మకాలు వెల్లువెత్తాయి. జైట్లీ బడ్జెట్ ప్రతిపాదనలు మార్కెట్ సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బ తీశాయి. గురువారంనాడే 750 పాయింట్ల ట్రేడింగ్ తీవ్ర ఒడుదొడుకులను చవిచూసి నష్టాలతో ముగిసిన సెన్సెక్స్ శుక్రవారం నాడు ట్రేడింగ్ ప్రారంభంతోనే భారీ నష్టాల్లోకి వెళ్లింది. ఇదే ఒరవడి కొనసాగిస్తూ ఆఖరులో 840 పాయింట్ల నష్టంతో 35066 వద్ద ముగిసింది. నిఫ్టీ 256 పాయింట్ల నష్టంతో 10760 పాయింట్ల వద్ద క్లోజైంది. షేర్ల ధరలు అడ్డగోలుగా పతనం కావడంతో ఒకే రోజు ఇన్వెస్టర్ల సంపద 4.5 లక్షల కోట్ల రూపాయల మేర హరించుకుపోయింది.

వార్షిక బడ్జెట్‌లో దీర్ఘకాలిక క్యాపిటల్ గెయిన్స్ పన్ను విధించడం, వచ్చే ఏడాది ద్రవ్యలోటు అంచనాను 3.2 శాతం నుంచి 3.5 శాతానికి పెంచడం మార్కెట్లలో ఆర్థిక రంగంపై విశ్వాసం దెబ్బతిన్నదని ఎనలిస్టులు అంటున్నారు. భారీగా పెరిగిన ప్రభుత్వ రుణ భారం వల్ల భారత్ రేటింగ్ పెంచే అవకాశాలు తక్కువే అంటూ శుక్రవారం నాడు అంతర్జాతీయ రేటింగ్ సంస్థ ఫిచ్ చేసిన వ్యాఖ్యలు కూడా మార్కెట్‌ను ఆందోళనకు గురిచేశాయి. 2015 ఆగస్టు 24న ఒకే సెషన్‌లో సెన్సెక్స్ 1624 పాయింట్లు నష్టపోయింది. ఆ తర్వాత మళ్లీ భారీ స్థాయిలో నష్టపోవడం ఇదే మొదటిసారి. బాండ్ మార్కెట్లో ఆటుపోట్లు, రూపాయి విలువ పతనం, ద్రవ్య లోటు కట్టుతప్పడంతో ప్రభుత్వ హామీల మేరకు వ్యయం చేస్తుందా అన్న సందేహాలు మార్కెట్లను అనిశ్చితిలోకి నెట్టివేశాయి. ఈ పరిస్థితుల్లో ఆర్‌బీఐ కూడా వచ్చే సమీక్షలో వడ్డీ రేట్లను తగ్గించకపోవచ్చని మార్కెట్ ఎనలిస్టులు అంటున్నారు.

- » ఎనిమిది వారాలుగా ఎదురు లేకుండా దూసుకుపోతున్న సెన్సెక్స్‌కు ఈ వారం బ్రేక్ పడింది. గత రెండు రోజుల పతనంతో సెన్సెక్స్ ఈ వారం మొత్తంపై 983 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ 309 పాయింట్లు నష్టపోయింది.
- » మార్కెట్ డేటా ప్రకారం గురువారం నాడు దేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు 358 కోట్ల రూపాయల విలువైన షేర్లను విక్రయించగా, విదేశీ ఇన్వెస్టర్లు 1099 కోట్ల రూపాయల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.
- » సెన్సెక్స్ షేర్లలో బజాజ్ ఆటో 5 శాతం నష్టపోయింది. భారతి ఎయిర్‌టెల్ 4.7 శాతం పతనమైంది.
- » యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకీ, రిలయన్స్, టాటా స్టీల్, ఎల్ అండ్ టీ, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్, హీరో మోటోకార్ప్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా మోటార్స్ దాదాపు 4 శాతం వరకు నష్టపోయాయి.
- » దాదాపు అన్ని విభాగాల ఉప సూచీలు నష్టాల్లోనే ఉన్నాయి.

గత పదేళ్లలో సెన్సెక్స్ భారీ పతనాలివి..

పాయింట్లు	సంవత్సరం
800.51	10-10-2008
807.07	11-02-2016
833.98	11-02-2008
839.91	02-02-2018
854.86	06-02-2015
869.65	06-07-2009
900.84	03-03-2008
951.03	17-03-2008
1070.63	24-10-2008
1624.51	24-08-2015



» ఇంట్రాడేలో ఇన్వెస్టర్లను భయకంపితులను చేసిన షేరు

60 శాతం పతనమైన పిసి జువెలర్స్

పిసి జువెలర్స్ షేరు శుక్రవారం నాడు మార్కెట్‌ను కుదిపేసింది. ఈ షేరు ధర తీవ్రమైన అమ్మకాల ఒత్తిడితో ఇంట్రాడేలో 60 శాతం భారీ నష్టాన్ని చవిచూసింది. ఆఖరులో మళ్లీ కోలుకున్నప్పటికీ భారీ నష్టాల్లోనే ముగిసింది. సంస్థ ఫండమెంటల్స్ బలంగానే ఉన్నప్పటికీ ఐటీ సర్వీసుల సంస్థ వక్రాంజీ షేర్ల పతనం పిసి జువెలర్స్‌ను ప్రభావితం చేసింది. కొద్ది రోజుల క్రితమే పిసి జువెలర్స్‌లో వక్రాంజీ భారీ ఎత్తున షేర్లను కొనుగోలు చేసింది. నగదు నిల్వలు దండిగా ఉండటంతో ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేస్తున్నట్టుగా వక్రాంజీ చెబుతోంది. అయితే వక్రాంజీకి సంబంధించి షేర్ల ధరలను అడ్డగోలుగా పెంచారన్న ఆరోపణలపై సెబి దర్యాప్తు చేపట్టినట్టుగా ఆరోపణలున్నాయి. ఈ ఆరోపణలతో షేరు ధర గత ఐదు రోజులుగా పతనమవుతూ వస్తోంది. వక్రాంజీపై సెబి దర్యాప్తు వార్తల ప్రభావం పిసి జువెలర్స్‌పై కూడా పడింది. పిసి జువెలర్స్‌లో దాదాపు 20 లక్షల షేర్లను 112 కోట్ల రూపాయలతో వక్రాంజీ గత నెల 25న కొనుగోలు చేసింది. వక్రాంజీ షేరుతో ముడిపడి ఉండటంతో పిసి జువెలర్స్ షేరు ధర పతనానికి కారణమైనదని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. శుక్రవారం నాడు పిసి జువెలర్స్ షేరు ఇంట్రాడేలో 60 శాతం పతనంతో 195 రూపాయలకు చేరింది. ఆఖరులో 25 శాతం నష్టంతో 365 రూపాయల వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ 4,650 కోట్ల రూపాయల మేర పతనమైంది. ఐదు రోజులుగా పిసి జువెలర్స్ షేరులో అమ్మకాల తీవ్రత ఉంది. షేరు ధర గత నెల 30న 559 రూపాయలుండగా గురువారం నాడు 483 రూపాయల వద్ద ముగిసింది. శుక్రవారం నాడు అసాధారణ పతనంతో 195 రూపాయల కనిష్ఠ స్థాయిని తాకి కోలుకొని 365 రూపాయల వద్ద ముగిసింది. వక్రాంజీ షేరు కూడా గత ఐదు రోజుల్లో దాదాపు 45 శాతంపైగా నష్టపోయింది. జనవరి 30న 486 రూపాయలున్న షేరు ధర శుక్రవారం నాడు 263 రూపాయలకు పడిపోయింది.



ఈ అమ్మకం స్వల్పకాలికమే



న్యూఢిల్లీ: స్టాక్ మార్కెట్లో వెల్లువెత్తిన అమ్మకాలు స్వల్పకాలానికే పరిమితమని, భారత వృద్ధిపై ఇన్వెస్టర్లకు ఎలాంటి భయాలు అవసరం లేదని ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ అభయం ఇచ్చారు. దీర్ఘకాలిక పెట్టుబడి లాభాల పన్నుపై (ఎల్‌టీసీజీ) ఇన్వెస్టర్ల ఈ రియాక్షన్ ఊహించిందేనని ఆయన చెప్పారు. 8 శాతం వృద్ధిని సాధించే బాటలో భారత్ దృఢంగా ముందుకు సాగుతున్నదని, ప్రపంచంలోనే ఇదే పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనున్నదని ఆయన అన్నారు.

భారత్ ద్రవ్యలోటును కట్టడికి తీసుకుంటున్న చర్యలపై అంతర్జాతీయ రేటింగ్ సంస్థలకు నమ్మకం ఉందని తాము కూడా గార్గ్ చెప్పారు. లోటు కట్టుదప్పే అవకాశం ఉండటంతో భారత్ రేటింగ్ పెంపు అవకాశాలు తగ్గుతున్నాయని అంతర్జాతీయ రేటింగ్ సంస్థ ఫిచ్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో సుభాష్ చంద్ర గార్గ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫిచ్‌తోనూ, ఎస్ అండ్ పీతోనూ ప్రభుత్వం మాట్లాడుతుందని, రేటింగ్ తగ్గించకుండా, ద్రవ్యలోటును పరిమితులు దాటకుండా కట్టడి చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారికి వివరిస్తామని ఆయన అన్నారు. స్పెక్ట్రమ్ వేలం రాబడి పడటం, జీఎస్‌టీ రాబడులు పెరగకపోవడం వల్ల వచ్చే ఏడాది ద్రవ్యలోటు 3.5 శాతానికి పెరిగే అవకాశం ఉందని బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి అంచనా వేసిన విషయం తెలిసిందే.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారట్లు	31,620	31,000	31,500	31,050	30,640
క్రితం ముగింపు	31,200	31,000	31,380	30,800	30,380
22 క్యారట్లు	29,280	28,800	28,980	28,800	29,180
క్రితం ముగింపు	28,890	28,800	28,860	28,550	28,930
వెండి (కిలో)	40,500	40,800	40,400	40,700	42,500
క్రితం ముగింపు	40,400	41,000	40,500	40,400	42,400

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	70.00	విజయవాడ	75.00
కరీంనగర్	72.00	గుంటూరు	75.00
వరంగల్	76.00	ఒంగోలు	77.00
మహబూబ్‌నగర్	70.00	చిత్తూరు	65.00
కర్నూలు	70.00	నెల్లూరు	74.00
విశాఖపట్నం	70.00	అనంతపురం	73.00
గోదావరి	75.00		

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.20 — నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	360.00	చిత్తూరు	383.00
వరంగల్	362.00	చెన్నై	390.00
విజయవాడ	360.00	నమక్కల్	375.00
గోదావరి	360.00	బెంగళూరు	380.00
విశాఖపట్నం	365.00	ముంబై	405.00

ADITYA SPIN. 8.34(8.76)120
AGRO TECH FO 636.35(654.3)1034
AISHWARYA TE 8.31(8.6)16798
ALPHAGEO (I) 865.15(893.85)2368
ALU FLUORIDE 113.4(119.35)21361
AMAR RAJA BA 768.75(804.05)47100
ANDHRA BANK 49.2(51.25)567855
ANDHRA CEMEN 12.54(13.2)17689
ANDHRA PETRO 64.05(67.05)136326
ANJANI PORTL 210.65(225)5471
ASTRA MICRO 108.15(112.7)91991
AUROB.PHARMA 605.1(612.8)238290
AVANTEL LTD 510.65(537.5)11314
AVANTI FEEDS 2345.7(2400.8)35231
B.N.RATHI SE 39(41.05)9143
BALAJI AMINE 618.9(675.7)30067
BAMBINO AGRO 257.45(271)2503
BARTRONICSIN 13.35(13.78)28905
BHAGIRA.CHEM 292.05(289)3575
BHAGYA INL 38.85(41.1)25042
BHARATFIN 1034.95(1065)56950
BNR UDYOG 33.5(32.5)152
CAMBRIDGE 81.75(83.4)1349
CCHHL 15.35(16)97707
CCL PRODUCTS 276.75(294.6)19632
CELESTIAL 17.05(18.05)15517
CIL SECURITS 30.45(33.85)4315
COROM INTER 548.05(544.8)16979
CUBEX TUBING 26(26.4)2290
CYBERMATE 3.36(3.51)64510
CYIENT 618.5(640.85)31295
DANLAW TECH. 82.8(87)8569
DECAN CEMENT 554.55(575.7)290
DHAN ROTO SP 40.45(42.5)500
DIAMONPOWER 17.55(18.35)87640
DIVI'S LAB. 1028.9(1040.95)47778
DIVYA.GRANIT 113(115)487
DQ ENT 16.4(17.25)12356
DR.REDDY'S 2122.1(2156.95)86932
EMPEE SUGARS 4.53(4.65)2595
EVEREST ORG. 140.7(143.1)475
FACOR ALLOYS 3.62(3.81)58936
FIRSTOBJ 16(16.3)4564
GATI LTD. 120(128.15)403869
GAYATRI BIO 10(10.5)10
GAYATRI PROJ 205.05(211.1)34181
GENNEX LAB 4.66(4.65)374011
GMR INFRASTR 19.25(22.75)15265916
GODAVARI DRU 35.4(37.8)9881
GOLDST INFRA 199.95(222.15)47831
GOLDSTONE EN 14.25(15)11775
GRANULES (I) 121.4(128)233428
GVK POWERINF 20.5(21.55)994827
HBL P SYS 56.9(62.25)207121
HERITGFOOD 724.95(751.4)5769
HIND.FLUROCA 14.1(14.2)1550
HINDUSTN BIO .7(.7)100
I.C.S.A. IND 4.51(4.5)66605
IKF TECHNO 1.19(1.14)802377
INCAP LTD. 100.95(105)2387
IPAPPM 304.25(325.4)40699
IVRCL LTD 4.99(5.25)293768
KAKATIYA CEM 341.2(373.55)21768
KALLAM SPG. 22.95(22.7)68078
KAVERI SEED 493.7(507.55)44569

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు BSE

KCP LTD 131.3(140.45)93576
KERNEX MICRO 49.35(51.9)1449
KNR CONST 299.7(305.2)33330
KREBS BIOCHM 136.1(141.05)6579
LANCO INFRA 1.49(1.56)1970982
LOKESH MACH 66.1(69)66247
LOTUS CHOC 49.15(51.7)3955
MADHUCON PRJ 29.6(32.1)37416
MOLD-TEK TEC 69.45(68.9)4428
MOSCHIP SEMI 35.85(36.9)108854
MSR INDIA 36.75(36.55)7101
N C L IND. 255.3(270.95)25566
NACLIND 51.1(57)107239
NATCO PHARM 924.35(942.6)24196
NCC 115.15(124.5)677199
NEHA INTER. 7.17(7.58)46619
NETTLINX LTD 88.65(92.1)12611
NEULAND LAB. 787.95(820.9)16071
NIHAR INFO 13.85(14.5)370
NILE LTD. 866.15(917.35)13207
NTL 4.29(4.33)34302
OIL COUNTRY 45.65(50.55)20882
PADMALAYA TE 5.04(5.3)17609
PALRED 89.85(98.65)9356
PANYAM CEMEN 55.25(57.5)15307
PENNAR STEEL 57(60.95)149455
PFL INFOTECH 10.45(11)3501
PHYTOCHEM I. 62.55(70.95)17323
PITTI LAMIN. 80.95(85.65)14228
POKARNA LTD 211.7(221.25)10923
PRAJAY ENGS. 15.4(16.2)5282
PREMIER EXPL 408.6(426.05)2116
PRISM CEMENT 126.7(134.65)219004
RAIN 331.8(362.85)837581
RAJ PACKAGIN 36.05(38.9)2775
RAJVIR IND 42.1(44)110
REG.CERAMIC 6.2(6.52)600
RESTILE CER. 8.01(8.6)10413
SAGAR CEM. 962.05(1004.6)2761
SAMKRG PIST. 304.7(320.85)14784
SAMPRE NUTRI 64.8(68.2)3862
SANGHI IND. 117.8(124.75)67721
SATVAH.ISPAT 23.2(25.8)45736
SAVEN TECHNO 20(22)13441
SIBAR AUTO 21.95(21.55)45901
SMPL 1.5(1.5)48143
SMS PHARMACE 92.9(97.4)21352
SREE RAYALA 173.5(188.6)9685
STEEL EXCH 31.7(33.1)39230
SUJANA INDUS 1.12(1.17)54280
SURANATP 5.75(5.93)9949
SURYACHAKRA 1.65(1.68)82763
SURYAMBA SP 71.15(73.15)2298
SURYAVA SPIN 7.43(7.82)50
SURYLAK.COTT 85.05(89)6597
SUVEN LIFE S 191.65(209.45)226923
TAJ GVK HOTL 166.9(174.55)23523
TANLA 31.6(33.35)114560
TCI INDUS. 906(952)10
TRANSCORP IN 43(42)50730
TRANSGENE BI 2.29(2.34)7567
TRANSPORT CO 272.5(281.6)6204
USHER AGRO 7.56(7.9)11190
VICEROY HOTE 16.45(17.2)122288
VIJAY TEXTIL 56.5(59.45)7119
VIMTA LABS 199.6(214.2)38579
VIRAT CRANE 44.05(46.15)7690
VIRINCHI 126.75(133.4)80109
VISAKA IND. 694.5(761.95)17437
VISTA PHARMA 40.2(42.3)31792
VIVIMED LABS 80.1(85.1)156449
VST INDUS. 3323.6(3352.05)155
WATERBASE 298.75(287.3)727086
XLENERGY 3.63(3.82)20862
YBRANTDIGI 5.75(6.01)539166
ZEN TECH 112.65(119.85)62090
ZENOTECH 45.05(46.05)10074

ఎన్ఎస్ఇ-500 NSE
షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 589.95(622.5)11400
AARTIIND 1090.45(1100.1)175132
ABAN 193.2(206.6)1782035
ABB 1678.55(1700.45)147057
ABFRL 156.55(163.6)1673354
ABGSHIP 11.65(12.05)17367
ACC 1679.8(1737)262985
ADANIENT 197.2(214)6946208
ADANIPORTS 417.95(428.75)4265914
ADANIPOWER 32.7(36.75)17433690
ADANITRANS 193.8(207.3)647152
AEGISCHEM 268.05(274.95)445809
AHLUCONT 333.5(353.6)102656
AIAENG 1428.9(1500.6)117175
AJANTPHARM 1390(1403.4)247965
AKZOINDIA 1809.85(1836.25)30042
ALBK 61.75(64.65)3261370
ALLCARGO 189.8(193.9)469325
ALOKTEXT 3.4(3.55)1793142
AMARAJABAT 767.9(808.5)594397
AMBUJACEM 259.55(266.45)3017102
AMTEKAUTO 23.55(24.35)428630
ANANTRAJ 58.8(66.45)2130465
ANDHRABANK 49.15(51.25)4897242
APARINDS 728.05(742.55)23371
APLLTD 535.2(551.45)91798
APOLLOHOSP 1156.95(1218.55)435779
APOLLOTYRE 249.5(262.35)5641354
ARVIND 380.05(406.1)3191059
ASHIANA 178.3(186.1)406614
ASHOKA 222.9(230)172846
ASHOKLEY 122.3(123.35)38049390
ASIANPAINT 1137.9(1153)872105
ASTRAL 782.4(793.2)23565
ASTRAZEN 1086.65(1150.3)8894
ATUL 2678.5(2721.05)13896
AUROPHARMA 605.45(611.2)2253413
AVANTIFEED 2352.15(2400.55)238830
AXISBANK 564.9(592.8)6185174
BAJAJ-AUTO 3241.3(3412.95)1269438
BAJAJCORP 489.05(488.15)47422
BAJAJELEC 440.75(470.65)517787
BAJAJFINSV 4935.75(5038.4)375160
BAJAJHIND 13.35(13.95)4486911
BAJAJHLDNG 2781.45(2801.95)16452
BALKRISIND 1090.8(1131.15)787085
BALLARPUR 14.3(15.25)2137706
BALMLAWRIE 232(238.3)139378
BALRAMCHIN 111.3(118.4)2769940
BANKBARODA 153.2(152.35)24420057
BANKINDIA 147.55(153.5)5425726
BASF 2005.05(2062.25)29616
BATAINDIA 689.7(710.3)911876
BBTC 1285.45(1419.65)193530
BEML 1283.05(1455.75)895176
BERGEPAINT 246.85(260.15)830698
BFUTILITIE 431.4(469)628252
BGRENERGY 123.45(131.65)152176
BHARATFIN 1039.65(1066.75)649689
BHARATFORG 690.8(724.45)1050389
BHARTIARTL 422.35(438.4)6009663
BHEL 93.5(100.35)12197761
BHUSANSTL 46.8(50.1)7551930
BIOCON 598.2(619.1)2013345
BIRLACORPN 1107.8(1187.1)51480
BLISSGVS 195.1(205.5)364634
BLUEDART 4620.15(4673.9)9298
BLUESTARCO 718.15(731.55)161946
BOMDYEING 191.75(221.55)6431912
BOSCHLTD 19474.4(19517.85)22653
BPCL 477.15(490.35)2990091
BRFL 64.2(67.55)117201
BRIGADE 278.9(289.55)78643
BRITANNIA 4726.45(4740.5)187184
CADILAHC 410.85(417.65)751620
CANBK 311.3(329.9)8751176
CAPF 681.85(726.15)1501456
CARERATING 1328.05(1361.75)68656
CASTEXTECH 5.3(5.55)551105
CASTROLIND 179.7(183.75)2530727
CCL 275.9(294.75)232379
CEATLTD 1647.45(1884.95)1348319
CENTRALBK 70.35(72.7)369363
CENTURYPLY 309.65(322.9)242880
CENTURYTEX 1293.5(1383.1)1072610
CERA 3341.2(3436.75)46601
CESC 1000.2(1045.35)876894
CHAMBLFERT 144.45(154.25)1703881
CHENNPETRO 382.9(406.75)1019670
CHOLAFIN 1274.55(1334.8)649932
CIPLA 581.15(587.05)998752
CLNINDIA 599.4(626.4)44737
COALINDIA 290.35(295.6)6393201
COLPAL 1117.65(1130.45)258400
CONCOR 1337.7(1387.3)625235
COROMANDEL 549.6(549)164736
CORPBANK 36.3(38.4)594576
COX&KINGS 235.3(243.6)517244
CRISIL 1953.3(1978.5)40127
CUB 158.45(161.3)842852
CUMMINSIND 829.2(903.05)1849800
CYIENT 620.4(641.85)547807
DABUR 344.45(349.7)1350425
DALMIABHA 2829.35(2972)257953
DBCORP 326.5(330)70003
DBREALTY 58.9(61.95)493169
DCBBANK 165.65(175.7)2986491
DCMSHRIRAM 553.45(575.2)195346
DEEPAKFERT 358.75(381.8)310066
DELTACORP 330.5(356.4)3159054
DEN 99.65(106.75)463749
DENABANK 23.75(24.8)2554356
DHANUKA 699.2(725.55)36785
DHFL 519.45(568.35)7725497
DISHTV 72.4(77.35)6052594
DIVISLAB 1028.25(1043.8)1850108
DLF 223.4(245)16904503
DREDGECORP 685.05(730.95)345465
DRREDDY 2123.55(2157.95)959646
DYNAMATECH 1772.65(1823.85)4818
ECLERX 1481.3(1558.45)51622
EDELWEISS 261.4(281.6)4253817
EICHERMOT 27811.75(28047.35)149859
EIDPARRY 318.65(327.35)157186
EIHOTEL 182(190.05)205854
ELECTCAST 32.7(34.75)631079
ELGIEQUIP 314.8(322.4)80909
EMAMILTD 1104.85(1142.1)400349
ENGINERSIN 165.9(172.5)3099198
EROSMEDIA 190.85(201.65)700638
ESCORTS 860.65(872.95)3880187
ESSDEE 68.45(69.95)70565
ESSELPACK 271.75(286.75)48118
EVEREADY 395.15(414.3)259449
EXIDEIND 211.75(219.75)4337403
FCONSUMER 58(63.5)8271345
FDC 228(232.25)48431
FEDERALBNK 93.3(97.55)12597941
FINCABLES 700.85(723.7)62190
FINPIPE 653.2(646.85)151979
FLFL 355.6(381.1)151995
FORTIS 126.45(132.6)11857160
FSL 37.9(41.05)9567917
GAIL 466.45(486.25)3418999
GATI 119.8(128.35)1352585
GDL 224.1(227.15)107453
GEPIL 882.95(922.85)57023
GESHIP 380.25(396.95)84483
GET&D 400.8(423.75)50553
GILLETTE 6449.75(6550.85)7086
GLAXO 2467.85(2459.15)11220
GLENMARK 589.55(588.15)1308916
GLOBOFFS 33.15(34.85)14588
GMDCLTD 138.5(146.6)333603
GMRINFRA 19.25(22.75)147724280
GODFRYPHLP 891(926)233926
GODREJCP 1051.6(1053.3)517329
GODREJIND 580.75(611.55)453421
GODREJPROP 806.6(807.45)1023373
GPPL 140.85(142.25)318385
GRANULES 121.3(127.55)2495854
GREAVESCOT 134.1(138.75)1482315
GREENPLY 333.5(339.45)38613
GRINDWELL 511.6(512)22943
GRUH 567.8(576.5)431863
GSFC 129.1(140.1)2898440
GSKCONS 6607.95(6716.8)7342
GSPL 192.95(200.4)1076645
GUJFLUORO 796.35(819.55)82914
GUJGASLTD 849.45(845.4)46849
GULFOILLUB 875.95(904.1)20809
GVKPIL 20.65(21.7)2453850
HATHWAY 36.95(38.1)3922960
HAVELLS 509.6(525.4)1090876
HCC 36.1(39.45)20483526
HCL-INSYS 53.85(57.1)3621230
HCLTECH 990.9(984.9)1672528
HDFC 1903.85(1967.55)3272591
HDFCBANK 1948(1991.15)1836531
HDIL 51.35(56.65)24209581
HEIDELBERG 148.95(160)331464
HEROMOTOCO 3623.45(3732.95)469510
HEXAWARE 370.05(379.4)916712
HFCL 26.65(29.45)11676192
HIMATSEIDE 334.75(346.9)158075
HINDALCO 249.85(256.25)21737420
HINDCOPPER 76.55(80.15)4322816
HINDPETRO 374.5(392.35)3892171
HINDUNILVR 1372.2(1371.25)1699619
HINDZINC 294.35(307.95)1780007
HMT 35.85(37.7)35691
HMVL 240.5(250)30563
HONAUT 16696.5(16987.2)868
HOTELEELA 19.6(21.35)657469
HSIL 424.1(436.15)93272
HTMEDIA 94.1(97.8)534047
IBREALEST 193.4(208.9)10615323
IBULHSGFIN 1319.6(1377.45)2120577
ICICIBANK 335.1(346.2)16957983
ICRA 3921.6(3953)2429
IDBI 58.65(63.65)10222631
IDEA 88.3(91.3)23507092
IDFC 52.45(55.65)8563202
IFBIND 1216.4(1229.5)23415
IFCI 25.35(28.15)18222399
IGARASHI 817.85(830.35)18734
IIFL 761(808.55)611404
IL&FSTRANS 75.3(78.9)477658
INDHOTEL 129(138.35)1070027
INDIACEM 153.3(166.2)6971119
INDIANB 340.3(353.6)1255776
INDOCO 255.45(268.25)164930
INDUSINDBK 1761.3(1795.45)2192706
INEOSSTYRO 926.8(982.15)13674
INFRATEL 344.85(346.85)4467011
INFY 1143.25(1144.6)5122243
INGERRAND 758.05(770.55)13937
INOXLEISUR 282.9(283.6)374314
INOXWIND 119.85(127.85)180936
INTELLECT 171.6(184.4)1463136
IOB 21.1(22.25)1623537
IOC 408.65(417.9)4844239
IPAPPM 303.15(324.8)208902
IPCALAB 561.9(562.35)161057
IRB 224.05(243.15)2176847
ITC 275.35(275.3)35008302
J&KBANK 69.1(72.3)704898
JAGRAN 166.6(169.1)47206
JAICORPLTD 161.55(179.5)2171854
JBCHEPHARM 304.05(311.55)138200
JBFIND 166.85(174)159556
JCHAC 2419.3(2564.7)11602
JETAIRWAYS 685.6(769.15)5685160
JINDALPOLY 342.85(362.55)125994
JINDALSTEL 250.55(265.95)14345960
JISLJALEQS 116.9(126.7)42207388
JKCEMENT 1092.9(1131.25)23575
JKIL 293.65(321.85)251879
JKLAKSHMI 405.2(413.25)77440
JKTYRE 173.9(187.95)3193166
JMFINANCIL 158.75(168.65)4810814
JPASSOCIAT 17.95(20.4)83206059
JPINFRATEC 14.25(14.95)2369046
JPPOWER 6.4(6.9)5335369
JSWENERGY 84.05(87.35)6887270
JSWHL 1680.15(1699.7)22716
JUBILANT 880.1(919.85)942520
JUBLFOOD 2006.2(2047.35)1012110
JUSTDIAL 449.15(512.15)13147723
JYOTHYLAB 365.3(365.15)128386
KALPATPOWR 434(461.5)91321
KANSAINER 499.95(511)257907
KEC 340.2(349.9)430687
KESORAMIND 130.55(140.95)756272
KIRLOSENG 381.2(380.95)23497
KITEX 267.25(286.9)118991
KOLTEPATIL 329.35(368.8)376564
KOTAKBANK 1085.95(1120.95)2281820
KPIT 197.35(208.7)3305291
KRBL 592.1(606.05)79929
KSCL 494.2(507.2)1013960
KSK 15(15.75)432643
KTKBANK 138.85(144.6)3464788
KWALITY 92.7(98.85)1725745
L&TFH 157.7(171.05)9112430
LAKSHVILAS 128.4(131.15)937881
LAOPALA 605.9(630.2)25929
LAXMIMACH 5799.65(6096.85)8205
LICHSGFIN 511.9(531.85)3580691
LITL 1.6(1.65)326033
LT 1415.45(1455.6)3621563
LUPIN 847(860.4)2532888
M&M 770.25(798.75)3783976
M&MFIN 446.35(470.6)1715378
MAGMA 159.35(163.8)119835
MAHINDCIE 212.9(226.45)1089557
MAHLIFE 491.05(498.3)83887
MANAPPURAM 106.25(116.05)10222103
MANPASAND 376.35(386.55)260035
MARICO 304.5(310.7)1147132
MARKSANS 37.95(39.9)6292962
MARUTI 8990.6(9401.85)984189
MAYURUNIQ 477.3(502.75)60050
MCDOWELL-N 3182.3(3302.8)498222
MCLEODRUSS 165.95(172.4)202452
MERCK 1429.35(1450.7)31206
MHRIL 323.05(336.95)123270
MINDACORP 192.55(202.75)444986
MINDTREE 735.15(753.6)902642
MMTC 56.1(59.95)1541768
MOIL 235.15(244.3)663081
MONSANTO 2522.75(2612.15)13825
MOTHERSUMI 352.05(362.75)3756722
MOTILALOFS 1236.15(1283.85)119648
MPHASIS 854.65(879.65)204011
MRF 69259.4(71776.65)19860
MRPL 117.05(129.05)4927906
MTNL 21.75(24.4)2804186
MUTHOOTFIN 402.1(437.4)1350410
NATCOPHARM 922.2(944.15)282076
NATIONALUM 70(74.6)12103519
NAUKRI 1369.3(1326.85)1246502
NAVKARCORP 173.9(185.2)293687
NCC 114.95(124.9)6334433
NETWORK18 50.75(55.1)1360121
NHPC 27.85(29.15)8726582
NIITTECH 790(835.1)1573258
NITINFIRE 5.9(6.2)396644
NLCINDIA 102.2(102.4)1066050
NMDC 132.8(141.7)5070189
NTPC 165.2(169.05)4003119
OBEROIRLTY 490.25(521.7)410403
OFSS 4192.8(4207.95)50521
OIL 345.65(357.9)410036
OMAXE 228.85(230)363553
ONGC 192.7(194.9)12239774
ORIENTBANK 112.4(114.2)4127394
ORIENTCEM 144.55(152.2)143553
ORISSAMINE 1755.3(1832.45)5342
PAGEIND 20052.8(21294.55)21851
PARSVNATH 22.65(23.7)106029
PCJEWELLER 364.25(484.3)127291189
PEL 2648.65(2749.15)244101
PERSISTENT 784.3(784.15)261413
PETRONET 243.3(252.1)5596819
PFC 110.95(117)10086451
PFIZER 2230.35(2314.9)13738
PFS 33.35(34.7)1647037
PGHH 9226.75(9259.25)2337
PHOENIXLTD 634.5(674.65)101368
PIDILITIND 862.8(899)792986
PIIND 886.6(913.5)119439
PNB 161.85(167.55)17622089
POLARIS 412.7(438.25)854204
POWERGRID 192.9(194.85)12422214
PRAJIND 100.2(103.95)2062627
PRESTIGE 311.75(327.05)372878
PRISMCEM 126.9(133.7)883584
PTC 97.15(103.7)2414005
PUNJLLOYD 20.95(22.85)2489401
PURVA 142.25(157.3)775114
PVR 1302.15(1418.85)476738
RADICO 324.8(351.6)3229590
RAIN 332.4(363.1)6121337
RAJESHEXPO 820.05(820.6)360060
RALLIS 236.1(245.4)614226
RAMCOCEM 736.4(758.7)206710
RAMCOSYS 478.8(484.4)37871
RATNAMANI 994.05(1020.8)16730
RAYMOND 933.3(1017.7)1054416
RCF 87.2(93.15)5654788
RCOM 26.1(28.6)98805318
RECLTD 145.4(153.45)7276175
REDINGTON 155.55(173.45)580409
RELAXO 611.4(632.9)13473
RELCAPITAL 436.75(486.2)8575763
RELIANCE 904.35(943.85)13242095
RELINFRA 449.75(492.75)3175889
RENUKA 14.5(15.4)2944628
REPCOHOME 592.85(625.95)610309
RIIL 491.85(530.1)545031
RKFORGE 772.35(790.4)91096
RNAVAL 38.55(44.15)9996313
ROLTA 59.3(66.2)2576609
RPOWER 41.25(44.2)15203924
RTNPOWER 6.6(7.05)13555836
RUCHISOYA 15.95(16.85)1541502
SADBHAV 390.75(409.9)334301
SADBHIN 132.7(140.45)466359
SAIL 83.6(89.35)13852493
SANOFI 4989.15(4977.8)15670
SBIN 297.35(306.05)23274673
SCHAEFFLER 5415.1(5479.25)2448
SCHNEIDER 117.5(122.9)127062
SCI 74.65(79.7)952706
SHARDACROP 417.65(437.3)15804
SHILPAMED 526.2(573.15)62916
SHK 297.2(302.25)211027
SHOPERSTOP 519.1(521.45)147365
SHREECEM 17038.4(17453.05)22005
SHRIRAMCIT 1996.05(2044.35)41252
SIEMENS 1292.85(1323.75)251785
SIMPLEXINF 567.15(597.4)37839
SINTEX 22.15(23.25)5687011
SITINET 21.95(22.7)646813
SJVN 34.7(35.1)1167641
SKFINDIA 1749.95(1782.6)6654
SMLISUZU 828.5(835.8)32092
SNOWMAN 52.2(56)1813985
SOBHA 547.85(564.45)233473
SOMANYCERA 714.2(739.25)36983
SONATSOFTW 275.75(297)370970
SOUTHBANK 28.2(30)26445627
SPARC 420.95(454.35)334437
SREINFRA 85.2(95.75)3785936
SRF 1797.7(1806.3)317696
SRTRANSFIN 1321.9(1380.05)964172
STAR 711.2(746.65)636928
STCINDIA 148.85(155.95)27456
SUNDARMFIN 1659.15(1713.95)5870
SUNDRMFAST 513.6(532.65)301033
SUNPHARMA 551.2(554.3)10873325
SUNTV 953.15(1012.4)1040044
SUPREMEIND 1308.35(1363.15)36710
SUVEN 191.45(209.5)1009525
SUZLON 13.6(14.6)41283349
SWANENERGY 202.9(213)269694
SYMPHONY 1774.75(1801.6)29419
SYNDIBANK 67.15(69.35)9476550
SYNGENE 598.9(598.4)160168
TAKE 164.6(166.15)275625
TATACHEM 692.25(718.95)1223666
TATACOFFEE 138.85(145.35)716561
TATACOMM 616.9(623.1)1563050
TATAELXSI 993.05(1024.6)463070
TATAGLOBAL 274.85(288.35)6697007
TATAMOTORS 383.75(393.65)10070356
TATAMTRDVR 214.2(222.05)2891386
TATAPOWER 84.8(89.7)6950966
TATASPONGE 993.85(1065.3)217266
TATASTEEL 670.45(696.75)6500926
TBZ 113.25(121.95)1539877
TCS 3153.65(3138.6)1228245
TECHM 619.45(611.05)3994302
TECHNO 360.05(374.4)52755
TEXRAIL 92.85(101.55)1511383
THERMAX 1220.9(1284.1)20679
THOMASCOOK 224.45(234.35)1052077
TIDEWATER 6476.75(6765.9)4205
TIMKEN 855.05(899.55)33478
TITAN 822.2(831)8088986
TNPL 398.4(411.95)132109
TORNTPHARM 1358.35(1354.9)89079
TORNTPOWER 261.45(277.5)888189
TREEHOUSE 13.35(13.6)20500
TRIDENT 73.45(77.4)1147007
TRITURBINE 126.5(129.55)393152
TTKPRESTIG 7065.4(7328.85)5192
TTML 6.85(6.95)1675219
TV18BRDCST 53.9(59.75)14164226
TVSMOTOR 645.25(671.2)1585891
TVSSRICHAK 3465.8(3588.45)6211
TVTODAY 449.95(455.55)217696
UBL 1139.85(1193.55)585838
UCOBANK 29.6(31)977097
UFLEX 393.55(419.3)316061
ULTRACEMCO 4179.45(4391.45)240012
UNICHEMLAB 358.15(359.85)221577
UNIONBANK 127.5(132.1)5635071
UNITECH 7.5(8.25)48890469
UPL 733.05(758.85)2254820
VAIBHAVGBL 672.75(716.1)42133
VAKRANGEE 262.65(291.8)1960262
VEDL 334.3(341.45)11879455
VIDEOIND 17.3(18.2)1801308
VIJAYABANK 60.2(62.6)1884308
VINATIORGA 926.95(963.5)17725
VIPIND 341.2(343.4)447110
VOLTAS 572.55(607.05)1732350
VRLLOG 428.75(440.05)305013
VSTIND 3349.7(3349.7)2590
VTL 1292.3(1303.2)31741
WABAG 564.15(590.25)161931
WABCOINDIA 7093.05(7342.75)4262
WELCORP 155.4(169.4)975933
WELSPUNIND 63.6(68.35)2211252
WHIRLPOOL 1445.9(1502.15)158970
WIPRO 300.6(300.75)2517624
WOCKPHARMA 734.35(780.3)3696882
WONDERLA 374.15(382.3)68104
ZEEL 586.1(594.95)1443177
ZEELEARN 43(44.15)707364
ZENSARTECH 925.45(945.85)27870
ZYDUSWELL 988.25(1007.65)10941

స్పీడ్‌లో జియో టాప్

న్యూఢిల్లీ : 4జి బ్రాడ్‌బ్యాండ్ సర్వీసులు అందించే రిలయన్స్ జియో డౌన్‌లోడింగ్ స్పీడ్‌లో అగ్రస్థానంలో నిలిచింది. ట్రాయ్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం 25.6 మెగాబైట్ల వేగంతో నవంబరు నెలలో జియో ముందు వరుసలో ఉంది. డౌన్‌లోడింగ్ స్పీడ్‌లో జియో తొలి స్థానంలో నిలవడం వరుసగా ఇది 11వ సారి. ఈ విభాగంలో జియోకి పోటీదారైన వొడాఫోన్ 10 ఎంబిపిఎస్, భారతి ఎయిర్‌టెల్ 9.8 ఎంబిపిఎస్, ఐడియా సెల్యులార్ 7 ఎంబిపిఎస్‌తో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. మై స్పీడ్ అప్లికేషన్ సహాయంతో దేశంలో టెలికాం సర్వీసులు అందించే సంస్థల డౌన్‌లోడ్ స్పీడ్‌ను ట్రాయ్ సేకరిస్తుంది.

ధరల పెరుగుదల

ఆందోళనకరమే..

అయినప్పటికీ ద్రవ్యోల్బణం అదుపులోనే.. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ



న్యూఢిల్లీ: పెరుగుతూపోతున్న ధరలు ఆందోళన కల్గించే విషయమేనన్న కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ.. అయినప్పటికీ ద్రవ్యోల్బణం ఇంకా లక్షిత నియంత్రణ స్థాయిల్లోనే ఉందన్నారు. రిటైల్ ధరల ఆధారిత ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి (+/ 2) స్థాయిలో కట్టడి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయంగా కూరగాయలు, అంతర్జాతీయంగా ముడి చమురు రేట్లు గణనీయంగా పెరగడంతోపాటు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏడో వేతన సంఘం సిఫారసుల అమలు ఈ మధ్యకాలంలో ధరాఘాతం తీవ్రత పెరగడానికి కారణమైందని జైట్లీ అన్నారు.

పిఎస్‌బిల్లో మరిన్ని విలీనాలు

ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో (పిఎస్‌బి) మరిన్ని విలీనాలు చేపట్టడంతో పాటు ఐడిబిఐ బ్యాంక్ ప్రైవేటీకరణ విషయంలో కట్టుబడి ఉన్నామని జైట్లీ స్పష్టం చేశారు. పిఎస్‌బిలను ఆర్థికంగా బలోపేతం చేశాక తగిన సమయం చూసి ఈ విషయంలో ముందుకెళ్తామన్నారు.

డిజిన్వెస్ట్‌మెంట్ టార్గెట్ సాధ్యమే..

ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల ఉపసంహరణ (డిజిన్వెస్ట్‌మెంట్) ద్వారా వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2018-19) రూ. 80 వేల కోట్లు సేకరించాలన్న లక్ష్యాన్ని సాధించగలమని జైట్లీ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి (2017-18) కేంద్రం రూ. 72,500 కోట్ల డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యాన్ని అధిగమించింది. ఇప్పటికే సుమారు రూ. లక్ష కోట్లు సేకరించగలిగింది.

నమ్మకమైన పన్ను చెల్లింపుదారులు కాబట్టే స్టాండర్డ్ డిడక్షన్: అధియా

వేతన జీవులు నమ్మకమైన పన్ను చెల్లింపుదారులు కాబట్టే వారికి రూ.40 వేల స్టాండర్డ్ డిడక్షన్ ప్రయోజనం కల్పించామని ఆర్థిక కార్యదర్శి హస్ముఖ్ అధియా అన్నారు. ప్రస్తుతం ఏటా రూ.19,200 రవాణా ఖర్చులు, రూ.15వేల వరకు వైద్య ఖర్చులకు (మొత్తం రూ.34.200) పన్ను రాయితీ క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉంటుంది. వీటి స్థానంలో వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి వైద్య, రవాణా ఖర్చుల కింద రూ.40 వేల పన్ను రిబేట్ క్లెయిమ్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు బడ్జెట్ ప్రజెంటేషన్‌లో ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఈ ఖర్చులకు ధ్రువీకరణగా ఎలాంటి బిల్లులు లేదా రశీదులు సమర్పించాల్సిన అక్కర్లేదని ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు (సిబిడిటి) స్పష్టం చేసింది. ఈ వసతి పింఛనుదారులకు కూడా వర్తించనుంది.

జిఎస్‌టిఎన్‌ను వివరణ కోరాం..

ఇ-వే బిల్లు విధానం అమలైన తొలిరోజే సాంకేతిక లోపాల కారణంగా జిఎస్‌టి నెట్‌వర్క్ క్రాష్ అయింది. దాంతో ఇ-వే బిల్లు విధానాన్ని ప్రభుత్వం వాయిదా వేసింది. ఈ విషయంపై జిఎస్‌టిఎన్‌ను వివరణ కోరడం జరిగిందని, పటిష్ఠమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని అధియా తెలిపారు.

రుణభారం రేటింగ్‌కు అవరోధమే

» తేల్చిచెప్పిన ఫిచ్

» కన్సాలిడేషన్ మాటేమిటి : ఏజెన్సీల ప్రశ్న

న్యూఢిల్లీ : ప్రభుత్వంపై ఉన్న భారీ రుణ భారం భారత రేటింగ్ పెంపునకు అవరోధమేనని ఫిచ్ రేటింగ్ ఏజెన్సీ స్పష్టం చేయగా ఆర్థిక కన్సాలిడేషన్ మాటేమిటని ఇతర రేటింగ్ ఏజెన్సీలు ప్రశ్నించాయి. 2018-19 ఆర్థిక సంవత్సరానికి గురువారం నాడు జైట్లీ ప్రతిపాదించిన బడ్జెట్‌లో విత్తలోటు ఈ ఏడాది 3.5 శాతానికి ఎగబాకే అవకాశం ఉన్నట్టు అంచనా వేశారు. బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి ప్రతిపాదించిన భారీ సామాజిక సంక్షేమ పథకాలు రానున్న సార్వత్రిక ఎన్నికల కోణంలో చూస్తే సమర్థనీయమే అయినా ఆర్థిక రంగానికి మాత్రం భారంగా పరిణమిస్తాయని ఫిచ్ రేటింగ్స్ డైరెక్టర్ థామస్ రూక్‌మేకర్ అన్నారు. ప్రభుత్వంపై రుణ భారం జిడిపిలో 68 శాతం ఉండడం రేటింగ్‌కు ప్రతికూలమని ఆయన పేర్కొన్నారు. 2021-22 నాటికి క్రమంగా విత్త లోటును మూడు శాతానికి దించాలన్న లక్ష్యాన్ని ప్రభుత్వం మరోసారి జారవిడిచిందని ఆయన వ్యాఖ్యానించారు. ఎఫ్ఆర్‌బిఎం కమిటీ నిర్దేశించిన మేరకు ప్రభుత్వ రుణభారాన్ని జిడిపిలో 40 శాతానికి కుదించాలన్న కట్టుబాటు ప్రశంసించదగినదే అయినప్పటికీ దాన్ని సాధించేందుకు నిర్దేశించుకున్న కాలపరిమితి 2022-23 లోగా అసాధ్యమే అవుతుందని రూక్‌మేకర్ అన్నారు. ప్రభుత్వ ఆర్థిక స్థితి బలహీనంగా ఉన్న కారణంగా ఫిచ్ సంస్థ గత మే నెలలో భారత రేటింగ్‌ను "బిబిబి మైనస్"గా కొనసాగించింది.

విత్తలోటుతో రాజీ

ప్రభుత్వం విత్తలోటు లక్ష్యంతో రాజీపడిందని ఇతర రేటింగ్ సంస్థలన్నాయి. వచ్చే ఏడాది విత్తలోటు లక్ష్యాన్ని పెంచడం వల్ల ఆర్థిక కన్సాలిడేషన్ ప్రక్రియ మూడు సంవత్సరాలు జాప్యం అవుతుందని క్రిసిల్ హెచ్చరించింది. ప్రభుత్వం రెవెన్యూ వ్యయాల మార్గం ఎంచుకోవడం ద్వారా ఉత్పాదకమైన వ్యయాల విషయంలో రాజీ పడిందని పేర్కొంది. పెట్టుబడి వ్యయాలను 40 వేల కోట్ల రూపాయల కుదించి 2.7 లక్షల కోట్లకు సవరించడం, రెవెన్యూ లోటు భారీగా పెరగడం ఆందోళనకరమైన అంశాలని ఇక్రా పేర్కొంది.

3.3 శాతం లక్ష్యం సాధ్యమే

యుకె ఇండియా బిజినెస్ కౌన్సిల్ మాత్రం 2018-19 సంవత్సరానికి నిర్దేశించుకున్న విత్తలోటు లక్ష్యం చేరడం సాధ్యమేనని పేర్కొంది. అలాగే పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం 80 వేల కోట్ల రూపాయలు కూడా సాధ్యమేనని తెలిపింది. 250 కోట్ల కన్నా తక్కువ టర్నోవర్ గల ఎంఎస్ఎంఇలకు 25 శాతం కార్పొరేట్ పన్ను సరైన దిశలో తీసుకున్న సరైన నిర్ణయమని కౌన్సిల్ సిఇఒ రియర్ హెల్డ్ అన్నారు.

ఆర్థిక క్రమశిక్షణకు తిలోదకాలిచ్చారు



ప్రభుత్వం గురువారం నాటి బడ్జెట్‌లో ఆర్థిక క్రమశిక్షణను వెనక్కి నెట్టింది. ప్రైవేటు పెట్టుబడులను ఉద్దీపితంచేసే చర్య ఒక్కటి కూడా బడ్జెట్‌లో లేదు. జాతీయ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జనాకర్షణకు పెద్దపీట వేశారు.

ఈశ్వర్ ప్రసాద్, ఆర్థికవేత్త, కార్నెల్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్



భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, సుసంపన్నతకు సహాయకారి అయ్యే అంశాలపై ప్రభుత్వం కట్టుబాటు ప్రకటించింది. మౌలిక వసతులు, ఆరోగ్య సంరక్షణ, అఫర్డబుల్ హౌజింగ్, ఇంధనం, విద్య రంగాలకు ఇచ్చిన ప్రాధాన్యం ఆర్థిక వ్యవస్థకు వెన్నుపూసగా నిలుస్తాయి. శక్తివంతమైన సంస్కరణల అజెండాతో అద్భుతమైన వృద్ధి పథంలో భారత్ నిలిచింది.

– నిషా దేశాయ్ బిస్వాల్, ప్రెసిడెంట్, యుఎస్ఐబిసి

వ్యవసాయం, డెయిరీ, ఆక్వాలకు పెద్దపీట



కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగంతో పాటు డెయిరీ, ఆక్వా రంగాలకు పెద్ద పీట వేశారు. ఇది శుభపరిణామం. వ్యవసాయదారులకే కాకుండా ఆక్వా, మత్స్య, పాడి పరిశ్రమలు నిర్వహించేవారికి కిసాన్ కార్డులు ఇవ్వడం వల్ల ఎన్నో ప్రయోజనాలుంటాయి. మత్స్య, పాడి పరిశ్రమ కోసం మరో పది వేల కోట్లు ఈ ఏడాది అదనంగా కేటాయించడం హర్షదాయకం

– నారా బ్రహ్మణి

బిట్‌కాయిన్ ట్రేడింగ్‌పై

పన్ను కట్టాల్సిందే..

» ఇప్పటికే లక్షల నోటీసులు జారీ: సిబిడిటి

న్యూఢిల్లీ: బిట్‌కాయిన్‌లో పెట్టుబడులు పెట్టిన లక్షలాది మందికి ఇప్పటికే పన్ను నోటీసులు పంపడం జరిగిందని సిబిడిటి (ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు) చీఫ్ సుశీల్ చంద్ర తెలిపారు. వారి నుంచి పన్నును తప్పక రాబడతామన్నారు. చాలామంది బిట్‌కాయిన్ ట్రేడింగ్‌లో ఆర్జించిన రాబడిపై ముందస్తు పన్ను చెల్లించలేదని, ఐటి రిటర్నులలో ఈ పెట్టుబడులను వెల్లడించలేదని చంద్ర వెల్లడించారు. గత ఏడాది డిసెంబర్‌లో ఐటీ అధికారులు హైదరాబాద్ సహా దేశంలోని ఎనిమిది నగరాల్లోని బిట్‌కాయిన్ ఎక్స్ఛేంజ్‌లలో సర్వే నిర్వహించారు. ఆ సందర్భంగా లక్షల కొద్ది ఇన్వెస్టర్ల లావాదేవీల గుట్టురట్టైంది.

క్రిప్టోకరెన్సీకి సర్కారు నో

బిట్‌కాయిన్‌తోపాటు ఇతర క్రిప్టో కరెన్సీలేవీ చెల్లవని, వాటిని వాడుకలోంచి తప్పించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టనుందని బడ్జెట్ ప్రసంగంలో అరుణ్ జైట్లీ వెల్లడించారు.

ఎంఎస్ఎంఇల వృద్ధికి ప్రోత్సాహం

కార్పొరేట్ పన్ను భారం తగ్గింపు నిర్ణయం ఎంఎస్ఎంఇల వృద్ధికి ఎంతగానో దోహదపడనుందని ఈ రంగ ప్రతినిధి ఒకరన్నారు. గతసారి బడ్జెట్‌లో రూ.50 కోట్ల వరకు వార్షిక టర్నోవర్ కలిగిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా కంపెనీల (ఎంఎస్ఎంఇ)కు కార్పొరేట్ టాక్స్‌ను 25 శాతానికి తగ్గించిన జైట్లీ.. ఈసారి పన్ను తగ్గింపు ప్రయోజనం వర్తించే టర్నోవర్‌ను రూ.250 కోట్లకు పెంచారు. తద్వారా దేశంలో రిటర్నులు దాఖలు చేస్తున్న 99 శాతం ఎంఎస్ఎంఇలకు కార్పొరేట్ పన్ను భారం తగ్గింపు ప్రయోజనం లభించనుంది. పన్ను భారం తగ్గడం ద్వారా ఎంఎస్ఎంఇలు వ్యాపార విస్తరణ కోసం మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం ఉంటుందని, ఫలితంగా ఈ రంగంలో మరిన్ని ఉద్యోగావకాశాలు పుట్టుకొస్తాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంత్రప్రెన్యూర్‌షిప్‌కూ ప్రోత్సాహం లభించనుందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

సెబి నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా

పెట్టుబడి సలహాదారులు, విశ్లేషకులారా పారాహుషార్. క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి 'సెబి' నిబంధనలను ఉల్లంఘించే ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్లు, ఎనలిస్టులపై కనీసం రూ.లక్ష నుంచి గరిష్ఠంగా రూ.కోటి జరిమానా విధించాలని వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (ఎఐఎఫ్), ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (ఇన్విట్స్), రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (రీట్స్)కు సంబంధించి నియమావళిని ఉల్లంఘించేవారిపైనా ఇదే తరహాలో భారీ పెనాల్టీ విధించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇక స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు, క్లియరింగ్ కార్పొరేషన్‌లు, డిపాజిటరీలు వ్యాపార నిబంధనలు అతిక్రమిస్తే రూ.5 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు జరిమానా చెల్లించాల్సి రావచ్చు.

జిఎస్‌టి తగ్గించాల్సిందే..

» నరెడ్కో డిమాండ్

2022నాటికి దేశంలోని ప్రజలందరి సొంతింటి కల నెరవేరాలంటే ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోకతప్పదని రియల్టర్ల సంఘం నరెడ్కో అంటోంది. ఇందులో భాగంగా వస్తుసేవల పన్నును 6 శాతానికి తగ్గించడంతోపాటు అద్దె గృహాలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని, రెసిడెన్షియల్ విభాగానికి మౌలిక హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు తమ డిమాండ్లను ప్రధానమంత్రి కార్యాలయంలోని సీనియర్ అధికారులకు నరెడ్కో ప్రతినిధులు అందించారు. అందుబాటు ధరల్లో గృహాలకు జిఎస్‌టి రేటును 8 శాతానికి తగ్గించిన ఫలితంగా మంచి ఫలితాలు ఉంటాయని వారు అంటున్నారు. అయితే 2022నాటికి అందరికీ గృహాలు కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే తాము డిమాండ్ చేసిన అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని చెబుతున్నారు. అద్దె గృహాలకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు లభిస్తే.. ఇలాంటి గృహాల నిర్మాణం పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. బడ్జెట్‌ను నరెడ్కో స్వాగతించింది.

నిరాశపరిచిన జైట్లీ



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : వ్యవసాయ రంగంపై దృష్టి సారించటమే కాకుండా గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వటం ద్వారా ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసేదిగా ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ ఉందని ఫిక్కీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ చైర్మన్ ఎం ప్రభాకర్ రావు అన్నారు. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి కేటాయింపులు చేయకపోవటం నిరాశపరిచిందని అన్నారు. అయితే ఎంఎస్ఎంఇ రంగానికి దన్నుగా నిలిచేందుకు కార్పొరేట్ టాక్స్‌ను 25 శాతానికి తగ్గించటం సంతోషకరమైన విషయమన్నారు. బ్యాంకింగ్ రంగ కన్సాలిడేషన్‌కు సబంధించి బడ్జెట్‌లో ఎలాంటి రోడ్‌మ్యాప్ లేకపోవటం విచారకరమని ప్రభాకర్ రావు అన్నారు.

హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో

జిఎంఆర్‌కు మరింత వాటా

» మలేషియా ఎయిర్‌పోర్ట్స్‌కు చెందిన 11 శాతం వాటా కొనుగోలు

» ఒప్పందం విలువ రూ.484 కోట్లు



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): జిఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (జిహెచ్ఐఎఎల్)లో జిఎంఆర్ గ్రూప్ వాటా మరింత పెరగనుంది. జిహెచ్ఐఎఎల్‌లో మలేషియా ఎయిర్‌పోర్ట్స్‌కు చెందిన 11 శాతం వాటాను 7.6 కోట్ల డాలర్ల (రూ.484 కోట్లు)కు కొనుగోలు చేస్తున్నట్లు జిఎంఆర్ ప్రకటించింది. సంస్థలో మలేషియా ఎయిర్‌పోర్ట్స్‌కు చెందిన 4.15 కోట్ల షేర్లను కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు జిఎంఆర్ వెల్లడించింది. ఈ ఏడాది డిసెంబరు 1లోగా వాటా కొనుగోలు ప్రక్రియ పూర్తికాకపోతే ఇరువర్గాల మధ్య కుదిరిన ఒప్పందం రద్దవుతుంది. ఒప్పందం పూర్తవడం నియంత్రణ మండళ్ల నుంచి లభించే అనుమతులపై ఆధారపడి ఉంటుందని జిఎంఆర్ పేర్కొంది. శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ అభివృద్ధి, నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన స్పెషల్ పర్పస్ వెహికిల్ (ఎస్‌పివి) అయిన జిహెచ్ఐఎఎల్‌లో జిఎంఆర్ గ్రూప్ సంస్థ జిఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్‌కు 63 శాతం, మలేషియా ఎయిర్‌పోర్ట్స్‌కు 11 శాతం వాటా ఉంది. తాజాగా కుదుర్చుకున్న డీల్ పూర్తయ్యాక జిఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ వాటా 74 శాతానికి పెరగనుంది. మిగతా వాటాలో 13 శాతం ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ), 11 శాతం తెలంగాణ ప్రభుత్వం కలిగి ఉన్నాయి.

ఏడాది చివరికి

ఎయిరిండియా అమ్మకం

» జూన్ నాటికి బిడ్డర్ ఖరారు



న్యూఢిల్లీ: ఎయిరిండియా అమ్మకం ప్రక్రియ ఈ ఏడాది చివరికల్లా పూర్తవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. జూన్ చివరికి బిడ్డర్ ఖరారయ్యే అవకాశం ఉన్నట్టు చెబుతోంది. రుణ భారంతో కుంగిపోయి పన్ను చెల్లింపుదారుల సొమ్మును స్వాహా చేస్తున్న ఎయిరిండియాను నాలుగు వేర్వేరు విభాగాలుగా అమ్మకానికి పెడతారు. లోకాస్ట్ విభాగం ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, అనుబంధ సంస్థ ఎఐఎస్ఎటిఎస్, ప్రాంతీయ విమానాలు నడిపే అలయన్స్ ఎయిర్, ఎయిరిండియా ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్, ఎయిరిండియా ఇంజనీరింగ్ సర్వీసెస్‌గా వాటిని విక్రయిస్తామని పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి జయంత్ సిన్హా తెలిపారు. వాటిలో ప్రైవేటు కంపెనీలు కనీసం 51 శాతం వాటా తీసుకోవాల్సి ఉంటుందని ఆయన అన్నారు. రానున్న కొద్ది వారాల్లో ప్రతిపాదిత వ్యూహాత్మక పెట్టుబడికి సంబంధించిన వివరాలతో ఒక సమాచార పత్రాన్ని విడుదల చేస్తామని, ఏయే విభాగాలు బిడ్డింగ్‌కు అందుబాటులో ఉంటాయి, వాటిలో ప్రభుత్వం వాటా ఎంత ఉంటుంది వంటి వివరాలన్నీ అందులో ఉంటాయని ఆయన చెప్పారు. ఎయిరిండియాపై ఆసక్తిని వ్యక్తీకరిస్తూ రెండు ఇఒఐలు మంత్రిత్వశాఖకు అందాయని ఆయన తెలిపారు. వాటిలో నో ఫ్రిల్స్ విమానయాన సంస్థ గో ఎయిర్‌తో పాటు ఒక విదేశీ బిడ్డర్ కూడా ఉన్నట్టు ఆయన చెప్పారు. కాని ఆ విదేశీ బిడ్డర్ పేరును వెల్లడించలేదు. 50 వేల కోట్ల రూపాయల రుణాల ఊబిలో పీకల్లోతు కూరుకుపోయిన ఎయిరిండియాలో వ్యూహాత్మకంగా వాటాలు విక్రయించాలని ప్రభుత్వం కొద్ది కాలం క్రితం నిర్ణయించి అందుకు సంబంధించిన విధివిధానాలు తయారుచేసేందుకు అరుణ్ జైట్లీ నాయకత్వంలో మంత్రుల స్థాయి బృందాన్ని ఏర్పాటు చేసింది. 51 శాతానికి పైగా వాటాలను బదిలీ చేయడం ద్వారా ఎయిరిండియాపై యాజమాన్య హక్కులు విజయవంతమైన బిడ్డర్‌కు ఇస్తామని, ప్రైవేటీకరించిన విభాగంలో ప్రభుత్వం వాటా 49 శాతం లేదా అంతకన్నా తక్కువగానే ఉంటుందని సిన్హా చెప్పారు. బ్రిటిష్ ఎయిర్‌వేస్, అమెరికన్ ఎయిర్‌లైన్స్, లుఫ్తాన్సా, క్వాంటాస్ వంటి విదేశీ విమానయాన సంస్థలైనా తమకు అభ్యంతరం లేదన్నారు. గతంలో యుపిఎ ప్రభుత్వం ప్రకటించిన పునరుజ్జీవ ప్రణాళిక కింద సంస్థకు 2012 నుంచి పదేళ్ల కాలవ్యవధిలో 30,231 కోట్ల రూపాయలు అందించాల్సి ఉండగా అందులో 26 వేల కోట్ల రూపాయలు ఇప్పటికే అందాయి. 2018-19 కేంద్ర బడ్జెట్‌లో 650 కోట్ల రూపాయలు కేటాయించారు. ఎయిరిండియాను ప్రైవేటీకరించడంతో పాటు 24 సిపిఎస్ఇల్లో వ్యూహాత్మక వాటాల విక్రయం గురించి జైట్లీ గురువారం నాటి బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించారు.

ప్రపంచ విపణిలోకి థమ్స్ అప్

కోల్‌కతా : కోకా కోలా సంస్థ ఎందరికో ప్రీతిపాత్రమైన థమ్స్ అప్‌ను ప్రపంచ విపణిలోకి తీసుకువెళ్లే ప్రయత్నంలో ఉంది. వచ్చే నెలలో దక్షిణాసియా మార్కెట్లలో థమ్స్ అప్ విడుదల చేయనున్నట్టు కోకా కోలా ప్రెసిడెంట్ కృష్ణ కుమార్ తెలిపారు. 2020 కన్నా ముందుగానే థమ్స్ అప్ 100 కోట్ల డాలర్ల (రూ.64 వేల కోట్లు) తొలి భారత బ్రాండ్‌గా మారుతుందని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు. పార్లే బిస్లెరి నుంచి థమ్స్ అప్‌ను 1993లో అమెరికన్ దిగ్గజం కోకా కోలా కొనుగోలు చేసింది. థమ్స్ అప్, థమ్స్ అప్ చార్జ్‌డ్ సహా 20 బ్రాండ్లను కోకా కోలా మార్కెట్ చేస్తోంది.

సౌర విద్యుత్ కోసం

రూ.48 వేల కోట్లతో కుసుమ్

న్యూఢిల్లీ : రైతాంగంలో సౌర విద్యుత్ వినియోగం, ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం భారీ స్కీమ్‌ను ప్రకటించింది. కిసాన్ ఊర్జా సురక్షా ఉత్థాన్ మహా అభియాన్ (కుసుమ్) పేరుతో 48,000 కోట్ల రూపాయలతో స్కీమ్‌ను ప్రారంభించినట్టు విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కె సింగ్ వెల్లడించారు. సౌర విద్యుత్ నీటి పంపులను వినియోగించే రైతులు, బీడు భూములను సౌర విద్యుత్ విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించే రైతులకు ఈ స్కీమ్ కింద ప్రోత్సాహకాలను అందిస్తారు. ఆర్థిక మంత్రి జైట్లీ వార్షిక బడ్జెట్‌లో ప్రకటించిన ఈ స్కీమ్‌కు సంబంధించిన వివరాలను సింగ్ విలేకరులకు తెలియజేశారు. గతంలో సోలార్ పంప్‌సెట్లకు 30 శాతం రాయితీ ఉండగా కొత్త స్కీమ్ కింద 60 శాతం రాయితీ ఇస్తారు. రైతులు ఉత్పత్తి చేసే సౌరవిద్యుత్తును డిస్కమ్‌లు విధిగా కొనుగోలు చేసే విధంగా ఒప్పందాలు చేసుకుంటారు.

యుఎస్ మార్కెట్లోకి డాక్టర్ రెడ్డీస్ ఔషధం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : హంటింగ్‌టన్ వ్యాధి చికిత్సలో ఉపయోగించే టెట్రాబెంజైన్ టాబ్లెట్లను అమెరికా మార్కెట్లో విడుదల చేసినట్టు డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ వెల్లడించింది. వాలెంట్ ఫార్మాస్యుటికల్స్ లగ్జెంబర్గ్ ఎస్ఎఆర్ఎల్.. గ్జెనాజైన్ టాబ్లెట్లకు ఇది సమానమైనదని పేర్కొంది.

దక్షిణాదిలో ఎవరెస్ట్ ప్లాంట్

» పరిశీలనలో తెలంగాణ, ఎపి రాష్ట్రాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : బిల్డింగ్ సొల్యూషన్స్ కోసం దక్షిణాది రాష్ట్రాల్లో ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని చూస్తున్నట్లు ఎవరెస్ట్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ సంఘీ వెల్లడించారు. శుక్రవారం నాడిక్కడ ప్రీ-ఇంజనీర్డ్ బిల్డింగ్స్ (పిఇబి) కోసం టెక్నికల్ మాన్యువల్‌ను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మరో రెండు రాష్ట్రాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుండటంతో డిమాండ్‌కు తగ్గట్టుగానే ఉత్పత్తి సామర్థ్యాలను పెంచాలని చూస్తున్నామని, ఇందులో భాగంగానే కొత్త ప్లాంట్‌ను నెలకొల్పాలని నిర్ణయించినట్లు సంఘీ తెలిపారు. ప్లాంట్ ఏర్పాటుకు సుమారు 50 నుంచి 200 కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు అవసరమవుతాయని అంచనా వేస్తున్నట్లు ఆయన చెప్పారు. కాగా ప్రీ ఇంజనీర్డ్ బిల్డింగ్స్‌కు రోజురోజుకు డిమాండ్ పెరిగిపోతోందని, ఇందుకు తగ్గట్టుగా కొత్త టెక్నాలజీలను పరిచయం చేస్తూ మార్కెట్ వాటాను పెంచుకుంటూ వస్తున్నట్లు చెప్పారు. ఎవరెస్ట్ ఇండస్ట్రీస్ దేశవ్యాప్తంగా ఏడు మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లను నిర్వహిస్తుండగా ఇందులో మూడు ప్లాంట్లు ప్రీ ఇంజనీర్డ్ బిల్డింగ్ ఉత్పత్తులకు సంబంధించనవేనని తెలిపారు. దేశీయంగా పిఇబి మార్కెట్ 5,000 కోట్ల రూపాయలుగా ఉండగా అందులో 10 శాతం వాటా ఎవరెస్ట్ ఇండస్ట్రీస్‌దని సంఘీ వెల్లడించారు. కంపెనీ ప్రీ ఇంజనీర్డ్ బిల్డింగ్ డివిజన్ గడచిన నాలుగు నెలల కాలంలో 250 కోట్ల రూపాయల ఆర్డర్లను చేజిక్కించుకుందని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లోని చింతంపల్లి వద్ద గోద్రెజ్ ఆగ్రోవెట్ ఇండస్ట్రీస్, శ్రీసిటీలో మిండా ఇండస్ట్రీస్ కోసం ప్రీ ఇంజనీర్డ్ భవనాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఎవరెస్ట్ ఇండస్ట్రీస్ గడచిన 80 ఏళ్లుగా రూఫింగ్, సీలింగ్, ఫ్లోరింగ్, క్లాడింగ్ విభాగాల్లో సేవలందిస్తూ వస్తోందని, ప్రీ ఇంజనీర్డ్ స్టీల్ బిల్డింగ్స్‌కు డిమాండ్ పెరిగిపోవటంతో ఈ రంగంలోకి ప్రవేశించినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మొత్తం టర్నోవర్ 1,300 కోట్ల రూపాయలుంటుందని అంచనా వేస్తున్నామని, ఇందులో పిఇబి వాటా 500 కోట్ల రూపాయల వరకు ఉండనుందని సంఘీ తెలిపారు.

నేనూ ఎదురుచూశా..

» ఉద్యోగుల్లో పన్ను మినహాయింపు పరిమితి పెంపు ఆశలపై జిఎస్‌టి ప్రిన్సిపల్ కమిషనర్ హరేరామ్

విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టబోతోందంటే... ఉద్యోగులంతా ఆదాయ పన్ను మినహాయింపు పరిమితి పెంచుతారేమోనని ఎదురుచూస్తుంటారని, తాను కూడా అలాగే ఎదురుచూశానని సెంట్రల్ జిఎస్‌టి ప్రిన్సిపల్ కమిషనర్ హరేరామ్ పేర్కొన్నారు. భారతీయ పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) బడ్జెట్‌పై శుక్రవారం ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో ఆదాయ పన్ను చెల్లించే ఆర్థిక సామర్థ్యం ఉన్నవారు పెద్ద సంఖ్యలో ఉన్నా ఐటీ రిటర్న్‌లు కొంతమందే దాఖలు చేస్తున్నారని, అందరూ విధిగా పన్నులు చెలిస్తే.. కొత్తగా పన్నులు వేయాల్సిన అవసరం లేదన్నారు. అలా జరగకపోవడం వల్లే ప్రభుత్వం పన్నులు పెంచుకుంటూ వెళుతోందన్నారు. అతి కొద్దిమంది చేతిలో అధిక సంపద ఉండడానికి కూడా కారణాలు ఉన్నాయన్నారు. జిఎస్‌టి అమల్లోకి రాక ముందు వ్యాపారులు చేసే ఎగుమతులు, విక్రయాల సమాచారం ప్రభుత్వం దగ్గర వుండేది కాదని, జిఎస్‌టి అమల్లోకి వచ్చాక డేటాబేస్ తయారుచేస్తున్నామని, విశ్లేషణకు ఉపయోగపడుతుందన్నారు.

రాజస్థాన్‌లో మార్వాడీ యువత పెద్దసంఖ్యలో సిఎ (చార్టర్డ్ అకౌంటెంట్) కోర్సు చేస్తున్నారని, వారంతా అక్కడి వ్యాపారులకు పన్నులపై అవగాహన కల్పించి రిటర్న్‌లు దాఖలయ్యేటట్టు చూస్తున్నారని, ఈ తరహా సహకారం వృత్తినైపుణ్యం గలవారు అందించాలన్నారు. గుజరాత్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఎగుమతులు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటితో పోటీపడి ఎగుమతులు చేసే వ్యాపార సంస్థలు విశాఖపట్నంలోనూ ఉన్నాయన్నారు. ఇ-వే బిల్లులను అమల్లోకి తీసుకువచ్చామని, ఒకేసారి అంతా అప్‌లోడ్ చేయడం వల్ల ఎన్ఐసి వెబ్‌సైట్ మొరాయించిందని, కొద్దిరోజుల్లో అంతా సర్దుకుంటుందని హరేరామ్ పేర్కొన్నారు. ఈ సదస్సుకు సిఐఐ విశాఖ చాప్టర్ అధ్యక్షులు డి తిరుపతిరాజు అధ్యక్షత వహించగా, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్‌విఎస్ రుద్రరాజు, కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ పివిఎస్ఎస్ శ్రీనివాస్ తదితరులు పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న సెంట్రల్ జీఎస్‌టీ ప్రిన్సిపాల్ కమిషనర్ హరేరామ్, వేదికపై ఇతర ప్రముఖులు

పారిశ్రామిక రంగంలో

మహిళల ప్రాధాన్యం పెరగాలి

» హెరిటేజ్ ఫుడ్స్ డైరెక్టర్ నారా బ్రహ్మణి



విశాఖపట్నం: పరిశ్రమల నిర్వహణలో మహిళల ప్రాధాన్యం పెరగాల్సిన అవసరం వున్నదని హెరిటేజ్ ఫుడ్స్ డైరెక్టర్ నారా బ్రహ్మణి అన్నారు. శుక్రవారం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఒడి) ఆధ్వర్యంలో నిర్వహించిన విమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ అండ్ బోర్డ్‌రూమ్ డైవర్సిటీ వర్క్‌షాప్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల్లో ఎంతో ప్రతిభాపాటవాలు వున్నాయని, తెలివిగా పనిచేస్తూ నిరంతరం ప్రగతి సాధించే దిశగా ఆలోచించాలన్నారు. పరిశ్రమల నిర్వహణలో మెలకువలు తెలుసుకుంటే మహిళలు ఆర్థిక వనరులు సృష్టించగలరన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మహిళలను ప్రోత్సహించి పారిశ్రామికవేత్తలుగా నిలపాల్సిన అవసరం ఉందన్నారు. వర్సిటీ పరంగా మహిళలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుచేశామన్నారు. వర్సిటీ చరిత్రలో తొలిసారిగా మహిళా రెక్టార్‌ను నియమించామన్నారు. సంయుక్త కలెక్టర్ జి సృజన మాట్లాడుతూ.. వివక్షరహిత సమాజం మనకు అవసరమని, విశాల దృక్పథంతో ఆలోచన చేయాలన్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ గౌరవ కార్యదర్శి టి శివరావు మాట్లాడుతూ.. డైరెక్టర్లుగా మారే వారికి అవసరమైన శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కల్పిస్తామని తెలిపారు. తమ సంస్థలో ప్రపంచవ్యాప్తంగా 55 వేల మంది సభ్యులు ఉన్నారన్నారు. ప్రతి సంస్థలో ఒక మహిళా డైరెక్టర్ వుండాలనే నియమం ఎంతో ఉపయుక్తమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఫ్లెక్సీ ఫేర్స్‌పై పునరాలోచన!

సిగ్నలింగ్ వ్యవస్థను మార్చేస్తాం.. రైల్వే మంత్రి గోయల్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: రైలు టిక్కెట్లకు సంబంధించి ఫ్లెక్సీ ఫేర్ విధానంపై పునరాలోచిస్తున్నట్లు రైల్వే మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. రైళ్లలో ఆక్యుపెన్సీని, ఆదాయాన్ని పెంచుకునేందుకు టిక్కెట్ల ధరల విషయంలో సరికొత్త విధానాన్ని తీసుకొస్తామని తెలిపారు. రాజ్యసభలో శుక్రవారం ఆయన ఓ ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం వెల్లడించారు. ఫ్లెక్సీ ఫేర్ విధానం వల్ల కొన్ని సార్లు టిక్కెట్ ధరలు అత్యధికంగా ఉంటున్నాయని బీజేపీ సభ్యుడు రాంవిచార్ నేతం సహా పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకురావడంతో మంత్రి గోయల్ స్పందించారు. ఈ విషయంలో కమిటీ నివేదికను సమర్పించిందన్నారు. ఫ్లెక్సీ ఫేర్ విధానంలో ప్రస్తుతం రద్దీ లేని సమయాల్లో ప్రయాణికులకు టిక్కెట్ ధరలపై డిస్కౌంట్ ఇస్తున్నట్లు వివరించారు. అయితే కాలానుగుణంగా టిక్కెట్ ధరలు ఆటోమేటిక్‌గా మారిపోయేలా కృత్రిమ మేధను వినియోగించుకునే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. 100 ఏళ్ల నాటి సిగ్నలింగ్ వ్యవస్థను కూడా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

మన సూపర్ కంప్యూటర్.. రైతుకు రక్ష

'మిహిర్'తో అన్నదాత ఆదాయం రెట్టింపు!
సైబర్ భద్రతకు భరోసా



రూ.450కోట్లతో రూపొందించిన మిహిర్

నోయిడా, ఫిబ్రవరి 2: వాతావరణం అనుకూలంగా ఉంటే భూమిలో రైతన్న బంగారం పండిస్తాడు. వర్షాలు ఎప్పుడు పడుతాయో తెలీక, రుతువుల క్రమరాహిత్యం వల్ల తీవ్రంగా నష్టపోతున్నాడు. కరువు తాండవించి అరిగోస పడుతున్నాడు. పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు కురిస్తే ఆ వ్యథ వర్ణనాతీతం. అందుకే, కేంద్ర ప్రభుత్వం రూ.450కోట్ల ఖర్చుతో 'మిహిర్' అనే సూపర్ కంప్యూటర్‌ను తయారుచేయించింది. ఈ సూపర్ కంప్యూటర్ కచ్చితమైన వాతావరణ సమాచారం అందిస్తుంది. దాంతో వాతావరణానికి తగ్గట్లు పంట వేసుకునేలా అన్నదాతకు ప్రోత్సాహం లభిస్తుంది. రైతుల ఆదాయం రెట్టింపు చేయాలన్న లక్ష్యంతోనే మిహిర్‌ను రూపొందించామని కేంద్రమంత్రి డాక్టర్ హర్షవర్ధన్ తెలిపారు. అత్యున్నత సామర్థ్యం కలిగిన ఈ కంప్యూటర్(హెచ్ పీసీ) నోయిడాలోని నేషనల్ సెంటర్ ఫర్ మీడియం రేంజ్ వెదర్ ఫోర్కాస్టింగ్‌లో ఉంది. మిహిర్ వచ్చే జూలై నాటికి 4.5కోట్ల మంది రైతులకు వాతావరణ సూచనలు అందించనుంది. అంతేకాదు, ఈ సూపర్ కంప్యూటర్ సైబర్ భద్రతకు పూర్తి భరోసా ఇస్తుందని కేంద్ర మంత్రి వెల్లడించారు.

మిహిర్ విశేషాలు:

- ఈ సూపర్ కంప్యూటర్‌ను క్రే సూపర్ కంప్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తయారుచేసింది.
- రూ.450కోట్లతో దీన్ని రూపొందించారు.
- ఇది 2500 అత్యున్నతస్థాయి ల్యాప్‌టాప్‌లతో సమానం.
- రుతుపవనాలు, సునామీలు, తుఫానులు, భూకంపాలు, గాలి నాణ్యత, పిడుగులు, వరదలు, కరువు తదితర ప్రకృతి విపత్తులను అంచనా వేసేందుకు తోడ్పడుతుంది.
- మిహిర్ సామర్థ్యం 6.8 పెటాఫ్లాప్‌ల వేగం.(ఇందులో 4.0 పెటా ఫ్లాప్‌ల సౌకర్యం పూణెలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటరాలజీలో, 2.8 పెటాఫ్లాప్‌ల సౌకర్యం నోయిడాలో ఉంది.)

పెటాఫ్లాప్ అంటే..

కంప్యూటర్ల వేగాన్ని కొలిచే పద్ధతి. ఆ వేగాన్ని ఫ్లాప్(ఫ్లోటింగ్ పాయింట్ ఆపరేషన్స్ పర్ సెకన్)తో లెక్కిస్తారు. ఒక పెటాఫ్లాప్ అంటే సెకనుకు వెయ్యి ట్రిలియన్ ఫ్లోటింగ్ పాయింట్ ఆపరేషన్స్.

ఆగస్ట్ 15 లేదా అక్టోబర్ 2 నుంచి

మోదీ కేర్

- కేంద్ర వాటా 60 శాతం
- మిగతాది రాష్ట్రాలు భరించాల్సిందే
- ఇది నగదు రహిత చికిత్స కోసమే
- రీయింబర్స్‌మెంట్ ఉండదు: జైట్లీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: ప్రపంచంలోనే అతి పెద్ద ఆరోగ్య పథకంగా బీజేపీ పదే పదే చెప్పుకుంటున్న 'జాతీయ ఆరోగ్య పరిరక్షణ పథకం' (మోదీకేర్) ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి గానీ లేదా అక్టోబరు 2 గాంధీ జయంతి నుంచి గానీ అమలు చేసే అవకాశాలున్నాయి. ఆర్థిక సంవత్సర ప్రారంభం నుంచే అంటే ఏప్రిల్ 1 నుంచే అమలవుతుందని అరుణ్ జైట్లీ ప్రకటించినప్పటికీ- ఎన్నికల వేళకు అమలు మొదలయితే దాని ప్రభావం ఎన్నికల్లో ఉంటుందని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. మోదీకేర్ రీయింబర్స్‌మెంట్ పథకం కాదని, నగదురహిత వైద్య సేవల పథకమని ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ స్పష్టం చేశారు. "ఈ స్కీం కింద 10 కోట్ల కుటుంబాలకు అంటే దాదాపు 50 కోట్ల మందికి- రూ 5 లక్షల మేర హెల్త్ కవరేజీ లభించనుంది. ఈ పథకంలో వివిధ ప్రభుత్వాస్పత్రులతో పాటు ఎంపిక చేసిన ప్రైవేటు ఆస్పత్రులు భాగస్వామ్యమవుతాయి. ఇది ట్రస్ట్ తరహాలో లేదా బీమా తరహాలో ఉండొచ్చు కానీ.. రీయింబర్స్‌మెంట్ మాత్రం కాదు" అని జైట్లీ వివరణ ఇచ్చారు. బీమా పథకమైతే పాలసీదారుల సంఖ్య పెరిగేకొద్దీ ప్రీమియం తగ్గుతుందని జైట్లీ శుక్రవారం న్యూఢిల్లీలో పెన్ మేగజైన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ చర్చా కార్యక్రమంలో చెప్పారు. ప్రాథమికంగా దీనికోసం రూ.2వేల కోట్లు కేటాయిస్తున్నామని, స్కీం అమలు మొదలయ్యాక నిధుల వరద ఉంటుందని ఆయన చెబుతున్నారు.



పెద్ద జిమ్మిక్

మోదీ పథకం పెద్ద జిమ్మిక్కని కాంగ్రెస్ నేత పి చిదంబరం విమర్శించారు. "గాలి పటానికి దారం ఆధారం. లేకపోతే అది ఎగరలేదు. ఈ మోదీకేర్ అలాంటిదే. ఇది కేష్‌లెస్ అనడమే కాక నిధుల్ని రాబోయే కాలంలో సమీకరిస్తామన్నారు. ఎలా? అంటే డబ్బులేకుండా నిధుల ఊసు లేకుండా ఆర్భాటంగా చేసిన ప్రకటన కాదా? గాలిపటం ఎగరేసేవాడు అది ఎగురుతోందనే చెబుతాడు.. కానీ మిగిలిన అందరికీ తెలుసు.. అక్కడ గాలిపటమే లేదని!" అని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

నిధులేవీ?

మోదీకేర్ పథకానికి డబ్బు ఎక్కడి నుంచి సమకూరుస్తారన్న దానికి జైట్లీ నిర్దిష్టంగా బదులివ్వలేదు. అయితే బడ్జెట్ సమర్పణ అనంతరం ప్రభుత్వ సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ మీడియా ఇంటర్వ్యూల్లో ఈ నిధుల్ని కొత్తగా విధించిన విద్యా ఆరోగ్య సెస్సు(4%) ద్వారా ఒనగూరే మొత్తం నుంచి ఇస్తామని చెబుతున్నారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం దీనికి దాదాపు రూ.11వేల కోట్లు వ్యయమవుతుంది. ఇది కేంద్ర రాష్ట్రాలు రెండూ 60:40 నిష్పత్తిలో భరిస్తాయని కేంద్ర ఆరోగ్యమంత్రి జేపీ నడ్డా ప్రకటించారు. పేదల వైద్యానికి నిధులకేమీ ఢోకా ఉండదంటున్నారు నడ్డా. ఇది బీమా పథకంగా ఉంటుందా లేక వేరే ప్రత్యామ్నాయాలున్నాయా అన్నది నీతి ఆయోగ్‌తో కలిసి చర్చిస్తామని, "బీజేపీ ఓ హామీ ఇచ్చినపుడు నెరవేరుస్తుంది. అన్ని అంశాలనూ లెక్కగట్టాకే ఈ పథకాన్ని తెచ్చాం. మేం చేస్తామో లేదో చరిత్ర చెబుతుంది. ఇది బీమా పథకంగానే ఉంటుందని భావించవద్దు.. చాలా ప్రత్యామ్నాయాలు పరిశీలిస్తున్నాం. త్వరలోనే ఈ ప్రోగ్రామ్ వివరాలను మీముందుంచుతాం" అని నడ్డా చెప్పారు.

సర్కారుకు చిల్లు-ప్రైవేటుకు బిల్లు

ప్రభుత్వ దవాఖానా మెరుగుపర్చరా?.. ప్రైవేటు బీమా కంపెనీలకే కాసుల పంట?



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: ఎన్‌డీఏ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన జాతీయ ఆరోగ్య సంరక్షణా పథకం (ఎన్‌హెచ్‌సీ) ఈ పథకం ప్రైవేట్ బీమా సంస్థలకు, ప్రైవేట్ ఆసుపత్రులకు ఓ వరంగా మారుతుందని విశ్లేషకుల అభిప్రాయం. ఎందుకంటే జనాభా అవసరాలకు తగినట్లు అన్ని రోగాలకూ చికిత్స అందించే పెద్దాసుపత్రులూ లేవు.. డాక్టర్లూ ప్రభుత్వం వద్ద లేరు. అదీ గాక ఈ స్కీం- ద్వితీయ, తృతీయ శ్రేణి చికిత్సలకు- అంటే తప్పనిసరిగా హాస్పటలైజేషన్ అయ్యే వాటికే వర్తిస్తుంది. ఒక అంచనా ప్రకారం మన దేశంలో ఔట్ పేషెంట్ వైద్య వ్యయమే ఎక్కువ.. ఇది దాదాపు 63 శాతం. మొత్తం వ్యయంలో 67 శాతం మన జేబు నుంచి ఖర్చు పెట్టాల్సినదే. దీనికి మోదీ కేర్ వర్తించదు.

ఔట్ పేషెంట్ వైద్యం పేదలు చేయించుకోడానికి పేదలు సర్కారీ దవాఖానాలకు వెళ్ళాలి.. కానీ వాటి తీరు చాలా అధ్వాన్నంగా ఉన్న సంగతి జగమెరిగినది! మోదీకేర్ పై వస్తున్న ప్రధాన విమర్శ ఇదే.... పబ్లిక్ హెల్త్ వ్యవస్థను నీరుగార్చి ప్రయివేటు ఆసుపత్రులకు ఆయన టాక్స్‌పేయర్స్ డబ్బును దోచిపెట్టడానికి ప్రయత్నిస్తున్నారనేది!



ఆసుపత్రుల్లో (ఎక్కువగా ప్రయివేట్) చేరే పేషెంట్లలో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వారి సంఖ్య 1.2 శాతం మాత్రమేనని, పట్టణాలు, నగరాల నుంచి 6.5 శాతం చేరుతున్నారని ఓ సర్వే వెల్లడించింది. అంటే గ్రామీణులు ఎక్కువగా ప్రభుత్వ వైద్య శాలల మీదే ఆధారపడుతున్నారు. వాటి సంఖ్య తక్కువ, అధ్వాన్న స్థితి కాబట్టి ఇపుడు -మోదీకేర్ వల్ల ప్రైవేటులో చేరాలి.. అది ప్రైవేట్ ఆసుపత్రులకు, వారిని చేర్చే బీమా కంపెనీలకు కాసుల పంట.

ఆరోగ్యానికి నిధుల కొరత

2017-18 సవరించిన అంచనాల ప్రకారం- ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖకు నిధుల కేటాయింపు రూ 51, 550 కోట్లు. 2018-19లో జైట్లీ రూ 52, 800 కోట్లు ఇస్తున్నట్లు చెప్పారు. అంటే నిరుటి కంటే 2.5 శాతం ఎక్కువ అన్నమాట. అయితే వాస్తవ లెక్కల ప్రకారం- జీడీపీలో ఆరోగ్యానికి బడ్జెట్ తక్కువేనంటున్నారు విశ్లేషకులు. మోదీకేర్ తో పాటు జైట్లీ ప్రకటించిన మరో కీలక పథకం లక్షన్నర ఆరోగ్య, వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటు. దీనికి ఆయన ఇచ్చిన మొత్తం రూ 1200 కోట్లు. అంటే ఒక సెంటర్‌కు రూ 80,000 మాత్రమే. ఇది ఏ మూలకు సరిపోతుంది? పైపెచ్చు... ఇది కొత్త పథకమేమీ కాదు, 2017లో ప్రకటించినదే. ఏడాది కాలంగా అమలు జరిగినది చాలా తక్కువ చోట్లే. అందుకే జైట్లీ కూడా తన ప్రసంగంలో ఎక్కడా- ఈ వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన నివేదికలను కానీ అనుభవాల్ని గానీ ఉటంకించలేదు. ఈ వెల్‌నెస్ సబ్‌సెంటర్లలో మౌలిక సదుపాయాలు లేవు, స్టాఫ్ లేరు, ఆఖరికి నీళ్ళు, కరెంటు లేనివి కూడా ఉన్నాయి.

స్పష్టత రావాలి: రాష్ట్ర సర్కార్

హైదరాబాద్: ప్రస్తుతం రాష్ట్రంలో అన్నిరకాల సర్కారీ దవాఖానలు 1000 వరకు ఉన్నాయి. ప్రతి 30 వేల జనాభాకు ఒక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉంది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 41 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలనుకుంటే ఇప్పటికే 25పైగా వాటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఇక 6 మెడికల్ కాలేజీలు కూడా ఉన్నాయి. వీటికి తోడు కొత్తగా సిద్దిపేటలో మెడికల్ కాలేజీ కూడా రాబోతోంది. అయితే ఉన్నవాటికే కేంద్రంనిధులిస్తుందా లేక తాను ప్రతిపాదించినట్టుగా ప్రతి 3 పార్లమెంట్ నియోజకవర్గాలకు కొత్తగా ఒక మెడికల్ కాలేజ్ ఇస్తుందా అన్నది స్పష్టత లేదు. అలాగే వెల్‌నెస్ సెంటర్లను ప్రతి 5000 వేలమంది జనాభాకు ఒకటి ఏర్పాటు చేసే అవకాశం ఉందని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. దానిపై కూడా స్పష్టత రావాల్సివుంది. ఇక కేంద్రం ప్రతిజిల్లాకు ఒక డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని చెబుతుండగా...తెలంగాణలో 31 జిల్లాలుండగా ఇప్పటికే 25పైగా డయాలసిస్ కేంద్రాలు నడుస్తున్నాయి. వాటికే నిధులిస్తుందా లేక కొత్తవాటిని ఏర్పాటు చేస్తుందా అన్నది కూడా స్పష్టత లేదని వైద్య ఆరోగ్యశాఖ వర్గాలు చెబుతున్నాయి.

ఐటీ పరిమితి 5 లక్షలకు పెంచాలి

ఆదాయ పన్ను పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలి. తద్వారా 3 కోట్ల మందికి రూ.24 కోట్ల మేరకు లబ్ధి చేకూరుతుంది. ఐటీ పరిమితిని పెంచడం ద్వారా కేంద్రంపై పెద్దగా భారం పడదు. 1 నుంచి 1.5 శాతం మాత్రమే ప్రభావం ఉంటుంది.

- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 2014 ఏప్రిల్ 21న బీజేపీ నేత అరుణ్ జైట్లీ



జాతి ప్రయోజనాలకు విఘాతం

సామాజిక భద్రత, సరిహద్దుల భద్రత, మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కావాలి. పన్ను పరిమితిని తద్వారా పన్ను చెల్లింపుదారులను తగ్గించడం జాతి విస్తృత ప్రయోజనాలకు మంచిది కాదు. పన్ను పరిధిలోకి మరింత మందిని తీసుకురావడం ద్వారానే ప్రభుత్వం జాతి ప్రయోజనాలను కాపాడుతుంది.

- కేంద్ర ఆర్థిక మంత్రిగా శుక్రవారం జైట్లీ వ్యాఖ్య

ఐటీ ఊరట గతంలోనే ఇచ్చేశాం

భద్రత, మౌలికానికి నిధులు కావాలి: జైట్లీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: మధ్య తరగతికి, వేతన జీవులకు గత బడ్జెట్లలోనే తమ ప్రభుత్వం లబ్ధి చేకూర్చిందని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ చెప్పారు. ఆదాయ పరిమితిని గత బడ్జెట్లలోనే పెంచేశామన్నారు. నిజానికి, ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాయ పన్ను పరిమితిని భారీగా పెంచుతారని ఉద్యోగులు ఆశలు పెట్టుకున్నారు. ప్రతి బడ్జెట్ ముందూ ఐటీ పరిధి పెంపుపై ఊహాగానాలు మామూలయ్యాయి. కనీసం ఈసారి అయినా ఐటీ పరిమితి పెరుగుతుందని ఆశించారు. పెరగలేదని నిరాశ పడ్డారు. ఇదే అంశాన్ని జైట్లీ వద్ద విలేకరులు ప్రస్తావిస్తే, "నేను ప్రవేశపెట్టిన 4-5 బడ్జెట్లను పరిశీలిస్తే మధ్యతరగతి ప్రజలు, వ్యక్తిగతంగా ఆదాయ పన్ను చెల్లించేవారికి దాదాపు ప్రతి బడ్జెట్‌లోనూ ఊరటనిచ్చే చర్యలు చేపట్టా. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మినహాయింపు పరిమితిని రూ.2లక్షలకు పెంచాం. పొదుపుపై అదనంగా రూ.50వేలు ఇచ్చాం. దాంతో పొదుపుపై లక్ష కాస్తా లక్షన్నర అయింది. గృహ రుణం చెల్లింపులపై మరో రూ.50 వేలు మినహాయింపు ఇచ్చాం. దాంతో ఏడాదికి రూ.2లక్షలు ఇస్తున్నట్లు అయింది. ఏడాదికి రూ.50లక్షల ఆదాయం ఉండే వైద్యులు, న్యాయవాదులు వంటి వృత్తి నిపుణులకు పన్నుచెల్లింపు విధానాన్ని సులభతరం చేశాం. వ్యక్తిగత వార్షికాదాయం రూ.5లక్షలు ఉండేవారికి 10%గా ఉన్న పన్నును 5శాతానికి తగ్గించాం. ఇది ప్రపంచంలోనే అతి తక్కువ" అని చెప్పారు.

బీజేపీలో 'బడ్జెట్' లుకలుకలు!



- ఎంపీల్లో నిరుత్సాహం
- పార్లమెంటరీ సమావేశంలో నిస్తేజం
- భవిష్యత్ ఎన్నికలపై ఆందోళన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): 'మనది ప్రజానుకూలమైన బడ్జెట్. మీరు నియోజకవర్గ స్థాయిలో ప్రజల్లోకెళ్లి.. ఈ చరిత్రాత్మక బడ్జెట్ గురించి వివరించండి..' అంటూ.. గురువారం నాటి బడ్జెట్ తర్వాత పార్టీ పార్లమెంటరీ సమావేశంలో మోదీ చెబుతున్నపుడు.. చాలా మంది బీజేపీ ఎంపీలు నిస్తేజంగా చూశారని తెలిసింది. 'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్' అన్న తన నినాదానికి అనుగుణంగా బడ్జెట్ ఉందని మోదీ చెప్పినప్పుడు ఎంపీల్లో ఎలాంటి స్పందనా లేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 'సాధారణంగా.. ప్రతి మూడు నెలలకోసారి జరిగే పార్టీ పార్లమెంటరీ సమావేశాల్లో.. ప్రభుత్వం చేపడుతున్న మంచి పనులను వివరించాలని మోదీ అడుగుతుంటారు. దానికి ఎంపీలు స్పందిస్తుంటారు. కానీ.. గురువారం నాటి సమావేశంలో సభ్యుల్లో అంతగా ప్రతిస్పందన కనిపించలేదు' అని బీజేపీ సీనియర్ నేత ఒకరు చెప్పారు. మొత్తానికి ఈ బడ్జెట్ తర్వాత ఎంపీల్లో అయోమయం పెరిగిందని, ప్రజల్లోకి ఎలా వెళ్లాలో అర్థం కాక సతమతమవుతున్నారని తెలుస్తోంది. 'అసలిప్పుడు ఎంపీలకు పార్లమెంట్‌కు వచ్చేందుకే ఆసక్తి లేదు. ఇక బడ్జెట్ ఉత్సాహాన్ని ఎలా ప్రదర్శించగలరు? ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ కూడా ఎన్ని వివరణలిచ్చినా.. ఎంపీలను మెప్పించలేకపోతున్నారు' అని సీనియర్లు చెబుతున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజే రాజస్థాన్‌లో మూడు సిట్టింగ్ స్థానాల్లో బీజేపీ ఓడిపోవడం.. తమకు అన్యాయం జరిగిందంటూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలు నిరసన వ్యక్తం చేయడం.. తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ నుంచి తప్పుకోనుందనే ప్రచారం గుప్పుమనడం.. ఇప్పుడు బీజేపీలో చర్చనీయాంశమైంది. గుజరాత్ ఎన్నికలతోనే కేంద్రంలో బీజేపీ సర్కారు పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెరగడం ప్రారంభమైందని, రాజస్థాన్ ఎన్నికల్లో అది వ్యక్తమైందని ఒక సీనియర్ నేత అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో పార్టీని బలోపేతం చేసేందుకు ఏ మాత్రం ప్రయత్నాలు జరగడం లేదని.. మోదీ గ్రాఫ్ పడిపోతున్న తరుణంలో బీజేపీతో చేతులు కలిపేందుకు ఏ పార్టీ కూడా ఇష్టపడదని పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. దక్షిణాది పార్టీలు ఏవీ బీజేపీని దగ్గరకు రానిచ్చే అవకాశం లేదని, ఉత్తరాదిన ఇప్పుడున్న సీట్లు బాగా తగ్గిపోతాయే కానీ.. పెరిగే అవకాశం లేదని అంటున్నాయి. కర్ణాటకలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందనే ఆత్మవిశ్వాసాన్ని పార్టీ అధ్యక్షుడు అమిత్ షా వ్యక్తం చేసినా.. వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. కాగా.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బీజేపీ నేతలతో గురువారం రాత్రి పొద్దుపోయే దాకా సమావేశమైన అమిత్ షాలో అంతగా ఉత్సాహం కనిపించలేదని తెలిసింది. 'ఏదో మొక్కుబడిగా ప్రశ్నలు వేసి.. పంపించారే తప్ప.. నేతల్లో ఉత్సాహం కలిగించేలా మాట్లాడలేదు. మమ్మల్ని కాలక్షేపానికి పిలిచినట్లుంది' అని ఏపీకి చెందిన నేత ఒకరు వ్యాఖ్యానించడం గమనార్హం. బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం నుంచి వచ్చిన తర్వాత అమిత్ షా అలిసిపోయి కనిపించారని ఆయన చెప్పారు. ఇక శుక్రవారం అమిత్ షా, ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి రాజ్ నాథ్ సింగ్‌లు పార్టీ వ్యూహకర్తలతో చర్చలు జరిపారు.

ప్రైవేట్ వైద్యానికి ప్రోత్సాహం

- జిల్లా, డివిజన్ స్థాయిల్లో కంటి ఆస్పత్రులు
- ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచన
- విజయవాడ, ఏలూరులో శంకర కంటి ఆస్పత్రులు ప్రారంభం

విజయవాడ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): దేశంలో వైద్య రంగాన్ని ప్రైవేట్ పరంగానూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అభిప్రాయపడ్డారు. విజయవాడ పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శంకర నేత్ర చికిత్సాలయాన్ని శుక్రవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. అలాగే పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో ఏర్పాటు చేసిన చికిత్సాలయాన్ని ఇక్కడినుంచే రిమోట్ ద్వారా ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వెంకయ్య మాట్లాడుతూ కంటి వైద్యం కోసం ఏపీ ప్రజలు ఎక్కువగా హైదరాబాద్, చెన్నై, మధురై వెళ్తున్నారని, దీనికోసం జిల్లా, డివిజన్ స్థాయిల్లో నేత్ర చికిత్స ఆస్పత్రులను నెలకొల్పాలని సూచించారు. ఉత్తర భారతంతో పోలిస్తే దక్షిణాదిలోనే ఎక్కువ ప్రైవేట్ ఆస్పత్రులు ఉన్నాయని తెలిపారు. అనంతరం ఆస్పత్రి యాజమాన్యం వెంకయ్యకు ఆయన చిత్రపటాన్ని బహూకరించింది.

మేడారం జాతరకు వెంకయ్యనాయుడు



నిలువెత్తు బంగారాన్ని సమర్పించుకుంటున్న ఉపరాష్ట్రపతి

అదివాసీ కుంభమేళా మేడారం జాతరపై యావత్ దేశం దృష్టిపడాలని ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు. ఈ ఉత్సవాలకు కేంద్ర ప్రభుత్వం గుర్తింపు దక్కాల్సి ఉందని ఆయన అన్నారు. వేడుక కోసం ఒకేచోట లక్షలమంది జనం చేరడం అద్భుతమన్నారు. శుక్రవారం ఉదయం 11:20 గంటలకు మేడారానికి విచ్చేసిన ఆయన గద్దెల వద్ద సమ్మక్క, సారలమ్మలను దర్శించుకొని పూజలు నిర్వహించారు. తల్లులకు పట్టువస్త్రాలను, నిలువెత్తు బంగారాన్ని (బెల్లం) సమర్పించుకున్నారు. వెంకయ్య వెంట ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఉన్నారు. దర్శనం అనంతరం వెంకయ్యను ఉపముఖ్యమంత్రి కడియం సన్మానించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. మేడారం జాతరను ఆధ్యాత్మిక సంపదకు ప్రతీకగా అభివర్ణించారు. వనదేవతల మార్గంలో నడవాలని, పూర్వీకులు ఏర్పాటు చేసిన ఆచారాలను కొనసాగించడం త్యాగమయ జీవితాన్ని సూచిస్తుందన్నారు. మేడారం జాతరను తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న తీరుపట్ల హర్షం వ్యక్తం చేశారు. జాతరకు రావడాన్ని అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గతంలోనూ తాను ఓ పర్యాయం జాతరకు విచ్చేసినట్టు గుర్తు చేసుకున్నారు. వెంకయ్య నాయుడు జాతరలో 20 నిమిషాల పాటు గడిపారు.



మోదీ బడ్జెట్‌పై సెన్సెక్స్ 'అవిశ్వాసం'

- రాహుల్ గాంధీ ఎద్దేవా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: మోదీ బడ్జెట్‌పై స్టాక్‌మార్కెట్ 'అవిశ్వాసం' ప్రకటించిందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఎద్దేవా చేశారు. సెన్సెక్స్ 800 పాయింట్లకుపైగా పడిపోయిన నేపథ్యంలో ఆయనీ వాగ్బాణం విసిరారు. పార్లమెంటరీ పరిభాషలో చెప్పాలంటే.. మోదీ బడ్జెట్‌పై స్టాక్‌మార్కెట్ అవిశ్వాస తీర్మానం ఇచ్చిందని.. సెన్సెక్స్ 800 పాయింట్ల మేర అవిశ్వాసం ప్రకటించిదంటూ ట్వీట్ చేశారు. మోదీ సర్కారుకు ఇంకా ఏడాదే వ్యవధి ఉందన్నారు. నాలుగేళ్లు గడిచిపోయినా.. రైతులకు గిట్టుబాటు ధరలు దక్కలేదని, యువతకు ఉద్యోగాల్లేవంటూ విరుచుకుపడ్డారు. కాగా కేంద్ర బడ్జెట్ తీవ్ర అసంతృప్తి మిగిల్చిందని కాంగ్రెస్ నేత ఆనంద్‌శర్మ చెప్పారు. కేంద్రం ప్రకటించిన పథకాలకు సంబంధించి అమలు విషయంలో జవాబుదారీతనం కనిపించడం లేదని ఆరోపించారు.

తెలుగు రాష్ట్రాల్లో

పరిమితి దాటిన రెవెన్యూలోటు

- నీటి పారుదలపై తెలంగాణలో అధిక వ్యయం
- విద్యారంగానికి ఏపీలో పెద్దపీట
- ఆరోగ్యంపై రెండు రాష్ట్రాలకు చిన్నచూపు
- పీఆర్ఎస్ నివేదికలో తేలిన అంశాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): రెండు తెలుగు రాష్ట్రాలు పరిమితి దాటి ఆర్థికలోటును చూపించాయని ఢిల్లీకి చెందిన విధాన పరిశోధన అధ్యయనాల సంస్థ (పీఆర్ఎస్) పార్లమెంటరీ విభాగం తాజా నివేదికలో పేర్కొంది. నిర్దేశిత ఆర్థిక లోటుకంటే తెలంగాణ 25 శాతం, ఏపీ 28 శాతం మేర ఎక్కువ చూపించాయని పేర్కొంది. చాలా రాష్ట్రాలు ఆర్థిక లోటు పరిధిని అతిక్రమించలేదని రెండు రాష్ట్రాలు మాత్రమే ఫైనాన్స్ కమిషన్ సిఫార్సును దాటాయని స్పష్టం చేసింది. ఏపీ తెలంగాణల్లో పన్నుల పెరుగుదల ఇటీవలి కాలంలో మందకొడిగా సాగిందని.. జీఎస్టీ మూలంగా ఈ రాష్ట్రాలకు కేంద్రం పరిహారం చెల్లించాల్సి ఉంటుందని సంస్థ వెల్లడించింది. గత పదేళ్లుగా వివిధ రాష్ట్రాలు బడ్జెట్ అంచనాలకంటే తక్కువగా ఖర్చుపెడుతున్నాయని పీఆర్ఎస్ వెల్లడించింది. ఆరోగ్యంపై తెలుగు రాష్ట్రాలు అతి తక్కువ శాతం ఖర్చు చేస్తున్నాయని పేర్కొంది. ఢిల్లీ తమ బడ్జెట్‌లో అత్యధికంగా ఆరోగ్యంపై 13% ఖర్చు చేయగా.. తెలంగాణలో ఈ వ్యయం 3%, ఏపీలో 3.7% మేరకు ఖర్చుపెడుతున్నాయని వెల్లడించింది. తెలంగాణలో నీటిపారుదలపై బడ్జెట్ వ్యయం 18 శాతం కాగా, ఏపీలో ఈ మొత్తం 9 శాతం మేరకే ఉంటుందని పీఆర్ఎస్ తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సంక్షేమ కార్యక్రమాలపై తెలంగాణ మొత్తం వ్యయంలో పది శాతం ఖర్చు పెడుతుండగా.. ఏపీలో ఇది 8% మాత్రమే ఉందని ఈ సంస్థ తెలిపింది. విద్యా రంగంలో ఏపీ 15.4 శాతం మేరకు అత్యధికంగా ఖర్చు చేస్తుండగా.. తెలంగాణ అన్ని రాష్ట్రాల కంటే తక్కువగా 9 శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నట్లు అధ్యయనంలో తేలింది.



చాలా ప్రాజెక్టులు తగిన ఆదాయాన్ని సముపార్జించక పోయినప్పటికీ వాటిని అమలు చేసే సంస్థలు తీసుకునే రుణాలకు రాష్ట్ర ప్రభుత్వాలు గ్యారెంటీలు ఇస్తున్నాయని పీఆర్ఎస్ ఎత్తిచూపింది. ఈ ఏజెన్సీల ద్వారా విధానాలను ప్రభుత్వాలు నిర్దేశిస్తున్నప్పటికీ, అవి తీసుకునే రుణాలు మాత్రం రాష్ట్ర ప్రభుత్వ ఖాతాల్లో కనబడటం లేదని తెలిపింది. ఉదాహరణకు తెలంగాణలో 2.6 లక్షల డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకం.. 12.5 లక్షల కుటుంబాలకు తాగునీటిని సరఫరా చేసే మిషన్ భగీరథ తదితర కార్యక్రమాలు అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌కు అతీతమైన యంత్రాంగాలను ఉపయోగిస్తుందని వెల్లడించింది. ఈ పథకాలను అమలు చేసేందుకు వివిధ ప్రభుత్వ రంగ సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని.. ఈ సంస్థలు తీసుకునే రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీ కల్పిస్తుందని పీఆర్ఎస్ చెప్పింది.




రాజ్యసభలో కేవీపీ హల్‌చల్!

- ఏపీని ఆదుకోవాలని ప్లకార్డు ప్రదర్శన
- ఆగ్రహం వ్యక్తం చేసిన డిప్యూటీ చైర్మన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి తగిన నిధులు కేటాయించలేదంటూ కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు రాజ్యసభలో నిరసన తెలిపారు. శుక్రవారం సభలో 'ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోండి' అని రాసి ఉన్న ప్లకార్డును ప్రదర్శించారు. పోడియం ముందు సెక్రటరీ జనరల్ సీటు పక్కన ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గంటా 14 నిమిషాలు నిల్చొని నిరసన తెలిపారు. సీట్లోకి వెళ్లాలని డిప్యూటీ చైర్మన్ కురియన్ ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా కేవీపీ స్పందించలేదు. దీంతో కురియన్ అభ్యంతరకర పదజాలంతో కేవీపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తాను వాడిన పదాలను తానే రికార్డుల నుంచి తొలగించుకున్నారు. ఉదయం సభ ప్రారంభమైన వెంటనే ప్లకార్డు పట్టుకొని పోడియం వద్దకు వెళ్లిన కేవీపీ అక్కడే నిల్చుండిపోయారు. కురియన్ ఎన్ని సార్లు చెప్పినా వెనక్కి వెళ్లలేదు. దీంతో కురియన్ ఆవేశానికి లోనయ్యారు. 'ఈ సభ్యునికి ఏమైంది? ఏ---హోగయా.' అని ఆగ్రహంగా మాట్లాడారు. డిప్యూటీ చైర్మన్ సూచనతో కాంగ్రెస్ ఎంపీలు జైరాం రమేశ్, భువనేశ్వర్‌లు కేవీపీ దగ్గరకు వచ్చి వెనక్కి రమ్మని విజ్ఞప్తి చేశారు. అయినా కేవీపీ స్పందించలేదు. అదే సమయంలో కేవీపీకి మద్దతుగా కొంత మంది కాంగ్రెస్ ఎంపీలు తమ తమ స్థానాల్లో నిలబడి నిరసన తెలిపారు.

అంతా మోదీ ఫకీర్ మాయ

- ఎంపీలందరూ రాజీనామా చేయాలి: రఘువీరా



అమరావతి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్ మోదీ ఫకీర్ మాయలా ఉందని ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి విమర్శించారు. ఇందిరా భవన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగినందున, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎంపీలంతా రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు వార్షిక బడ్జెట్లలో అన్ని రంగాల్లోనూ వైఫల్యమే కనిపించిందని రఘువీరా విమర్శించారు. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతిచ్చేటప్పుడు... రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు విభజన చట్టంలోని ఇతర ముఖ్య హామీలనూ సీఎం చంద్రబాబు ప్రస్తావించి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి వైఫల్యాలు రాష్ట్రానికి శాపాలుగా మారాయని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయాల్సిన వైసీపీ కూడా లౌక్యం పేరిట తన రాజకీయ ప్రయోజనం కోసం కేంద్రం వద్ద సాగిలా పడుతోందని రఘువీరా విమర్శించారు.



ఒంగోలులో బడ్జెట్ ప్రతిని దహనం చేస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నేతలు

బడ్జెట్‌పై నిరసనల వెల్లువ

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

కేంద్ర బడ్జెట్‌లో ఏపీని పూర్తిగా విస్మరించారని, విభజన హామీలు అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ నాయకులు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ అనే రాష్ట్రం ఉందనే సంగతిని మోదీ ప్రభుత్వం మర్చిపోయిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు గుంటూరులో విమర్శించారు. ఎన్డీయే నుంచి టీడీపీ బయటకి వస్తే బీజేపీపై పోరాటం చేయడానికి టీడీపీతో కలిసి పనిచేయడానికి తమకు అభ్యంతరం లేదని మధు అన్నారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో సీపీఎం, సీపీఐ వాటి అనుబంధ సంఘాలు నిరసనలు చేపట్టాయి. ఒంగోలులో బడ్జెట్ ప్రతిని తగులబెట్టారు. నెల్లూరు లో ర్యాలీ నిర్వహించి, గాంధీబొమ్మ సెంటర్‌లో ధర్నా చేశారు. మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తోందని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌పై నోరు విప్పే ధైర్యం ప్రతిపక్ష నేత జగన్‌కు లేదని, ఆయన పత్రికలో సీఎంను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కథనాలు రాస్తున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మాటల మంటలు

బీజేపీపై యుద్ధం!



- బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం
- టీడీపీ నేతల అసహనం

న్యూఢిల్లీ/గుంటూరు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయంపై టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరమైతే ఎంపీ పదవికి రాజీనామా చేసేందుకు సైతం సిద్ధమని నరసరావుపేట టీడీపీ ఎంపీ రాయపాటి సాంబశివరావు ప్రకటించారు. బీజేపీపై యుద్ధం ప్రకటిస్తామని మరో ఎంపీ టీజీ వెంకటేశ్ వ్యాఖ్యానించారు. శుక్రవారం గుంటూరులో విలేకరులతో మాట్లాడిన రాయపాటి.. సీఎం చంద్రబాబుతో సమావేశమైన తర్వాత రాజీనామాపై తన కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. ఎంపీలకు విలువ లేకుండా చేస్తున్నారని, ఆరెస్సెస్ ఏది చెబితే బీజేపీ ప్రభుత్వం అదే చేసే పరిస్థితి ఉందని విమర్శించారు. ఏపీకి అన్యాయం చేస్తే కాంగ్రెస్‌కు పట్టిన గతే బీజేపీకి పడుతుందని హెచ్చరించారు. బీజేపీపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం ఉందన్నారు. మరో టీడీపీ ఎంపీ టీజీ వెంకటేశ్ ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. 'మాకు మూడు ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. మొదటిది కేంద్ర కేబినెట్‌లోని మా పార్టీ మంత్రులతో రాజీనామా చేయించడం. రెండోది పార్టీ ఎంపీలం రాజీనామా చేయడం. మూడోది కేంద్రంతో తెగదెంపులు చేసుకోవడం' అని తెలిపారు. సొంత మెజారిటీ ఉందన్న పొగరుతో బీజేపీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గతంలో చంద్రబాబు కేంద్రంలో చక్రం తిప్పారని, మళ్లీ ఆ రోజులు వస్తాయన్నారు. ప్రత్యేక హోదా ఇస్తే బీజేపీతో కలుస్తామని జగన్ చేసిన వ్యాఖ్యల వల్లే కేంద్ర ప్రభుత్వం ఏపీకి సహకారం అందించడం లేదని ఆరోపించారు. టీడీపీ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల రెడ్డి గుంటూరులో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్లమెంట్ తలుపులు మూసి అన్యాయం చేస్తే, బీజేపీ తలుపులు తీసే అన్యాయం చేసిందని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్‌పై రాష్ట్ర ప్రజల్లో అసంతృప్తి ఉన్నట్లుగానే తమ పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తీవ్ర అసంతృప్తి నెలకొని ఉందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు, మంత్రి కళా వెంకట్రావు తెలిపారు. ప్రధానంగా రైల్వే జోన్, రాజధాని, రెవెన్యూలోటు గురించి ఎలాంటి ప్రస్తావనా చేయకపోవడం బాధ కలిగించిందన్నారు. శుక్రవారం కేబినెట్ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కేంద్రం నుంచి ఆశించిన ఆర్థిక సహకారం లభించలేదన్నారు.

మాలోనూ నిజాయితీ!

- ఏపీ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది
- సీఎం అర్థం చేసుకుంటారు : మాణిక్యాలరావు
- పోలవరానికి గతంలో ప్రకటించింది 100 కోట్లే..
- మరి ఆ తర్వాత నిధులివ్వలేదా?: విష్ణుకుమార్



అమరావతి, విశాఖపట్నం, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ఏపీ అభివృద్ధికి తమ మిత్రపక్షం(టీడీపీ) ఎంత నిజాయితీతో పని చేస్తుందో తాము కూడా అంతే నిజాయితీతో పని చేస్తున్నామని రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి మాణిక్యాలరావు చెప్పారు. శుక్రవారం ఆయన సచివాలయంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బాగుందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధితోపాటు బీమాకు ఈ బడ్జెట్ ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. బడ్జెట్‌లో పోలవరానికి నిధులు కేటాయించలేదని విలేకరులు ప్రశ్నించగా.. పోలవరాన్ని సెంట్రల్ ప్రాజెక్టుగా కేంద్రం గుర్తించిందని, బడ్జెట్‌తో పోలవరానికి సంబంధంలేదన్నారు. ఈ ప్రాజెక్టుకు కావాల్సిన నిధులు కేంద్రం కేటాయిస్తుందన్నారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని మిత్రపక్షమైన టీడీపీ విమర్శిస్తోందిగా అని విలేకరులు ప్రశ్నించగా... 'సీఎం చంద్రబాబు ఎక్కడా బడ్జెట్‌పై మాట్లాడలేదు కదా? ఆయన అన్నీ అర్థం చేసుకుంటారు. బడ్జెట్ కేటాయింపులపై 4 రోజుల్లో పూర్తి స్పష్టత వస్తుంది. పోలవరం విషయంలో అపోహలు ఇప్పుడు తొలగిపోయాయి కదా.. అదేవిధంగా బడ్జెట్ కేటాయింపుల మీద కూడా పూర్తి స్పష్టత వచ్చాక అన్నీ సర్దుకుంటాయి.' అని చెప్పారు. రైల్వే జోన్‌కు సంబంధించి సాంకేతిక సమస్య ఉందని, దానికి ప్రత్యామ్నాయ ఆలోచనను ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఆ సమస్య కూడా తీరుతుందన్నారు. కాగా, రాజకీయ లబ్ధి కోసం, ప్రజల నోట్లో నానడం కోసం కేంద్ర బడ్జెట్‌పై కొందరు విమర్శలు చేస్తున్నారని బీజేపీ శాసనసభాపక్ష నేత పి.విష్ణుకుమార్‌రాజు ఆరోపించారు. విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేవలం రూ.330తో కుటుంబం అంతటికీ రూ.5 లక్షల విలువైన ఆరోగ్య బీమా ప్రపంచంలో ఎక్కడా లేదని, మోదీ ప్రభుత్వమే పేదల కోసం దానిని ప్రవేశపెట్టిందన్నారు. బడ్జెట్‌ను ఎవరైనా విమర్శిస్తే వారికి పేదలు, రైతుల మీద అభిమానం లేనట్టుగా భావించాల్సి ఉంటుందన్నారు. పోలవరానికి గత బడ్జెట్‌లో కేవలం రూ.100 కోట్లే కేటాయించారని, అలాగని ఆ తరువాత నిధులు ఇవ్వడం మానేశారా? అని ప్రశ్నించారు.

'మేళ్లు' జీవోలు వచ్చాకే పెట్టుబడులు

- ఈ కుట్రలో విజయసాయికి పాత్ర
- రాంకీ పెట్టుబడుల కేసులో సీబీఐ వాదన



హైదరాబాద్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో వ్యాపారులకు 'మేళ్లు' చేకూరిస్తే... వారి నుంచి జగన్ పెట్టుబడులు రాబట్టి లబ్ధి పొందారని ప్రత్యేక కోర్టుకు సీబీఐ నివేదించింది. 'మేళ్లు' చేకూర్చే జీవోలు ఇచ్చిన తర్వాతే జగన్ కంపెనీల్లో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టారని వివరించింది. రాంకీ సంస్థ విషయంలోనూ ఇలాగే జరగడాన్ని గుర్తించాలని కోరింది. ఒక పథకం ప్రకారం పారిశ్రామికవేత్తలతో జగన్ తన సంస్థల్లోకి పెట్టుబడులు పెట్టించారని, ఈ కుట్రలో విజయసాయిరెడ్డికి పాత్ర ఉందని సీబీఐ నివేదించింది. జగన్ సంస్థల్లో రాంకీ పెట్టుబడులకు సంబంధించిన కేసులో తమ పేర్లు తొలగించాలంటూ జగన్, సాయిరెడ్డి, జగతి పబ్లికేషన్స్ వేర్వేరుగా దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్లను న్యాయమూర్తి విచారించారు. ఈ సందర్భంగా సీబీఐ స్పెషల్ పీపీ కె.సురేందర్ వాదనలు వినిపించారు. జగన్, సాయిరెడ్డి, జగతి పబ్లికేషన్స్ నేరం చేశారనేందుకు ఆధారాలు ఉన్నాయని, వీరు దాఖలు చేసుకున్న డిశ్చార్జ్ పిటిషన్లను కొట్టివేయాలని కోరారు. తదుపరి విచారణను న్యాయమూర్తి ఈనెల 9కి వాయిదా వేశారు. కాగా, అక్రమాస్తుల కేసులో వైఎస్ జగన్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాంకీ సంస్థల అధినేత అయోధ్యరామిరెడ్డి, సీనియర్ ఐఏఎస్ అధికారులు ఆదిత్యానాథ్ దాస్, మన్మోహన్‌సింగ్, శ్రీలక్ష్మి సహా ఇతర నిందితులు శుక్రవారం సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు.

వ్యాగన్ వర్క్‌షాప్‌కు 150 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్టణంలో కేంద్రం మంజూరు చేసిన వ్యాగన్ వర్క్‌షాప్‌నకు ఈ బడ్జెట్‌లో రూ. 150 కోట్లు కేటాయించామని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రాజెన్ గొహైన్ వెల్లడించారు. ఈ మేరకు వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు ఆయన శుక్రవారం లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు.


పట్టణ పేదకు గృహ యోగం

(మొదటి పేజీ తరువాయి)

భరిస్తాయని, మిగిలిన మొత్తం లబ్ధిదారుల వాటాగా సమకూరుతాయని వెల్లడించారు. రాష్ట్రంలో కొత్తగా కంటెంట్, డ్రోన్ కార్పొరేషన్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి వెల్లడించారు. ఫైబర్ నెట్ ద్వారా అందించే కార్యక్రమాల్లో ఏయే అంశాలను ప్రసారం చేయాలన్న విషయంలో స్పష్టత తీసుకొచ్చేందుకు వీలుగా కంటెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. విజ్ఞానం, సాంకేతికం, విద్య, ఆరోగ్యం, రాజకీయ రంగాలపై నిరంతరం అధ్యయనం చేసి సరైన సమాచారాన్ని ప్రజలకు అందించడమే కంటెంట్ కార్పొరేషన్ ప్రధాన ఉద్దేశమన్నారు. అలాగే డ్రోన్ల వినియోగంపై పర్యవేక్షణ, నియంత్రణ కోసం డ్రోన్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీసు, మైనింగ్, వ్యవసాయం, జలవనరులు, పర్యాటకం తదితర సేవలకు దీనిని వినియోగిస్తారన్నారు. ప్రైవేటు డ్రోన్ల వినియోగంపై ఈ కార్పొరేషన్ నియంత్రణ ఉంటుందన్నారు. గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 597 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రూ.65 కోట్లతో చేపట్టే ఈ ప్రాజెక్టుకు ప్రవాసాంధ్రులు సహకారం అందిస్తారని తెలిపారు. ప్రపంచబ్యాంకు సహకారంతో రాష్ట్ర ఆరోగ్య రంగాన్ని పటిష్టపరచాలనే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. దీనికి ప్రపంచ బ్యాంకు రుణం సమకూరుస్తుందన్నారు. వైద్యరంగంలో మౌలిక వసతుల కల్పనకు రూ.4807 కోట్లు అవసరం అవుతాయని అందులో 70 శాతం అంటే రూ.3365 కోట్లు రుణంగా వస్తుందని, మిగిలిన రూ.1442 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని వివరించారు. రాష్ట్రంలోని పార్లమెంటు నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, కార్యక్రమాలు, ప్రాజెక్టుల రూపకల్పన కోసం ఏర్పాటు చేసిన మెంబర్స్ ఆఫ్ పార్లమెంటు అలయెన్స్ ఫర్ కలెక్టివ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ట్రస్టుకు రూ.1.2 కోట్లు నిధులు ఇవ్వాలని కేబినెట్ భేటీలో నిర్ణయించామన్నారు. గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారం అందించే బాలామృతం తయారీని టాటా ట్రస్టుకు అప్పగించాలని కేబినెట్ నిర్ణయించిందని మంత్రి వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టు పనులకు ప్రత్యేక ముందస్తు నిధులను పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు నిర్విఘ్నంగా సాగేందుకు పలు సంస్థలకు భూములు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. చిత్తూరు జిల్లా కొత్తకోట మండలం కోటవూరు గ్రామంలో 3.74 ఎకరాల ప్రభుత్వ భూమిని హార్సిలీ హిల్స్‌లో హై ఆల్టిట్యూడ్ క్రీడాశిక్షణ కేంద్రం ఏర్పాటు కోసం విజయవాడలోని స్పోర్ట్సు అథారిటీ వైస్ చైర్మన్ అండ్ ఎండీకి ఉచితంగా కేటాయించారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరులో 25 ఎకరాల ప్రభుత్వ భూమిని సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా అండ్ నాచురోపతి(సీఆర్ఐవైఎన్) స్థాపనకు విజయవాడలో ఉన్న ఆయుష్ ఎక్స్ అఫిషియో కార్యదర్శికి అప్పగించే ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించింది. కాగా, అమరావతి, మెట్రో ప్రాజెక్టులకు సంబంధించి కేంద్రానికి గతంలోనే డీపీఆర్‌లు సమర్పించామని మంత్రి నారాయణ తెలిపారు. దీర్ఘకాలికంగా రూ.5లక్షల కోట్లు, పరిపాలనా భవనాల కోసం రూ.5వేల కోట్లు అడిగామన్నారు. అందులో రూ.2500కోట్లు ఇస్తామన్న కేంద్రం ఇప్పటివరకూ రూ.1500కోట్లు ఇచ్చిందని వివరించారు. డీపీఆర్‌లు ఇవ్వలేదన్న వాదనను కొట్టిపారేశారు.

ఎదురుచూపే మిగులుతోంది!

(మొదటి పేజీ తరువాయి)



కొనసాగాయి. ఆయా సమావేశాల్లో సీఎం మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ తన రాజకీయ అవసరాల కోసం రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించింది. నష్టపోయిన రాష్ట్రాన్ని ఆదుకుంటామని మోదీసహా బీజేపీ నేతలంతా హామీ ఇచ్చారు. కానీ ఆచరణలో అది కనిపించడం లేదు.' అని సీఎం పేర్కొన్నారు. కొందరు బీజేపీ నేతలు ఏపీకి అన్నీ చేసేశామని ప్రతిదాన్నీ తేలిగ్గా తీసేసే ప్రయత్నం చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. పార్లమెంటులో ఇచ్చిన హామీ ప్రకారం ప్రత్యేక హోదా ఇవ్వాల్సి ఉందని, హోదా ఇవ్వలేమంటే ప్రత్యేక ప్యాకేజికి ఒప్పుకొన్నామని, దానికీ ఒక్క పైసా ఇవ్వలేదన్నారు. 'లోటు బడ్జెట్ కింద రూ.16 వేల కోట్లు ఇవ్వాలి. కానీ రూ.4 వేల కోట్లే ఇచ్చారు. రెండు యూనివర్సిటీలకు ఇంకా పార్లమెంటులో బిల్లే పెట్టలేదు. బాగా అభివృద్ధి చెందిన బెంగుళూరుకి మెట్రో రైలు కోసం రూ.17 వేల కోట్లు ఇచ్చారు. ఏమీ లేని అమరావతికి రూ.2వేల కోట్లు ఇచ్చి సర్దుకోమంటున్నారు. రాష్ట్ర ప్రజల మనోభావాలు ఏమిటన్నది అర్థం చేసుకోవాలి. ఢిల్లీ కంటే బ్రహ్మాండమైన రాజధాని నిర్మాణానికి సాయం చేస్తామని మోదీ గతంలో హామీ ఇచ్చారు. అంత అవసరం లేకపోయినా కొంతైనా ఇవ్వాలి కదా.' అని చంద్రబాబు పేర్కొన్నారు. 'కష్టపడి చేసుకుంటే ఐదు పదేళ్లలో మనం నిలబడగలుగుతాం. దానికి ఇబ్బందేమీ లేదు. కానీ రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలనే మనం కోరుతున్నాం. దాని గురించి అడిగితే సమాధానం రావడం లేదు. ఏదేమైనా అన్ని కోణాల నుంచి ఆలోచించి అందరితో మాట్లాడి ఓ నిర్ణయానికి వద్దాం. ఇది రాజకీయ సమస్య కాదు. మన పోరాటం బీజేపీపై కాదు. రాష్ట్రానికి రావాల్సిన వాటిని సాధించుకోవాలన్నదే మన ప్రయత్నం. అందులో రాజీ లేదు.' అని చంద్రబాబు పేర్కొన్నారు. దేశమంతా అమలు చేస్తున్న పథకాలను చూపించి, ఏపీకి ఏదో చేస్తున్నామని చెప్పడం సరికాదని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలో ఓ భాగంగా ఉండి పన్నులు కడుతున్నపుడు అందరికీ వర్తించేవి ఇక్కడా వర్తిస్తాయన్నారు. ప్రజల అభిప్రాయాలను తేలిగ్గా తీసుకోకూడదని, వాటిని విస్మరించడం వల్లే రాజస్థాన్‌లో బీజేపీ సిట్టింగ్ సీట్లు పోగొట్టుకుందన్నారు. పత్రికలన్నీ కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయాన్ని రాస్తే వైసీపీ పత్రిక మాత్రం టీడీపీ వల్ల రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని రాసిందని, ఢిల్లీ నుంచి తేవడానికి టీడీపీ చేతుల్లో ఏముందని సీఎం ప్రశ్నించారు.

అభిప్రాయాలు చెప్పండి!


కేంద్ర బడ్జెట్.. ఏపీకి జరిగిన అన్యాయంపై తమ తమ అభిప్రాయాలు చెప్పాలని పార్టీ నేతలను చంద్రబాబు కోరారు. దీనికి ప్రభుత్వ అధికార ప్రతినిధి పరకాల ప్రభాకర్ స్పందిస్తూ.. ప్రతిస్పందించాల్సిన సమయం వచ్చిందని, ఈ సమయంలో ఏదో ఒక చర్య తీసుకోక తప్పదన్నారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన సమయంలో మాదిరి కేంద్రం రాష్ట్రాన్ని చిన్నచూపు చూస్తోందన్న అభిప్రాయం ప్రజల్లోకి వెళ్తోందని, మెత్తగా ఉంటే మనమేదో భయపడుతున్నామన్న సంకేతం వారిలోకి వెళ్లే ప్రమాదం ఉందని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. కేంద్రం వైఖరికి నిరసనగా కేంద్ర కేబినెట్‌లో ఉన్న టీడీపీ మంత్రుల రాజీనామాలు తీసుకొంటే బాగుంటుందని కృష్ణా జిల్లా నేత ఒకరు సూచించారు. ఢిల్లీ కోటను గడగడలాడించాలని, ఉభయ సభలను స్తంభింపచేసి ప్రధాని ఉలిక్కిపడేలా చేయాలని గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. ఈ దశలో సీఎం జోక్యం చేసుకున్నారు. 'మీరంతా ఒకరితో ఒకరు పోటీపడి మరీ ఎక్కువగా వెళ్తున్నారు. సంయమనంతో.. సహనంతో మాట్లాడండి. మనకు జరిగిన అన్యాయంపై మాట్లాడండి తప్ప రాజకీయ విమర్శలు వద్దు' అని సర్ది చెప్పారు.

చిన్న నగరాలకూ మెట్రో నిధులు

చిన్న నగరాలకు కూడా మెట్రో రైలుకు నిధులు ఇచ్చారని, కానీ ఏపీకి ఇవ్వలేదని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు పేర్కొనగా, అమరావతి వారికి పల్లే..పట్నమో అర్థం కాక ఇవ్వనట్లు కనిపిస్తోందని సీఎం వ్యాఖ్యానించారు. 'అసలు సమస్య ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నాం. కానీ కేంద్రం చేయడం లేదు. మనం నమ్మకమైన మిత్రపక్షంగా ఉన్నాం. ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నాం. అందరినీ కలుస్తున్నాం. ఓపికతో వ్యవహరిస్తున్నాం. అయినా మన పట్ల ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారు?' అని అన్నారు.

బడ్జెట్‌పై వైసీపీ ఆపసోపాలు

కేంద్రం ప్రాపకం కోసం వైసీపీ ఆపసోపాలు పడుతోందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు సమన్వయ భేటీలో వెల్లడించారు. కేంద్ర బడ్జెట్ విషయంలో ఈ విషయం స్పష్టమైందన్నారు. ఓ చానల్ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కేంద్ర బడ్జెట్ బాగుందని ప్రశంసించారని, ప్రధాని గదిలోకి వెళ్లి మోదీని అభినందించాలని ఆయన ప్రయత్నిస్తే అనుమతి దొరకలేదని తెలిపారు. మరో వైపు బడ్జెట్‌ను విమర్శించిన వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డిని జగన్ చీవాట్లు పెట్టినట్లు తెలిసిందని చెప్పారు. కేసుల నుంచి బయటపడేందుకు కేంద్రాన్ని పొగడటానికి వైసీపీ తెగ ఆరాటపడుతోందని కుటుంబరావు వ్యాఖ్యానించారు.



ప్రధాని గుప్పిట్లో..!

(మొదటి పేజీ తరువాయి)

అందేవి. మోదీ వచ్చాక పద్ధతి మారింది. ప్రణాళికా సంఘాన్ని తొలగించారు. ఆర్థిక సంఘాన్ని నిర్వీర్యం చేశారు. 'ట్రాన్స్‌ఫామింగ్ ఇండియా' అంటూ 'నీతి ఆయోగ్' పేరిట కొత్త వ్యవస్థను ఏర్పాటు చేశారు. విధానపరమైన అధికారాలూ దానికే అప్పగించి... వ్యవస్థను 'కేంద్రీ'కృతం చేశారు. ఇప్పుడు కొత్తగా బడ్జెట్‌లో అత్యధిక నిధులను కూడా నీతి ఆయోగ్ చేతిలోనే పెట్టారు. రాష్ట్రాలకు అందాల్సిన నిధుల గురించి సవివరమైన ప్రస్తావన, కేటాయింపులు చూపకుండా వదిలేశారు. అంటే... రాష్ట్రాలు ప్రతి అవసరానికీ నీతి ఆయోగ్ ముందు చేతులు కట్టుకుని నిలబడాల్సిందే! నిధులు ఇచ్చేందుకు నీతి ఆయోగ్ పలు నిబంధనలు విధిస్తుంది. అనుకూలమైన రాష్ట్రాలకు 'అనుకూలంగా' నిర్ణయాలు తీసుకునే అవకాశం పుష్కలంగా ఉంది.

ఉత్తరాది బడ్జెట్...

నీతి ఆయోగ్ చేతిలోనే అత్యధిక నిధులు పెట్టడంపై పలురకాల అనుమానాలు తలెత్తుతున్నాయి. రాజకీయంగా తమకు అనుకూలమైన రాష్ట్రాలకు నిధులు అందించేందుకే ఇలా చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కేంద్ర బడ్జెట్ పూర్తిగా ఉత్తరాది అవసరాలను దృష్టిలో ఉంచుకునే రూపొందించినట్లుందని పలువురు ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. "రాష్ట్ర విభజన నేపథ్యంలో ఏపీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. రాష్ట్రానికి ఏరకంగా చూసినా ప్రత్యేక సహాయం అవసరం. కానీ... నీతి ఆయోగ్ రాష్ట్ర ప్రభుత్వంపట్ల ఏమాత్రం సానుభూతి ప్రదర్శించడంలేదు. ఇటీవల సంస్థ ఉపాధ్యక్షుడు ఏపీకి వచ్చి... మీ వృద్ధి రేటు బాగుందికదా! మీకు ప్రత్యేక సహాయం ఎందుకు? ప్రత్యేక హోదా అవసరం ఏముంది? అంటూ వింత ప్రశ్నలు సంధించారు. ఇలాంటి రకరకాల అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ కొర్రీలు పెడుతూ పోతే రాష్ట్రానికి నిధులు రావడం కష్టమే" అని ఏపీ అధికారి ఒకరు ఆందోళన వ్యక్తం చేశారు.

ఏమిటీ రహస్యం?

బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏమిచ్చారు? రాష్ట్ర బడ్జెట్‌ను ఎలా రూపొందించుకోవాలి? అనే అంశం అర్థంకాక ప్రభుత్వ వర్గాలు తలలు పట్టుకుంటున్నాయి. ఎందుకంటే... ప్రతిసారీ కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత, దానికి అనుబంధంగా 'వివరణాత్మక నివేదిక'ను (ఎక్స్‌ప్లనేటరీ నోట్) కూడా అందుబాటులోకి తెస్తారు. ఢిల్లీలో ఉన్న రాష్ట్ర అధికారులే వెళ్లి ఈ నివేదికను తెచ్చుకుంటారు. ఇందులో... రాష్ట్రానికి కేంద్రం నుంచి అందే సహాయం గురించి పూర్తి వివరాలు ఉంటాయి. కానీ... ఈసారి వివరణాత్మక నివేదికనే బయటపెట్టలేదు. అంతా రహస్యంగా ఉంచేశారు. నీతి ఆయోగ్‌కే అధిక నిధులను కేటాయించినందున... ప్రత్యేకంగా నోట్ అక్కర్లేదనుకున్నారేమో!

ఉల్టా పల్టా

- రాష్ట్ర బడ్జెట్‌పై అయోమయం
- కేంద్రం షాకులతో తలకిందులు
- కేంద్ర పన్నుల్లో 4వేల కోట్లు కోత
- రాష్ట్ర ఆర్థిక శాఖలో కలవరం
- బడ్జెట్‌లో మార్పులు చేయక తప్పని స్థితి

అమరావతి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్ రాష్ట్ర ఆర్థిక శాఖకు చెమటలు పట్టిస్తోంది. అరకొరగా నిధులు, కేటాయింపులపై కనిపించని స్పష్టతతో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఈసారి రాష్ట్ర బడ్జెట్ మొత్తం తలకిందులయ్యే ప్రమాదముందనే ఆందోళన వ్యక్తమవుతోంది. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం, రాష్ట్రానికి ప్రత్యేక సహాయంపై కనీస ప్రస్తావన లేకపోవడమే దీనికి కారణం. భోగాపురం విమానాశ్రయం భూసేకరణ ఖర్చు రాష్ట్ర ప్రభుత్వమే భరించింది. దీనికి సంబంధించి నిధులు తిరిగి చెల్లించాల్సి ఉంది. కానీ, బడ్జెట్‌లో ఆ ప్రస్తావన లేదు. ప్రత్యేక ప్యాకేజీలో భాగంగా ఈఏపీలు, కేంద్రప్రాయోజిత పథకాలకు 90:10 నిష్పత్తిలో రుణం చెల్లింపు అవకాశం కల్పిస్తారని ఆశించారు. ఇది జరిగితే కేంద్ర ప్రాయోజిత పథకాల రూపంలో రాష్ట్రానికి 30 శాతం నిధులు మిగులుతాయని... ఆర్థిక వెసులుబాటు లభిస్తుందని భావించారు. కానీ... కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేదు. ఎక్కువ అప్పుతెచ్చుకునేందుకు వీలుగా ఎఫ్ఆర్‌బీఎం పరిమితి కూడా పెంచక పోవడం మరింత ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక శాఖ బడ్జెట్ కసరత్తు దాదాపు పూర్తి చేసింది. ప్రస్తుతం వివిధ శాఖలతో సమావేశాలు నిర్వహిస్తోంది. ప్రభుత్వ ప్రాధాన్యం, అత్యవసరం, ఆవశ్యకం, సహేతుకం అయితే తప్ప ఏ శాఖకూ 15 శాతానికి మించి కేటాయింపులు పెంచడంలేదు. కొన్ని శాఖలకు ఆ అవసరమూ లేదని తేల్చారు. ఇలా ఆదా చేసిన నిధులను బడ్జెట్‌లో జనాకర్షక, సంక్షేమ పథకాలకు వినియోగించాలని భావించారు. కానీ... కేంద్రం బడ్జెట్‌లో ఎదురైన షాకులతో పరిస్థితి మొత్తం తలకిందులైందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

కేంద్ర పన్నుల్లో వాటాగా ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన నిధులు గత ఏడాది కంటే రూ.4 వేలకోట్లు తగ్గాయని ఆర్థిక శాఖ అధికారులు తెలిపారు. 2018-19వ సంవత్సరానికి ఏపీకి రూ.33,929.84 కోట్లు ఏపీకి కేటాయించారని చెప్పారు. గత ఏడాది కంటే ఇది రూ.4000 కోట్లు తక్కువ. కేంద్రంలో పన్నుల వసూళ్లు పెరిగినప్పటికీ... రాష్ట్ర వాటాలో కోత పెట్టడంపై విస్మయం వ్యక్తమవుతోంది.

ప్యాకేజీకీ పైసల్లేవు...

ప్రత్యేక ప్యాకేజీ ప్రకటనలో భాగంగా 2015-16 నుంచి 2019-20 మధ్యకాలంలో ఆర్థిక సాయం మరింత పెంచుతారని ప్రభుత్వం ఆశించింది. ఇప్పటి వరకు తొలి రెండేళ్లకుగాను రూ.2951 కోట్లు, రూ.2516 కోట్లు ఇచ్చారు. మిగిలిన మూడేళ్లకు కూడా ఇదే వృద్ధితో వరుసగా రూ.3238 కోట్లు ఇవ్వాలని కోరారు. కానీ, కనీసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఈ నిధులను నీతిఆయోగ్ ద్వారా తెచ్చుకునేందుకు ఏమైనా అవకాశాలున్నాయేమో పరిశీలిస్తామని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్ర విభజన తర్వాత ప్రత్యేక అవసరాలు ఏర్పడినప్పటికీ, వాటికి సంబంధించి చట్టబద్ధమైన హామీలు ఉన్నప్పటికీ... ఇతర రాష్ట్రాలతో సమానంగానే ఏపీని పరిగణించారు. ఈసారి కేంద్ర ప్రాయోజిత పథకాలకు గత ఏడాది కంటే 10.5 శాతం నిధులు పెరిగాయి. అన్ని రాష్ట్రాలతోపాటు ఏపీకీ ఇవి దక్కాయి.



ఆంధ్రజ్యోతి
రియల్ ఎస్టేట్
REAL ESTATE
విజయవాడ • శనివారం 3 ఫిబ్రవరి 2018

నయా ఇన్వెస్ట్‌మెంట్ ట్రెండ్..

గేటెడ్ కమ్యూనిటీస్..

'గేటెడ్ కమ్యూనిటీ'.. స్థిరాస్తి రంగంలో ఇప్పుడు ఈ కాన్సెప్ట్‌కు ఎంతో క్రేజ్! నిన్న మొన్నటి వరకూ ఎగువ మధ్య తరగతి, ఉన్నత స్థాయి వర్గాలకే పరిమితమనుకున్న వీటి పట్ల ఇప్పుడు అన్ని వర్గాల్లోనూ ఆసక్తి వ్యక్తమవుతోంది. గతంలో సాధారణ అపార్ట్‌మెంట్లు, గ్రూప్ హౌజ్‌ల పట్ల మక్కువ చూపిన వారిలోనూ పలువురు క్రమంగా మొగ్గు చూపుతుండడంతో గేటెడ్ కమ్యూనిటీల నిర్మాణం ఊపందుకుంటోంది. విజయవాడకు నలువైపులా.. ప్రధానంగా విజయవాడ-నంబూరుల మధ్య చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారికి ఇరువైపులా పెద్దఎత్తున గేటెడ్ కమ్యూనిటీలు దర్శనమిస్తున్నాయి. మరికొన్ని వెంచర్లు కూడా గేటెడ్ కమ్యూనిటీలుగా మారుతున్నాయి. గుంటూరు నగర పరిసరాల్లోనూ ఈ నయా కల్చర్ మొదలవుతోంది. రాజధాని అమరావతి ప్రాంతంలో మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తే ఎల్‌పిఎస్ లేఔట్లలో పెద్ద ఎత్తున గేటెడ్ కమ్యూనిటీలు వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

అమరావతి, విజయవాడల్లో భలే గిరాకీ.. ఇప్పుడిప్పుడే గుంటూరులో..

అప్పట్లో వ్యక్తిగత గృహాలు, ఇప్పుడు ఫ్లాట్లు..

వాస్తవానికి గేటెడ్ కమ్యూనిటీలు విజయవాడ ప్రాంతంలో ఎప్పుడో ప్రారంభమయ్యాయి. రాఘవ ఎస్టేట్స్ విజయవాడ పరిసరాలతోపాటు బందరు రోడ్డులోని సీతాపురం, రామాపురం, మహదేవపురం, లక్ష్మీపురం, నారాయణ పురం, పద్మనాభపురం ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీలను అభివృద్ధి చేసింది. అయితే ఇవన్నీ ఇండివిడ్యువల్ గృహాలతో కూడుకున్నవి. విజయవాడ నగరం మధ్యలో ఉన్న కేదారేశ్వరపేటలో 55 ఎకరాల విస్తీర్ణం (పాత సిమెంట్ ఫ్యాక్టరీ)లో ఇండివిడ్యువల్ గృహాలు, అపార్ట్‌మెంట్లతో వెలిసిన లోటస్ లాండ్‌మార్క్ అందరినీ ఆకట్టుకుంది. లింగమనేని గ్రూప్ ఆధ్వర్యంలో విజయవాడ-గుంటూరు మధ్య నాగార్జునా విశ్వవిద్యాలయానికి ఎదురుగా అభివృద్ధి చేసిన రెయిన్ ట్రీ కృష్ణా పార్క్ కోస్తాంధ్రలో అత్యంత భారీ స్థాయి గేటెడ్ కమ్యూనిటీగా పేరొందింది. పోరంకిలో వసంత్ విహార్, కానూరులో రాయల్ గ్రీన్ సిటీ గేటెడ్ కమ్యూనిటీలకు మంచి స్పందన లభించింది.

బడా కంపెనీల క్యూ

రాజధానిగా అమరావతిని ప్రకటించిన అనంతరం ఈ ప్రాంతంలో రియల్టీ జోరందుకోవటమే కాకుండా విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు నగరాలకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థలన్నీ అమరావతిపై కన్నేశాయి. ఈ సంస్థలు అభివృద్ధి చేస్తున్న ప్రాజెక్టులన్నీ కూడా గేటెడ్ కమ్యూనిటీలే కావటం విశేషం. ఈ ప్రాజెక్టులు అన్నీ కూడా విజయవాడ-గుంటూరు మధ్యనే ఉన్నాయి. భవిష్యత్తులో రాజధాని ప్రాంతంలో వృద్ధి జోరందుకునే అవకాశాలుండటంతో ఈ సంస్థలు పోటాపోటీగా వందలాది ఫ్లాట్లతో గేటెడ్ కమ్యూనిటీలను అభివృద్ధి చేస్తున్నాయి. రామకృష్ణ హౌజింగ్‌కు చెందిన వెనుజియా, లింగమనేని గ్రూప్‌నకు చెందిన మిడ్‌వ్యాలీ సిటీ, జయభేరి, వెర్టెక్స్, మంజీరా, అపర్ణ, రిలయన్స్ డెవలపర్స్.. గేటెడ్ కమ్యూనిటీల నిర్మాణాన్ని చేపడుతున్నాయి. ఇదే సమయంలో విజయవాడ నగరంలోనూ



ఈ ట్రెండ్ కనిపిస్తోంది. విద్యాధరపురం, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులో బహుళ అంతస్థులతో కూడిన గేటెడ్ కమ్యూనిటీలు చకచకా నిర్మితమవుతుండగా తాడిగడప, ఎనికేపాడు 100 ఫీట్ల రోడ్డులో కెఎంవి ప్రాజెక్ట్, గన్నవరానికి సమీపంలో రాంకీ, విజయ మెడోస్ ఇదే బాటలో సాగుతున్నాయి. మరోవైపు శివార్లలోని గొల్లపూడి, నున్న, ఇన్నర్ రింగ్ రోడ్డుకు సమీపంలోనూ ఇదే తరహా వెంచర్లు వెలుస్తున్నాయి.

ధర కూడా అందుబాటులోనే..

డిమాండ్, ప్రాంతాన్ని బట్టి రియల్టర్లు గేటెడ్ కమ్యూనిటీ ధరలను నిర్ణయిస్తున్నారు. వీటిలో ఇండివిడ్యువల్ గృహాలు, డ్యూప్లెక్స్, ట్రిప్లెక్స్ గృహాలతోపాటు 2, 3, 4 బెడ్‌రూమ్‌లతో కూడిన ఫ్లాట్లను అభివృద్ధి చేస్తున్నారు. వీటి విస్తీర్ణం 900 చదరపు అడుగుల నుంచి 4,000 చదరపు అడుగుల వరకు ఉంది. ప్రస్తుతం చదరపు అడుగును 4,000 రూపాయల నుంచి 6,500 రూపాయల మధ్య విక్రయిస్తున్నారు. ప్లే ఏరియా, క్లబ్ హౌజ్, వెయిటింగ్ లాంజ్, వాకింగ్ పాత్, సైక్లింగ్ ట్రాక్, జిమ్ హౌజ్ వంటి సదుపాయాలు ఉండటంతో గేటెడ్ కమ్యూనిటీల పట్ల వినియోగదారులు మక్కువ చూపుతూ వస్తున్నారు.

– అమరావతి (ఆంధ్రజ్యోతి)

'రెరా'తో ఆ చిక్కు కూడా మాయం!

గేటెడ్ కమ్యూనిటీలకు అన్ని అనుకూలతలు ఉన్నప్పటికీ వేధించే సమస్య కూడా ఒకటి ఉంది. వందలాది నివాసాలతో కూడుకున్న భారీ సముదాయాలుకావటంతో వీటిలో కొన్ని ప్రాజెక్టులు అనుకున్న సమయానికి పూర్తవడం కష్టమవుతుంది. అయితే స్థిరాస్తి వ్యవహారాల నియంత్రణకు ప్రభుత్వం తీసుకువచ్చిన 'రెరా' ప్రకారం నిర్దిష్ట కాల వ్యవధిలోగా నిర్మాణం పూర్తి చేయాల్సి ఉన్నందున బిల్డర్లు మరింత ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి, జాప్యాలను నిరోధించేందుకు అవసరమైన చర్యలన్నింటినీ తీసుకుంటారని క్రెడాయ్ విజయవాడ చాప్టర్ ప్రధాన కార్యదర్శి కె రాజేంద్ర అంటున్నారు. రెరా కారణంగా ఈ సమస్యలు కనుమరుగుకావటమే కాకుండా గేటెడ్ కమ్యూనిటీలకు గిరాకీని మరింతగా పెంచుతుందని రాజేంద్ర అంటున్నారు.

రెడీమేడ్ ఇళ్లకే మొగ్గు

ఇల్లు కట్టి చూడు.. అని ఊరకనే అనలేదు. ఇల్లు సొంతంగా కట్టుకోవాలన్నా, కాంట్రాక్టరును పురమాయించి పనులు చేయించుకోవాలన్నా.. యజమాని కూడా శ్రమ తీసుకోకతప్పదు. ఇప్పుడున్న బిజీ లైఫ్‌లో అది సాధ్యం కాదు కాబట్టి చాలా మంది, గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇంటిని కొనుగోలు చేసేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రాపర్టీ పోర్టల్ మ్యాజిక్ బ్రిక్స్ ప్రాప్ ఈ విషయం వెల్లడించింది. ఈ సంస్థ జరిపిన సర్వే ప్రకారం..



- నిర్మాణంలో ఉన్న గృహాలకన్నా నిర్మాణం పూర్తయిన ఇళ్ల ధర 3.7 శాతం అధికంగా ఉంటోంది
- గత ఏడాది డిసెంబరుతో ముగిసిన త్రైమాసికం వరకు చూస్తే ఇళ్ల ధరలు కూడా పెరిగాయి.
- మ్యాజిక్ బ్రిక్స్ సూచీలోని 14 నగరాలకు సంబంధించిన 750 ప్రాంతాలున్నాయి. వీటిలో 46 శాతం ప్రాంతాల్లో సగటు ధరల పెరుగుదల 3.1 శాతంగా ఉంది.
- గత రెండేళ్ల నుంచి మ్యాజిక్ బ్రిక్స్ నేషనల్ ప్రైస్ ఇండెక్స్ (ఎన్‌పిఐ) నిశ్చలంగా ఉంది. కానీ గత ఏడాది జూలై-సెప్టెంబరు త్రైమాసికంలో కదలిక మొదలైంది. డిసెంబరు త్రైమాసికంలోనూ ఇది కొనసాగింది.
- నిర్మాణంలో ఉన్న, నిర్మాణం పూర్తయిన ప్రాపర్టీల ధరల్లో తేడా క్రమంగా తగ్గిపోతోంది. గత ఆరు త్రైమాసికాల నుంచి ధరల్లో తగ్గుదల కనిపిస్తోంది. ఆరు త్రైమాసికాల ముందు ధరల్లో తేడా 9 శాతం వరకు ఉండేది.
- గత సెప్టెంబరు త్రైమాసికంలో హైదరాబాద్, చెన్నై, బెంగళూరు నగరాల్లో ఇళ్ల ధరల్లో పెరుగుదల 1.5 శాతం నుంచి 3.5 శాతం వరకు ఉందని తెలుస్తోంది.
- పశ్చిమాది మార్కెట్లయిన అహ్మదాబాద్, పుణె, థాణే, ముంబై, నవీ ముంబైలో ధరల పెరుగుదల 0.5 శాతం నుంచి 1.5 శాతం ఉంది.

ఇదిలా ఉంటే..రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ ఏజెన్సీ (రెరా), వస్తుసేవల పన్ను (జిఎస్‌టి), ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి విధానపరమైన అంశాల కారణంగా రియల్ ఎస్టేట్ రంగంలో మంచి పురోగతి ఏర్పడుతోందని పరిశ్రమవర్గాలు అంటున్నాయి. ఈ కొత్త విధానాల వల్ల కొన్ని సవాళ్లు ఎదురవడంతోపాటు లావాదేవీలు తగ్గిపోయినప్పటికీ గృహ మార్కెట్‌కు సంబంధించిన వాతావరణం మాత్రం సానుకూలంగానే ఉన్నట్టు పరిశీలకులు చెబుతున్నారు.

రియల్టీని పట్టించుకోని బడ్జెట్

అందుబాటు ధరల్లో గృహాలకే ఊతం

ఆర్థిక మంత్రి జైట్లీ ప్రకటించిన కేంద్ర బడ్జెట్.. రియల్టీ రంగాన్ని నిరాశ పరిచింది. సొంతిల్లు కొనుగోలు చేసే చాలా మంది ఈ సారి బడ్జెట్‌లో మరిన్ని రాయితీలు ప్రకటిస్తారని కొండంత ఆశలు పెట్టుకున్నారు. రియల్టర్లూ ఈ రంగాన్ని పూర్తిగా జిఎస్‌టికి పరిధిలోకి తేవడంపై ఆర్థిక మంత్రి ఏదైనా రోడ్ మ్యాప్ ప్రకటిస్తారని ఆశించారు. జైట్లీ ఈ రెండు వర్గాలనూ నిరాశ పరిచారు. పేద, అల్పాదాయ వర్గాల ఓట్లు కురిపించే 'అందుబాటు ధరల (అఫర్డబుల్) గృహాల' రంగానికి మాత్రం కొద్దిగా తాయిలాలు ప్రకటించారు. మొత్తం మీద రియల్టీ రంగంపై కేంద్ర బడ్జెట్ ప్రభావం ఎలా ఉందో చూద్దాం..



కనీస ప్రభావమే

కేంద్రంలో ఎన్‌డిఎ సర్కార్ అధికారం చేపట్టిన గత నాలుగేళ్లలో రియల్టీ రంగానికి ఏటా ఏదో ఒక రూపంలో మేలు జరిగింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో మాత్రం రియల్టీ రంగానికి పెద్దగా ఒరిగిందేమీ లేదు. నిజానికి పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి, రెరా చట్టాలతో... గత ఏడాది కాలంగా రియల్టీ రంగంలో డిమాండ్ నీరసించింది. కొత్త ప్రాజెక్టులు మూలనపడ్డాయి. ఒక్క హైదరాబాద్‌లోనే గత జూలై-డిసెంబరు మధ్య కొత్త ప్రాజెక్టుల సంఖ్య 85 శాతం పడిపోయింది. ఉన్న ప్రాజెక్టుల్లోనూ అమ్మకాలూ అడుగంటాయి. మెట్రో రైలు పరిసరాల్లో తప్ప డిమాండ్ పెద్దగా లేదు. గచ్చిబౌలి, హైటెక్ సిటీ వంటి ప్రాంతాల్లో డిమాండ్ బాగున్నా.. ఆ ప్రాజెక్టులేవీ మధ్య తరగతికి అందుబాటు ధరల్లో లేవు. నవ్యాంధ్ర రాజధాని అమరావతిలోనూ ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో బడ్జెట్‌లో జైట్లీ డిమాండ్ పెంచే చర్యలేవైనా ప్రకటిస్తారని పరిశ్రమ వర్గాలు ఆశించాయి. అలాగే ఈ రంగంలో డిమాండ్‌ను ప్రభావితం చేసేలా ఆదాయ పన్ను శ్లాబులు లేదా ప్రత్యక్ష పన్నుల విధానంలో మార్పులేమైనా తెస్తారని ఆశలు పెట్టుకున్నారు. జైట్లీ వీరందరి ఆశలను అడియాశలు చేశారు. 'రియల్టీ స్థూల దేశీయ ఉత్పత్తికి 7.7 శాతం వరకు సమకూరుస్తోంది. వచ్చే ఐదేళ్లలో ఈ రంగంలో 1.5 కోట్ల ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. అలాంటి ఈ రంగాన్ని గాడిలో పెట్టేందుకు ఆర్థిక మంత్రి ఎలాంటి చర్యలు ప్రకటించలేదు' అని ప్రముఖ రియల్టీ కన్సల్టెన్సీ సంస్థ జెఎల్‌ఎల్ ఇండియా సిఇఒ, కంట్రీ హెడ్ రమేష్ నాయర్ చెప్పారు.

అందుబాటు ధరల గృహాలు

ఈ బడ్జెట్‌లో రియల్టీ రంగం నుంచి ఎవరికైనా మేలు జరిగిందంటే అది అందుబాటు ధరల్లో లభించే గృహ నిర్మాణరంగమే. ఈ రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు అఫర్డబుల్ హౌజింగ్ ఫండ్ (ఎహెచ్‌ఎఫ్) పేరుతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేయబోతున్నట్టు ఆర్థిక మంత్రి ప్రకటించారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ప్రాధాన్యతా రంగానికి ఇవ్వాల్సిన రుణాల్లో ఏర్పడే లోటును ఈ నిధికి జమ చేయాలి. ఇంకా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అనుమతితో ప్రత్యేక రుణ పత్రాల జారీ ద్వారా మరిన్ని నిధులు సమకూర్చుకుంటారు. ఈ నిధిని జాతీయ హౌజింగ్ బ్యాంక్ (ఎన్‌హెచ్‌బి) నిర్వహించబోతోంది. ఈ నిధి ఏర్పాటుతో దేశంలో ఈ తరహా గృహ నిర్మాణ ప్రాజెక్టులకు నిధుల లభ్యత మరింత పెరగనుంది. దీంతో బిల్డర్లు కూడా ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టేందుకు మరింతగా ముందుకు వచ్చే అవకాశం ఉంది. దీనికి తోడు స్మార్ట్ సిటీస్ పథకానికీ ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఆర్థిక మంత్రి జైట్లీ బడ్జెట్‌లో ప్రకటించారు. ఈ చర్యలు ప్రధాన నగరాల్లో రియల్టీని కష్టాల్లోంచి బయటపడేసే అవకాశం ఉంది.

సర్కిల్ ధర

పెద్ద నోట్ల రద్దు తర్వాత ప్రధాన నగరాల్లో పాత ఇళ్ల అమ్మకాలూ పడిపోయాయి. అదే సమయంలో కొన్ని సర్కిల్స్‌లో ఆస్తుల ధర మార్కెట్ ధర కంటే పెరిగిపోయింది. కొన్ని చోట్ల ఈ తేడా చాలా భారీగా ఉంది. ఈ ధరల మధ్య ఉండే తేడాను అమ్మకందారుడు, కొనుగోలుదారుడి ఆదాయంగా పరిగణిస్తారు. ఈ రెండు ధరల్లో ఐదు శాతం వరకు వ్యత్యాసాని అనుమతించనున్నట్టు ఆర్థిక మంత్రి జైట్లీ ప్రకటించారు. దీంతో పట్టణ ప్రాంతాల్లో సెకండరీ మార్కెట్ మళ్లీ ఊపందుకునే అవకాశం ఉంది.

గ్రామీణ గృహ నిర్మాణం

రైతుల ఆదాయ పెంపు కోసం ఆర్థిక మంత్రి ఈ బడ్జెట్‌లో అనేక చర్యలు ప్రకటించారు. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తుల ధరను స్వామినాథన్ కమిటీ సూచించిన విధంగా ఉత్పత్తి ఖర్చుల కంటే 50 శాతం ఎక్కువగా నిర్ణయిస్తామని చెప్పారు. దీనికి వరుణుడు కూడా కరుణిస్తే రైతుల చేతుల్లో కాస్త సొమ్ము ఉండే అవకాశం ఉంది. అదే జరిగితే వినియోగం ఊపందుకుని రియల్టీ రంగానికీ మేలు చేస్తుంది.

'రియల్టీ రంగం పనితీరు అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. దాని ప్రభావం ఆర్థిక వ్యవస్థపైనా కనిపిస్తుంది. వ్యవసాయ పెట్టుబడుల ద్వారా ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటే దాని ప్రభావం ఆర్థిక వ్యవస్థపైనా ఉంటుంది' అని అంబుజా నియోటియా గ్రూపు ఛైర్మన్ హర్షవర్ధన్ నియోటియా చెప్పారు.



కిచెన్ లేఔట్ కీలకమే..



ఇల్లు ఎంత పెద్దదైనా వంటగదికి కేటాయించే స్థలం మాత్రం తక్కువే. కిచెన్ ప్లేస్‌ను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోగలగాలంటే మన అవసరానికి అనుగుణంగా లేఔట్‌ను డిజైన్ చేసుకోవడం ముఖ్యం. అంతేకాదు ఓపెన్/క్లోజ్డ్ ఎండెడ్ కిచెన్లలో ఏ మోడల్‌ను ఎంచుకోవాలన్నదీ కీలకమే. మీ కుకింగ్ స్టైల్, కిచెన్ స్పేస్‌కు సరిపోయే పాపులర్ లేఔట్‌లేంటో ఓసారి పరిశీలిద్దాం..

యు షేప్ కిచెన్

యు ఆకారంలో ఉండే వంటిల్లు మూడు వైపులా మూసి ఉంటుంది. దీన్నే క్లోజ్డ్ కిచెన్ అని కూడా అంటారు. ప్రైవసీ ఇష్టపడే వారికి ఇది పర్‌ఫెక్ట్ ఛాయిస్. చిన్న, మధ్య స్థాయి గృహాల్లో ఈ తరహా కిచెన్‌లు ఎక్కువగా కన్పిస్తాయి. చతురస్రంగా ఉండే వంట గది అయితే యు షేప్ డిజైనింగ్‌కు అనువుగా ఉంటుంది. ఈ లేఔట్‌లో మూడు వైపులా క్యాబినెట్‌లను ఏర్పాటు చేసుకోవచ్చు. దాంతో స్టోరేజ్ స్పేస్ ఎక్కువగా ఉంటుంది. వంట చేస్తూ కబుర్లు చెప్పుకోవడం లేదా టీవీ చూడ్డానికి ఇష్టపడే గృహిణులకు యు షేప్ కిచెన్ పనికిరాదు. అంతేకాదు, ఇంట్లో చిన్న పిల్లలుంటే వంట చేస్తున్నప్పుడు కూడా వారిని ఓ కంట కనిపెట్టాల్సి వస్తుంది. అది ఈ మోడల్ కిచెన్‌తో సాధ్యపడదు.

ఎల్ షేప్ కిచెన్

రెండు వైపుల నుంచి ఓపెన్‌గా ఉండేవాటిని ఎల్ షేప్ కిచెన్ అంటారు. స్టోరేజ్ స్పేస్ అంతగా ఉండకపోయినప్పటికీ ఫ్లెక్సిబిలిటీ ఎక్కువ. కిచెన్ పరిధిని అవసరానికి తగ్గట్టుగా పెంచుకునే వీలుంటుంది. ఓపెన్ కుకింగ్, షోషలైజింగ్ ఇష్టపడేవారికి ఈ లే-ఔట్ బెస్ట్ ఛాయిస్. కాకపోతే, ఈ మోడల్ కిచెన్‌లను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవడం తప్పనిసరి. లేదంటే ఇంటికి ఎవరొచ్చినా మీ కిచెన్ పరిస్థితి మీరు చెప్పకపోయినా కన్పిస్తుంది. ఇలాంటి లే-ఔట్‌లో మాడ్యులార్ కిచెన్‌ను ఏర్పాటు చేసుకోగలిగితేనే ఇంటికి అందం.

గ్యాలరీ కిచెన్

యు, ఎల్ షేప్ కిచెన్‌లకు మధ్యస్థంగా ఉండేదే గ్యాలరీ కిచెన్. గది సన్నగా, పొడుగ్గా ఉన్నప్పుడు ఈ లే-ఔట్‌ను ఎంచుకోవడం మేలు. ఎందుకంటే గదికి రెండు వైపులా స్టోరేజ్ కబోర్డ్‌లను ఏర్పాటు చేసుకొని అటు ఇటు నడవడానికి మధ్యలో దారి వదులుకుంటే సరిపోతుంది.





వరిసాగులో ఆధునిక పద్ధతులపై
అధ్యయనం

▸ **నేటినుంచి మంత్రి సోమిరెడ్డి విదేశీ పర్యటన**



అమరావతి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): వరి సాగులో ఆధునిక పద్ధతులను అధ్యయనం చేసేందుకు మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తన బృందంతో కలసి శుక్రవారం విదేశీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. వీరు ఈనెల 3నుంచి 10వరకు వియత్నాం, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్‌ల్లో పర్యటించనున్నారు. ఆయా దేశాల్లో వరి క్షేత్రాలను పరిశీలించడంతోపాటు వరిసాగులో యాంత్రీకరణ, పంటల బీమా విధానాలను ఈ బృందం అధ్యయనం చేయనుంది. మంత్రి వెంట వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బీ రాజశేఖర్, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ వీసీ వల్లభనేని దామోదరనాయుడు, రీసెర్చ్ డైరెక్టర్ ఎన్‌వీ నాయుడు, సాయిల్ సైంటిస్ట్ ప్రసూనరాణి, ఇర్రి కన్సల్టెంట్ జానయ్య ఉన్నారు.

నూజివీడు 'ట్రిపుల్ ఐటీ'పై
త్రిసభ్య కమిటీ

అమరావతి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): నూజివీడులోని ట్రిపుల్ ఐటీలో అక్రమాల ఆరోపణలపై విచారణకు ప్రభుత్వం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సి.బి.ఎస్.వెంకటరమణ చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో జేఎన్‌టీయూకే సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎం. స్వరూపరాణి, ఇరిగేషన్ అండ్ సీఏడీ రిటైర్డ్ ఈఎన్‌సీ ఎం.కె. రెహమాన్ సభ్యులుగా ఉంటారు. 15రోజుల్లో విచారణ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని కమిటీని ఆదేశిస్తూ ఉన్నత విద్యాశాఖ స్పెషల్ సీఎస్ ఆదిత్యనాథ్ దాస్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

హైకోర్టు సీమలోనే
ఏర్పాటు చేయండి

▸ **సీఎంకు మంత్రులు, న్యాయవాదుల విజ్ఞప్తి**

అమరావతి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హైకోర్టును రాయలసీమలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న న్యాయవాదులు, ఆ ప్రాంతానికి చెందిన బార్ కౌన్సిల్ సభ్యులు సీఎం చంద్రబాబును కలిశారు. మంత్రులు కేఈ కృష్ణమూర్తి, పరిటాల సునీత, ఆదినారాయణరెడ్డితో కలసి వచ్చిన వీరు తమ ప్రాంతంలో హైకోర్టు ఏర్పాటు చేయాలని, వీలుకాకుంటే కనీసం హైకోర్టు బెంచ్ అయినా ఏర్పాటు చేయాలని కోరారు. బెంచ్ ఏర్పాటుకు నిబంధనలు అనుకూలంగా ఉంటే పరిశీలిస్తానని సీఎం వారికి హామీ ఇచ్చినట్లు తెలిసింది. ముఖ్యమంత్రిని కలిసి న్యాయవాదుల్లో అనంతపురం జిల్లా నుంచి గురుప్రసాద్, రామిరెడ్డి, ప్రతాపరెడ్డి, కర్నూలుకు చెందిన నాగలక్ష్మీదేవి, కడప నుంచి రాఘవరెడ్డి, మస్తాన్ వలీ తదితరులు ఉన్నారు.



మన చరిత్రను చాటేలా..!

▸ **అమరావతిలో 13 జిల్లాల పెవిలియన్లు**

▸ **ఆయా ప్రాంతాల ఘనతను చాటేలా నిర్మాణం**

▸ **నిపుణుల కమిటీ సిఫార్సు మేరకు రూపకల్పన**

▸ **నగరంలో ఏర్పాటు.. ప్రజల సందర్శనకు అవకాశం**

అమరావతి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 13 జిల్లాల విశిష్టత, చరిత్ర, వారసత్వం ఇత్యాది అంశాలను కళ్లకు కట్టే హృద్యమైన పెవిలియన్లు (ప్రదర్శనశాలలు) రాజధాని పరిపాలనా నగరంలో కొలువు దీరనున్నాయి! తద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని సకల ప్రదేశాల్లో ఒకప్పుడు విలసిల్లిన రాజ్యాలు, రాజవంశాలు, నాగరికత, చారిత్రక చిహ్నాలు, ఆచార వ్యవహారాలు, దేవాలయాలు, నదీనదాలు, పర్వతపంక్తులు, సందర్శనీయ స్థలాలు, కారణ జన్ములుగా పేరొందిన ప్రముఖులు.. వంటి పలుఅంశాల గురించి సవివరంగా తెలుసుకునే అవకాశం ప్రజలందరికీ లభించనుంది.

ఆకర్షణీయంగా.. ఆసక్తికరంగా..

కృష్ణా నదీ తీరం నుంచి సుమారు 9.50 కిలోమీటర్ల పొడవు, 2 కిలోమీటర్ల వెడల్పుతో ప్రపంచస్థాయిలో రూపుదిద్దుకుంటున్న అడ్మినిస్ట్రేటివ్ సిటీ (పరిపాలనా నగరం)లో ఈ 13 పెవిలియన్లు ఏర్పాటు చేయనున్నారు. అన్నీ ఒక్క చోట కాకుండా, వివిధ చోట్ల వీటిని ఏర్పాటు చేయాలని సీఆర్డీయే ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు సమాచారం. 'బ్లూ- గ్రీన్ కాన్సెప్ట్'లో నిర్మిస్తున్న అమరావతిలో రూపుదాల్చనున్న ఈ పెవిలియన్ల పరిసరాల్లో అందమైన జల వనరులు, ఆకర్షణీయమైన పచ్చదనాన్ని అభివృద్ధి పరచనున్నారు. రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల్లో ప్రతి దానికొకటి చొప్పున ప్రత్యేకంగా ఏర్పాటయ్యే ఈ పెవిలియన్లలో ఆయా జిల్లాలకు చెందిన చారిత్రక, వారసత్వ సంపద, కట్టడాలు, ప్రదేశాలతోపాటు ఇతర విశిష్టతలేమైనా ఉంటే అన్నింటినీ హైలెట్ చేసేలా ప్రదర్శించనున్నారు. ఉదాహరణకు కృష్ణా జిల్లాను తీసుకుంటే అందులోని కనకదుర్గమ్మ దేవస్థానం, కొండపల్లి కోట, మంగినపూడి సముద్రతీరం, హంసలదీవి, కూచిపూడి నృత్యం, కొల్లేరు చెరువు, ప్రకాశం బ్యారేజ్, గాంధీ హిల్, భవానీ ద్వీపం, ఈ మధ్యనే అభివృద్ధి పరచిన ఇబ్రహీంపట్నం సముద్ర తీరం తదితరాలతోపాటు ఈ జిల్లాలో జన్మించిన మహాకవి క్షేత్రయ్య, ముక్త్యాల రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు, జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య, ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎస్వీరంగారావు, శోభన్‌బాబు వంటి నట దిగ్గజాలతోపాటు రాజకీయ, విద్య, వాణిజ్యం వంటి పలు రంగాల్లో జగత్ప్రసిద్ధి చెందిన మహామహులను స్ఫురణకు తెచ్చేలా ఏర్పాట్లు ఉంటాయి. ఇదే విధంగా రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు చెందిన పెవిలియన్లనూ ఏర్పాటు చేయనున్నారని తెలుస్తోంది.

నిపుణుల కమిటీ సూచనలకు అనుగుణంగా

ప్రపంచంలోని పలు రాజధాని నగరాల మాదిరిగా అమరావతి కూడా కేవలం పరిపాలనా రాజధానిగా మిగిలిపోరాదని, దీన్ని సిసలైన 'ప్రజా రాజధాని'గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. అన్ని ప్రాంతాలకూ రాజధానిలో సమప్రాధాన్యం ఇవ్వడం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ 'ఇది మనది' అనుకునేలా చూడాలన్న సీఎం ఆదేశాలకు అనుగుణంగా ఈ పెవిలియన్లను ఏర్పాటు చేయనున్నారు. దీనికోసం వివిధ అంశాల్లో పేరొందిన 12 మంది నిపుణులతో కూడిన కమిటీని తన సమాచార సలహాదారుడైన డాక్టర్ పరకాల ప్రభాకర్ నేతృత్వంలో ఏర్పాటు చేసింది. ఈ కమిటీ గత కొన్ని నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలను అధ్యయనం చేసి.. రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించింది. సదరు నివేదికలోని సూచనలమేరకు, రాజధాని మాస్టర్ ఆర్కిటెక్ట్ నార్మన్ ఫోస్టర్ కంపెనీ ప్రతినిధుల అభిప్రాయాలను అనుసరించి 13 జిల్లాలకు అమరావతిలో సమప్రాధాన్యం లభించేలా 13 పెవిలియన్లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు మొదలవనున్నట్లు సమాచారం.



సీఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నేతలు

ఆయిల్‌పామ్‌కు గిట్టుబాటు ధర కల్పించాలి

▸ **సీఎం, మంత్రి సోమిరెడ్డికి రైతు నేతల వినతి**

అమరావతి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): రైతుల పెట్టుబడి ప్రాతిపదికన ఆయిల్ పామ్ ఉత్పత్తికి ప్రభుత్వం గిట్టుబాటు ధర నిర్ణయించాలని ఆయిల్‌పామ్ రైతు సంక్షేమ సంఘం కోరింది. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు బీవీ రాఘవరావు, ఇతర రైతు నేతలు సచివాలయంలో శుక్రవారం సీఎం చంద్రబాబును, మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని కలిశారు. ధరలు గిట్టుబాటు కాక రైతులు తోటల్ని తొలగించే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. హెక్టారుకు సగటున 18టన్నుల దిగుబడి మాత్రమే వస్తోందని, ఏపీలో గతనెలలో టన్ను ధర రూ.8,222 పలికితే, తెలంగాణలో 9,325 పలికిందని వివరించారు. టన్నుకు 10వేలు కనీస మద్దతు ధర ప్రకటించాలని కోరారు.

చంపేస్తామంటున్నారు!

శశికళ, దినకరన్ వర్గీయులపై దీప ఫిర్యాదు



పోలీసు కమిషనర్‌కు ఇచ్చిన ఫిర్యాదు కాపీ చూపిస్తున్న దీప

చెన్నై, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి జయలలిత జయంతి ఏర్పాట్లలో ఉన్న తనను హత్య చేస్తామంటూ అన్నాడీఎంకే మాజీ ప్రధాన కార్యదర్శి శశికళ, ఎమ్మెల్యే దినకరన్ వర్గీయులు బెదిరిస్తున్నారని జయ మేనకోడలు దీప చెన్నై మహానగర పోలీసు కమిషనర్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సప్ ద్వారా కొద్దిరోజులుగా హత్యా బెదిరింపులు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై గతంలోనే ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని ఆరోపించారు. దీపా పేరవై నుంచి తొలగించిన దినకరన్ వర్గీయులు కూడా తనను బెదిరిస్తున్నారన్నారు. ఇందులో తన భర్తకు ఏ సంబంధమూ లేదని, రాజకీయంగా తమ మధ్య విరుద్ధ భావాలున్నా, కలిసి కాపురం చేస్తున్నామని దీప స్పష్టం చేశారు.

చెన్నై పోర్టులో
2 కోట్ల విలువైన విదేశీ సిగరెట్ల స్వాధీనం

చెన్నై, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): చెన్నై పోర్టులో ఇరాన్ ఓడ నుంచి దిగుమతి చేసుకున్న జిప్సమ్ బస్తాల్లో దాచిన రూ.2 కోట్ల విలువైన విదేశీ సిగరెట్ బండిల్స్‌ను కసమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇరాన్ నౌక నుంచి అక్రమంగా విదేశీ సిగరెట్లు తరలిస్తున్నట్లు అందిన సమాచారంతో కస్టమ్స్ అధికారులు శుక్రవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు జరిపారు. తూత్తుకుడికి చెందిన సంస్థ పేరుతో అన్‌లోడింగ్ చేసిన జిప్సమ్ బస్తాలపై అనుమానంతో తనిఖీ చేయగా విదేశీ సిగరెట్ పెట్టెలు బయటపడ్డాయి. వాటిని స్వాధీనం చేసుకుని, తూత్తుకుడి సంస్థ ప్రతినిధులను విచారిస్తున్నార

నగ్నంగా వీడియో తీసి.. అత్యాచారం

బెంగళూరు, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ప్రేమించానన్నాడు. పెళ్లి చేసుకుంటానన్నాడు. నగ్నంగా వీడియోతీసి, బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆపై పెళ్లి చేసుకోను పొమ్మన్నాడు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. వివరాల్లోకి వెళితే.. మాగడి తాలూకా కణనూరుకు చెందిన విజయ్‌కుమార్ వివాహితుడు. బంధువుల ఇంటికొచ్చిన యువతిని ప్రేమిస్తున్నానంటూ వెంటపడ్డాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. నగ్నంగా వీడియో తీసి బెదిరించి, ఆమెపై పలుమార్లు అత్యాచారం చేశాడు. రెండుసార్లు అబార్షన్ కూడా చేయించాడు. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తే.. ఆమె ఎవరో తెలియదని దాటవేస్తున్నాడు. దీనిపై బాధితురాలు ఫిర్యాదు చేయడంతో మాదనాయకనహళ్లి పోలీసులు విజయకుమార్ కోసం గాలిస్తున్నారు. అయితే పోలీసులే అతడికి రక్షణ కల్పిస్తున్నారని బాధితురాలు వాపోయింది.

దళిత తేజం తరహాలో బీసీలకు ప్రత్యేక కార్యక్రమం

అమరావతి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ఎస్సీలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి, వారికి చేరువయ్యేందుకు ప్రస్తుతం నిర్వహిస్తున్న దళిత తేజం కార్యక్రమం తరహాలోనే బీసీల కోసం ఓ ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం పార్టీ సమన్వయభేటీలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. కాగా, త్వరలో జ్యోతిరావు పూలే వర్ధంతులు, జయంతులు వస్తున్నాయని, వాటిని పార్టీ తరపున ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి టీడీ జనార్దనరావు పార్టీ నాయకులను కోరారు.

ఇంట్లో నేనూ
ఆయన చెప్పినట్లే వింటా

▸ **మహిళ ఏ హోదాలో ఉన్నా మగవారిదే పెత్తనం**

▸ **యూపీ మంత్రి స్వాతి సింగ్**

హైదరాబాద్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి):"దేశాన్ని శాసించే స్థానంలో ఉన్న మహిళపై కూడా పురుషుడు పెత్తనం చెలాయిస్తూనే ఉన్నాడు. నేను మహిళా మంత్రి అయినప్పటికీ ఇంటికి వెళితే నా భర్త చెప్పిందే చేస్తా. మహిళ ఎంత విద్యావంతురాలైనా.. ఎమ్మెల్యే అయినా ఎంపీ అయినా పురుషుల పెత్తనం స్త్రీలపై ఏ మాత్రం తగ్గలేదు" అని ఉత్తరప్రదేశ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి స్వాతి సింగ్ వ్యాఖ్యానించారు. ప్రజ్ఞాభారతి సంస్థ శిల్పాకళావేదికలో శుక్రవారం నిర్వహించిన జాతీయ మహిళా సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతపై ఆమె ఎంతో ఉద్వేగంతో మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ మహిళలకు స్వాతంత్ర్యం రాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. స్త్రీలు ఎంత పెద్ద ఉద్యోగాలు చేస్తున్నా వారిపై పురుషులు పెత్తనం చెలాయిస్తూనే ఉన్నారన్నారు. ప్రతి మహిళను ఒకే విధంగా చూడాలని.. తమ తల్లి, చెల్లిని సంతోషపెట్టి భార్యను వేధించడం ఉత్తమ పురుష లక్షణం కాదన్నారు. స్త్రీ ని దేవత అని పొగడనవసరం లేదు.. కనీసం మమ్మల్ని మనుషుల్లా గుర్తించండి అని పురుష సమాజాన్ని కోరారు. మహిళల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. ఇప్పటికైనా పురుషుల ఆలోచన విధానంలో మార్పురావాలని కోరారు. అబ్బాయి పుడితే పండుగ చేసుకుంటున్నారని, అమ్మాయి పుట్టిందన్న మాట వినబడితే వేదన చెందుతున్నారని.. ఇలాంటి వాటి నుంచి సమాజం బయట పడాలని అన్నారు. స్త్రీ ని దేవత అని సంబోధిస్తున్నారు.. మరి దుర్గాదేవి, సరస్వతి, మహాలక్ష్మి అని సంబోధించే మమ్మల్ని చంపుతారా అని ప్రశ్నించారు. పురుషాధిక్యత తగ్గనంత వరకూ మహిళా సాధికారత సాధించలేమని స్వాతి సింగ్ వ్యాఖ్యానించారు. సమాజంలో మార్పు తీసుకురాకుండా ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా లాభం లేదన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించాలని కోరారు. అబ్బాయి చదువుకుంటే ఒక కుటుంబానికే లాభమని, అదే అమ్మాయి చదివితే ప్రపంచానికే విద్యనేర్పిస్తుందని అభిప్రాయపడ్డారు.

సుందర చెరువులు!

▸ **ముక్కు మూసుకునే తావుల్ని**

▸ **ప్రకృతి నెలవులుగా మార్చారు**

▸ **ఆహ్లాదం,అందం,జలం కోసం**

▸ **జీవీఎంసీ కమిషనర్ ఆలోచన**

▸ **విశాఖ చెరువులకు నవరూపు**

▸ **పూడికతీసి పార్కుల్లా అభివృద్ధి**

▸ **కోటితో తుంగ్లాం, ఎండాడ సిద్ధం**

▸ **త్వరలో మరో 18చెరువుల పని..**



అభివృద్ధికి ముందు...తుంగ్లాం చెరువు, తరువాత.. తుంగ్లాం చెరువు

విశాఖపట్నం, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): నగరంలో సాధారణంగా చెరువులు కనిపించవు. అవి ఉండాల్సిన ప్రాంతంలో డంపింగు యార్డులు దర్శనం ఇస్తుంటాయి. ఆ చుట్టుపక్కల ఉన్న పరిశ్రమలు, నివాస గృహాల నుంచి వెలువడే మురుగు, కాలుష్య ఉద్గారాలతో పొంగిపొర్లుతుండే గుంతలే ఎక్కువగా కనిపిస్తుంటాయి. వాటిని చూసిన పర్యావరణ ప్రేమికుల గుండె చెరువు అయిపోతుంటుంది! గత ఏడాది మార్చి వరకు, విశాఖపట్నం సిటీలోని చెరువుల పరిస్థితి కూడా ఇందుకు మినహాయింపు కాదు. రియల్ ఎస్టేట్ కోసం పూడ్చేసిన చెరువులు ఈ నగరంలో కొన్నయితే, పూడికతీత లేక సొంతం పూడుకుపోయిన చెరువులు మరికొన్ని! అలాంటి చెరువుల్లో ఒకటి తుంగ్లాం. నాచు, మురుగు, చెత్తతో నిండిన ఈ చెరువును నగర పాలక సంస్థ కేవలం ఎనిమిది నెలల్లోనే అద్దంలా తీర్చిదిద్దింది. సిటీ శివార్లలో జాతీయ హైవేను ఆనుకొని ఉన్న ప్రాంతంలోని ఈ చెరువు చాలాకాలంగా పూడికతీతకు నోచుకోలేదు. దీంతో ప్రజలు ఈ చెరువు నీళ్లను వాడటం లేదు. వాడుకలో లేనికారణంగా నాచు పెరిగిపోయి.. ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతుండేది. ఇప్పుడు చూస్తే.. ఈ చెరువు చుట్టూ వాకింగు ట్రాకులు కనిపిస్తున్నాయి. రాత్రిపూట సేదతీరాలనుకొనేవారిని ఎల్ఈడీ లైట్ల వెలుగులు ఆహ్వానిస్తున్నాయి. నగర సుందరీకరణలో భాగంగా నగర పాలక సంస్థ.. తుంగ్లాం చెరువు రూపురేఖలను మార్చివేసింది. ఆహ్లాదకర పార్కుని తలపించేలా మలిచింది. జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ చొరవతో రూ. యాభై లక్షల చొప్పున తుంగ్లాం, ఎండాడ చెరువులు తిరిగి ప్రాణం పోసుకొన్నాయి. ఈ చెరువుల పునరుద్ధరణ, అభివృద్ధి, నవీకరణ పనులు గత ఏడాది మార్చిలో మొదలయ్యాయి. ఆ ఏడాది డిసెంబరు నాటికి అధికారులు ఈ చెరువులను పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చారు. ఇందులోభాగంగా ముందు ఈ చెరువులకు పూడిక తీశారు. పిచ్చిమొక్కలను, నాచును తొలగించారు. ఆ చెరువుల చుట్టుపక్కల ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. చెరువు గట్లను పటిష్ఠం చేశారు. చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటుచేశారు. వర్షం పడినప్పుడు లోతట్టు ప్రాంతాల్లోని నీరంతా చెరువులోకి వచ్చేలా కాలువలను నిర్మించారు. చెరువు నిండిన తర్వాత మిగులు నీరు బయటకు గొట్టాల ద్వారా వెళ్లే ఏర్పాటుచేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో సందర్శకులు ఎవరైనా కూర్చునేందుకువీలుగా గ్రానైట్ బెంచీలను అమర్చారు. రాత్రిపూట కూడా చెరువులు అందంగా కనిపించేలా గట్టుపై ఎల్ఈడీ దీపాలను ఏర్పాటుచేశారు. ఈ ప్రాజెక్టు తొలి దశలో భాగంగా, మొత్తం రూ. కోటితో చేపట్టిన ఈ కార్యక్రమం, విశాఖకు మరో రెండు పర్యాటక స్థలాలను అందించింది. చూస్తుండగానే, సిటీ శివార్లను సుందరంగా మలిచిన జీవీఎంసీ కృషి పట్ల పర్యావరణ కార్యకర్తలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సిటీలో గుర్తించిన మరో 18 చెరువులను కూడా అభివృద్ధి చేసేందుకు జీవీఎంసీ సిద్ధం అవుతోంది. నిజానికి, నగర సుందరీకరణ కోసం జీవీఎంసీ కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోంది. అయితే డంపింగ్ యార్డులుగా మారిన చెరువుల కారణంగా ఎంత అభివృద్ధి చేసినా ప్రయోజనం లేకుండా పోతోంది. ఈ నేపథ్యంలోనే.. కమిషనర్ హరినారాయణన్ చెరువుల సుందరీకరణ ఆలోచన చేశారు. ముఖ్యంగా, చెరువుల పునరుద్ధరణ, పూడికతీత పనుల వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని ఆలోచించామని ఆయన 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.



జస్టిస్ ఎమ్మెస్కే జైస్వాల్‌కు జ్ఞాపిక అందజేస్తున్న హైకోర్టు ఏపీ, తెలంగాణ బార్ అసోసియేషన్ల సభ్యులు

జస్టిస్ జైస్వాల్‌కు ఘనంగా వీడ్కోలు

హైదరాబాద్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన జస్టిస్ ఎమ్మెస్కే జైస్వాల్‌కు ఏసీజే జస్టిస్ రమేశ్ రంగనాథన్ నేతృత్వంలోని ఫుల్‌కోర్టు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికింది. ప్రధాన హైకోర్టు హాల్‌లో హైకోర్టు జడ్జిలు, కోర్టు సిబ్బంది, పదవీ విరమణ చేస్తున్న జస్టిస్ జైస్వాల్ కుటుంబ సభ్యులు, పెద్ద సంఖ్యలో న్యాయవాదులు హాజరై ఆయనకు వీడ్కోలు పలికారు. తెలంగాణ ఏజీ డి. ప్రకాశ్‌రెడ్డి, ఏపీ ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ, జస్టిస్ జైస్వాల్ సేవలను కొనియాడారు. ఏసీజే జస్టిస్ రమేశ్ రంగనాథన్ మాట్లాడుతూ... జస్టిస్ జైస్వాల్ కష్టించే మనస్తత్వం కలిగిన వారన్నారు. అనంతరం ఏపీ, తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల సంఘాల ఆధ్వర్యంలో జస్టిస్ జైస్వాల్ దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

'ఫాల్గుణ' పిల్లలు పెరిగాయ్

▸ **పులికి పుట్టిన 4 పిల్లలు బతికాయి**



కుమరం భీం జిల్లా కాగజ్‌నగర్ అటవీ ప్రాంతంలో ఉన్న ఫాల్గుణ అనే పులి రెండేళ్ల క్రితం నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది. జనవరి 22 నుంచి 29 వరకు అటవీ శాఖాధికారులు జిల్లాలో జంతు గణన చేపట్టారు. ఇందులో భాగంగా చేపట్టిన సర్వేలో ఫాల్గుణకు పుట్టిన 4 పిల్లలు కూడా బతికే ఉన్నట్లు గుర్తించారు. దేశంలో ఎక్కడైనా పులికి పుట్టిన పిల్లలు ఒకటి రెండు కంటే ఎక్కువగా బతకవని, కానీ ఫాల్గుణకు పుట్టిన పిల్లలన్నీ బతికే ఉండటం.. అన్నీ ద్రుఢంగా ఉండటం చాలా గొప్ప విషయమని అటవీ అభివృద్ధి అధికారి నర్సింహారెడ్డి తెలిపారు. -కాగజ్‌నగర్

బెళ్లందూరు చెరువులో మరోసారి పొగలు



బెంగళూరుకు సమీపంలోని బెళ్లందూరు చెరువులో మరోసారి పొగ మంటలు చెలరేగాయి. ఇటీవల ఈ చెరువులో పొగతో పాటు భారీ అగ్ని కీలలు వ్యాపించడంతో 5 వేల మంది సైనికులు, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు మంటలార్పిన విషయం తెలిసిందే. తాజాగా గురువారం అదే ప్రాంతంలోని 50 ఎకరాల పరిధిలో 30 నుంచి 50 అడుగుల మేర మంటలతో కూడిన పొగలు చెలరేగాయి. - ఆంధ్రజ్యోతి, బెంగళూరు

'టోల్' తీస్తున్నారు!

▸ **హైవే నిర్మాణం పూర్తికాకుండానే ఫీజు వసూలు**

▸ **తిరుపతి-చెన్నై మార్గంలో రెండు గేట్లలో ఆగని దోపిడీ**

▸ **మూడేళ్లలో 150 కోట్లు వసూలు**






రేణిగుంట మండలం గాజులమండ్యం సమీపంలో దెబ్బతిన్న హైవే

తిరుపతి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి):తిరుపతి-చెన్నై మధ్య 126 కిలోమీటర్ల పరిధిలోగల 205వ నంబరు జాతీయ రహదారిలో ప్రయాణమంటేనే వాహనచోదకులు హడలిపోతున్నారు. ఈ మార్గంలో బీవోటీ పద్ధతిపై ట్రాన్స్‌టాయ్ సంస్థ 2011లో నాలుగు లేన్ల రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే కాలూరు క్రాస్ నుంచి పుత్తూరు వరకూ కేవలం 53 కిలోమీటర్లు మాత్రమే నాలుగు లేన్ల రహదారిగా, మిగిలిన దూరం రెండు లేన్ల రోడ్డుగా పరిమితం చేసింది. భూసేకరణలో ఇబ్బందులు, వంతెనల నిర్మాణం, కోర్టు కేసుల నడుమ నిర్మాణం నత్తనడకన సాగింది. అనేక చోట్ల వంతెనలు పూర్తి కాలేదు. అప్పటికే దాదాపు 650 కోట్లు ఖర్చయింది. దీంతో ట్రాన్‌స్ట్రాయ్ సంస్థ హడావుడిగా రెండు చోట్ల టోల్‌గేట్లు ఏర్పాటు చేసి 2015 మార్చి నుంచీ రుసుము వసూలు చేయడం మొదలు పెట్టింది. ఈ మార్గంలో అంజేరమ్మ కనుమ సమీప టోల్‌గేట్‌లో కార్లకు రూ.65, తిరువళ్లూరు గేటు వద్ద మరో రూ.35 వసూలు చేస్తున్నారు. ఈ మార్గంలో రోజుకు సగటున 6,500 వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అంజేరమ్మ కనుమ టోల్ గేట్‌లో రోజుకు రూ.9.5 నుంచీ రూ.10 లక్షలు, తిరువళ్లూరు గేట్‌లో రోజుకు రూ.4.5 నుంచి 5 లక్షలు వసూలవుతోంది. ఈ లెక్కన ఈ రెండు టోల్‌గేట్ల నుంచీ దాదాపు 150 కోట్లు వసూలు చేశారు.

ఇదీ జాతీయ రహదారి సొగసు!

కాలూరు క్రాస్ నుంచి పుత్తూరు వరకు కనీసం రహదారి బాగులేదు సరికదా.. నిర్వహణ కూడా కానరావడం లేదు. ఈ మార్గంలో ఉన్న 53 కిలోమీటర్ల పరిధిలో దాదాపు 20 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రోడ్డు లేదు. గాజులమండ్యం, వడమాలపేట, పుత్తూరు మధ్యలో ఐదు వంతెనల నిర్మాణాలు అర్ధంతరంగా ఆగిపోయాయి. వేసిన సింగిల్ రోడ్డు కూడా మూడేళ్లకే అనేక చోట్ల పెద్ద పెద్ద గుంతలుదేరాయి. వాహనాలు ఆగిపోతే పక్కకు తీయడానికి ఉండాల్సిన క్రేన్ గానీ, టోయింగ్ వెహికల్ గానీ, గుత్తేదారుకు సంబంధించిన పెట్రోలింగ్ వాహనాల జాడ గానీ కనిపించడంలేదు. రాత్రి సమయాల్లో ప్రయాణించేటప్పుడు ఎదురుగా వచ్చే వాహనాల లైటింగ్ ఇబ్బంది కలుగకుండా డివైడర్లపై చెట్లు పెంచాలి. అదీ లేదు. అసలు నిర్మాణం పూర్తికాక ముందే టోల్ వసూలుకు ఎలా అనుమతిచ్చారో అర్థం కావడం లేదని వాహనదారులు ఆశ్చర్యపోతున్నారు. దేశంలో వాహనాల సంఖ్య ఏటా 9 నుంచి 11 శాతం పెరుగుతోంది. అంటే టోల్ వసూళ్లు.. టోల్ చార్జీలు ఏటేటా పెరుగుతూనే ఉంటాయి. వేల కోట్ల రూపాయలు దండుకునే అవకాశం ట్రాన్స్‌ట్రాయ్‌కి ఉంది. అయినా ఈ రహదారి నిర్వహణపై సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. నేషనల్ హైవేస్ అథారిటీ కూడా పట్టనట్లే వ్యవహరిస్తోంది. ఒప్పందం ప్రకారం.. ట్రాన్స్‌ట్రాయ్ సంస్థ 30 ఏళ్ల పాటు ఈ హైవేపై టోల్ రుసుము వసూలు చేసుకోవచ్చు. ఇప్పటికి మూడేళ్లయింది. మరో 27 ఏళ్లు ఈ దోపిడీ ఇలాగే కొనసాగే అవకాశం ఉంది.

ఆంధ్రజ్యోతి
స్పోర్ట్స్
విజయవాడ • శనివారం 3 ఫిబ్రవరి 2018



ఆసియా ఇండోర్ అథ్లెటిక్స్‌లో దాసన్‌కు కాంస్యం

టెహ్రాన్: భారత అథ్లెట్ ఎలాకియా దాసన్ ఆసియా ఇండోర్ అథ్లెటిక్స్‌లో పతకంతో మెరిశాడు. పురుషుల 60 మీటర్ల స్ప్రింట్‌లో కాంస్య పతకం సాధించాడు. శుక్రవారం జరిగిన ఈ పోటీలో దాసన్ 6.67 సెకన్ల జాతీయ రికార్డు టైమింగ్‌తో మూడోస్థానంలో నిలిచాడు.

శ్రీలంక x బంగ్లాదేశ్
తొలి టెస్ట్
నాలుగో రోజు
ఉ. 9 గం. నుంచి
STAR SPORTS SELECT 2

వన్డే, టీ20 సిరీస్‌కు డుప్లెసిస్ దూరం



జొహాన్నెస్‌బర్గ్: ఇప్పటికే తొలి మూడు వన్డేలకు స్టార్ ఆటగాడు డివిల్లీర్స్‌ను కోల్పోయిన దక్షిణాఫ్రికా జట్టుకు ఇప్పుడు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. చేతి వేలి గాయం కారణంగా కెప్టెన్ డుప్లెసిస్ ప్రస్తుత ఆరు వన్డేల సిరీస్‌తో పాటు టీ20 సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. తొలి వన్డే సందర్భంగా తను గాయపడగా ఆ తర్వాత ఫ్రాక్చర్‌గా తేలడంతో మూడు నుంచి ఆరు వారాల పాటు విశ్రాంతి అవసరం కానుంది. అతడి స్థానంలో ఆల్‌రౌండర్ ఫర్హాన్ బెహర్డీన్‌ను తీసుకున్నారు. ఇక మిగిలిన ఐదు వన్డేలకు జట్టు కెప్టెన్‌ను నేడు (శనివారం) ప్రకటించనున్నారు.


శివమ్


శుభ్‌మన్

మెరుపు ఆరంభాలు ఇచ్చే ఓపెనర్లు.. మూడో నెంబర్‌లో మేటి ఆటగాడు.. బంతితో, బ్యాటుతో చెలరేగుతున్న ఆల్‌రౌండర్లు.. వేగంతో బెంబేలెత్తిస్తున్న పేసర్లు.. మణికట్టుతో కనికట్టు చేస్తున్న స్పిన్నర్లు.. మైదానంలో పాదరసంలా కదులుతున్న ఫీల్డర్లు.. మొత్తంగా ఉడుకు రక్తం ఉరకలేస్తున్నా గొప్ప పరిణతిని చూపుతున్న ఆటగాళ్లు.. ఇదీ అండర్-19 వరల్డ్‌కప్‌లో క్లుప్తంగా యువ భారత్!

గురువు ద్రావిడ్ మార్గనిర్దేశనంలో క్రమశిక్షణకు మారుపేరుగా.. అంకిత భావం, పోరాటతత్వం, ఆత్మవిశ్వాసం ఆయుధాలుగా.. సమష్టి మంత్రమే గెలుపు తంత్రంగా.. టోర్నీ మొదలు అదిరే ఆటతో అజేయంగా తుది సమరానికి చేరుకుంది పృథ్వీసేన !!

మరో గెలుపుతో 4 ప్రపంచకప్పులు నెగ్గిన ఘనచరిత్ర భారత్ సొంతమవుతుంది!!!

ఇప్పుడు ఈ రికార్డుకు అడ్డుగా ఉన్నది ఆస్ట్రేలియా..!

తొలి పోరులోనే భారత్ చేతిలో కంగుతిన్నా.. గొప్పగా పుంజుకొని ఫైనల్‌కు వచ్చిన కంగారూ జట్టు మనకు సవాల్ విసురుతోంది..! మూడుసార్లు విజేతగా నిలిచిన ఆ జట్టు కూడా చరిత్రపై కన్నేసింది..!

మరి, భారత కుర్రాళ్లు మరోసారి కంగారూల పనిపట్టి రికార్డు సృష్టిస్తారా..? విజయాన్ని కాంక్షిస్తూ, విశ్వవిజేతగా నిలవాలని ప్రార్థిస్తూ.. విజయోస్తు అని దీవిస్తున్న యావత్ దేశ ఆకాంక్షను నెరవేరుస్తారా..?


పోప్


ఎడ్వర్డ్స్

మౌంట్ మాంగనూ (న్యూజిలాండ్): అజేయంగా.. అలుపన్నదే లేకుండా దూసుకెళ్తున్న యువ భారత్‌ను అండర్-19 వరల్డ్‌కప్‌లో సరికొత్త చరిత్ర ఊరిస్తున్నది. మెగా టోర్నీలో నాలుగోసారి ట్రోఫీ గెలిచి ఆ ఘనత సాధించిన తొలి జట్టుగా నిలిచేందుకు అడుగుదూరంలో నిలిచింది. అద్భుత ఆటతీరుతో ఫైనల్ చేరుకున్న పృథ్వీసేన శనివారం జరిగే అంతిమ సవాల్‌లో కఠిన ప్రత్యర్థి ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. ఆరంభ మ్యాచ్‌లోనే ఆసీస్‌ను చిత్తుచేసి టోర్నీని ఘనంగా ప్రారంభించిన మన కుర్రాళ్లు ఆ జట్టును మరోసారి ఓడించి అంతే అద్భుతంగా ముగించాలని కృతనిశ్చయంతో ఉన్నారు. దేశక్రికెట్‌లో ఇప్పటికే ఎంతో గుర్తింపు దక్కించుకున్న కెప్టెన్ పృథ్వీ షా.. జట్టుకు కప్పు అందించిన సారథిగా కైఫ్ (2000), కోహ్లీ (2008), ఉన్ముక్త్ (2012) సరసన నిలవాలని ఉవ్విళ్లూరుతున్నాడు. లీగ్, నాకౌట్ దశలో అన్ని మ్యాచ్‌లు నెగ్గడంతో పాటు సెమీస్‌లో దాయాది పాకిస్థాన్‌ను 200 పైచిలుకు తేడాతో ఓడించడంతో కుర్రాళ్ల ఆత్మవిశ్వాసం రెట్టింపైంది. ప్రస్తుత ఫామ్ ప్రకారం అన్ని విభాగాల్లోనూ జోరుమీదున్న భారతే ఈ మ్యాచ్‌లో ఫేవరెట్. అయితే, మనలాగే మూడుసార్లు (1988, 2002, 2010) నెగ్గి నాలుగో టైటిల్‌పై కన్నేసిన ఆసీస్ మనకన్నా ఏ మాత్రం తక్కువ కాదు. ప్రతిభపరంగా ఆ జట్టుకూ తిరుగులేదు. పైగా, తొలిమ్యాచ్‌లో ఓటమికి బదులు తీర్చుకోవాలని కసిగా ఉన్నది. అందువల్ల కంగారూలను తక్కువ అంచనా వేయకుండా.. తమ బలాలను నమ్ముకొని, ఆత్మవిశ్వాసంతో ఆడాలని భారత్ చూస్తోంది.

యువ విజయీభవ!


ట్రోఫీతో కెప్టెన్లు పృథ్వీ షా, జాసన్

ఉదయం 6.30 నుంచి
STAR SPORTS

• చరిత్రపై కుర్రాళ్ల కన్ను • నేడు ఆస్ట్రేలియాతో తుదిపోరు
• జోరుమీదున్న భారత్ • అండర్-19 వరల్డ్‌కప్

అజేయులు..

- యువ భారత్ ప్రధానబలం సమష్టిగా పోరాడడం. తుదిపోరులోనూ కుర్రాళ్లు ఇదే మంత్రాన్ని జపిస్తే తిరుగుండదు.
- వరల్డ్‌కప్‌నకు ముందు పృథ్వీ షా పేరే అందరి నోట్లో నానింది. కానీ, టోర్నీ మొదలయ్యాక భావి స్టార్లు ఒక్కొక్కరుగా వెలుగులోకి వస్తున్నారు. వారిలో ప్రధానంగా వినిపిస్తున్న పేరు శుభ్‌మన్ గిల్. క్రీజులోకి వచ్చిన ప్రతిసారీ అతను కనీసం యాభై పరుగులు చేశాడు. దూకుడుతో పాటు నియంత్రణతో కూడిన ఆటతో టాపార్డర్‌కు వెన్నుగా నిలిచాడు. సెమీస్‌లో అజేయ సెంచరీ సహా ఇప్పటికే 341 పరుగులు చేసిన అతనిపై ఫైనల్లో భారీ అంచనాలున్నాయి.
- నాయకుడిగా, బ్యాట్స్‌మన్‌గానూ పృథ్వీ మెప్పించాడు. ఆసీస్‌పై తొలిమ్యాచ్‌లోనే 94 పరుగులతో చెలరేగిన అతను.. రెండో మ్యాచ్‌లో హాఫ్‌సెంచరీ, క్వార్టర్స్‌లో బంగ్లాపై 40, సెమీస్‌లో పాక్‌పై 41 రన్స్‌తో ఆకట్టుకున్నాడు. మరో ఓపెనర్ మన్‌జోత్ కర్లాతో శుభారంభాలు ఇస్తున్నాడు. ఆసీస్‌పై 86రన్స్‌తో మెరిసిన కర్లా తర్వాత తడబడినా.. సెమీస్‌లో పాక్‌పై 47రన్స్‌తో ఫామ్‌లోకి రావడం శుభసూచకం.
- ఈ టోర్నీలో మిడిలార్డర్‌కు సరైనపరీక్ష ఎదురవకపోవడమే ఆందోళన కలిగించే అంశం. ఫైనల్లో టాపార్డర్ తడబడితే మిడిలార్డర్‌లో అనుకూల్, హార్విక్, రియాన్ బాధ్యతను తీసుకోవాల్సి ఉంటుంది.
- బౌలింగ్‌లోనూ భారత్‌కు తిరుగులేదు. శివమ్ మావి, కమలేష్ నాగర్‌కోటి అద్భుతఫామ్‌లో ఉన్నారు. ఇద్దరూ 140 పైచిలుకు వేగంతో బంతులు విసురుతూ ప్రత్యర్థికి చుక్కలు చూపిస్తున్నారు. సెమీస్ లో 4వికెట్లతో పాక్ నడ్డివిరిచిన పేసర్ ఇషాన్ పోరెల్ కూడా జోరుమీదున్నాడు. స్పిన్నర్లు అభిషేక్, అనుకూల్.. ఆసీస్ స్పిన్ బలహీనతపై దెబ్బకొట్టాలని చూస్తున్నారు. అభిషేక్ బంతితో పాటు హార్డ్ హిట్టర్‌గా లోయర్ ఆర్డర్‌లో ఉపయోగపడుతున్నాడు.

పోరాట యోధులు..

- భారత్‌కు ద్రావిడ్ మాదిరిగా.. ఆసీస్‌కు హెడ్ కోచ్ ర్యాన్ హారిస్, క్రిస్ రోజర్స్ కుర్రాళ్లకు మార్గనిర్దేశం చేస్తున్నారు. తొలి మ్యాచ్‌లో భారత్ చేతిలో ఓడినా ఆ జట్టు గొప్పగా పుంజుకుంది. తర్వాతి నాలుగు మ్యాచ్‌లు నెగ్గి ఫైనల్‌కు వచ్చింది.
- జాసన్ సంఘా సారథ్యంలోని ఆసీస్ గత రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన తీరు చూస్తే ఆ జట్టును ఎదుర్కోవడం అంత సులభమేం కాదని చెప్పొచ్చు. క్వార్టర్స్‌లో ఇంగ్లండ్‌పై 127 పరుగుల స్కోరును అద్భుతంగా కాపాడుకున్న ఆసీస్.. అందరినీ ఆశ్చర్యపరుస్తూ సెమీస్ చేరిన అఫ్ఘాన్‌ను చిత్తుగా ఓడించింది. దీన్ని బట్టి తుదిపోరులో ఆజట్టు అంతత్వరగా లొంగదని చెప్పొచ్చు.
- ఆసీస్ ఓపెనర్లలో జాక్ ఎడ్వర్డ్స్ ఒక్కడే రాణిస్తున్నాడు. అయితే, వన్‌డౌన్‌లో వచ్చే కెప్టెన్ సంఘా టాపార్డర్‌కు కీలకంగా ఉన్నాడు. ఈ ఇద్దరూ అదేజోరు కొనసాగిస్తే భారత బౌలర్లకు కష్టాలు తప్పవు. మెక్‌స్వీనెయ్ కూడా మెరుగ్గా ఆడుతున్నాడు.
- టోర్నీలో ఆసీస్ తరఫున హెడ్‌లైన్స్‌లో నిలిచిన ఆటగాడు లాయిడ్ పోప్. ఈ లెగ్ స్పిన్నర్ క్వార్టర్స్‌లో ఇంగ్లండ్‌పై 8/35తో సంచలన బౌలింగ్ చేశాడు. ఇప్పుడు అందరి దృష్టి అతనిపైనే ఉంది. భారత్ స్పిన్ ఆడడంలో మెరుగే అయినా.. పోప్ తన మణికట్టుతో మ్యాచ్ గమనాన్ని మార్చేయగలడు. ఫైనల్లో అతనిపై ఆసీస్ భారీ అంచనాలు పెట్టుకుంది.
- పేస్ విభాగంలో భారత్ అంత మెరుగ్గా లేదు కంగారుల జట్టు. న్యూగినియాను 7/15తో హడలెత్తించిన పేసర్ జాసన్ రాల్టన్ గాయంతో ఫైనల్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో వచ్చిన ఆరోన్ హార్డీ కూడా గాయపడ్డాడు. ఇప్పుడు జాక్ ఎవాన్స్, ర్యాన్ హ్యాడ్లీ కొంత బంతిని పంచుకోనున్నారు.

పిచ్/వాతావరణం

మౌంట్ మాంగనూ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం. చాలా మ్యాచ్‌ల్లో భారీ స్కోరు నమోదయ్యాయి. ఇదే మైదానంలో తొలి మ్యాచ్‌లో ఆసీస్‌పై భారత్ 328 పరుగులు చేసింది. కాగా, ఇక్కడ రెండు రోజుల పాటు భారీ వర్షం కురిసింది. దాంతో, పిచ్ మొత్తం కవర్లతో కప్పి ఉంచారు. అయితే, శుక్రవారం వర్షం ఆగడంతో మ్యాచ్ సన్నాహకాలకు ఆటంకం తొలగింది. శనివారం కూడా తేలిక పాటి వర్షం పడే అవకాశం ఉంది. ఫైనల్‌కు రిజర్వ్ డే ఉంది.

జట్లు (అంచనా)

భారత్: పృథ్వీ (కెప్టెన్), మన్‌జోత్ కర్లా, శుభ్‌మన్, హార్విక్, రియాన్ పరాగ్, అభిషేక్, అనుకూల్, నాగర్‌కోటి, శివమ్ మావి, ఇషాన్ పోరెల్, శివ సింగ్.
ఆస్ట్రేలియా: ఎడ్వర్డ్స్, బ్రైయాంట్, జాసన్ సంఘా (కెప్టెన్), పారమ్ ఉప్పల్, మెక్‌స్వీనెయ్, మెర్లో, సథర్‌లాండ్, హోల్ట్, ఎవాన్స్, ర్యాన్ హ్యాడ్లీ, లాయిడ్ పోప్.

సీనియర్ స్నూకర్‌లో 12 ఏళ్ల బాలుడి సంచలనం



ముంబై: సీసీఐ ఆలిండియా ఓపెన్ స్నూకర్ చాంపియన్‌షిప్‌లో 12 ఏళ్ల బాలుడు సంచలనం సృష్టించాడు. ముంబైకి చెందిన 12 ఏళ్ల షహ్యాన్ రజ్మి తొలి రౌండ్‌లో 3-1 తేడాతో పుణెకు చెందిన యోగేష్ శర్మను ఓడించి ముందంజ వేశాడు. ఎడమచేతి వాటం ఆటగాడైన షహ్యాన్ ఈ మ్యాచ్‌లో తొలి ఫ్రేమ్‌ను గెలుచుకుని రెండో ఫ్రేమ్‌లో ఓడిపోయాడు. అయితే తరువాతి రెండు ఫ్రేమ్‌లను వరుసగా గెలుచుకుని 77-29, 9-68, 60-22, 61-51 స్కోరుతో విజయం సాధించాడు. ప్రముఖ ఆటగాళ్లు లియాఖత్ అలీ, సిద్ధేష్ ములాయ్ తమ ప్రత్యర్థులపై 3-0తో సునాయాస విజయాలు నమోదుచేశారు.

సింధు జోరు

• ఇండియా ఓపెన్ సెమీస్‌కు • మిక్స్‌డ్‌లో సిక్కి జోడీ కూడా..
• సైనా, సాయి ప్రణీత్, కశ్యప్ ఓటమి • మారిన్ సైతం ఇంటికి


సిక్కిరెడ్డి జోడీ

న్యూఢిల్లీ: టాప్‌సీడ్ పీవీ సింధు ఇండియా ఓపెన్ సూపర్ సిరీస్ టైటిల్ నిలబెట్టుకొనే దిశగా మరో అడుగు వేసింది. అయితే నాలుగో సీడ్ సైనా నెహ్వాల్, పురుషుల విభాగంలో భారత షట్లర్లు సాయి ప్రణీత్, పారుపల్లి కశ్యప్, సమీర్ వర్మ పరాజయం చవిచూశారు. అలాగే మహిళల సింగిల్స్‌లో రెండో సీడ్ కరోలిన్ మారిన్ క్వార్టర్స్‌లో కంగుతిన్నది. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ సింధు 21-12, 19-21, 21-11 స్కోరుతో బెట్రిజ్ కొరెల్స్ (స్పెయిన్)పై విజయం సాధించింది. సెమీస్‌లో థాయ్‌లాండ్‌కు చెందిన రచనోక్ ఇంటానాన్‌తో తలపడుతుంది. టోర్నీ ఆరంభం నుంచి అద్భుతంగా ఆడుతున్న నాలుగో సీడ్ సైనా నెహ్వాల్ క్వార్టర్స్‌లో అదే జోరు కనబరచలేకపోయింది. ఐదోసీడ్ అమెరికన్ బీవెన్ జాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో వరుస గేముల్లో 10-21, 31-21 స్కోరుతో ఓడిపోయి టోర్నీనుంచి నిష్క్రమించింది.

చుంగ్ నాన్ సంచలనం..: గతేడాది రన్నరప్ కరోలినా మారిన్ సైతం క్వార్టర్‌ఫైనల్ నుంచే తిరుగుముఖం పట్టింది. హాంకాంగ్ షట్లర్, ఆరోసీడ్ చుంగ్ నాన్ యీ వరుస గేముల్లో 21-12, 21-19తో రెండోసీడ్ మారిన్‌పై సంచలన విజయం సాధించింది.. తన ఓటమికి పేలవమైన అంపైరింగ్ కారణమని మారిన్ ఆరోపించింది.



ముగిసిన పురుషుల పోరు: పురుషుల సింగిల్స్‌లో భారత్ పోరాటం ముగిసింది. సాయిప్రణీత్, పారుపల్లి కశ్యప్, సౌరవ్ వర్మ క్వార్టర్స్‌లో పరాజయం చవిచూశారు. కామన్వెల్త్ క్రీడల చాంపియన్ కశ్యప్ 16-21, 18-21 స్కోరుతో బిన్ క్వియావో (చైనా)చేతిలో, ఎనిమిదో సీడ్ సాయిప్రణీత్ 15-21, 13-21 స్కోరుతో మూడోసీడ్ టిన్ చెన్ చౌ (చైనీస్ తైపీ) చేతిలో ఓడిపోయారు. ఇక సమీర్ 17-21, 14-21 స్కోరుతో ఇస్కందర్ జుల్కర్‌నైన్ (మలేసియా) చేతిలో ఓటమిపాలయ్యాడు.



మిక్స్‌డ్‌లో సిక్కి జోడీ దూకుడు: మిక్స్‌డ్‌లో ఎనిమిదోసీడ్ ప్రణవ్ జెర్రీ చోప్రా-సిక్కిరెడ్డి జోడీ 21-8, 21-13తో హాన్ సీ- కవోటి జంటపై గెలుపొంది సెమీఫైనల్లో అడుగుపెట్టారు. మరో క్వార్టర్‌ఫైనల్లో సాత్విక్ సాయిరాజ్-అశ్విని పొన్నప్ప 17-21, 11-21తో క్రిస్టియన్‌సెన్- పెడర్సన్ ద్వయం చేతిలో ఓడింది. పురుషుల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో మను అత్రి- సుమిత్‌రెడ్డి జోడీ 19-21, 19-21తో టాప్‌సీడ్ ఇండోనేసియా ద్వయం ఫెర్నాల్డి - సుకాముల్జో చేతిలో ఓడిపోయింది. అలాగే మహిళల డబుల్స్‌లో ఆరోసీడ్ అశ్వినీ పొన్నప్ప- సిక్కిరెడ్డి జోడీ 17-21, 21-23తో డు యూ - లీ యిన్ జంట చేతిలో ఓడింది. ఏడోసీడ్ జక్కంపూడి మేఘన, పూర్విషా రామ్ 10-21, 15-21 స్కోరుతో రెండోసీడ్ థాయ్‌లాండ్ జంట జోంగ్‌కోల్పన్, రవీంద చేతిలో ఓడిపోయారు.

వింటర్ ఒలింపిక్స్‌కు కేశవన్, జగదీశ్

న్యూఢిల్లీ: వింటర్ ఒలింపిక్స్‌లో భారత్ నుంచి ఇద్దరు అథ్లెట్లు బరిలో ఉన్నారు. ల్యూజ్ అథ్లెట్ శివ కేశవన్, క్రాస్‌కంట్రీ స్కీయర్ జగదీశ్ సింగ్ ఈనెల 9 నుంచి దక్షిణ కొరియాలో జరిగే వింటర్ ఒలింపిక్స్‌లో పోటీపడనున్నారు. ఈ మెగా ఈవెంట్‌లో ఆడుతుండడం 36 ఏళ్ల కేశవన్‌కు ఇది ఆరోసారి. గతంలో 1998, 2002, 2006, 2010, 2014లో పోటీపడ్డాడు. కాగా, జగదీశ్‌కు ఇదే తొలి వింటర్ ఒలింపిక్.

విమర్శకులు ఇప్పుడేమంటారు..?



డర్బన్: ఆఖరి టెస్టు మ్యాచ్‌లో విజయంతో పాటు తొలి వన్డేలోనూ భారత్ అద్భుత ప్రదర్శన చేయడంపై విమర్శకులు ఇప్పుడెలా స్పందిస్తారని కోచ్ రవిశాస్త్రి ప్రశ్నించాడు. తొలి రెండు టెస్టులు ఓడడంతో జట్టు కూర్పు గురించి అన్ని వైపుల నుంచి విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ప్రతిసారీ మార్పులు చేర్పులు చేస్తున్నారని ఆరోపించిన వారంతా ఇప్పుడు ఎక్కడ ఉన్నారని రవి ప్రశ్నించాడు. సెంచూరియన్ టెస్టు సమయంలో రహానే టచ్‌లోకి వచ్చాడని, అందుకే చివరి టెస్టులో అతడిని తీసుకుని రోహిత్‌ను తప్పించామని అన్నాడు. ఏదేమైనా పరిస్థితులకు అనుగుణంగానే జట్టును ఎంపిక చేశామని మరోసారి స్పష్టం చేశాడు.

ఆధిక్యం దిశగా శ్రీలంక

తొలి ఇన్నింగ్స్ 504/3

చిట్టగాంగ్: ఓపెనర్ కుశాల్ మెండిస్ (196), ధనంజయ డిసిల్వ (173) భారీ సెంచరీలతో విరుచుకుపడడంతో బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో శ్రీలంక ఆధిక్యం దిశగా వెళుతోంది. శుక్రవారం మూడో రోజు ఆట ముగిసేసమయానికి 138 ఓవర్లలో నాలుగు వికెట్లకు 504 పరుగుల స్కోరు సాధించింది. బంగ్లా తొలి ఇన్నింగ్స్‌కు కేవలం 9 పరుగుల దూరంలో మాత్రమే ఉండగా ఆటకు ఇంకా రెండు రోజుల సమయం ఉంది. మెండిస్, డిసిల్వ మధ్య రెండో వికెట్‌కు 308 పరుగుల భాగస్వామ్యం నెలకొంది.ప్రస్తుతం క్రీజులో రోషన్ సిల్వ (87 బ్యాటింగ్), చండీమల్ (37 బ్యాటింగ్) ఉన్నారు. మూడో రోజంతా బౌలింగ్ చేసిన బంగ్లా బౌలర్లు రెండు వికెట్లు మాత్రమే తీయగలిగారు.

'మహి'మ పని చేసింది



డర్బన్: దక్షిణాఫ్రికాతో తొలి వన్డేలో రాణించిన స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తన సక్సెస్‌కు కారణం ధోనీ అని తెలిపాడు. దక్షిణాఫ్రికాలో తొలిసారి పర్యటిస్తున్న తనకు ఎలా బౌలింగ్ చేయాలన్న సందిగ్ధాన్ని ధోనీ తొలగించాడని, ఎప్పటిలానే పరిస్థితులకు తగ్గట్టు బౌలింగ్ చేయాలని సూచించాడన్నాడు. మహీ సలహా పాటించి తాను వికెట్లు సాధించానని కుల్దీప్ చెప్పాడు. మ్యాచ్ ఆసాంతం వికెట్ల వెనుకనుంచి ధోనీ తనకు సలహాలు ఇస్తూనే ఉన్నాడని చెప్పాడు. పరుగులు నిరోధించడంతో పాటు వికెట్ కూల్చడం కీలకమన్న కోహ్లీ సూచనకూడా తనకు మేలు చేసిందన్నాడు.

న్యూజిలాండ్‌తో సిరీస్‌కు బెన్‌స్టోక్స్


లండన్: కొన్నాళ్లుగా క్రికెట్‌కు దూరంగా ఉంటున్న ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ తిరిగి మైదానంలో అడుగుపెట్టే అవకాశం ఉంది. న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్ కోసం ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) స్టోక్స్‌ను ఎంపిక చేసింది. గత సెప్టెంబరులో బ్రిస్టల్ నైట్‌క్లబ్ ఎదుట జరిగిన గొడవలో ఒకరిని గాయపరిచిన స్టోక్స్ వివాదంలో ఇరుక్కున్నాడు. కేసుల నేపథ్యంలో అప్పటి నుంచి క్రికెట్‌కు దూరమయ్యాడు. అయితే కివీస్‌తో సిరీస్ ఆడే విషయం కూడా కోర్టు అనుమతి పైనే ఆధారపడి ఉంటుందని ఈసీబీ తెలిపింది. ఈనెల 25న కివీస్‌లో ఈ సిరీస్ ఆరంభమవుతుంది.



రంజీ క్రికెటర్ మయాంక్ నిశ్చితార్థం

బెంగళూరు (ఆంధ్రజ్యోతి): కర్ణాటక రంజీ జట్టు ఓపెనర్ మయాంక్ అగర్వాల్ నిశ్చితార్థం బెంగళూరుకు చెందిన అశితా సూద్‌తో జరిగింది. ఈ నిశ్చితార్థం లండన్‌లో జరిగినట్లు అశితా సోషల్ మీడియాలో పేర్కొంది. నగరానికి చెందిన పోలీసు ఉన్నతాధికారి ప్రవీణ్‌సూద్ కుమార్తె అయిన అశిత, మయాంక్‌కు ఏడేళ్ళుగా పరిచయం ఉంది. ఇరు కుటుంబీకుల అంగీకారంతో ఈ నిశ్చితార్థం జరిగింది. వచ్చే ఏడాది వీరి వివాహం జరగనుంది. ఐపీఎల్ వేలంలో కింగ్స్ లెవెన్ పంజాబ్ జట్టు మయాంక్‌ను కోటి రూపాయలకు కొనుగోలు చేసింది.

విద్యార్థుల కోసం మోదీ పుస్తకం



ప్రధాని మోదీ రాసిన ఎగ్జామ్ వారియర్స్ పుస్తకం కవర్ పేజీ



- పరీక్షల ఒత్తిడిపై ఎలా పోరాడాలో చెప్పే 'ఎగ్జామ్ వారియర్స్'
- 10, 12 తరగతుల విద్యార్థులకు ప్రత్యేకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థుల కోసం ఓ పుస్తకం రాశారు. ఆందోళన, ఒత్తిడిపై విద్యార్థులను పోరాడేలా చేసేందుకు ఆయన కలం పట్టారు. యువతలో మాటలతో ఉత్సాహం నింపే ఆయన వారిలో మనోస్థైర్యం నింపేందుకు ఈసారి రాతతో ముందుకొచ్చారు. ఆ పుస్తకం పేరు 'పరీక్ష యోధులు' (ఎగ్జామ్ వారియర్స్). 10, 12 తరగతుల విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలి... విజయం ఎలా సాధించాలనే విషయాలను ఆ పుస్తకంలో పూసగుచ్చారు. పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ప్రచురించిన ఈ పుస్తకం శనివారం విడుదల కానుంది. "రాయడానికి నా మనసుకు ఎంతో దగ్గరైన విషయాన్ని ఎంచుకున్నాను. యువతే భవిత... రేపు సారథ్యం వహించేది యువతరమే. ఇది నా ఆలోచనల్లో ఎప్పుడూ ఉంటుంది" అని మోదీ అన్నారు. విద్యార్థులు ఎదుర్కొనే సవాళ్ల గురించి మోదీ తరచూ మాట్లాడడం తెలిసిందే. 'మన్ కీ బాత్'లో దేశంలో ఆదర్శప్రాయంగా నిలిచిన యువత కృషి, పట్టుదల, విజయాలను ప్రస్తావించడానికి ప్రాధాన్యత ఇస్తుంటారు. మార్కుల కంటే తమకున్న నైపుణ్యంపై విద్యార్థులు దృష్టి సారించాలని విద్యార్థులను ప్రోత్సహించే మోదీ... బోర్డు పరీక్షల సమయంలో వారు పడే ఆందోళనను, ఎదుర్కొనే ఒత్తిడిని జయించడానికి మార్గాలను సూచిస్తూ ఈ పుస్తకం రాశారు.

వాటిలో యోగా సాధన కూడా ఒకటి. దేశవ్యాప్తంగా విద్యార్థులను కలిసినప్పుడు, వారితో మాట్లాడినప్పుడు వారి కోసం ఓ పుస్తకం రాయాలనే ఆలోచన మోదీకి కలిగిందట. మార్కుల కంటే జ్ఞాన సముపార్జనకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వాలనే అంశాన్ని 'పరీక్ష యోధులు'లో సవివరంగా రాశారని ప్రచురణకర్తలు తెలిపారు. మోదీ పుస్తకం రాయడం ఇదే మొదటిసారి కాదు. కవిత్వం, వచనం కలిపి డజను వరకు పుస్తకాలు రాశారు. కవర్ పేజీ ముందుగా విడుదలైన 'పరీక్ష యోధులు' అందరిలో ఆసక్తి కలిగిస్తోంది.

ఎఫ్‌బీఐపై ట్రంప్ కత్తి!

- న్యాయశాఖపైనా కక్షసాధింపు
- ఆ రెండింటికి వ్యతిరేకంగా రహస్య మెమో జారీకి సిద్ధం
- ట్రంప్ ఎన్నికల ప్రచారానికి రష్యా సాయంపై విచారణకు ప్రతీకారంగానే

వాషింగ్టన్, ఫిబ్రవరి 2: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో వివాదాస్పద నిర్ణయానికి తెర దీశారు. 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్ రష్యా సాయం పొందారన్న ఆరోపణలపై విచారణ చేస్తున్న అమెరికా న్యాయశాఖ, ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(ఎఫ్‌బీఐ)పై కక్ష సాధింపు చర్యలకు ఉపక్రమించారు. ఫారిన్ ఇంటెలిజెన్స్ సర్వైలెన్స్ యాక్ట్‌ను న్యాయశాఖ, ఎఫ్‌బీఐ దుర్వినియోగపరిచాయని ఆరోపిస్తూ ఓ రహస్య మెమో జారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఇది ట్రంప్, రష్యా సంబంధాల కేసు విచారణపై ప్రభావం చూపుతుంది. పైగా అధ్యక్షునికి.. న్యాయ శాఖ, ఎఫ్‌బీఐ నడుమ దూరం పెంచుతుంది. దీంతో ఈ సంక్షోభ పరిస్థితిని అధిగమించేందుకు వైట్ హౌస్ ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. అటు అధ్యక్షుడిని ఇటు న్యాయశాఖ, ఎఫ్‌బీఐ ఉన్నతాధికారులను సంతృప్తిపరిచే దిశగా కసరత్తు చేస్తున్నారు. ప్రతిపక్ష డెమోక్రాట్లు, ఎఫ్‌బీఐ ఈ మెమోను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు ట్విట్టర్‌లో ఎఫ్‌బీఐ, న్యాయశాఖకు వ్యతిరేకంగా ట్రంప్ వరుస ట్వీట్లు చేశారు. డెమోక్రాట్లకు అనుకూల వైఖరి అవలంబిస్తున్నారంటూ ఎఫ్‌బీఐ, న్యాయశాఖ అధికారులపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు విభాగాల్లోని ఉన్నతాధికారులు రిపబ్లికన్లకు వ్యతిరేకంగా జరిగే విచారణలను రాజకీయం చేస్తున్నారంటూ విమర్శించారు.

ఉద్యోగం ఒకరికే

హెచ్4ఈఏడీ వీసా రూల్ ఎత్తేయాలని ట్రంప్ యోచన

- హెచ్1బీ వీసా ఉన్న భార్య లేదా భర్తల్లో ఒకరికే జాబ్

అమెరికాలో పనిచేసుకుంటున్న భారతీయ టెకీలకు ఇపుడు మరో ముప్పు వచ్చిపడుతోంది. భార్య లేదా భర్తల్లో ఎవరికైనా హెచ్4 వీసా ఉంటే ఇక వారి కథ ముగిసినట్లే.. ఇంటికి పరిమితం కావాల్సిందే!

న్యూయార్క్, ఫిబ్రవరి 2: డాక్టర్ పోలవరపు అభిజ్ఞ.... నార్త్ కరోలినా రాష్ట్రంలోని కేరీ అనే పట్టణంలో ఉంటున్నారు. స్టూడెంట్ వీసా మీద అమెరికా వచ్చి- బయో ఇన్ఫర్మేటిక్స్‌లో మాస్టర్స్ చేశారు.. కంప్యుటేషనల్ కెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేశారు. నార్త్ కరోలినా విశ్వవిద్యాలయంలో రిసెర్చ్ సైంటిస్టుగా పనిచేస్తున్నారు. ఆమె భర్త టెకీ.. ఓ సాఫ్ట్‌వేర్ దిగ్గజ కంపెనీలో అత్యంత నిపుణుడైన సీనియర్ ఉద్యోగి. వారి పిల్లలిద్దరూ అమెరికన్ సిటిజన్లు. వారు కేరీలో సొంతంగా ఓ ఇల్లు కూడా కొనుక్కున్నారు. అభిజ్ఞ, భర్త ఇద్దరి వీసాల కాలపరిమితి ఈ ఏడాది మే నెలలో ముగుస్తోంది. భర్త హెచ్1బీ వీసా మీద ఉన్నాడు, అభిజ్ఞది హెచ్4ఈఏడీ వీసా. 2015లో ఒబామా ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటుతో అభిజ్ఞ అక్కడ ఉండగలుగుతోంది. హెచ్1బీ వీసా కలిగి గ్రీన్ కార్డు కోసం ఎదురు చూస్తున్నవారు, వర్క్ పర్మిట్ మీద వచ్చి హెచ్1బీ వీసాల గలిగిన వారు పెళ్ళి చేసుకున్న పక్షంలో- వారి భార్య లేక భర్తకు- ఈఏడీ (ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్) కింద ఉద్యోగం చేసుకుంటూ అమెరికాలో నివాసం ఉండే వెసులుబాటే ఈ హెచ్4ఈఏడీ ! డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఇపుడే రూల్‌ను ఎత్తేయాలని సంకల్పిస్తోంది. బహుశా ఫిబ్రవరి నెలాఖరుకు ఈ నిబంధనను ఎత్తేయవచ్చు లేదా మార్పులు చేర్పులు చేయవచ్చు. ఇదే జరిగితే అభిజ్ఞ తన ఉద్యోగాన్ని కోల్పోతుంది. అభిజ్ఞలాంటి వేల మంది భారతీయ భార్యలు లేదా భర్తలు ఉద్యోగాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది. ఒక్క భారతే కాదు, చైనా నుంచి వచ్చిన వందలమంది కూడా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఇమిగ్రేషన్ వ్యవహారాలు చూసే హోంల్యాండ్ సెక్యూరిటీ అధికారులు మాత్రం- అధ్యక్షుడి ఆదేశాలను అనుసరించి- అమెరికా ఫస్ట్ ఎజెండా అమలు చేసే క్రమంలో వలస విధానంలో మార్పులు తప్పనిసరి అని, అయితే దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారు. "ఇంత చదివి, ఉద్యోగం కూడా చేస్తూ ఇపుడు ఆకస్మికంగా- వీసా లేదన్న కారణం మీద- అన్నీ కోల్పోయి ఇంట్లో కూర్చోవాలా? ఇందుకేనా నేను చదువుకొన్నదీ, రిసెర్చ్ చేస్తున్నదీ?" అని ఆవేదనగా ప్రశ్నిస్తోంది అభిజ్ఞ. ఇది హక్కులను కాలరాయడమే అంటోందామె. "ఈ రూల్ తొలగిస్తే మేం మరో దేశానికి వెళ్లిపోవాలి లేదా ఇండియాకు తిరిగి వెళ్లాలి.. నా కోసం, పిల్లల కోసం ఉద్యోగం వదిలేయాలి" అని అంటున్నారు నార్త్ కరోలినాలో ఉంటున్న వసుధా మోరదాని. ఆమె కూడా హెచ్4 వీసా మీద ఉన్నారు. ఇలా హెచ్4 వీసా హోల్డర్లు 1,04,376 మాత్రమే.. మొత్తం హెచ్1బీ, గ్రీన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారి సంఖ్యలో వీరిది 3 శాతమే. అందువల్ల వీరి మొర ట్రంప్ ప్రభుత్వం ఆలకిస్తుందా? డౌటే!



అమెరికాలో మనపై పెరిగిన దాడులు

వాషింగ్టన్: డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన ఈ ఏడాది కాలంలో అమెరికాలో వర్ణ వివక్ష జడలు విప్పిందని ఇటీవలి ఒక అధ్యయనంలో తేలింది. భారతీయులు సహా దక్షిణ ఆసియా, అరబ్ దేశస్థులు శ్వేత జాతీయుల చేతుల్లో నిత్యం అవమానాలు, దాడులకు గురి అవుతున్నారని 'సాల్ట్' (సౌత్ ఆసియాన్-అమెరికన్స్ లీవింగ్ టుగెదర్) అనే సంస్థ తెలిపింది. భారతీయుల్లో ఎక్కువగా అమెరికాలో ఉంటున్న ముస్లింలు విద్వేష దాడులకు ఎర అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ఆ తరువాత అధికంగా సిక్కులు, హిందువులపై దాడులు జరుగుతున్నాయని 'సాల్ట్' ప్రతినిధి సుమన్ రఘునాథన్ తెలిపారు. ట్రంప్ హయాంలో మొత్తం 302 విద్వేష దాడులకు సంబంధించిన ఘటనలు నమోదయ్యాయన్నారు.



మందిర నిర్మాణంపై ఇతరులతో కలిసి ప్రతిన బూనుతున్న డైరెక్టర్ జనరల్(హోంగార్డ్సు) సూర్యకుమార్ శుక్లా(ఎడమ నుంచి రెండో వ్యక్తి)

రామ మందిర నిర్మాణానికి ఐపీఎస్ ప్రతిజ్ఞ

- యూపీలో ఘటన.. తన వ్యాఖ్యలను సమర్థించుకున్న అధికారి
- వీడియోను ఎడిట్ చేశారంటూ విమర్శ

లఖ్‌నవ్, ఫిబ్రవరి 2: 'అయోధ్యలో రామ మందిర నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తవ్వాలని కాంక్షిస్తూ.. రామ భక్తులమైన మేమంతా ప్రతిజ్ఞ చేస్తున్నాం.. జై శ్రీరాం...' అంటూ ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ డైరెక్టర్ జనరల్ స్థాయి ఐపీఎస్ అధికారి ప్రతినబూనుతున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీనిపై విపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. హోంగార్డ్స్ డీజీ సూర్యకుమార్ శుక్లా లఖ్‌నవ్ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల క్రితం జరిగిన ఓ కార్యక్రమానికి హాజరయ్యారు. అదే సందర్భంలో.. వేదిక పైనుంచి ఆయన ప్రతిజ్ఞ చేస్తుండగా.. ఆహూతులంతా ఆయనతో గొంతు కలిపారు. ఆ ప్రాంగణం 'జైశ్రీరాం' నినాదాలతో దద్దరిల్లింది. అయితే.. తన వ్యాఖ్యలను శుక్లా సమర్థించుకున్నారు. అదే సమయంలో.. ఆ వీడియోను ఎడిట్ చేశారని విమర్శిస్తూ.. పూర్తి వీడియోను చూస్తే.. మతసామరస్యంపై తాను చేసిన వ్యాఖ్యలను వినవచ్చని పేర్కొన్నారు. 'నేను రామమందిరం త్వరగా నిర్మితమవ్వాలని కోరుకున్న విషయం వాస్తవమే. అదే సమయంలో.. అక్కడికి కొంత దూరంలో మసీదును కూడా నిర్మించాలని ఆకాంక్షించా. సుప్రీం కోర్టు సామరస్యపూర్వకంగా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించిన నేపథ్యంలో.. అన్ని పక్షాలతో ఏర్పాటు చేసిన సమావేశం అది' అని వివరించారు. దీనిపై సమాజ్‌వాదీ పార్టీ భగ్గుమంది. ప్రైవేటు కార్యక్రమంలో ఆ అధికారి వివాదాస్పదంగా ప్రతిజ్ఞ చేయడాన్ని తప్పుపట్టింది.



వాల్గోగ్రాడ్‌లో జరిగిన వేడుకల్లో పుతిన్

స్టాలిన్‌గ్రాడ్ యుద్ధానికి 75 ఏళ్లు

- మైనస్ డిగ్రీల వాతావరణంలో వేడుకలు.. పాల్గొన్న పుతిన్

వాల్గోగ్రాడ్, ఫిబ్రవరి 2: రెండో ప్రపంచ యుద్ధంలో.. హిట్లర్ నేతృత్వంలోని నాజీ సేనలకు మూకుతాడు వేసి.. లొంగిపోయేలా మెడలు వంచిన స్టాలిన్‌గ్రాడ్ యుద్ధం ముగిసి శుక్రవారానికి సరిగ్గా 75 ఏళ్లు. ఈ నేపథ్యంలో రష్యా ప్రభుత్వం వజ్రోత్సవాలను నిర్వహించింది. నాలుగోసారి అధ్యక్ష పగ్గాలు చేపట్టేందుకు సమాయత్తమవుతున్న రష్యా అధ్యక్షుడు పుతిన్.. వాల్గోగ్రాడ్ (అప్పటి స్టాలిన్‌గ్రాడ్)లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. మైనస్ డిగ్రీల వాతావరణంలోనూ ప్రజలు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'ఈ యుద్ధంలో విజయం.. మనకో వారసత్వ కానుక. హిట్లర్ ఆగడాలను అడ్డుకున్న గడ్డ ఇది. నాజీ దళాలు తోకముడిచి లొంగిపోయిన రోజు ఇది' అని ఉద్వేగంగా చెప్పారు. 1942 జులైలో ప్రారంభమైన ఈ యుద్ధం 200 రోజులు కొనసాగి.. 1943 ఫిబ్రవరి 2న ముగిసిన విషయం తెలిసిందే.

భార్యను చంపి పాక్ మంత్రి ఆత్మహత్య!

కరాచీ, ఫిబ్రవరి 2: పాకిస్థాన్‌లోని సింధ్ రాష్ట్రంలో సీనియర్ మంత్రి మీర్ హజార్‌ఖాన్ బిజ్‌రాని(71) తుపాకీతో భార్యను కాల్చిచంపి, ఆపై తానూ ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన ఆ దేశంలో కలకలం రేపుతోంది. ఇద్దరి మృతదేహాలను వారి బెడ్‌రూమ్‌లోనే రక్తపుమడుగులో పోలీసులు గుర్తించారు. మీర్ భార్య ఫరీహ రజాక్ కూడా గతంలో పాక్ చట్టసభకు ప్రాతినిధ్యం వహించారు.

దేశీ 5జీ టెక్నాలజీకి పేటెంట్!



- దరఖాస్తు చేసిన హైదరాబాద్, చెన్నై ఐఐటీలు
- రెండు నెలల్లో పేటెంట్ మంజూరయ్యే చాన్స్
- మేధోహక్కులు వస్తే దేశానికి ఏటా వేల కోట్లు ఆదా

మొబైల్ టెక్నాలజీలో తదుపరి తరం.. 5జీ పరిశోధనలకు మద్రాసు ఐఐటీలో టెస్ట్ బెడ్ ఏర్పాటుకు వంద కోట్ల రూపాయల నిధులను గురువారం బడ్జెట్‌లో అరుణ్ జైట్లీ ప్రకటించారు గుర్తుందా? ఈ టెక్నాలజీ మరో రెండేళ్లలో అందరికీ అందుబాటులోకి రానుంది. కానీ, దాని వెనుక చాలా కాలంగా దేశంలోని వివిధ ఐఐటీల కృషి ఉంది. ఆ కృషి ఫలించి ఈ టెక్నాలజీపై పేటెంట్‌కు దరఖాస్తు చేశారు. పేటెంట్ హక్కులు లభిస్తే దేశానికి ఏటా రూ.వేల కోట్లు ఆదా అవుతుంది.

ఇదీ నేపథ్యం..

5జీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేస్తున్న దేశాల్లో భారత్ కూడా ఒకటి. భారత్ తరపున ఈ టెక్నాలజీల అభివృద్ధిలో ఐఐటీలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్, చెన్నై ఐఐటీలకు చెందిన శాస్త్రవేత్తలు ఈ పరిజ్ఞానంపై పరిశోధనలు చేసి తాము రూపొందించిన పరిజ్ఞానానికి పేటెంట్ కోసం దరఖాస్తు చేశారు. ఆ వివరాలను ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ కిరణ్ కూచి తెలిపారు. "ప్రతి టెక్నాలజీనీ కొన్ని ప్రమాణాల ఆధారంగా స్థిరీకరణ (స్టాండర్డైజేషన్) చేసారు. అలాంటి ప్రమాణాలలో ఒకటి వేమ్‌ఫామ్. దీనిని మేము అభివృద్ధి చేశాం. దీనికి సంబంధించిన మొత్తం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి- స్టాండర్డ్ ఎసెన్షియల్ పేటెంట్ (ఎస్‌ఈపీ)కి దరఖాస్తు చేశాం. పూర్తి టెక్నాలజీ సమాచారంతో దాఖలు చేసిన దరఖాస్తు మా ఒక్కటే. ఒకటి రెండు నెలల్లో ఈ పేటెంట్ మంజూరు అయ్యే అవకాశముంది" అని ఆయన వివరించారు. "ఒకసారి టెక్నాలజీని స్థిరపరచిన తర్వాత మొబైల్స్‌ను ఉత్పత్తి చేసే కంపెనీలు దానినే వాడాల్సి ఉంటుంది. అందువల్ల మనకు కొన్ని వేల కోట్ల రూపాయలు- రాయల్టీ రూపంలో, లైసెన్స్ ఫీజుల రూపంలో ఆదా అవుతుంది" అని కిరణ్ వెల్లడించారు. "ఉదాహరణకు మీరో మొబైల్ కొన్నారనుకొందాం. దాంట్లో కొంత సొమ్ము- స్థిరీకరణ టెక్నాలజీని రూపొందించిన కంపెనీకి లైసెన్స్ ఫీజుల రూపంలోను, రాయల్టీల రూపంలోను పోతుంది. ఈ పేటెంట్ మన దగ్గరే ఉంటే- దానిని ఇతర దేశాల కంపెనీలకు ఇవ్వాల్సిన అవసరం ఉండదు" అని సోదాహరణంగా తెలియజేశారు. కిరణ్, ఆయన బృందం తన పేటెంట్ దరఖాస్తును గత ఏడాది జూన్‌లో దరఖాస్తు చేశారు.

7 దేశాల 3జీపీపీ

వీలైనంత త్వరగా 5జీ టెక్నాలజీను స్థిరీకరించటానికి ఏడు దేశాల పరిశోధన సంస్థలతో కూడిన '3జీపీపీ' ఏర్పాటైంది. 3జీపీపీ అంటే.. థర్డ్ జనరేషన్ పార్టనర్‌షిప్ ప్రాజెక్ట్. దీంట్లో.. ఏఆర్ఐబీ (జపాన్), ఏటీఐఎస్ (అమెరికా), సీసీఎస్ఏ (చైనా), ఈటీఎస్ఐ (యూరోపియన్ యూనియన్), టీఎస్‌డీఎస్ఐ (టెలికమ్యూనికేషన్స్ స్టాండర్డ్స్ డెవలప్‌మెంట్ సొసైటీ, ఇండియా), టీటీఏ (కొరియా), టీటీసీ (జపాన్) భాగస్వామ్య దేశాలు. భారత్‌లో ఈ ప్రాజెక్టుకు చెన్నై ఐఐటీ నేతృత్వం వహిస్తుండగా.. హైదరాబాద్, ఢిల్లీ, మద్రాస్, కాన్పూర్, ముంబై ఐఐటీలతోపాటు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ), సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ ఇన్ వైర్‌లెస్ టెక్నాలజీ (సీఈవైటీ) భాగస్వామ్యులుగా వ్యవహరిస్తున్నాయి. హైస్పీడ్ ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా ఈ సంస్థలన్నీ అనుసంధానమై 5జీకి సంబంధించిన- ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మిల్లీమీటర్ వేవ్ కమ్యూనికేషన్, మాసీవ్ ఏఐఎంవో, నెట్‌వర్క్ ఫంక్షన్ వర్చువలైజేషన్, లైఫీ, 5జీ చిప్స్ వంటి టెక్నాలజీల అభివృద్ధి కోసం ప్రయత్నిస్తాయి. మన దేశంలో ఈ తరహా టెస్ట్ బెడ్‌ను ఏర్పాటు చేయటం ఇదే మొదటిసారి. కాగా.. "మన దేశంలోకి 3జీ, 4జీ కొంత ఆలస్యంగా వచ్చాయి. 5జీ విషయంలో మనం ఇతరులతో సరిసమానంగా ఉన్నాం. 2020లో జరిగే ఒలింపిక్స్‌లో దీనిని వాడుకుంటామని జపాన్, దక్షిణ కొరియాలు కోరాయి. ఈ దేశాలకు అనుమతి లభిస్తే- దీనిని వాడుకొనే తొలి దేశాలు ఇవే కావచ్చు. కానీ వాణిజ్యపరంగా దీనిని ప్రపంచవ్యాప్తంగా ఒకే సారి విడుదల చేస్తారు" అని హైదరాబాద్ ఐఐటీ అసోసియేట్ ప్రొఫెసర్ కిరణ్ వివరించారు.

1.75 లక్షల కోట్లు!

ఇటీవల విడుదల చేసిన ఎరిక్‌సన్ 5జీ బిజినెస్ పొటెన్షియల్ రిపోర్టు ప్రకారం.. 2026 నాటికి 5జీ పరిజ్ఞానం కారణంగా భారత్‌లో టెలికాం కంపెనీలకు 2700 కోట్ల డాలర్ల (సుమారు 1.75 లక్షల కోట్ల రూపాయలు) వార్షిక ఆదాయం వస్తుందని అంచనా.

\- స్పెషల్ డెస్క్

భారత-అమెరికన్ మహిళ, కుమారుడి కాల్చివేత



రిషి మాణ్వానీ

వాషింగ్టన్, ఫిబ్రవరి 2: అమెరికాలో మరో దారుణం చోటుచేసుకుంది. 65 ఏళ్ల ఓ భారత-అమెరికన్ మహిళ, ఆమె కుమారుడిని గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారు. తన సహోద్యోగి వారం రోజులుగా ఆఫీసుకు రావడంలేదంటూ.. మృతుడి స్నేహితుడు పోలీసులకిచ్చిన సమాచారంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వర్జీనియా శివార్లలో మాలా మాణ్వానీ, ఆమె కుమారుడు రిషి మాణ్వానీ(32) నివసిస్తున్నారు. వారం రోజులుగా రిషి మాణ్వానీ విధులకు గైర్హాజరవ్వడం, అతని ఫోన్ మూగబోవడంతో.. ఓ సహోద్యోగి పోలీసులకు సమాచారం అందించారు. వారి ఇంటి తాళాలు తొలగించి, లోనికి ప్రవేశించిన పోలీసులకు ఇద్దరూ విగత జీవులుగా కనిపించారు.

ఫిడెల్ క్యాస్ట్రో కుమారుడు ఆత్మహత్య

హవానా, ఫిబ్రవరి 2: క్యూబా మాజీ అధ్యక్షుడు ఫిడెల్ క్యాస్ట్రో కుమారుడు ఫిడెల్ క్యాస్ట్రో డియాజ్ బలార్ట్(68) ఆత్మహత్య చేసుకున్నారు. కొంతకాలంగా కుంగుబాటుతో బాధపడుతున్న ఆయన ఆత్మహత్యకు పాల్పడినట్లు అధికారిక పత్రిక గ్రాన్మా వెల్లడించింది. డియాజ్.. ఫిడెల్ క్యాస్ట్రో తొలి భార్య కుమారుడు. ఆయన్ను జూనియర్ క్యాస్ట్రోగా, ఫిడెలిటోగా పిలుస్తారు. క్యూబాకు సలహాదారుగా పనిచేశారు.

నా గృహనిర్బంధం వెనుక భారత్ హస్తం లేదు



నా గృహ నిర్బంధం వెనుక భారత ప్రభుత్వ హస్తం లేదు. కశ్మీర్ అంశంపై మాట్లాడకుండా ఉండేందుకు పాకిస్థాన్ ప్రభుత్వమే నన్ను నిర్బంధించింది. కశ్మీరీ ప్రజల త్యాగాలను పాక్ సర్కారు ఎందుకు పట్టించుకోవడంలేదో అర్థం కావడం లేదు.

\- జైషే మహ్మద్ చీఫ్ హాఫీజ్ సయీద్

కశ్మీర్‌లో పీవోకే భాగమే



పాక్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో ఉన్న ప్రజలను కలుసుకునేందుకు జమ్మూకశ్మీర్ ప్రజలకు అనుమతివ్వాలి. ఎందుకంటే పీవోకే కూడా జమ్మూకశ్మీర్‌లో భాగమే. ఇరువురి కలయిక ప్రకృతి విపత్తుల నుంచి ఎదుర్కొనేందుకు, టూరిజం శాఖను అభివృద్ధి చేసేందుకు దోహదం చేస్తుంది.

\- జమ్మూకశ్మీర్ సీఎం మెహబూబా ముఫ్తీ

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107
Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.